మొగలాయీ దర్బారు

మొత్తం నాలుగు భాగాలు

ఒక్కొకటి వెల రు 1—8—0

మొగలాయీసామ్రాజ్యమున కొంతయు ననర్థదాయకమగు యుద్ధము ప్రారంభమాయెను. నాటి విపరీతపు పరిస్థితులను గమనించుచుండిన ప్రాజ్ఞులిట్టి యుద్ధము తప్పదని గుర్తించియే యుండిరి. సామాన్యజనులు మాత్రము, ఆ వార్త పిడుగువలె దెలియవచ్చినంతనే, భయవిహ్వలులైరి. అతిదారుణంబులగు ఢిల్లీనగరమునందలి హత్యలు సిక్రీనగరమునందలి యమానుషకృత్యములును, రెండు పెనుభూతములవలె జనులను విహ్వల చిత్తుల నొనరించుచుండెను. వానికిం దోడు నతిభయంకరంబగు సంగరము కూడ దాపరించుటచే వారియవస్థ కడుంగడు దుర్భరముగ నుండెను.

ఆకాలమున యుద్ధము సాధారణధర్మమై యుండెను. అతివిశాలమగు భరతఖండమున నేమూలనో పోరాట మనుదినము జరుగుచునే యుండెను. యుద్ధభీతిదో యెఱుంగక సుఖజీవన మొనరించు జనము తత్కారణమున నానాప్రాంతములకుం గలుగు మహాసంకటములు గుర్తింపంజాలము. సస్యశ్యామలశోభితంబులగు ప్రాంతములు భస్మీభూతము లగుచుండెను. కష్టజీవన మొనరించు సంసారులు సర్వస్వముం గోల్పోయి, వీడరానిదారాపుత్రాది బంధుజనంబుల వెంటంబెట్టుకొని, దుర్గమారణ్యప్రాంతములకుం బలాయన మొనరించుచుండిరి. విజయులగు సైనికులు, తెగంబడిన వ్యాఘ్రములవలెను, దయారహితులగు రక్కసులవలెను, దలంపరాని యమానుషకృత్యముల నెన్నియో యొనరించుచుండిరి. ఆగ్రాఢిల్లీనగరముల చుట్టునుండు ప్రదేశమునందు మాత్రము శాంతి స్థాపితమై యుండెను. అందు ముఖ్యముగా నాగ్రారాష్ట్రీయులు సార్వభౌముని యునికిచే యుద్ధభయంబు నెఱుంగక హాయిగ మనుచుండిరి. కాని, నేడు యుద్ధ మరుదెంచెనని వినినంతనే వారు భయకంపితులైరి.

యుద్ధ మనర్థదాయకమేయైనను, విజయము లాపాదింపగలదు. ఆంగ్ల

మున నొకదేశము జయించుటయు, రెండవది కోటను పడుటయు, సహజము కాక, ఈ యుద్ధమట్టిది కాదు. తనకన్న కుమారునిపై సార్వభౌముఁడు సముచిత సమరసన్నాహము లొనరించుకొని దాడి వెడలనుండెను! ఇందెవ్వరు జయించినను, దేశమున కావంతయు లాభము కలుగ నేరదు. ఎవ్వరు జయించినను, దేశము దహించుకొనిపోవును. జనులు వర్ణనాతీతమగు బాధలనుభవింతురు. రాజకీయములం దణుమాత్రమైనఁ బాల్గొనని సార్వభౌముఁ డెటు లాచరించునో జనులెఱుంగకుండిరి.

యుద్ధమునకుఁ గతంబెద్దియో జను లెఱుంగకుండిరి. కుమారునిపై జహాంగీరు దాడి వెడలవలసిన యావసరమును వారు గుర్తింపనేరకుండిరి. ఢిల్లీనగరమునందలి హత్యలకును, సిక్రీనగరమునందలి పిశాచములకును ఈ యుద్ధమునకును నెద్దియో పరస్పరసంబంధముండునని మాత్రము జను లనుమానింపఁదొడంగిరి. కాని, నైజకారణ మరయఁజాలక వారు పరిపరి విధముల నూహించుచు, సర్వానుగమ్యముగనుండెనని విలపింపఁదొడంగిరి.

దావానలకీలాభీలంబగు సంగరము ప్రారంభమాయెను. అనుమానములకిఁక నవకాశము లేకుండెను. సార్వభౌముఁడే సైన్యాధిపత్యము వహించి యుద్ధసన్నద్ధుఁడై బయలువెడలెను.

ఆగ్రానగరవాసులు మహాసంరంభముతో నడచు మహాసైన్యమును నివ్వెరపడి తిలకింపఁదొడంగిరి.

సముచితముగ నలంకరింపఁబడిన భద్రగజంబులపై నింపుగ నమరి, యనర్ఘ్యమణిమయ విరాజితంబై యొప్పు బంగారపు టంబారీపై జహాంగీరు సుఖాసీనుఁడై మహాసేనాముఖంబున నడచుచుండెను. వలయు నంగరక్షకజనంబును, వందిమాగధాదిబృందంబును, ఛత్రచామరాది రాజచిహ్నములఁ దర్పమొప్పఁ బ్రదర్శించు పరివారజనంబును నాతనిచుట్టి నుండెను. పరిచారికాజన పరివృతయై, నారీరత్నమగు నూర్జహాను కరమరుదుగ సార్వభౌముని వెంట నేగుచుండెను. ఆ వెనుక షాజాదాషహరియారు ఒక

మదగజమారోహించి, జీవచ్ఛవంబువలె వెడలుచుండెను. అతఁడు వెడలుచుండెననుటకంటె, నామత్తగజ మాతనిఁ గొంపోవుచుండెననుట సమంజసము. మదనకదనము తప్ప వేఱుసంగ్రామ మెఱుఁగని యానిర్భాగ్యుఁడు, ఉపాధ్యాయుని బలాత్కారముచే బడికేగు డింభకునివలె నుండెను. ఆవెనుక నడగొండలఁబోలు కరీంద్రబృందములు, మేఘమండలమునఁ బరుగిడఁజూచు తురంగ పంక్తులు, వీరరసాతిరేకంబున విజృంభించు సైనిక నికాయములును, ఆలోచనాయత్తచిత్తులై నడచు సైన్యాధిపతులును నుండిరి. వివిధాలంకారశోభితంబులై తేజరిలు పల్లకీలా వెనుక నడచుచుండెను. బేగముమహాలునందు వన్నెఁగాంచినసుందరాంగులందఱు నుండిరి. తుదకు వెలయాండ్రు సహిత మాసైన్యము వెంటఁబోవుచుండిరి. యుద్ధరంగములకు వారవనితల గొంపోవుట సాధారణకర్మమై యుండెను. యుద్ధమునకు వలయు ఇతర పరికరములుఁగూడ నడచుచుండెను. మహాసంరంభముతో నడచు నమ్మహాసైన్యమును ఆగ్రానగరవాసు లెల్లరు రాజమార్గమున కిరుకెలంకుల బారులు తీర్చి, అచ్చపడి, తిలకింపఁ దొడంగిరి.

సిక్రీనగరము చేరి సార్వభౌముఁడు విడిసెను. అత్యంత శోభాయమానముగ నుండిన శిబిర మాతనికై సిద్ధము చేయఁబడెను. సార్వభౌమునకు వలయు పరికరములన్నియు సందఱియుండెను. అతఁడనుదినము మొగలంతఃపురమువలె నయ్యదియును చిత్రముగ నలంకరింపఁబడియుండెను. నందనవనమువంటి మనోహరమగు సుందరారామ మొక్కటి శిబిరము చుట్టునేర్పఱచి, నేత్రపర్వ మొనరించుచుండెను. సైన్యము వెంట నరుదెంచిన బేహారులు తత్ప్రాంతమున శిబిరము చుట్టును బజారుల నేర్పఱచికొనిరి. సైన్యాధిపతులకు సముచిత స్థలంబుల ప్రత్యేకశిబిరము లేర్పడెను. తమకై ప్రత్యేకింపఁబడిన స్థలముల సైనికులు విడిసిరి. కరితురంగాది బలంబులుకూడ నట్టులే నిలచియుండెను. ఇంతకాలమును నిర్మానుష్యముగ నుండిన యాప్రదేశమున, దైవనిర్మితనగరమా యన నొక్క

మహాపట్టణము తెప్పపాటుకాలమున నష్టమై పోయెను. సైన్యముతో కదు లించిన కొండలు సరసాలాయంబులా [illegible] విహారించజొచ్చెను. లెక్కకు మించియుండిన [illegible] సైన్యము [illegible] నిలిచి కేకలెంచువారి కేకలతో మొత్తుకుచుండెను. [illegible] సైన్య విహార మొనరించు [illegible] తలపక, సైనికులెల్లరు నిర్విచారముగ నుండిరి.

కాని, కొమము యుద్ధసన్నద్ధులు గాకపోయినా సైనికులు లెచ్చుంగరైరి. ఆ కారణమున విపత్తులు [illegible] లెను. షాజాహా ఫాకీస్తాను మహాసైన్యసహితుడై రాజపుత్రానా దేశ బాహినికలు [illegible] నాశనమొనరించెను. శత్రుజన భయంకరుండగు భీమసింగు షాజాహా ఖుర్రము సామ్రాజ్యాపేక్ష [illegible] రింపం గంకణము ధరించి యుండెననియు, సైన్యాధిపతులలో నెల్ల నగ్రగణ్యుండై మొగలాయీ సామ్రాజ్యమున స్తంభాయమానుండై యుండిన మహాబతుఖాను అతనికి సాహాయ్య మొనరించునని యును వార్త దెలియవచ్చెను. నాయకులు గలసి సైన్యసమేతులై యాగ్రానగ రముపై దాడివెడలుచుండిరట. కాని, షాజాహా ఖుర్రము గాంచిన వా రెవ్వరు లేరు. అతండెచటనుండునో యెవ్వరెఱుంగరు. అతండు నిక్కముగ జీవించియున్నాడని చెప్పువారైన నెవ్వరు లేకుండిరి. నాండాతం డకస్మికముగ నంతర్హితుం డాయెగదా! నాటంగోలె, అతని జాడ యెవ్వరెఱుంగజాలకుండిరి. ఆ కారణమున నూర్జహా నాతని నిగూఢముగం గడతేర్చియుండునని జనులూహింప నారంభించిరి.

కాని, బుద్ధిమంతులీ లాగూహించుటను నంగీకరింపంజాలకుండిరి. ఏమన, ఖుర్రము మరణించినచో భీమసింగాతని కెవ్వడిక్క రణమాచరింప వలయు? కావున నాతండు సజీవుండై యుండవలయు. ఐనను, రాజపుత్ర శిబిరమున నాతండు లేకుండుట మాత్రము తథ్యము. కారణమగమ్యము.

షాజహాను శ్వేషు శ్రీనసింగాది వైపులపై దాడివెడలియుండె గదా. అట్టిసందర్భమున సార్వభౌముఁ డాతనికి సాహాయ్యమొన ర్చిన నాతని నెటుపోవుటకు మాకుగ, సిక్రీనగర ప్రాంతమున విడిసి నేల? సామ్రాజ్యసైనికులే గాక, మన్సబుదారులు, ఉమ్రావులు, మొదలగు పెద్దవారలు కూడ సముద్ధి పంజాబునకుండిరి. సార్వభౌముని శాసనమగుటచే, నాతని వెనువెంట నరుదెంచిరి. అంతకంటె నధికము వారెఱుఁగరు.

తానక్కడ కేల విడియుట కారణంబెద్దియో సార్వభౌముఁడైన నెఱుంగునా, యని జనులు సంశయింపసాగిరి. అతఁడు సిక్రీనగ రముఁ బ్రవేశింపలేదు. బాహ్యప్రదేశముననే యాతని శిబిరము మరి యుండెను. ఏమనేమి! సార్వభౌముఁడు చిరకాలము నుండియు రాజకీయ విషయములఁ బల్గొనుటలేదు. పాదుషా జీవించియున్నాఁడని ప్రజ లెఱింగింపుటకై యాతఁ డప్పుడప్పుడు దర్బారున కరుదెంచుచు దర్శనమొసంగుచుండెను. తోడనే, యాతఁడు నిజాంతఃపురమునకు జీవ్వన బోవి, మధురసాస్వాదనాసక్తచిత్తుఁడై యంగనాజనపరివృతుఁ డయి, హాయిగఁ గాలముఁ గడుపుచుండెను. సామ్రాజ్య కార్యనిర్వ హణభారమంతయు నూర్జహానే వహించియుండెను. దుర్వ్యసనములఁ జిక్కి పతితుఁడగుచుండిన నిజప్రాణనాథుని సన్మార్గమునకుఁ ద్రిప్ప వలయునని యామె యెంతయో ప్రయత్నించెను. కాని మహారాణి హితోపదేశములు వినుటకేనియు నవకాశమీయక జహాంగీ రెప్పటి యట్టులు నిరాఘాటముగ వ్యసనలోలుఁడై విహరింపఁగడంగెను.

ఆ కారణమున రాజ్యతంత్రమును నూర్జహానే నిరంకుశముగఁ ద్రిప్పు చుండెను. కావున పాదుషా దండయాత్రకును సార్వభౌముఁడు సిక్రీ నగరప్రాంతమున విడిసియుండుటకు గూడ మహారాణియే బాధ్యు రాలని జనులు భావింపఁదొడంగిరి. తనువలెనే పాదుషావారు కూడ,

మహారాణి వెనువెంట నరుదెంచియుండెననియు వారు భావించిరి.

జహాంగీరు విద్యాధికుఁడనియు, కవిసార్వభౌముఁడనియు, ధీశాలియు, నిర్నిద్ర ప్రతాపశాలియగు సైన్యాధిపతి యనియు, చరిత్రవలన దెలియఁగలదు. ప్రారంభమున నాతఁడు ప్రజలపై నమితాభిమానము వహించి వారి కెన్నియో సౌఖ్యములు నొసరింపఁగడంగెను. జనులెల్లరు నానందపరవశులైరి. అతఁ డాతెఱుఁగుననే తుదవరకు మెలంగినచో నెంత బాగుండెడిది! సామ్రాజ్యమున కెంతయు ననర్థదాయకములగు నంతఃకలహములు లేకుండెడివి. కుమారునిపై దండ్రి దాడివెడలవలసిన దురాచారము తొలఁగియుండెడిది. అమాయకులగు జనులు పడరానిపాట్లు పడు నవసరము లేకుండెడిది. కాని విధివశంబున సార్వభౌముఁ డట్టులాచరింపక, విషయాసక్తుఁడై యొడలెఱుంగక, నిరంతరము భోగార్ణవనిమగ్నుఁడై, కాలహరణ మొనరించుచుండిన కారణమున నాతని సుగుణములు వికసించుటకు మాఱు, బూదిలోఁ బోయు పన్నీటివలె నిరర్థకములాయెను. ఒహో సమర్థురాలగు నూర్జహానునకు నిరంకుశాధికార మలవడెను.

సమర్థులగు సత్పరిపాలకులలో నూర్జహాను ఒక్కతె యని చెప్పవలయు. ఆ గుణవతి నిజప్రాణనాథునిపై నమితానురాగాభిమానములు కలదై, యాతని సన్మార్గానువర్తి నొనరింప నెంతయుఁ బ్రయత్నించెను. ప్రజాహితకార్యముల నొనరించి, ప్రజాభిమానగౌరవములకుఁ బాత్రురాలాయెను. కాని యామెయం దొక గొప్పదోషముండెను. స్వార్థపరత్వ మామె సహజసద్గుణములకుఁ గళంకమాపాదించెను. సార్వభౌము నవసానకాలమున దేశమును గలంచివైచిన తీవ్రపరివర్తనముల కామె కారణభూతమాయెను. బుద్ధిమంతులకట్టి ప్రవర్తనము కడుంగడు దుర్భరముగ నుండెను. సార్వభౌముఁడు శిరఃకంప మొనరించినఁ జాలు, మహారాణి విశేషాధికారమంతయు నొక్కత్రుటిలో నంతరించి యుండెడిది.

మహారా జట్టి యవకాశ మొసంగఁడని జనులు గ్రహముగాఁ దెలిసికొనిరి.

తనకై యఖండవైభవముగ సిద్ధపఱుపఁబడిన మందిరమున జహాంగీరు తన నిత్యకృత్యముల నవిచ్ఛిన్నముగ నొనరింపఁదొడంగెను. అగణిత చీని చీనాంబరముల ధరించి తొలకరి మెఱపులవలె రాజిల్లు నవయౌవన విలాసినీ జను లందు గను నాట్యాభ్యాసముగ నాచరింపఁ జొచ్చిరి. కొందఱు కలకంఠు లొక్కచోఁ గుమిగూడి సార్వభౌముఁడు పరవశుఁడగు తెఱంగున గాన సుధారసధారల నొలికింపఁ జొచ్చిరి. మహారాజున కెంతయు నానందదాయకంబగు మధురస మవిచ్ఛిన్నముగఁ బ్రవహించుచునే యుండెను.

శక్తి స్వరూపిణియగు నూర్జహాను మాత్రము ప్రమత్తతతో మెలఁగుచుండెను. ఒక్క క్షణమైన విశ్రమింపక కార్యసాధనాయత్తయై యుండెను. విశ్వసనీయుఁడగు సైన్యాధిపతి సాహాయ్యముచే, నా నిశాసమయమున నేర్పుమెయి సిక్రీనగరము చుట్టును మొగలాయీ సైనికుల నిలుపఁ గడంగెను. వైరులు కానకుండ నా నగరమును జక్రమువలె వారు చుట్టివైచిరి. మార్వాడవంశజుఁడగు అనిలసింహుఁడును అంబరువంశజుఁడగు అజితసింహుఁడును గొంతదూరమున విడిసియుండిరి. పేరొందిన సైన్యాధిపతులు సహితము మెచ్చఁదగిన వ్యూహమును నూర్జహాను పన్నుచుండెనని వా రిసుమంతయు నెఱుఁగరు!

౨

మనము మరల సిక్రీనగరమునకు మరలుదము. అన్యోన్యానురాగ పాశబద్ధులై యుండిన లూలీబాయి విమలసింగుల సమావేశము గాంచియుంటిమి గదా! విధివశమున క్రూరాత్ముల చేజిక్కిన తన ప్రియాంగన నాతెఱంగున నుద్ధరించి గృహమునకుఁ జేర్చిన యనంతరము విమలసింగు నిజనివాసాభిముఖుఁడాయెను. జరిగిన వైపరీత్యము గుఱించి మార్గమధ్యమున నాతఁడు చింతింపఁదొడంగెను. "ఈహంతకు లిట్టి యకార్యమున కేల

కలుగునుగదా! ఎన్నఁడో వీరిని [illegible]. అయినను నిరుప మాన సౌందర్య[illegible] [illegible] [illegible] కన్యకలను [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] అనిం [illegible] [illegible] [illegible] [illegible] చరించి [illegible]! ఛీ! [illegible] [illegible]. [illegible] [illegible] నా[illegible] [illegible] నైచ్యము నోసరింపఁజాలను."

అకస్మాత్తుగా లోలోచనాపరుఁడై [illegible] రనపుత్ర [illegible] గోచరించెను. హఠాత్తుగ గోచరించుటచే [illegible] [illegible] [illegible] యుండ, నాతఁడిట్లనెను — "ఆర్యా! [illegible] [illegible] [illegible] చిత్తుండనై యీప్రదేశమున [illegible] [illegible]?"

నూతనాగతుండగు రనపుత్ర సైన్యాధిపతి [illegible], విమలసింగు వదనారవిందము వికసించెను. "ప్రియమిత్రమా! [illegible] [illegible] [illegible] సుందరా[illegible] [illegible], [illegible] [illegible] [illegible] విధవాని [illegible] [illegible] సౌందర్య [illegible] కాని తెలుపగను. శుద్ధాంతము [illegible] [illegible] [illegible] నామానసము [illegible] [illegible]."

రన — "మిత్రమా! కాలుమేఘమువలె మహోపద్రవము [illegible] యుండ వయ్యారిపలుకులకిదియా సమయము!"

విమల — "చెప్పవలసిన విశేషము లేవైన నున్నవా!"

రన — "విశేషములా! [illegible] విశేషమేమి కావలయును! ఒకటి రెండు దినములలోపుననే యుద్ధము ప్రారంభమగును. సార్వభౌముని [illegible] సూక్ష్మ[illegible] [illegible] [illegible] [illegible] [illegible] యున్నాడు."

విమల — "[illegible]. అంతమాత్రమున భయమేమి! [illegible] పరాజితుడు కావలయునని [illegible] [illegible] మనశౌర్యము

సులభతరమగును."

రన — "పాశ్చాత్యుల పరాజయమును కాంక్షింపవచ్చును. కాని, మనము జయించునంతమాత్రమున మనకు విశేషలాభము చేకూరదని భావింతును. ఏమైనను, జయాపజయములెట్లుండినను, నాకు మాత్రము మరణము మాట నిశ్చయము."

తోడనే, విమలసింగు నివ్వెరపడి మెల్లగ నిట్లనెను. "మిత్రమా! భీమసింగాఖ్యా! ఇట్టి నరవధ నాకుం గనుంగను దుస్సహము. పూజ్యుఁడవగు నీవు సహితము ఇట్టి పాపకార్యమును దలపెట్టరాదు."

భీమ— "మిత్రమా! నీవిట్లు తలవిలపింపవలదు. ఔదార్యమే భూషణముగాఁగల సుక్షత్రియవంశోద్భవుఁడను, నేనిట్టి క్రౌర్యమాచరింతునా? ఇట్టి రాక్షసకృత్యములకు మొగలాయీవార్వారు మాత్రమే [illegible] అని నీవెఱుంగవా?"

విమల — "నీయభిప్రాయమేమో తెన్నుగ విశదీకరింపుము."

భీమ— "పాశ్చాత్య రణరంగమునందే కడతేరఁడే [illegible] గడతేరును."

విమలసింగు భయా[illegible], భీమసింగు వదనము పట్టి [illegible] కనిట్లనెను. "మిత్రమా! నాకుం దెలియు న[illegible]ని నిస్తరముగ నెఱింగించెద నాలింపుము. రాజపుత్రుల నిర్మూలను నామమాత్రావశిష్టుల జేయుటకై నూర్జహాను నిగూఢముగ ప్రబలప్రయత్నము లొనరించుచున్నది. వారిని రహస్యముగ వధింపవలయుననియే యామె సంకల్పము."

విమలసింగు తోడనే విషణ్ణవదనుఁడై, డగ్గుత్తికతో నిట్లు ప్రశ్నించెను. "నూర్జహాను అట్టి దారుణమేల తలపెట్టవలయు?"

భీమ — "ఏలనా? స్పష్టమే. తన యల్లుఁడగు షాజాదాషహరియారును భావిసామ్రాజ్యాధిపతి నొనరింపవలయునని యామె సంకల్పించి యున్నది.

అప్రతిహత ప్రతిభాశాలినియగు నాసాధ్వి యెంతటిదైనను గదా!"

ఆలోచనా పర్యవసాయమునను విమలసింగు ప్రవేశ్యలతో నుండెను. అతనితోఁగూడ భీమసింగు సహితేమియు మాటాడకుండి, సింహద్వారమువైపు పోవుచుండెను.

ప్రకృతి నిద్రించుచుండినట్లు వాతావరణమంతయు గడు నిశ్శబ్దముగ నుండెను. సాంధుఃపరదు [illegible] చంద్రుఁడిప్పుడే యస్తంగతుఁ డగుచుండెను. దివాకరుని రథసారథి యగు నరుణుఁడు ప్రభాకాల మాసన్నమగుచుండుటచే, సర్వసన్నాహము లొనరించుకొని, తొంగి తొంగి చూడఁదొడఁగెను. అంతలో హఠాత్తుగ, హృదయము ప్రకంపించేయు మహారవము కడుభయంకరముగ వినఁబడెను. ఆ దెబ్బకే సీక్రీనగరమంతయు మారుమ్రోఁగెను. భూమి తిరుగు మహోపద్రవ మెద్దియో సంభవించినగాని, యంతటి భయంకరముగ నెప్పుడు వినఁబడదు. ఆ యుభయులు నిద్దరు నిశ్చలపడి యటునిటు విలోకింపఁ దొడంగిరి. సర్వము నిశ్శబ్దముగనుండుటచే, విమలసింగు ఇట్లు ప్రశ్నించెను. "మిత్రమా! నీ వేమందువు!"

భీమ—"నాకును గ్రాహ్యము కాకున్నది, ఇమ్మహారవము దుర్గము నుండియే బయల్వెడలినటులున్నది."

విమలసింగు హృదయము మాత్రము దడదడ కొట్టుకొనుచుండెను. "హా! ప్రాణప్రదమగు నా లూలియాకు నేఁడు ప్రమాదము వాటిల్లియుండదు గదా! ఛీ! ఏమి నా యవివేకము! ఈ యొకపు ఖానగృహమున్న దిశనుండి రాలేదు. కాని, యిమ్మహారవమేమి? కారణమేమి? ఆహా! విపత్పరంపరలు మేఘములవలెఁ గ్రమ్ముచున్నవే! కర్తవ్యమేమి!" అని పరిపరివిధముల విమలసింగు విలపింపఁదొడంగెను. అంత భీమసింగు ఇట్లు పలికెను—"మిత్రమా! ఈ వైపరీత్య మిటులుండనిమ్ము. గాఢానుమానముగ నస్మైయున్న మూర్ఖహాను ఈవగర్భము చుట్టుండిన శిబిరము చేర్పబడి

గొనియున్నది. నేనేమియు లోనావులోనిచిరమును శోధించియుంటి

విమల — "మిత్రమా! ఏమా నిహాసము! ఇంత బుద్ధిమాంద్యము నిన్నెవరైనగాంచిన నింతప్రమాదము!"

మోహమునఁ జయనగవు తూగాడ, భీమసింగిట్లు బలుకాడె. "మిత్రమా! కలవరపడకుము. మొగలాయీ సైనికులందరు తప్పత్రా విజయానురక్తులై, మైమరచి, ప్రమత్తులై యున్నవారు. రణమాచరించి నేతెంచినయీ దాక్షిణ్యులు వినోదాదివాక్యముల నోలలాడుచున్నా రిట్టిసమయములు నన్ను గుర్తించువారెల్ల. మఱియు, నేనుమొగలా సైనికుని వేషముధరించి యున్నాఁడ. నన్నెవ్వరు గుర్తింపజాలరు."

విమల — "మిత్రమా! అవంక విలోకింపుము. ధూళి యెంతదట్టము లేఁగినది! అకసముంటుచున్నదే! కారణమెద్దియో నిరూపింపుము."

తోడనే, పాడుపడిన గృహమునొండ దారోహించి, భీమసింగు వీక్షింపఁగడంగెను. ఆ మహావీరుని వదనము వెంటనే వెలవెలబోయె. లెక్కింపరాని యాశ్వికదళము సిక్రీనగరమును జుట్టుముట్టెను. "మిత్రమ! వారెవరు! మన సైనికులవలె గాన్పించరు!"

విమలసింగు అల్లన నిట్లు ప్రత్యుత్తర మొసంగెను. "భీమసిం! మొగలాయీ సైన్యమంతయు భోగానందతరంగములలో ము మైమరచియుండిన సమయముగాని, శక్తిస్వరూపిణి యగు నూర్జహాను మొక్కతుణమైన వ్యగ్రపుచ్ఛక కార్త్యైకతత్పరయై యున్నదిసుమీ కరచాతుర్యముగ నామి మంటలను దావానలమున లెజొట్టినది. మనకి

ఆవాక్యము విమలసింగు పూర్తిచేయునంతలో, నొక్కవటము తత్సమీపమునున్న గృహోపరిభాగమునుండి లంఘించి యాతని పాదములచెంతఁ బ్రాలెను. తోడనే, ఆతఁడు వెఱపెఱ మహావీరుఁడయ్యు, కార్యాలోచనా నిమగ్నుఁడై యుండిన కతన భయభ్రాంతుఁడై, ఛంగున లఘించెను. భీమసింగు విస్మయపరవశ

చిక్కించుకొని పోవుచుండెను. అంత నా సర్కారుము కరభయంకరముగను వికారముగను దవ్వి, శుకమువలె నిట్లు స్పష్టముగ పల్కుచుండెను. “అల్లా! సికిందరు జాబు తెచ్చితి”

ఆ యువకులు విస్మయముతో దనచే ద్విగుణీకృత మాయెనని వేరుగఁ జెప్పవలయునా? సర్కారుము, మనుష్యవాక్యముల సంభాషించుచుండుటను! వారట్లు ఆశ్చర్యమగ్నమానసులై యుండ, నా వానరము మానవునివలె నిలువఁబడి తన కక్షమునందు దాఁగియుండిన జాబు నొండు తీసి ప్రదర్శించెను. అంతయు నింద్రజాలమువలె నుండెను. “ఓరీ! నీవెవ్వఁడవు?” అని భీమసింగు ప్రశ్నించెను.

“నా పేరు దులారీ” యని యా వింత సర్కారుము ప్రత్యుత్తర మొసంగ, వారిద్దరు ఆశ్చర్యపడి, పకపక నవ్వి యిట్లనిరి. “దులారీ నీ పేరా! అణుమాత్రమైనను గుర్తింపఁజాలకపోతిమే! నీ వీ యాకృతి దాల్చనేల?”

దులారీ — “రాజకుమారా! సమయము కడు విషమముగ నున్నది. ఒక్క క్షణమైన నాలసింపరాదు. సార్వభౌముని సైన్య మీ నగరమును పూర్తిగఁ జుట్టివేసినది. మన మీ ప్రదేశమునుండి తప్పించుకొనుట కడు దుష్కరము.”

తోడనే విమలసింగు ప్రకంపితవ్యాకులుఁడాయెను. అంతలో భీమసింగు ఆ జాబు నందుకొని పరికించి తన మిత్రునకొసంగ నాతఁ డిట్లు చదువుకొనెను—

“మరియాబీగము గృహమ్ము, పాదుషావారి శిబిరమున నున్నాను.”

“సికిందరు జాబు నెవ్వరొసంగిరి?” అని భీమసింగు ప్రశ్నించెను. అతని చెవిలో నెద్దియో దులారీ చెప్పెను. తోడనే యాతఁడు విమలసింగు నుద్దేశించి యత్యాతురభావముతో నిట్లనెను. “మిత్రమా! ఒక్క క్షణమైన గాలయాపన మొనరింపకుము. పొమ్ము. మరియాబీగము మహాలునకు రక్షణమునఁ బొమ్ము!”

విమల — “మిత్రమా! నీమాటయేమి?”

భీమ — "ఇవల నాయశ్వము నాకై నిరీక్షించుచున్నది. నేను మార్వారుసైన్యములో భ్రమముగఁ గలసిపోయెదను."

విమల — "కడు ప్రమాదకరమే!"

భీమ — "ప్రమాదకరమని రసపుత్రుఁ డెన్నఁడైనఁ జలించునా? కాని, నీవిపుడిది నాలసింపరాదు. సత్వరము బొమ్ము."

విమల — "నీకెట్టి యుపాయము వాటిల్లునో యని వెఱచు చున్నాఁడ. నీవటుపోరాదు."

భీమసింగువదన మొక్కింత యెఱ్ఱఁబాఱెను.

"మిత్రమా! నీవిట్లు తడబడుట పాడియే? ఎంత ప్రమాదకరము! ఎంత యుపద్రవకరము!"

తోడనే, విమలసింగు రెండుమూఁడుసార్లు మఱల వెనుకకు దిరిగి యిట్లనెను. "నాకెట్టి యుపాయము రానున్నను సరే, నా లూలియాను మాత్రము నేను రక్షింపవలయు. కర్తవ్యమేమి?"

దులాలీ — "ఆర్యా! ఈ బొందెలో జీవన మున్నంతకాలము లూలియా కెట్టియపాయము రానేరదు. నీవు భీతిఁజిక్కియుండుము."

భీమ — "మిత్రమా! ఇంకను సంశయమేల? మన శ్రేయోభిలాషులు లూలియా సంరక్షణార్థము సముచితప్రయత్నము లొనరించి యుందురు. ఇఁకనైన నీవేగుము. నీకే ప్రమాదము సంభవించునేని, మన మహాప్రయత్నము లన్నియు వ్యర్థము లగును."

దులాలీ — "రాజకుమారా! లూలియాను రక్షించుటకై పెక్కండ్రు సంసిద్ధులై యున్నారు. తమ ప్రాణముల నర్పించియైన వారామెను రక్షింపఁగలరు. అపాయము తొలంగువఱకు, నీమక్కట మిచటనే కావలి కాచుచుందును. ఒక వేళ మొగలు లీనగరము ప్రవేశింప సాహసింతురేని, వారికి దగు శాస్తి కాఁగలదు. ఒక్కసారి చవిచూచిన పిమ్మట, మఱల రాఁగలరా? భయంకరమగు నాయిప్పటి

పాఱుభృత్యులకే యీప్రదేశము నివాసముగా నేర్పఱచుకొన్నదని వారు భయవిహ్వలులై యుందురు. కావున నిచటనుండి నీవు భయపడ నవసరము లేదు."

విమల — "నా హృదయము మిక్కిలి కలవరపడినది. కాని, ఆ మహాధ్వని నీవే యొనరించియుంటివా?"

దులాలీ — "అవును. ఆసమయమున నట్లు లాచరించినగాని మహోపద్రవము రాకుండెను. లేకున్న, సహస్రనయనములు గల యా రక్కసి గహర్జాను నన్ను గుర్తించియుండదా? వాడు సామాన్యుడు కాడు."

"వాడెవడు?" అని యువతులిద్దరు ప్రశ్నించిరి.

దులాలీ — "వాడు నూర్జహానుయొక్క గూఢచారి."

భీమ — "వాడిచటనే యున్నాడా? మహారాణితో నేతెంచెనా!"

దులాలీ — "ఒక్కింత ముందుగనే యేతెంచెను. మార్గమధ్యమున నా శాపపాత్రుడు హఠాత్తుగ గోచరించెను. నేనా లెఱుంగున గగ్గోలు చేయకుండినచో, వాడు తప్పక నన్ను గుర్తించియేయుండును."

భీమ — "వాడిప్పు డెచ్చటనున్నాడు."

దులాలీ — "సలబతుఖానుయొక్క గృహమున కేగెను."

విమల — "ఎంత ప్రమాదము! ఆ రక్కసి బాఱినుండి తప్పించుకొని ఖాను వెలువడుట యెట్లు!"

దులాలీ — "తరుణోపాయము ఖానే యెఱుగును: నేను నెఱుగుదును. ఖానునకై తల్లడిల్లకుము."

అనునంతలో మొగలాయిసైన్యము సమీపించెను. వారి కోలాహలము చక్కగ వినవచ్చెను. తోడనే, సింహులిద్దరు మాఱుపలుకక మెఱుపులవలె జెరియొకదెస నదృశ్యులైరి. మొగలాయీసైన్య కోలాహల మధిక మగుచుండుటచే, నట నిలుచుట క్షేమకరము కాదని యెంచి దులాలీసహితము మాయమాయెను.

సూర్యోదయ మగునరికి సిక్రీనగరముచుట్టు బెంగాలాయీ సైన్యము కడియము కట్టియుండెను. ఆ నాటి సైన్యమును శాసించు సైన్యాధిపతి సింహద్వారమున కెదురుగా డేరాశిబిరము నేర్పఱచికొని యుండెను. నగరముఁ బ్రవేశింపఁ గోరువారు కాని, నగరమునుండి ఆవలకు వెడలఁ గోరువారు కాని సైన్యాధిపతి యనుజ్ఞ వడయవలయును. అచ్చటి సైనికులు వివిధాయుధములఁ బూని సింహములవలె గర్జించుచు, సప్రమత్తులై తిరుగాడుచుండిరి. బహుసమర్థురాలగు నూర్జహాను తల పెట్టినపుడు కొఱఁతయుండునా!

ముట్టడి పూర్తియాయెను. సూర్యోదయమాయెను. బాలార్కుని తరుణకిరణజాలములలో సున్నపుసౌధముల సిక్రీనగరపు మసీదు సహా ప్రాధిక వైభవముతో విరాజిల్లుచుండెను. నిరంతర మందు వసించు మౌల్వీ, సహజమాధుర్య గాంభీర్య స్వరంబున, త్రిలోకైక సార్వభౌముఁడగు పరమాత్మ నారాధింపఁగడఁగెను. తోడనే, హృదయావేగము నడంపఁజాలని మహమ్మదీయ సైనికులా పూజ్యుని దర్శించి యా మహనీయునితోఁ బాటు దామును నా పవిత్రస్థలంబున మనసారఁ బ్రార్థింపవలయునని మిక్కిలి తత్తరపడిరి. కాని, సైన్యాధిపతి యనుజ్ఞ నొసంగకుండుటచే వారు విఫలమనోరథులైరి.

[illegible] సైన్యాధిపతి ద్వారము చెంత సుఖాసీనుఁడై వృద్ధుఁడగు [illegible] నాజ్ఞాపించెను. జరాభారపీడితుఁడై యుండిన ఖాను [illegible] నడగించుకొనుచు, దన రెండవహస్తమున నున్న కఱ్ఱ నూతఁగొని [illegible] కడకు, మెల్లగనే తెంచెను. సైన్యాధిపతిఁ గాంచినంతనే మోకాలూని వినయమునఁ బ్రణమిల్లెను. ఆతని తెల్లనిగడ్డమును, ఔదార్యమును సూచించు

సౌందర్యములను, తేజోవంతములగు నాతని యాకృతిని గాంచినంతనే, యాతనికి సైన్యాధిపతి యొక్క యుచితాసనంబు నొసంగెను. ఐహికవిషయములు బుద్బుదప్రాయములని విసర్జించి, ఏకాంతమున పరమేశ్వర పాదారవిందసేవాపరాయణుడగు నా ఖానును, అచ్చటి జనులెల్లరు నొక ఋషి వలెఁ బూజించుచుండిరి. ఐహిక విషయానురక్తులైయుండు జనులకు దూరముగ నుండఁగోరియే, యుమ్మహాత్ముఁడా నిర్జనప్రదేశమున నివసించుచుండెనని యెల్లరు నెంచియుండిరి. అత్యల్పకాలమున తెలివి తేటలుగల యాఖాను ఐహికభాగ్యము నాశించెనేని నిజముగ మొగలాయీ దర్బారునందు మహోన్నతపదవి నలంకరించియే యుండును.

ఆసైన్యాధిపతి సహితము ఖాను పూజ్యుఁడని గౌరవించియే యుండెను. కాని, మహారాణి శాసనమునకుఁ దిరుగు లేదుగదా! రాజాజ్ఞ యెట్టిదైనను సేవకుఁడు శిరసావహింపవలయునుగదా! కాని, ఖానును గాంచుగోలది, నూర్జహాను నాజ్ఞ యనుచితముగఁ గాన్పించెను. ఐనను, సేవకునకు స్వామి కార్యనిర్వహణమే ప్రధానసూత్రమని యెంచి, ఖాను నుద్దేశించి, సవినయముగ నాతఁ డిట్టులనెను. "ఆర్యా! మీకు శ్రమ కలిగింపవలసివచ్చినది, క్షమింపుఁడు. పాదుషావారి సెలవు ప్రకారము మాబోంట్లు మెలఁగవలయుఁగదా"

ఖాను — "పాదుషావారీ నిర్జనప్రదేశమున కరుదెంచిన వార్త కడచిన రేయియే నాకుఁ దెలియవచ్చెను. ఇంతకాలమునకు నేనుమ ఈప్రదేశమును ధన్యులమైతిమి. జగదీశ్వరుఁడగు సార్వభౌముఁ డీనగరము ప్రవేశించునా? పాదుషావారి దివ్యముఖారవిందంబు నొక్కసారి దర్శించుటకు నాడెంద మెంతయు నుత్తరపడుచున్నది. రాజా జీవగర రాజు మెప్పుడు ప్రవేశించును?"

సైన్యాధి — "ఆ సమాచారమేమియుఁ దెలియదు"

ఖాను — "అట్లైన మీ రందఱేల—"

సైన్యాధి — "నగరమును ముట్టడింపవలయుననియు, రాజద్రోహు లెవ్వరికి నెడమీయరాదనియు, పాదుషావారు నన్నాజ్ఞాపించియున్నారు."

తోడనే, ఖాను మిక్కిలి కలవరపడజొచ్చినదని యాతని వదనము తెలుపుచుండెను. "ఆర్యా! పాదుషావారిట్టిగల ఆజ్ఞాపింపవలయునా! నేనును మసీదునందు నివసించు ఫకీరును తప్ప యింకొకండనుగానే!

సైన్యాధి — "అయ్యా! అన్యథా తలంపవలదు. ఇయ్యది పాదుషావారి శాసనము."

ఖాను — "మార్వాడైన వారలకుం బోలెడా?"

సైన్యాధి — "ఎవ్వరు బోరాదు."

ఖాను — "అయ్యా! అధిక భయభక్తులతో మెలంగు నావంటి సేవకునిపై నిట్టి కఠినశాసనముం బ్రయోగింపనేల!"

సైన్యాధి — "ఆర్యా! నేనెఱింగింపజాల క్షమింపుము. మఱియు, పాదుషావారి యాజ్ఞయగుటచే నేను మిమ్ము గొన్ని ప్రశ్నలడుగ వలసియున్నది."

తోడనే తన యిరుకేలను నెత్తిపై నిడికొని, ఖాను కడువినయముగ నిట్లుపలికెను. "స్వామిభక్తిపరాయణుండగు నీసేవకుండు యేలినవారి యాజ్ఞ శిరసావహింప సంసిద్ధుండై యున్నాఁడు, సెలవిమ్ము."

సైన్యాధి — "ఆర్యా! యథార్థ మెఱింగింపవేడెద; నీవును మార్వాడీయనుగాక, యీ ప్రదేశమున నింకెవ్వరున్నారు?"

ఖాను — "నా సేవకుఁడు మహమ్మదు జాన్, సేవకురాలు హమీదాయు నాతోబాటు నివసింతురు."

ఖానుయొక్క ముఖలక్షణములబట్టి యాతని మనోభావముల నరయఁ గోరిన యా సైన్యాధిపతి యాతని మోముపైఁ గడుతీక్ష్ణముగ దృష్టినిల్పి, మగుడ నిట్లు ప్రశ్నించెను. "మఱియెవ్వరులేరా! నీవు చెప్పినది నిక్కముగ యథార్థమేయని నేను విశ్వసింపవచ్చునా?"

తీవ్రస్వరంబున విస్పష్టముగ ఖాను ఇట్లు పలికెను —

"అయ్యా! నే నీనగరమున చిరకాలమునుండి నివసించుచున్నాఁడను. నే నెఱుంగకుండ నిచ్చోట నెవ్వరు నివసింపఁజాలరు. ఈ గృహమునందు నే నెవ్వరిని గాంచి యెఱుంగను."

సైన్యాధి — "ఉమ్రావ్ సాహెబ్! వినోదమున కివి యాడదగదు. మహోపద్రవమునఁ జిక్కుపడెదవు సుమా!"

తోడనే ఖాను ముఖ మెఱ్ఱబాఱెను. "ఈ ఖాను అసత్యమాడి యెఱుంగఁడని పాదుషాగారే యెఱుంగుదురు."

సైన్యాధి — "నీ గృహమున మఱియొక పురుషుఁడు నివసించుచున్నాఁడని మాకు సప్రమాణముగాఁ దెలియవచ్చినది.

ఖాను — "అది పట్టి యబద్ధమని నేను విన్నవించుచున్నాఁడను."

సైన్యాధి — "సత్యాసత్యములు వెంటనే విశదము కాఁగలవు. మఱియొకమాట. నీకుమార్తెయో, నీమనుమరాలో కూడ నీగృహమున నివసించుట లేదా?"

ఖాను — "లేదు."

సైన్యాధి — "ఆబాలిక నీకుమార్తె కాకపోవచ్చును. నీకు సంబంధమే యుండకపోవచ్చును. నీ యిరువురు సేవకులలో నెవ్వరికైన బంధుగురాలై యుండవచ్చును."

ఖాను — "నా సేవకుల బిడ్డయైన నే నెఱింగియుండనా!"

సైన్యాధి — "అట్లైన నెవ్వరు లేరనియే వాదింతువా!"

ఖాను — "ఎవ్వరు లేరనియే చెప్పుచున్నాఁడను."

సైన్యాధి — "నీ సేవకు లిర్వురుతప్ప మఱియెవ్వరు నీగృహమున లేరా!

ఖాను — "ఉన్నయెడల, నీవు కోరినంతనే యెఱిఁగింపనా? వేల దాఁచి పెట్టుదును!"

సైన్యాధి — "నాకేమి తెలియును! ఈ నగరమును కఠినముగాఁ

పరిశోధింపవలయునని పాదుషావారు ఆజ్ఞాపించియున్నారు. చేపలకై సముద్రముఁజొచ్చి, వలవైచి, శోధించు జాలరిచందంబున, నే నీప్రదేశమున మూలమూలల శోధించితిని. యథార్థ మప్పుడైన బయల్పడునుగదా! నీవింకను నందెవ్వరు లేరనియే వాదింతువా?"

ఖాను — "నేను మొదటనే యెఱింగించి యుంటినే."

సైన్యాధిపతి యొక్క క్షణమూరకుండి మెల్లగ నిట్లనెను.

"షాజాదాఖరీము యిందు దాగియున్న విషయము నింకను దాచెదవా?"

తోడనే, పిడుగుపడిన పగిది వృద్ధుఁడు ప్రాన్పడి విస్మయాశ్చర్య పరవశుఁడై యిట్లనెను.

"షాజాదాఖరీమా! షాజాదాఖరీమే యిందు దాగియున్నాఁడా!"

సైన్యాధి — "అవును. మా కట్టి సమాచారమే తెలియవచ్చినది"

ఖాను — "అసంబద్ధము! అసంభవము! నాకుఁ దెలిసియుండదా!"

సైన్యాధి — "నీ వెంత దాచినను దాగునా! సర్వము నీ వెఱింగియు, నెఱుంగని యట్లు లేల నటించెదవు?"

తోడనే, ఖాను ఆగ్రహపరవశుఁడాయెను. ఆగ్రహము దుర్భరముగ నుండుటచే నాతని మొదలు గడగడ వడంక, గద్గదస్వరమున నిట్లు పలికెను.

"సైన్యాధిపా! వృద్ధుఁడనగు నన్నీ తెఱంగున నవమానింపవలయు నని పాదుషావారు నిన్నాజ్ఞాపించిరా యేమి!"

సైన్యాధి — "పాదుషా నా కట్టు లాజ్ఞాపింపలేదు; కాని, ఆ బాలిక గురించియు, షాజాదాఖరీము గురించియు, నీ వెఱింగింపవేని, నిన్నుఁ దమ శిబిరమునకుఁ బంపవలయునని పాదుషావా రాజ్ఞాపించియున్నారు."

ఖాను — "పాదుషావారియాజ్ఞ యమోఘము. కావున, నేనిదె నాగృహమున కేగి సముచితప్రయత్నము లొనరించుకొని, రాజేంద్రుని పాదారవిందములకుఁ బ్రణామములైన ననుజ్ఞ దయచేయుము."

అని పలికి, యాతఁడు లేవఁబోయెను. కాని, సైన్యాధిపతి యాతని

వారించి యుద్ధము మానెను.

"అయ్యా! మా మహారాజుగారి ఆజ్ఞ [illegible] ప్రకారము [illegible]."

ఖాను — "నేను [illegible] దేమి?"

సైన్యాధి — "నిజము. క్షమింపుడు. మా మహారాజుగారి ఆజ్ఞ అట్టిది కాదు గదా!"

ఖాను ఒక్కింత ధర్మవిచారము చేసెను. ఐనను, మహోగ్రహము గలవాడగుటచే భీతిచెందక ధైర్యముగ నిట్లు పలికెను. "మహారాజుగారి యాజ్ఞ [illegible] కాని, నా ప్రాణము తల్లడిల్లుచున్నది. నా సేవకులను [illegible] దయచేయుడు!"

సైన్యాధి — "ఓయీ! ఇంకను నీ [illegible] మహారాజుగారిపై కుట్రలాచరించుచున్న కారణమున నీ సేనకు లిప్పుడు బంధితులై యున్నారు."

ఖాను — "మహారాజుగారిపై కుట్రలా! మహారాజా, మహాప్రభూ, ఖానును బంధింపబడితినా? సైన్యాధిపా! నా కేమియు [illegible] కున్నది. సర్వము గమ్యముగ [illegible]!"

సైన్యాధి — అయ్యా! క్షమింపుము. ఆ విశేషంబు నాకును గ్రహింపరాదు."

ఖాను — "నా సేనకు లిప్పుడెచటనున్నారో దయను [illegible]."

సైన్యాధి — "వారిప్పుడు బంధితులై యున్నారు. వారిక వధింపబడుదురు."

పిడుగువంటి యీ వార్త నాలించినంతనే ఖాను అదరిపడెను. ఖాను ఎంత ధైర్యస్థైర్యములు గలవాడైనను, ఎంతటి మహోగ్రహము గలవాడైనను, ఎంతటి యుపాయ ధురీణుడైనను, ఆవార్త వినిసహింపజాలనివాడాయెను. వివిధాలోచనలావృత్తమై [illegible] గలంచివైచు చుండెను. కాని, తుదకు వివేకవంతుడగుటచే తన యాలోచనా సరణులకై [illegible] సైన్యాధిపతి [illegible] [illegible]

[illegible]

సైన్యాధి — "[illegible]"

ఖాను — "[illegible]"

సైన్యాధి — "[illegible]"

ఖాను — "[illegible] నేను కూడ [illegible]"

సైన్యాధి — "[illegible]"

ఖాను — "[illegible] అంత్యకాలమున [illegible]"

[illegible] వినవచ్చెను. "[illegible]! [illegible]!"

[illegible]

[illegible] నాతని [illegible] సైన్యాధిపతి తదేకధ్యానముతో [illegible] నాతని లలాటముఁ [illegible]. దెబ్బయొక్కింత గట్టిగ తగులుటచే, [illegible] నాసికయందుండి రుధిరము ప్రవహింపఁజొచ్చెను. [illegible] తనవదనముఁ [illegible]

కొనుము "ఖబర్దార్" యని యరచుచు, [illegible] దక్షిణపాటులతో పలకరించవలెను. [illegible] నాయకుని యాజ్ఞననుసరించి [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] సర్వదా [illegible] గోచరమాయెను. శరీరము నొప్పులచే గాయములై యుండిన సైనికుల తోడనే హుషారుగా [illegible], [illegible] [illegible] కాని, ఎంత ప్రయత్నించినను [illegible] [illegible] [illegible]. కాని, బాధచేతను, అవమానముచేతను క్రోధముతో క్రమ్మబడిన [illegible] సైన్యాధిపతి [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] సైన్యసాధనములు [illegible] [illegible] [illegible].

అంత మహాసైన్యాధిపతి [illegible] సైన్యవిభాగము నుద్దేశించి, సలహాలు [illegible] [illegible] [illegible] [illegible] యాజ్ఞాపించెను.

తనను [illegible] [illegible] మహాసైనికులగాంచి ఖాను [illegible].

"అయ్యలారా! [illegible]. నేనిదే [illegible]."

వృద్ధుఁడంత [illegible], సైన్యాధిపతి నుద్దేశించి యిట్లనెను.

"నా సేవకుల నొక్కసారి నే జూడవచ్చునా?"

[illegible] [illegible] [illegible] యా దళవాయి "వలదు, వలదు" అని గర్జించెను.

ఇంత [illegible] సైనికులవెంబడి ఖాను నిర్గమించెను.

అనంతర మహాసైన్యాధిపతి తన సైనికుల నుద్దేశించి యిట్లు పలికెను. "సైనికులారా! మన [illegible] మహాకార్యము నిర్వర్తింపనై తెంచి యున్న [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible]. [illegible] [illegible]

గుంపులు గుంపులుగా చేర్చుడి. యీ ప్రదేశమంతయు మూల మూలలు పరిశోధింపవలయును. ఇందలి ప్రతిమార్గమును ప్రతిగృహమును తెన్నుగా పరిశీలింపవలయును. శిధిలగృహమును విడువరాదు. నిర్జనప్రదేశమని యేమరియుండరాదు. ఒకబెత్తెడు నేలనైన విడువక బహుజాగరూకతతో నీ ప్రదేశమంతయు శోధింపవలయును. వీరికి దెవ్వరైన గోచరింతురేని, తక్షణమే బంధించి కొనిరండు. బంధించుటకు నవకాశము లేనియెడల వెంటనే సంహరింపుడు.

"అష్యులారా! రయంబున పొండు! మీకును నాకును యశము నముపార్జింపుఁడు!"

తన సైనికుల నాతెఱంగున హెచ్చరించిన ముహూర్తమునకే, మర్కటముం బట్టబోయిన సైనికులు భగ్నమనోరథులై యేతెంచి శిరములు వాల్చి, ఖిన్నులై యతి దైన్యముగ నిట్లు విన్నవించిరి. "హుజూర్! ఎంతయో వెదకితిమి, ఎంతయో శ్రమపడితిమి. కాని ఆకోఁతి మాకండ్లలో దుమ్ముకొట్టి పాఱిపోయినది. చెప్పుటకు సిగ్గుగ నున్నది. కాని, మేమేమి చేయఁగలము!"

గుగ్గిలము చల్లిన యనలమువలె నా సైన్యాధిపతి యాగ్రహము సహస్రాధికమగుటచే, నాకలిగొన్న సింహమువలె నిట్లు గర్జించెను. "మూఢులారా! మర్కటమేమగును! మంచువలెఁ గరగిపోవునా! లేక పక్షివలె నెగిరిపోవునా! ప్రాణములపై నాసకలదేని, ఆమర్కటాధముని జంపి మఱియు రావలయును. ఇతర సైనికులకుఁ గూడఁ దెలియునట్లు "మర్కటము నెవ్వరు గాంచినను, తోడనే కడతేర్పవలయు" నని చాటుఁడు పొండు."

అట్లు లనాజ్ఞాతులై సైనికులు వెంటనే వెడలుటకు మాఱుగ వెలవెలఁబోవుచు, నొకరి నొకరు తిలకించుచు, మౌనము పూని మిన్నకుండిరి. సైన్యాధిపతి మఱల నిట్లు గర్జించెను. "బుద్ధిహీను

లారా! కొయ్యలవలె నేల మిన్నకుండెదరు? నోట నాలుకలు లేవా? మీరేమైనఁ జెప్పవలసియున్న యెడల సత్వర మెఱింగింపుడు."

అంత వారందఱిలో ధైర్యవంతుఁ డొక్కఁ డొకఁడు సాహసించి, ప్రాణములు బిగఁబట్టి, ముక్కలి తడబడుచు, నిట్లు పలికెను. "హుజూర్! క్షమింపుడు. దయ్యముల సంగతి కేవల యబద్ధము కాదు."

సైన్యాధిపతి యాగ్రహము తోడనే ద్విగుణీకృతమాయెను. అంత నాతఁ డుగ్రుఁడై జలధరమువలె నిట్లు గర్జించెను. "ఓరి దౌర్భాగ్యులారా! మీరేమి కాంచిరి?"

సైనికుఁడు—"హుజూర్! ఏమని చెప్పుదును! ఆమర్కటమును బట్టుటకై మేము వణఁకుచుంటిమి. మేము మరల గాంచునప్పటికి అయ్యది మర్కటము కాదు!"

సైన్యాధి—"అట్లయిన నయ్యది మర్కటము గాదందువా యేమి?"

సైని — "మహాప్రభూ! మీరనన్యథా తలంప రాదు. మేము కండ్లార గాంచియుంటిమి. ఆయద్భుతముఁ గాంచిన గాని యెవ్వరు విశ్వసింపరు. నేజెప్పునది యసత్యమేని, యిందెవ్వరి నైనఁ బరీక్షింపుడు."

సైన్యాధి — "ఓరీ! మాటలచేఁ గాలహరణ మొనరింపక విషయ మెఱింగింపుము."

సైని — "దేవా! చిత్తగింపుము. ఆమర్కటము కొంత దవ్వేగిన పిమ్మట నొక గృహోపరిభాగ మారోహించి మేము కాంచుచుండగనే పండ్రెండేండ్ల బాలికగాఁ బరిణమించినది."

సైన్యాధి — "అట్లైన నా బాలికనే యేల పట్టరైరి?"

సైని — "మేమాక్షణమే సమీపస్థానమున కేగఁ బ్రాకితిమి. మాతోడి వారు కొందఱు గృహము చుట్టుఁ గావలి యుండిరి. ఆవింత జంతువు మమ్ము దప్పించుకొని యెటు పోవుటకును వీలు లేకుండునట్లు సముచిత ప్రయత్నము లొనరించి యుంటిమి; కాని, దేవా! ఏమని విన్న

వింటిమి. అయ్యది మాట కానరాదేమి! ఎంతయో క్రోధోద్దీప్తుండ
నైయుంటిమి. కాని వాని జాడకైనను గానరాక పోయెను!”

క్రోధానలజ్వాలలు దేహమును దహించివైచుచుండుటచే, నామహామంత్రియగు వీరుఁడు పండ్లు పటపట గొఱికి మెల్ల నిట్లు వక్కాణెను “ఓరి బుద్ధిహీనుఁడా! ఈనగరమం దనేకులు ప్రచ్ఛన్న వేషధారులై, యిందందు దాగి యున్నారు. ఇందు అనేక రహస్య మందిరములును, గుప్తమార్గములును, సురంగములును గలవు. వానిలను కష్ట దుష్టాత్ములెందరో దాగియుందురు. కావున వారు భూతము లనియు, పిశాచములనియు, భ్రమింపక, మూఢమూకలు సహస్ర నయనములతోఁ బరికింపుఁడు. ఎవ్వరైననీ నగరమునుండి తప్పించుకొని పో జూతురేని వారిని తక్షణము బంధించవలయునని యెల్లరకుఁ దెలియఁ జేయుఁడు. నేను మాత్రమీ చింత లేక యుచితకాలమున నిద్ర గలిగియుందును.

సైన్యాధిపతి దీర్ఘోపన్యాసమంతయు నిరర్థకమాయెను. ఆరా-టము నిజముగాఁ బిశాచగణములలోనిదే యని వారు దృఢముగ విశ్వసించిరి. దయ్యము కాదేని, చూచుచుండగనే వానరము నరరూపమెట్లు దాల్చును! సహస్రనయనములతోఁ గాంచుచుండగనే యెట్లు లదృశ్యమగును! గాలిలో బుట్టి గాలిలో సంచరించు భూతములు తప్ప రక్తమాంసములు గల జీవులీ తెఱంగున సంచరింతురా! ఫతేపూరు సిక్రీనగరమునందలి దయ్యములను గుఱించి వారింతకు ముందు వినుచునే యుండిరి. నేఁడు వారు ప్రత్యక్షముగాఁ గాంచిరి. ఇంకను విశ్వసింపకుండు టెట్లు!

ఆకారణమున నాసైనికులు యథార్థముగ భయభ్రాంతులైయుండిరి. కాని సూర్యభగవానుని సాహాయ్యముండుటచేతను, యధికారి యాజ్ఞ నెరవేర్పకున్నచో కలుగు మహోపద్రవము నెఱింగిన వారలగుటచేతను నాసైనికులు కార్యార్థులై నలుదిశలఁ బరుగిడ జొచ్చిరి.

అంత నాసైన్యాధిపతి మౌల్వీని గలుసుకొనుటకై బయల్వెడలి యిట్లు చింతింప దొడంగెను.

"మౌల్వీల ప్రభ యీకాలమున నెంత హెచ్చినది! దైవాంశ సంభూతుఁడై మతమును భద్రముగఁ గాపాడవలసిన పాదుషా యీ తెఱంగున బ్రవర్తించుచుండ, నన్యథా యెటులుండును! పరమాత్మునకుఁ గాలోచితముగ ననుదినము ప్రార్థనల నొసంగవలసిన పాదుషా దినమున నొక్కసారియైన మతానుసారముగ బ్రార్థింపఁడే! ఆదర్శప్రాయుఁడై మెలఁగవలసిన మహారాజు ధర్మవిరుద్ధముగ నిట్లు ప్రవర్తించుచుండఁగనే దైవభక్తి తత్పరులగు ముసల్మానులు ఫకీరులను మౌల్వీలను దైవమును వలె నమస్కరించుచున్నారు. ఈకారణముచేతనే యీమతాచార్యులత్యంత గౌరవమును, ప్రతిష్ఠను, పలుకుబడిని గడించి యున్నారు. వీరిగర్వమున కిదియే కారణము. ఈమౌల్వీయెంత గర్వించియున్నాఁడు! నారాక నెఱిఁగియు నన్ను దర్శింపకున్నాఁడే! సార్వభౌమున కీవిషయము నెఱిఁగించినను, ప్రతీకార మొసఁగక "ఓయీ! అఖిలధర్మార్థకోవిదులగు ఫకీరు లట్లు ప్రవర్తించినను, మనవంటి మానవులు సహింపవలదా?" అని పలికి మందహాస మొసఁగును. ఇఁక మాకు గౌరవమెక్కడ? గౌరవము లేని యధికారిత్వ, బరువుమోయు గార్దభమునకు భేదమేమి! ఈశ్వరము! అధికమతావేశపరుఁడగు వాఁడు అచిరకాలమున సామ్రాజ్యాధిపతియైనచో నీమొగలసామ్రాజ్యము నిశ్చయముగ తుత్తునియలగును!"

నడుచుచు జింతించుచుఁగొలది యున్నదేశమధికమగుటచే నాతఁడా కడపటి వాక్యము నొక్కింత బిగ్గరగా బలికెను. తోడనే, ఎవ్వరో యాతని వెనుక మెల్లగనిట్టులనిరి.

"ఈసామ్రాజ్యము నిజముగానే విచ్ఛిన్నమగును."

అకస్మికముగ బెబ్బులిని గాంచు పాంథుని చందంబున యదరిపడి

సైన్యాధిపతి వెనుకకు మరలెను గాని, ఆ కోటలో పదికిరావలసిన ఎవ్వరు గానరాకుండిరి! నాకిప్పుడు గోచరించిన సాంధ్యపు మసక చాటుననుండు దిబ్బగాడనవో? స్వప్నమా? కాని, ఎవ్వరు గానరారైరి. స్వప్నాతీతమైయుండిన దూరమున కలవరపాటున్న కొత మాటలే గుర్తింపగలను. "ఏమి! నేను భ్రాంతి జెందియుంటినా! ఛీ! భ్రమయెట్లగును! నేను చక్కగయుంటినే. అట్లు ఉత్కృష్టముగ వికసించు స్త్రీయువతులు సంబంధమగు, ఇయ్యది భ్రమ కాదు. దయ్యములు కాదు. ఇందెవ్వరో అంతరమనుష్యులుకూడ నివసించియున్నారు, శంక సందేహింపరాదు. వృక్షపు తగు సలబడుటాను ఎంత మోసగాడను! నాకు మోసము వారినే గొట్టుగాక! ఇందెవ్వరు నివసించిన నేమి? అవసరమగు నేని తామందరము లసిట్లుంటిమి బడ గొట్టక, పురాణులు సహితము వెల్లగించెను. అప్పుడైన నీమహాత్ములు తిప్పించుకొనగలరు!"

అతడట్లు తలపోయుచు శక్తిని సమీకరించుకొని గోరి సమీపించెను. అచట నెవ్వరు గానరాకుండిరి. అనంతర నొక చిన్న మందిరముండెను. అచటికేగ పరికింప నెవ్వరో నల్లకంబళ్ళంతయు ముసుగువైచికొని నిద్రించుచుండినటులుండెను. "అయ్యా! నీవెవ్వడవు; మాల్వీసాహేబు ఎచట నుండునో చెప్పగలవా!" అని బిగ్గరగ నా సైన్యాధిపతి ప్రశ్నించెను.

అంత నాపురుషుండు పడుకొనియున్న తనకరముచే ముసుగు సడలింప దీర్ఘముగు తెల్లని గడ్డమును దివ్యతేజముతో ప్రజ్వరిల్లు వదనమును సైన్యాధిపతికి గోచరమాయెను. అతడే మాల్వీయని తోడనే గుర్తించి జ్వరపీడితుండయ్యు నాతండే కోకినై యున్నందులకై సేనాని మిక్కిలి వగచెను.

దీర్ఘముగా నిట్టూర్పువిడిచి ఎంతయో ప్రయత్నించి మాల్వీ యిట్టులనెను. "అయ్యా! జ్వరము - జ్వరము - దయచేయుండు!!"

సైన్యాధి — "ఆర్యా! మీరు ఒంటరిగానున్నారే. ఉపచారము లెట్లుజరుగును ? ఎంతకష్టము ! ఎంతవిచారము!"

మాల్వీ — "ఫకీరు, ఫకీరునకు అల్లా తోడు."

సైన్యాధి — "ఆర్యా! బాదుషావారి యాజ్ఞననుసరించి నేను సైన్యసమేతుడనై యరుదెంచి యుంటిని మీ కెఱింగియే యుండునుగదా!"

మాల్వీ — "బాబా! ఎఱుంగుదును. అనవసరముగొమ్ము.

సైన్యాధి — "ఆర్యా! మీకు సలయు సేవోపచారములొనరించుటకై యెవ్వరి నైనను బంపెదను. ఆజ్ఞదయచేయుము."

మాల్వీ — "బాబా! ఫకీరునకు ఉపచారములేల? అల్లాయే సాక్షి. నీవు శ్రమపడవలదు.

సైన్యాధి — "ఆర్యా! నీకు శ్రమకలిగింపరాదు. కాని, యొక్కింత ప్రశ్నింపవలసియున్నది. క్షమింపవేడెద."

మాల్వీ — అట్లైతే కానిమ్ము."

సైన్యాధి — "ఇంటెవ్వరైన దాగియున్నారా?"

మాల్వీ — "లేరు; దాగియున్న నేనెఱిగియుందును."

సైన్యాధి — "సలబతుఖాను జతని సేవకులిద్దఱుదప్ప ఇంకను మఱియెవ్వరు లేరా?"

మాల్వీ — "నేనుదప్ప మఱియెవ్వరు లేరు.

సైన్యాధి — "పశులెవ్వరు లేరా?"

మాల్వీ — "నేనుతప్ప ఇతరులెవ్వరు లేరు."

సైన్యాధి — "అయ్యా! దయ్యముల గురించిన విషయములను మీరు విశ్వసింతురా!"

మాల్వీ — "వట్టిభ్రమ, మిథ్య."

సైన్యా— "నాకిక సెలవుదయచేయుడు. శ్రమకలిగించితి, క్షమింపుడు."

అనుగ్రహమువిడి ప్రణామము మొనరించుచు సైన్యాధిపతి యిట్లు

చింతింపఁ దొడంగెను.

" ఈ ఫకీరు సహితము నన్ను మోసపుచ్చుచుండునా? ఐహికవిషయము లన్నిఁ త్యజించి నిరంతరము దైవధ్యానిమగ్నుఁడై యుండు ఈ ఫకీరున కేమి కావలయును. ఇచట జరుగు రహస్యముల నెటుఁ దెలుసుకొనంగలిగి వచ్చును. ఎట్టులైనను ఇందలి రహస్యములను భేదింపవలయును; దాఁగికొనుడు కుమారుల్లారా నీవల కేగవలయు " నని పలికి, ఆసేనాని యేలనో, ఛంగున లఘించెను!

౪

సైన్యాధిపతి యాకస్మికముగ నట్లు లఘించుటకు దగినంత కారణము లేకపోలేదు. అతఁడు కార్యాలోచనాపరుఁడై, మైమఱచి నడచుచుండ క్రూర విషసర్ప మొకటి తనను గలియఁబడినదై సమీపించి "బుస్సు" మనినట్లు లాతనికి వినిపించెను. ఆశబ్ద మతిభయంకరముగ నుండెను. త్రొక్కఁబడి కడుఁగనలి దుర్దాంత క్రోధావేశంబున గసిబిసి కొనఁగడంగు కాలసర్పముయొక్క 'బుస' వలెనుండెను. అట్టి మహాసంకటసమయమున నెంతటి ధైర్యశాలియైనను భయవిహ్వలుఁడు కాకుండునా? ఆసేనాని యొడలంతయు గంపించెను. చెమ్మట ఉవిరళముగ స్రవింపఁజొచ్చెను; రుధిరము ఘనీభవించెను. మృత్యుదేవత సహితము కడుభీకరాకారముతో నాముహూర్తమున గోచరించెను.

సైన్యాధిపతి యనుగు మహాత్మునటోకే పిఱికిపంద కాఁడు. అతఁడనేక రణరంగముల నారితేఱిన మహాశూరుఁడు. కావున నొక్క నిమేష మాత్రమున సేద దేఱి, వీరపురుషోచితముగఁ దన యొరనుండిన కరవాలము నూడదీసి, ఆవిషోరగమును నఱుకఁబోయెను. కాని, ఆపన్నగము వెంటనే యదృశ్యమాయెను. ఇటునటు, నెంతవరికించినను గానరాకుండెను. సర్పమే కాదు, జాడలైనను గానరాకుండెను.

కావున, ఆ నిర్జనప్రదేశమున భయంకరమగు అరణ్యము యొక్క ఆబ్బురము కాంచియు, తను సగర్వముగ నుండిన యుద్యానదేశము నడచెందో యువతి దాగియుండినదియు నెంచి మరల బ్రయాణ మొనరింప దొడంగెను. సర్వ్వని సైనికుల కోలాహలము వినరాకుండెను. వారిని శీఘ్రముగ గలిసికొనగోరి యాతండతి రయమున బోసాగెను. తన వెనువెంట నెవ్వరో యడుగిడుచున్నట్లు తోచుటచే నాతండులికిపడి వెనుకకు మరలెను, కాని యెవ్వరు గోచరింపకుండుటచే నాతండు శీఘ్రతరముగ బోసాగెను. అతండంత రయమున నేగుచుండినను తోడునీడవలె నెవ్వరో వెన్నాడుచుండినట్లే యుండెను. తోడనే, ఆతని హృదయము కంపించెను. ఎంత పరికించిన నెవ్వరు గానరాకుండుటచే నాతండు శత్రులెవ్వరో యచ్చటి ప్రదేశమున నుండియుండిరని వితర్కించి, సమాధాన పఱచికొని, ధైర్య ద్వితీయుండై సాగుచు బోసాగెను.

అంతలోనికి ఒక కోమలాంగి మృదుమధురకంఠస్వరము విన వచ్చెను. మార్గాయాసముచే డస్సియు, మార్గమధ్యమున జరుగుచుండిన వైపరీత్యములచే గలంగియు నుండిన యాతనికి ఆమృదుమధురగానరవము మిక్కిలి యానందదాయకముగ నుండెను. తన ప్రయాసమంతయు నాతడు మఱచిపోయెను. ఆకలకంఠి యెవ్వతెయో కాని చక్కని కిన్నెరగూడ వాయించుచుండెను. ఆ గానమెంత మనోహరముగా నుండినను టోకీ కార్యసాధనాయత్తచిత్తుండై యుండుటచే నిట్లు చింతింపం దొడంగెను. "ఈ నగరమున నెవ్వరు లేరని యింకను నెట్లు అనదగును?"

సుందరాంగి యెవ్వతెయో తన గానకళానైపుణ్యము నెంత నిర్భయముగా బ్రదర్శించుచున్నది! మహాసైన్యసమేతులమై, తద్రహస్య విచ్ఛేదమునకే మేమరుదెంచి యున్నను, ఈస్త్రీ సరకుంజేయకున్నదే!

కానిమ్ము ఆగకోనున తీర్థమెందునానో, గ్రామము నిచ్చెదను! నీ దురాత్మృతిక నిటు పోదును!"

అనగా చెప్పుచుండ జాలించి, ఇదిగాని జేయుచుగాని లోకేశ్వరా మందిరముఁ బ్రవేశించెను. ఆ మందిర ద్వారము ప్రాకారముఁ దెఱచియే యుండెను. ఆక్షణమున శిలాకారములుండియు మనుష్యసంచార మింతయైన తెలియంగున ఘోరనిశ్శబ్దమై యుండెను. దిక్కులన్నియు జేరి చెందినను సందడి పూర్ణగంభీరమై నిశ్శబ్దముగఁ బడియుండెను. అట్టి శూన్యగేహమును బరికించుకొలది, మనోవేదనయు నాశ్చర్య సాధకము కాజొచ్చెను. కాని, ఆ పాపోపహత గానామృతము మాత్ర మవిచ్ఛిన్నముగ నాతని వీనులకు వినోదించుచునే యుండెను. ఆ గానము ప్రక్కనుండిన గదినుండి బయల్వెడలుచుండెనని గుర్తించి సైన్యాధిపతి యందుఁ బ్రవేశించెను. కాని అందెవ్వరు గానకుండిరి. గానామృతము కురియుచునే యుండెను. అదెప్పటి ఆ ప్రక్కనుండిన గదినుండి వెలువడుచుండినట్లు తోచుటకు తోచెను. తోడనే "ఉవిరాత్రి నమ్ము ప్రవేశింపుచు విందొనరించువారెవ్వరు" అని బిగ్గరగ ప్రశ్నించుచు, నాతఁడందుఁ బ్రవేశించెను. కాని, ఆమహాశ్చర్యమును విస్మయము నేమని వర్ణింతుము! అందును నెవ్వరు గానరాకుండిరి! ప్రత్యుత్తరమైన నొసంగరైరి. "ఈ గానము చేయుచు వారెవ్వరు" అని యాతఁడు పలుమారులు బిగ్గరగ నఱచెను. అంతట నా గానారవము ఎదుటనుండిన గదినుండి రాజొచ్చెను. ఆసైన్యాధిపతి తోడనే శర వేగమున నందుఁ బ్రవేశించెను. కాని, అందును నెవ్వరుఁ గానరాకుండిరి. గానారవము మాత్ర మింకను కర్ణపర్వమొనరించుచునే యుండెను. తాను వీడిన మందిరమునుండియే యాగానము మరల విస్పష్టముగ వెలువడజొచ్చెను! ఆతఁడా మందిరము నప్పుడే శోధించియుండెగదా! మనుష్యు లెవ్వరుఁ గానరాకుండుటయే గాక మనుజుల జాడలైన గాన

కాకుండెనే! ఐనను, కార్యము వల్ల [illegible] రేవు దిగావుడు రావని తోఁచి, ఆతఁడు మరల [illegible] జాగ్రత్తను అందుకొన్నాడు లేదు. గానారంభము [illegible] విస్తృతముగను [illegible] జరుగుచునే యుండెను.

మహమ్మదుకు లోకికమంత కొంచెమైయు, పెక్కు రణరంగముల వన్నెగాంచిన మహాశూరుఁడగుటచే [illegible] మాయలవలె నుండిన [illegible] దైవశక్తియును గాంచుకొలది [illegible] భ్రాంతి కొనఁగలెను. ఆతఁడు [illegible] విశ్వాసములని [illegible] భ్రమించు భీరుఁడు కాఁడు. ఐనను, అందెవ్వరు గానరాకుంటచే [illegible] విభ్రాంతుఁడై [illegible] ప్రశ్నించెను. "చూడఁబోడ, [illegible] ముల గుఱించిన కథలు కేవలము కల్లలు కావని [illegible] నమ్ముచున్నవి!"

అంతలో నావికుఁడు హఠాత్తుగ భయవిహ్వలుఁడై [illegible] "అల్లా! యల్లా!" యని [illegible] శరవేగమున నావ [illegible] నుండి యావలకుఁ బరుగిడెను. కారణమేమి? "దయ్యములఁగుఱించిన కథలు కేవలము కల్లలు కావు" అని యనుచుండఁగనే, యొక [illegible] మాతని వెనుకనే, పెరలుఁగులతోఁ గడు భయంకరముగా [illegible]. ఖరకంఠ నినాద మెంత ప్రాప్తముగ [illegible] యుండును. కాని, కానరాని యాకారమొక్కటి [illegible] వేయు మదంగులు కఠోరముగను, భయంకరముగను నుండెను. సాధారణపు మనుజుఁ డా భయంకర నినాదము విననంతనే తప్పక మూర్ఛిల్లును. మహమ్మదుకు ధైర్యశాలి యగుటచేతనే యీవంక రాఁగలిగెను. కాని, అతని సర్వాంగములనుండియు చెమ్మట లవిరళముగ స్రవించుచునే యుండెను. విశేషాయాసముచే నాతఁ డింకను [illegible] రొప్పుచు [illegible] పోలుచునుండ, నాయుదరమునుండి కోమలాంగుల యవ్యక్త కలకల నినాదములును, పరిహాస సూచకంబులగు నవ్వులును

ఘల్లుఘల్లున బడద్వారమెను. తోడనే, ఆతని కంఠస్వరము ప్రతిధ్వని వినాయెను. పెద్దదియుండిన ధైర్యముగూడ యానాటివలె ఖూన్నిగ గరగిపోవుచును. ఆ శూన్యాగారము ప్రదేశమును విడచి దివ్యదర్శనాల్లో పోయెను. తటాలున నోటి, సింహద్వారముదాటి ప్రవేశ గృహమున దెన్ని రెమా చెన్నాయనుచుండెనో యాతని నాతని నాటకము వేగముగ సింహద్వారము దెసకు బరుగిడ జొచ్చెను. అతడు దట్టు పరిగిడునంతకాలము దన వెన్నరో వెన్నాడుచు, చప్పటులు చప్పుడు కేకలు సల్పుచునుండెను, కాని, తిరిగి చూచుట కాతనికి ధైర్యము లేకపోయెను. ఎట్టకేలాతడు ప్రధానసైన్యవిభాగముండిన ప్రదేశమును బ్రాణములతో జేరెను.

తమ సైన్యాధిపతి దైన్యావస్థగాంచిన సైనికులు తెల్లబడి యొకరి వదనము నొకరు తిలకింపదొడగిరి. అంతట సైన్యాధిపతి యొకటిచే బ్రతికియుండు సాహసమును జూపక, అతడేమి చెప్పనో వినుటకై తత్తరపాటుతో నిరీక్షించుచుండిరి. తన సైనికుల మానసమును వెంటనే గుర్తించి, తన కర్తవ్యస్థితిని దాచుకొని యాతడు లజ్జించి, సభలో ప్రశాంతముగనే తన దేహమునకు బలము గలిగినటుల కనిపించి ప్రశ్నించెను. "సైనికులారా! ఎవ్వరైన నిటు వచ్చెదరా?"

సైనికులు వెలవెలబోయి యొకరినొకరు గాంచదొడంగిరి. అందు నొక్కడు తెగువజేసి యిట్లనెను "అయ్యా! ఎవ్వరును రాలేదు."

సైన్యాధిపతి — "నేను పొరబడితినా యేమి! నా వెంట నెవ్వరును రాలేదా! సరే! మీరందరు ఈ ప్రదేశమును గమనించి ముగ బరిశోధింపవలయును, అందు యెవరైన లక్షించియుంటిరా."

సైనికులు — "దేవా! ఈ నగరమునందలి గృహములన్నియు శోధించియుంటిమి. అన్నియు ధూళితో గప్పబడియున్నవి. చిరకాలము నుండియు మనుష్యసంచారము లేదని స్పష్టమగుచున్నది."

ఖానసుభవించిన వైపరీత్యము నాతఁడు గాంచి కలఁగినవాఁడై ఎఱింగించినచో, స్త్రీకంఠముగల కథ నాలించుటచే భయవిహ్వలుఁడై యుండెను. సైనికులు నటు నిలువఁజాలరు, కావున, నా విపత్తును గుఱించి లోలోన జంకుచు, సైనికజనపరివృతుఁడై యాతఁడు వలన ఖానయొక్క గృహమునకుఁ బోయెను.

ఖాను గృహము తెఱచియే యుండెను. ఎక్కడి వస్తువు లక్కడనే పడియుండెను. ఆహాహ్వానము ఖాను వాఁడు కూడా లిఖ్యాను నాటకీయముగ బంధింపఁబడి తక్షణమె కొంపోఁబడుటచే, నా గృహోపకరణములను సముచితముగ భద్రపఱచుట కవకాశము లేకపోయెను.

ఆగృహమునందలి యన్ని గదులను సైన్యాధిపతి సూక్ష్మముగఁ బరిశీలింపఁగడంగెను. అందైన గుప్తస్థానములు గోచరించునేమో యని యాతఁడు గోడలను నేలభాగమునుగూడ తడిమి తడిమి పరిశోధించెను. అనుమానముగా నున్న స్థలములు ఖడ్గముతో గీయుచు, పాదముతో దన్నుచుగూడ శోధించెను. కాని, అతని ప్రయత్నమంతయు నిరర్థకమాయెను. అంత నాతఁడా మందిరమున నున్న పెట్టెల నన్నిఁటిని శోధించెను. అందు స్త్రీలు ధరించు వస్త్రము లెవ్వియైన గోచరించునేమో యని యాతఁడాసించెను. ఏమియు గానరాకుండుటచే విఫలమనోరథుఁడై యిట్లు భావింపదొడంగెను. "మాయ మాటలచే నిందొక జవ్వని నివసించుచున్నదని పాదుషాబేగమును నెవ్వరో నిష్కారణముగ భ్రమింపఁజేసిరి. సత్యమే యగునేని, యిందా జాడ లెవ్వియు గానరాకుండునా!" మఱియొక విశేషము, ఆమందిరమున నొక్క కాసైనఁ గానరాకుండెను. కాసైన జేత లేకుండ ఖాను ఎట్లు కాలహరణ మొనరించెను! కేవలము అద్భుతమే!

అంతలో గవాఖాను సంగతి జ్ఞప్తివచ్చుటచే నాతఁడు సైనికుల

నిట్లు ప్రశ్నించెను.

"గత రాత్రి యీ వానిని మీ రెవ్వరైనఁ గాంచితిరా?"

సైనికులు — "మేము మే మెవ్వరిని గాంచలేము."

ఖాను గృహమున నెవ్వరును గానరాకుండుటచే తోఁకీ యితర గృహముల బరిశోధింపఁ గడంగెను. కాని, మధ్యాహ్న మగుటచే నలసిసొలసియున్న సైనికులు కనులు నెఱచుచు దైన్యముగ నిట్లు విన్నవించిరి "దేవా! చాల ప్రొద్దెక్కినది"

కాని, కార్యైకతత్పరుఁడై యుండిన సైన్యాధిపతి కడు గనలి తీవ్రముగ నిట్లు పలికెను "ఈపరీక్ష పూర్తి యగువఱకు నన్నపానాదులఁ దలపెట్టరాదు."

సైనికులు మాఱు పలుక నేరక తమ యధికారి ననుకరించిరి. అంతలో, ఈ కార్యభారము వహించియే వేఱొక దెసకుఁ బోయిన యొక సైన్యవిభాగము వారిని గలిసికొనెను. వారెంత పరీక్షించినను నేవియు గానరాలేదనియు, గృహము లన్నియు బూర్తిగ దెఱువఁ బడి ధూళిచే గప్పఁబడి యుండెననియు, నందు మనుష్యులు సంచరించు జాడ లెవ్వియు గోచరింప కుండెననియు, నాప్రాంతమంతయు చిరకాలము నుండి మనుష్య సంచార ముడుఁగదనియు, వారు తెలియఁజఱచిరి.

నోరు మెదల్పకయే ఆ వృత్తాంతమును బూర్తిగ నాలించి, తాను స్వయముగాఁ బరీక్షింపవలయునని యెంచి తోఁకీ బయల్వెడలెను. కాని, అతని మహాప్రయత్నములన్నియు వ్యర్థములాయెను. మనుష్యులమాట యటుండ, ఒక్క జంతువైనను, ఒక్క పిట్టయైనను కంటఁబడదాయెను.

అతని యాశ్చర్యము, వ్యాకులమును వర్ణనాతీతములై యుండెను. తన సైనికులకు నరులజాడ లెవ్వియుఁ గోచరింపలేదు. వారితో నేఁగు నంత కాలము వానికిని గోచరింపలేదు. కాని, ఆ గాన మింకను నాతని వీనులయందే యుండెను. పుష్కలావర్త మేఘములఁ బోలిన

యా ఘోరమునొక్క భయంకర గర్జనము వినఁబడ నాతని వీనులఁ బ్రతి ధ్వనించుచునే యుండెను. తన యవస్థ గాంచి కలకల నవ్విన నవ్వులు ములుకులవలె వినఁబడు నాతని శ్రవణ కుహరములను నాటియే యుండెను. ఈ యనుభవముల నెఱిఁగియుండినచో, నా సైనికులు పాదుషావారి యాజ్ఞ యైన సరకుజేయక, పరుగుపరుగున నా ప్రదేశమును వీడెదరు. ఆ కారణమున నేమి యొనరించుటకు నేమియుఁ దోచకుండుటచే నాతని యవస్థ కడుంగడు దుస్సహముగ నుండెను.

వారంత మరికొంతసేపటికి మందిరమును సమీపించిరి. ఆ మందిర మంబరచుంబిత ప్రాకారముచే పరిరక్షితమై యుండెను. ఆ మందిర మునకు ద్వార మొక్కటియే యుండెను. ఇతర మందిర ద్వారములవలె గాక నయ్యది మాత్రము బిగియ వైచియుండెను. ఆ విషయ మును గుర్తించినంతనే టోకీ విస్మయాక్రాంత చిత్తుఁడాయెను. అతని వెంటనుండిన వందమంది సైనికులును నాయకుని యాజ్ఞ వడసి ద్వారము నూడఁదన్ని యందుఁ బ్రవేశించిరి. ఆ ప్రదేశము తరుగుల్మ లతాసమృద్ధమై యొక వనమువలె నుండెను. ఆ ప్రదేశముగూడ చిర కాలమునుండియు మనుష్యసంపర్కమెఱిఁగియుండదని వ్యక్తమగు చుండెను. కాని, వారందు జొచ్చినంతనే యొక్క వైపరీత్యము సంభ వించెను. వజ్రహృదయమునైన నొక్క త్రుటిలో గరగింపఁగల వనితా గణంబుల విలాపములు భయంకరముగ బయల్వెడలెను! తోడనే, సైనికు లందఱు భయవిహ్వలులై జీవములు లేని శిలావిగ్రహముల వలె నిలిచిపోయిరి.

ఆ యేడుపులు సముద్రతరంగములవలె నిరాఘాటముగ వెలువడు చుండెను. ఆత్మీయుని గోల్పోయి, చుట్టనుమూగి, తలఁచితలఁచి దుఃఖించు చుండిరో యన నా యేడుపులంతకంతకు నధికము కాఁజొచ్చెను. ఆస్త్రీ లెవ్వరు? వారికి సంభవించిన యుపద్రవమేమి? ఆ విషయము లట్లుండ,

అందు వారెట్లు ప్రవేశించిరి! సైనికు లేతెంచునప్పటికి ద్వారము తాళము వైచి యుండెనే! అందు ప్రవేశించుటకు వేఱొక మార్గము లేదే!

సైన్యాధిపతికూడ అచ్చెవడి మొద్దువలె నిలిచిపోయెను. అంతలో దుఃఖమధికమగుటచే గాబోలు, నాయబలలు రొమ్ములను బాదుకొనం జొచ్చిరి. ఐనను, కార్యభారమంతయు దనమీదనే యుండుటచే, టోకి తెలివి తెచ్చుకొని కిటికబూని సైనికుల నుద్దేశించి యిట్లనెను. "వందలారా! మట్టిబొమ్మలవలె మీరిట్లు నిలిచెదరేమి? పాపము! ఆ కోమలాంగులు తమ బాంధవుని గోల్పోయి యుందురు. వారికెట్టి ఘోరవిపత్తు ప్రాప్తించెనో, యరసిరండు, పొండు." కాని, భయాధిక్యముచే మతిభ్రష్టులై యుండిన ఆ సైనికు లొక్కడుగైన వేయజాలక పోయిరి. కాని, మహాత్ముడగుటచే టోకి సైనికోద్యోగియైనను, సదాశయవంతుం డగుటచే, పాషాణహృదయములైన ప్రకట్లు చేయంగల ఆ యార్త నినాదము విని సహింపజాలక, సైనికులదూఱుచు, మహాకష్టసందష్ట మానసులై యాక్రోశించు కోమలాంగుల నుద్ధరింప బద్ధకంకణుండై, బిలబిల నామందిరముం జొచ్చెను. ఆ రోదన మామందిరమునుండియే యెతెంచుచుండినట్టులుండెను. కాని, ఆతని యవస్థ నెట్లు వర్ణింప నగును? ఆతండా తెఱంగున గరుణాయత్తచిత్తుండై యందు బ్రవేశించినంతనే, ఆ యేడుపులన్నియు నాకస్మికముగ గట్టిపోయెను! మహాసముద్రమును మిక్కిలి కలవరపఱచి యాకస్మికముగ నొక్కత్రుటిలో నంతరించు ఝంఝామారుతమువలె, నాపరివేదనమంతయు నంతరించెను. మఱియొక విపరీతము. అందెవ్వరు గానరాకుండిరి. ఆ యేడుపులేమాయెను! వనిత లేమాయిరి!

సేనాని యవస్థయెటులుండునో పాఠకులు గుర్తింపవలయు. ఆతని దేహమునందలి రుధిరప్రవాహము నిలిచిపోయి ఘనీభవించెను. నిర్జీవ ప్రతిమవలె నాతడు స్తంభీభూతుండై పోయెను. ఎట్టకేలకు సేదదేఱి,

ధైర్యమొక్కింత చేఁజిదీసి, సైనికుల గాఁబిలిచెను. సగము చచ్చియున్న ఆదాక్షిణాత్యు లన్యథా ప్రవర్తింపనేరక, వధ్యశాలకుఁ గఱుగు పశువులవలె, నా మందిరముఁ బ్రవేశించిరి. తోడనే, నోరుమూయఁబోవు రోఁటిపోటువలె, మఱియొక వైపరీత్యము సంభవించెను. పకపక మను నవ్వు లతిభయంకరముగ వినవచ్చెను. భయముచే జచ్చిచచ్చియున్న సైనికు లెట్లు సహింపఁగలరు! తోడనే, సింహగర్జనల నాలించి యుపరి శక్తి కొలఁది పరుగిడు హరిణములవలె నాకందఱు నీవలకుఁ జిక్కి, సింహబలిమి కొలఁది సింహద్వారము దెస బలాయన మొనరించిరి. సైన్యాధిపతియుఁ జేయునదిలేక వారి ననుకరించెను. పాప మాతఁడు మఱియొక వైపరీత్యము జవిచూచెను. దయ్యములు గుమిగూడి కడువికారముగ నవ్వుచుఁ గొంతదూర మాతని వెన్నాడెను!

౫

మహాత్ముఁడు టోకీ సహితము పంచప్రాణములఁ దన యరచేతి నిడికొని, శక్తివంచన లేకుండ పరుగిడి యుండెనని పాఠకులు గుర్తించియే యుందురు.

వెనుకటి ప్రకరణమున జరిగియుండిన వైపరీత్యములన్నియు మిగిలిన సైనికులకుఁ గూడ క్రమముగాఁ దెలియవచ్చెను. ఆ విషయముల గాంచి యుండని జనులు గోరంతలు కొండంతలుగ జెప్పికొనుచు, నా దయ్యము లెన్నఁడు తమపైఁ బడునోయని గడగడ లాడఁజొచ్చిరి. ఝంఝామారుత పీడిత మహాసముద్రమువలె, నా మహాసైన్యమంతయు ఘూర్ణిల్ల నారంభించెను. సైనికులందఱు గుంపులు గుంపులుగాఁ గూడి ముచ్చటించి, యందింక నొక్క నిముసమైన నిలువరాదని కృతనిశ్చయులై, తమ మూటముల్లెలను సవరించుకొనఁగడంగిరి. తమ నిశ్చితాభిప్రాయమును సైన్యాధిపతి కెఱిఁగించుటకై నిరీక్షించు

యుండెను. ఆతఁడొకవేళ విశ్రాంతిఁ గొనఁదలఁచినఁ గర్తవ్యమేమి! సైన్యాధికారి యాజ్ఞ నుల్లంఘించి నిద్రించువారికి మరణము ధ్రువము. ఐనను, భయంకరాకృతులు గొల్పు పిశాచగణంబులచేఁ జిక్కి మాత్రము మరణింపరాదని వారెల్లరు నేకాభిప్రాయులై యుండిరి.

సైనికుల యవస్థ యటుండ. రణరంగమున సైనిక నికాయంబులను, గీలుబొమ్మలవలెఁ ద్రిప్పుచు మృత్యుదేవతా స్వరూపులగు శతఘ్నుల కైనను జలింపక హాహాకారంబొనర్చు మహావీరుఁడు — పాదుషా మన్నను టోకీ మెట్టి నిశ్చేష్టావస్థకుఁ బాల్పడియుండెనో గమనించి యుంటిమి. తన శిబిరము చేరినపిదప, నాఁటి దినమున జరిగిన యుదంతమును గుఱించి చింతింపఁ దొడంగెను. వెఱపెఱుంగని వీరాగ్రేసరున కెంతటి ప్రమాదము వాటిల్లెను! సైనికుల కాదర్శప్రాయుఁడై మెలంగవలసిన మేటినుగవి కెంత యవమానము ఘటిల్లెను! సైనికుల నెట్లు హెచ్చరింపఁ గలఁడు? వారికెట్టి సమాధాన మొసంగఁగలఁడు! ఆవిషయ మటుండ, దయ్యములు తప్ప మనుష్యమాత్రు లట్టి యద్భుత వైపరీత్యముల నొనరింపఁగలరా? దృష్టి కగోచరము, హృదయవిచ్ఛేద మొనరించు నేడుపులు, దుఃఖసాగరమున మునిగియుండువారి నైన భ్రమింపఁజేయు నవ్వులు, తదితర వైపరీత్యములను గమనించియు, నన్యథా యెట్లు సమర్థింపనగును? దయ్యములే యైన, తానును వానికి లోనై యుండవలదా? తా నెఱిఁగిన విషయములనేల యెఱిఁగింప కుండును? మఱియు, నిరంతరమందు వసించు నా వృద్ధులను సహితము యీ పిశాచగణంబులు బాధింపకుండునా? ఒకవేళ, ఈ దయ్యము లేకారణము చేతనో యందు నివసించువారిని గాఱింపక, కేవలము పాదుషావారి మీఁదను, తత్పక్షపాతుల మీఁదను మాత్రమే వైరమూని యుండునా! యథార్థ మట్టులే యున్నను, పాదుషావారు విశ్వసింతురా?

అట్టు లనేక తలంపులతోఁ విచారించుచుండెను. "పాదుషావారు

విశ్వసింతురా?" యను ప్రశ్న యతనిని విశేషముగ బాధింప నారంభించెను. సార్వభౌముని యెడల తనకు గలవ ఫుణ్యము, అధికార పక్షపాతము సంభవించునని యెంచి, పాప మాతఁడు వికలస్వాంతుండాయెను. తనవంటి గార్యము సాధ్యమగునని యూహించిన సూర్జనమల్లుడనే భగ్నమనోరథుడై, ఆగ్రహోదగ్రచిత్తుడై తోటి యభిమానమును మఱచి మరణశిక్ష సహితము విధించునేమోయని సైన్యాధిపతి తల్లడిల్లుచుండెను. నదీప్రవాహమునఁబడి మరణింపనుండు దురదృష్టవంతుఁ డాత్మసంరక్షణార్థము ఒక్క గడ్డిపోచనైన నూఁతగొనఁ జేయును తత్తరపడు పగిది, తనను మృత్యుముఖమునుండి తప్పించుకొనఁగల యుపాయ మెద్దియైన స్ఫురించునేమోయని టోడీ యెంతయుఁ జింతించుచుండెను. అతఁ డాలోచింపఁగాను మతిచెడి, వివిధాలోచనలచేఁ గాలవ్యయము చేయుచు, క్షణమొక యుగముగ గడుపుచుండ, నాతని సైనికుఁ డరుదెంచి వినయముగ బ్రణమిల్లి యిట్లు విన్నవించెను "దేవా! సైనికోద్యోగులందఱు మిమ్ము దర్శించుటకై నిరీక్షించుచున్నారు."

వారిని బ్రవేశపెట్టుమని వానితోఁ బలికి టోడీ యిట్లు చింతించెను. "ఏరీ సమయమున నరుదెంచుట మేలే. వీరికి సర్వ మెఱింగించి మనసార ముచ్చటించినగాని, ఇట్టి మహాసంకట సమయమున నెట్టులాచరింపవలయునో నిర్ణయింపరాదు."

సిక్రీనగరమును ముట్టడింప నేతెంచిన మహాసైన్యమునకు మహామ్మదు టోడీ సర్వసైన్యాధిపత్యము వహించియుండెను. ఆ మహాసైన్యము నాలుగు భాగములుగ విభజింపఁబడి యొక్కొక్క సైన్యాధిపతి నాయకత్వముక్రింద నుండెను. ఆ నలుగురు సైన్యాధిపతులే టోడీని దర్శింప నేతెంచిరి. నగరముచుట్టు వారు నలుదెసలఁ గుడారముల వైచికొని తమ విద్యుక్తధర్మములు శ్రద్ధమెయి నెఱవేర్చుచుండిరి. వారుఁగూడ సైనికజనపరివృతులై యందందు నగరమును పరిశోధించియుండిరి. కాని

వారికేమియు గోచరింపలేదు.

వెంటనె సైన్యాధిపతులను సగౌరవముగ నాసీనులఁగావించి కుశల మడిగి టోకీ యిట్లు ప్రశ్నించెను.

"మీ రేమైన గనిపట్టి యుంటిరా?"

ఒక సైన్యాధిపతి — "అయ్యా! ఏమియుఁ గాంచనైతిమి. మేము బహు జాగరూకతతోఁ గావలి కాయుచుంటిమి. నగరమునుండి యెవ్వ రావలకుఁ బోలేదు. నగర మ్వారమునఁ బ్రవేశింపలేదు. మాకెవ్వఁ డైన గోచ రించి యుండెనేని, తక్షణము మానమునఁ బట్టియో యుందుము. సైనికులెల్లరు — "

టోకీ — "అట్టులైన మీరిక్కడి కనవసరముగ రానేల!"

సైన్యాధి — "ఆర్యా! చిత్తగింపుము. నగరమంతయు శోధించి యుద్యానవన మార్గమును వేడిగ ధరింప జాలక కడునిష్ఠురమగు వినాశ ములఁ గనుగొంచి మానవాతీత కాలోచిత కృత్యంబుల నిర్వర్తించి కడుమాఁగ నాగిన భాగమునుండ, ఉన్మాదులవలె సైనికులు బెంబేలు నేతెంచి, తా ముచట మరియొక్క ఘోరమైన నిదర్శనమును స్పష్టముగఁ దెలియఁజేసిరి."

టోకీ — "కారణమేమి?"

సైన్యాధి — "అమానుషములును దారుణములునగు పైశాచ కృత్యముల సహింపఁజాలక, మీరుఁగూడ"

టోకీ — "నేను భయవిహ్వలుఁడనైతినని తలంపకుఁడు. నాకుఁ జాల విస్మయము గలుగుచున్నది. సర్వమగమ్యముగ నున్నది."

సైన్యాధి — "సైనికు లెఱింగించు వృత్తాంతమును విశ్వసింప నర్హమగునా?"

అంత, మహామంత్రి టోకీ జరిగిన విషయముల నన్నిటిని బూస గ్రుచ్చినరీతి సవిస్తరముగ నెఱింగించి యిట్టులనెను. "పట్టపగలు నీవు

[illegible]

సైన్యాధి — "[illegible] [illegible]"

టోకీ — "అయ్యా [illegible] [illegible]"

సైన్యాధి — "కాని, [illegible]"

[illegible] టోకీ [illegible] గొంపోయెను.

మార్గమధ్యమున నావిషయమై వారందఱు ప్రసంగించుచు ప్రయాణ మొనరింపఁ దొడంగిరి. తా నా ప్రవేశమునంతయు గమనూ[illegible] పరీక్షించియుంటిననియు, ఆవైపరీత్యములు [illegible] చెప్పవలెఁ గాన రాకపోయెననియు టోకీ వివరించెను. ఆసైన్యాధిపతులు నెల [illegible] "అత్యాశ్చర్యము, అత్యద్భుతము" అని పలుకుచు నాతని వెంబడించుచుండిరి. మృత్యుదేవత భయానక రూపమున తాండవమాడు రణరంగమున స్వైరవిహార మొనరించు యోధాగ్రేసరులు ప్రకంపితహృదయులై యిటునటు పరికించుచు, నెట్టకేలకు గమ్యస్థానముఁ జేరిరి. టోకీయొక్క పరివారజను లూడదన్నిన ద్వారము పట్టులేక శిథిలమై పడియుండెను. ద్వారము నతిక్రమించి యందుఁ గాలిడినంతనే, ఆ ప్రధాన సైన్యాధిపతియొక్క హృదయారవిందము ముకుళించెను. మేనంతయు నొక్కసారి చెమర్చెను. తోడనే ఆతఁడు ధైర్యము ధరించి మార్గము చూప, నా నలుగురు సైన్యాధిపతులును నాతని ననుసరించిరి.

ఈ సారి వెనుకటివలెఁ గాక, సర్వము గడు నిశ్శబ్దముగ నుండెను. అంతలో, ఒక సేనాని యిట్లనెను—"ఆర్యా! ఏమియును గానరాకున్నదే!"

కాల విలంబనముగ నుండుటచేత టోకీ యేమియు ననక లోనికరిగి, ఆలోచనాయుత చిత్తుఁడై కొంత తలంచెను.

కొంతతడవు వారందఱు శిలావిగ్రహములవలె నిలుచుండిరి. అంత నొకఁడు మందిరము బ్రవేశింతము పలుకఁ, వారందఱు నట్లు ఆచరించిరి. మనుష్యసంచారము లేకుండిన ఆ మహలు ధూళిధూసరమై కడు నిశ్శబ్దముగ నుండెను. వారంత సోపానపరంపరల నాక్రమించి మేడమీఁద కేగిరి. అచట సహితము నవ్వాడి సౌఖ్యము కలుగకుండెను గాని, మహాబలమాత్రము సముచితముగ నలంకరింపఁబడి యుండెను. సోఫాలు మేజాలు మొదలగు చక్కని గృహోపకరణము లన్నియును జక్కగా నమర్చియుండెను. తేజోవంతమగు గదు నందలి సేనాని యొకఁ డిట్లనెను. "ఆర్యా! ఎవ్వరో యిందు నివసించుచున్నారని స్పష్టముగ గోచరించుచున్నదే!"

టోకీ — "నేను సహితము నట్లే భ్రమించితిని. కాని, యీ నగరమున నరులెవ్వ రుండరని యెంచఁదగును."

సైన్యాధి — "మాల్వో యేమనెను?"

టోకీ — "వృద్ధుఁడగు ఉగ్రసూవుని అతని యిదువురు సేవకులు తప్ప, ఒరు లెవ్వరు లేరని యతఁడు వచించెను."

అది విని, నూతనాగతులగు సైన్యాధిపతులు ఆశ్చర్యచకితచిత్తులై యిటునటు పరికింపఁ గడఁగిరి. వారచట నొక గంటకాలము నిలిచినను, ఏమియును గానరాకుండుటచేతను, వినరాకుండుటచేతను విసిగి, టోకీ నుద్దేశించి యిట్లనిరి. "ఆర్యా! మీరు పొరబడియుండరుగదా?"

టోకీ— "మిత్రులారా! భ్రమించితినని త్రోసివేయుటకు నవకాశములేదు. ఏ నొక్కెడ నేగియున్నచో నట్లు లనదగును. నాతో

కాటు నూరుకు సైనికులుకూడ వెంబడి యుండిరి. మొగల్లరమున సహాయ ముగా జని చూడ నుంటిమి. ప్రభువు యొక్క లాభము?"

సైన్యాధి — "సైనికులు సమరాంగణమునకే యున్నారు."

టోకీ — "ఇప్పుడు కర్తవ్యమేమి?"

సైన్యాధి — "సైనికులు తెల్లవారు సరికి ప్రయాణసిద్ధులై యున్నారు. ఈరాత్రి ఈ ప్రదేశము విడుచుటకు నిశ్చయించుకొన్నారు."

టోకీ — "అసంభవము. పాదుషావారి యనుమతి పడయకుండ మనమిచ్చటనుండి యెట్లు పోగలము?"

సైన్యాధి — "ఆర్యా! నిజము! మన మొనరింపవలసిన కార్య మొక్కటియు నెఱవేఱలేదు. ఇంకను పాదుషా గౌరవించి యుండుట జాలమైతిమి."

టోకీ — "ఈవిషయమై నేనే చాల శ్రమపడి యుంటిని. ఇంకొక దగు లెవ్వరు లేరనియే నిశ్చయము కలుగుచున్నది."

సైన్యాధి — "ఐనను, మనము నుపేక్షింపరాదు. పాదుషావా రెట్టి నిగూఢ ప్రయత్నము లొనరించుచున్నారో యెఱుంగరాదు. తీవ్రపడి మన సిద్ధాంతము నెఱింగించినచో మన మెల్లరము హాస్యాస్పదుల మగుదుము.

వారట్లు ప్రసంగించుచు మరియాబీగము నుండిరనువిడి తన్నగర సింహద్వారము సమీపించుసరికి, సైనికులందఱుఁ బ్రయాణసన్నాహము లొనరించు చుండిరి. శకటముల సిద్ధపఱచువారు కొందఱు, శిబిరముల నూడఁదీయువారు కొందఱు, సామగ్రిని బండ్లకెత్తువారు కొందఱు, హయముల నాయత్తపఱచువారు కొందఱు, గజములను హెచ్చరించువారు కొందఱు, తమ సామగ్రిని భద్రపఱచుకొను వారు కొందఱు — ఇటులందరు వివిధ కార్యములలో నిమగ్నులై యుండిరి. కరీంద్రబృంహితధ్వనులును, హయహేషితములును సైనిక

జనకోలాహల ధ్వానములను గని ప్రేక్షకులందు సంక్షోభము నొందోచుచుండెను. అమ్మహాకలకలము గాంచి, త్రైవిక్రముఁడను దేవము వలె వెలవెలబోయి టోకీ యుత్తరమనెను. "నేను వీరి సాహసము! సైన్యాధిపతులను నగరముఁజేరునంత తమంతతామే వెడలుచున్నారే!"

మిగిలిన సైన్యాధిపతులుఁ గూడ నివ్వెరపడి పరికించుచుండ, సత్యాయుధుఁడై మొగలాయి సైనికోద్యోగి యొకఁడు బిఱబిఱ నేతెంచి, సవినయముగ సలాములాచరించి, శీఘ్రగమనముచే గడు దప్పిన కారణమున దీర్ఘముగ నిట్టూర్పులు విడుచుచు, కళ్ళెము నొక హస్తమునబూని, రెండవకరంబున జేబునుండి యొకజాబుఁదీసి, మహమ్మదు టోకీకి నొసంగెను. ఆలేఖ పాదుషావారే పంపియుండిరి. మహాప్రసాదమని యుద్దాని నందుకొని, కండ్లకద్దుకొని విప్పి ప్రధానాంశముల నిట్లు చదివెను. "షాజాదా పార్వేషు పరాజితుఁడాయెను. మహాబతుఖాను భీమసింగు లిద్దఱు సముచిత సన్నాహము లొనరించుకొని ఆగ్రానగరముపై దండెత్తి నున్నారు. ఈజాబుచేరిన వెంటనే నీవు సైన్య సమేతుఁడవై రాజపుతానా దేశముఁ జేర నతిరయమునఁ బ్రయాణ మొనరింపవలయును. అరుణోదయము కాకుండఁగనే మేము స్వయముగ సిక్రీనగరమున కరుదెంతుము."

పాదుషావారి యాజ్ఞయగుటచే సిక్రీనగరమును తక్షణము వీడుట కెల్లరు సిద్ధముగ నుండవలయునని, ఆయాశ్వికుఁడు ముందుగనే చాటియుండెను. ఆకారణముచేతనే, దయ్యము లెటువచ్చి పైఁబడి ప్రాణముల హరించునో యని భయవిహ్వలులై యుండిన సైనికనికాయంబున కావృత్తాంతము అమృతప్రాయముగ నుండుటచే, నటులానంద పరవశులై, తమ సైన్యాధిపతు లరుదెంచువరకు నైన నిలవజాలక, మహాసంరంభముతోఁ బ్రయాణసన్నాహము లొనరింపఁ గడంగిరి.

తోడనే, సైన్యాధిపతులందఱు దమతమ గుడారములకుఁబోయిరి,

నైసర్గిక సౌభాగ్యమును పొందియుండిన సామ్రాజ్యము కొలదికాలములో పూర్తిగా విచ్ఛిన్నమగుటను విశ్రాంతి లేకపోయెను. ఔరంగజేబు గోరుకట్టిన సామ్రాజ్యము శిథిలమైపోయెను. హిందూదేశచరిత్రము సర్వకాలములందు సామ్రాజ్యములతోడ గల సంబంధము కూర్చి తెలుపుచుండెను. మొగలాయీ సామ్రాజ్యమును నిలబెట్టవలెనని పెనగులాడువారు ప్రాణముల నర్పించుచుండిరి యుండెను. ఢిల్లీనగరము ఎన్నెన్నిమారులు యుద్ధములు చూచెను.

ఒక్కొకసారి కాలమున స్త్రీనగరము తోటలవలె మారి ఇప్పుడు నిర్మానుష్య ప్రదేశముగ మారిపోయెను.

౨

ప్రతి దేశచరిత్రమునందును విపరీతములును, కుట్రలును, హత్యలును దాపురించును. కాని హిందూదేశ చరిత్రశాస్త్రము పదునెనిమిది శతాబ్దములనుండియు విపత్పరంపరలతో నిండి, కరుణావిహీనమై యున్నది. ఢిల్లీ రాజ్యము లెక్కలేని కుట్రలకును, వర్ణింపరాని హత్యలకును, రంగస్థలమై యుండెను. నేడు సింహాసనాసీనుడగువాడు రేపు వధ్యుడగుచుండెను. కుట్రలు విప్లవములు యుద్ధములును సాధారణధర్మములైయుండెను. అట్టి పరిస్థితులందు ప్రజలపాట్లు ఎట్లుండును? ఎవ్వడు మూర్ధాభిషిక్తుడైనను, ఎవ్వడు వధ్యుడైనను, బాధనొందువారు జనులేగదా! రణదేవత కోపాగ్ని కాహుతియై మిగిలినవారి యవస్థ కడుంగడు దుర్భరమగుచుండెను. రోషభీషణాకృతి దాల్చి మృత్యుదేవత సహస్ర హస్తములు చాచి పౌరుల గబళించుచుండెను. కలరా ప్లేగు మొదలగు విషజాడ్యము లోకవంక విడంబడిన దయ్యములవలె దాండవించుచుండెను. ఇంకను జీవించియుండువారిని క్రూరాత్ములగు ప్రముఖులు దారుణముగ దోపిడి చేయుచు బలు తెఱంగుల బాధించుచుండిరి. ఇక సైనికులన్ననో, విరామము కలుగునప్పుడెల్ల జనులపైబడి పీల్చి పిప్పిచేయు

నుండెను. మొగలాయీ లేతెంచినవాడి రాజ్యము స్థిరపడెను. ఢి
ల్లీనగరము దైవనిర్మితమైనటుల విచిత్రశిల్పములతో వైభవ
ముతో ప్రకాశించుచుండెను. ... సమస్త ... తెలుంగుల
ప్రపంచమునందుండు సమస్తవస్తుజాలము మొగలాయీ నగర
రాజమందిర నాశ్రయించుకొనెను. ఆ మందిరానంత ...
నవసౌరభముల వెదజల్లు అత్తరుల నవనవోన్మేష విలాసములతో
రాగ సుందరాంగులును మొగలాయీ రాజధాని శోభ నింపుచుండిరి.
ప్రత్యక్ష స్వర్గమువలె నసాధారణ వైభవముతో విరాజిల్లుచున్నను సంపూర్ణ
సంతృప్తి ... చేయుచుండు విహారగమువలె, నా రాజధాని
సకలదురాచారములకును నాలవాలమై యుండెను. ...
కుంభమువలె, చిన్నపూదేనెపూసిన విషతాసివలె నుండెను. ...
... మొగలాయి సురాపానములు స్వైరవిహార మొనరించుచుండెను.

“మానవులారా! భూమిపై స్వర్గమున్నచో! స్వర్గమిక్కడే!
... ఇక్కడే స్వర్గము!” అని ఢిల్లీనగరమున సింహద్వారము
ముంగడ లిఖింపబడియుండెను. నిజముగ స్ఫురించుచుండెను. విచారపంక
కళంకితము కాని సౌఖ్యము మాత్రము కానరాకుండెను. కాలమేఘముల
వలె క్రమ్ముచుండిన విపత్పరంపరల నించుకేనియు సరకుచేయక,
సామ్రాజ్యాధికారమంతయు, దనయర్ధాంగి యాధీన మొనరించి జహాంగీరు
భోగసాగరమున నోలలాడుచుండెను. దర్బారునందలి ప్రముఖుల
కయ్యాలు నున్నమాటుగనుండెను. కాని సార్వభౌముని మందలింపజాలు
సాహసము వారికి లేకుండెను. తుదకు భీమసింగును మహాబతుఖానును
గలసి ఖుర్రమును సామ్రాజ్యాధిపతి నొనరింప బహిరంగముగ సమకట్టిరి.

రాజా భీమసింగుయొక్క రహస్యాలోచనల గుర్తించియే నూర్జహా
నాతని విడదీయనెంచి యాతనికి గుజరాతు రాష్ట్రాధికార మొసంగ
బోయెను. రాజపుత్రుండగు ఖుర్రమునెడ బద్ధానురాగముగల ఆరస

స్వతంత్రుఁడై మహారాణి వ్యాగ్రతాభిప్రాయమును నెఱింగి ఖుర్రము దేశమున నెలకొను కిష్టపడక, తన సైన్యముతో నాగ్రాపట్టణమునుండి ఖుర్రము విడి దనకుఁగల యభిమానము వెలిబుచ్చి సార్వభౌమునిపై వైరము ప్రకటించెను. సార్వభౌముని సర్వసైన్యాధిపతియు, రణవ్యాపారపారంగతుండును నగు మహాబతుఖానుగూడ మహాసైన్యముతోడై భీమసింగునుఁ గూడెను.

ఖుర్రముయొక్క చేష్టలన్నియు నరయుచుండి నూర్జహాను గూఢచారుల నియోగించియుండెను. ఖుర్రము ఆగ్రానగరము వీడఁబోవునని సంకల్పించి, మహారాణి తనయొక్క ప్రయత్నములు నతినిగూఢముగ నాచరించుచుండెను. ఐనను, షాజాదా యెట్లో తప్పించుకొని ఆగ్రానగరము వీడెను. కాని, అతని నివాసస్థలము మాత్ర మెవ్వరెఱుంగకుండిరి. భీమసింగుతోఁగాని, మహాబతుఖానుతోఁగాని కలసికొనుటలేదని యెల్లరకుఁ దెలిసియుండెను.

సార్వభౌముని జ్యేష్ఠకుమారుఁడును, నిరంతరము స్త్రీలోలుఁడై యుండు కొంటగాండును నగు పార్వేషు యుద్ధమునకుఁ బంపఁబడెను. ఐనను, ఉత్తరదేశ భాగస్సామ్రాజ్యాధిపతియైయుండిన కతంబున నాతఁడును రణరంగమునకే చేరవలసియుండెను. ఆ కారణముననే [illegible]వెలయాండ్ర గాఢాలింగనములనుండి విడదీసి, రణరంగమునకు మహారాణి యతనిఁ బంపియుండెను. ఐనను, ఆ జారశిఖామణి తన కత్యంత ప్రియతమములగు వెలయాండ్రను సారాయిని భద్రపఱచికొనియే ప్రయాణమాయెను.

ఆదౌర్భాగ్యుని ప్రవర్తనము మహారాణి చక్కగ నెఱింగియుండెను. ఆ కారణమున నాతని సాహాయ్యమునకై, బహుసమర్థులగు సైన్యాధిపతుల నామె నియోగించియుండెను. కాని, మానవుఁ డెంతప్రయత్నించినను దైవసంకల్పము నెఱవేరవలయునుగదా!

ఐదువేల సైన్యముతో పార్వేషు రాజపుతానా దేశపు సరిహద్దున విడిసెను. తత్సమీపముననే భీమసింగాది వైరులును విడిసియుండిరి. భీరుఁడగు షాజాదా, శిబిరముచుట్టను దర్బారునందలి సుప్రసిద్ధ

సైన్యాధిపతులందఱును శిబిరముల నేర్పఱచికొని యప్రమత్తులై యుండిరి.

పార్శ్వేషు సాహాయ్యార్థము మహావీరులగు అంబరు మార్వారు
దేశాధీశులను గూడ పాదుషా నియోగించియుండెను. తోడనే వారును
యుద్ధసన్నద్ధులై బయలువెడలిరి, పార్శ్వేషు యొక్క సైన్యముతోఁ గలి
యక, కొంత దవ్వున దమతమ శిబిరముల నేర్పఱచికొని, పరిస్థితు
లెట్లు పరిణమించునో పరిశీలింపఁగడంగిరి.

పార్శ్వేషు రణరంగమున కేతెంచినవాఁడయ్యు, మహావైభవా
క్రాంతుఁడై యుండెను. అతని శిబిరము నిజాంతఃపురమువలెనే విలాసినీ
జనంబులతోఁ గలకలలాడుచుండెను. నానాదేశములనుండి యరుదెంచిన
నారీరత్నములు తొలకరి మెఱుపులవలె నందు గడునొయ్యారముగ
సంచరించుచుండిరి. నిరుపమాన సౌందర్యవతులగు లేఁబ్రాయంపు వెల
యాండ్రు ఆటపాటలచే నారాకొమరుని యుల్లము రంజింపఁజేయుచుండిరి.

సుందరవిలాసిని జనసమృద్ధమై అపూర్వాలంకార శోభితమై,
మహావైభవసమన్వితమై యొప్పు నా శిబిరము స్వర్గమువలెనుండెను.

భీమసింగుయొక్క శిబిరమట్టి వైభవముఁ గాని కోలాహలముఁగాని
లేకఁగక, నిరాడంబరముగ నుండెను. పాప భూయిష్ఠములును ప్రమాద
జనకములును నగు వెలదిపానంబుల కందు తావులేదు. రసపుత్ర
సైనికులు తమయశ్వములను వృక్షములకుఁ గట్టివైచి ఆనీడ నేవిడిసిరి.

మహబతుఖాను రసపుత్ర వంశోద్భవుఁడైనను, కర్మవశమున మహ
మ్మదీయుఁడగుటచే, నాతని శిబిర మొకింత యాడంబరముగ నుండెను.
ఐనను సదాచార సంపన్నుఁడగుటచే నాతఁడు వెలది పానాదిదుర్వ్యస
నములకుఁ దావొసంగలేదు. ప్రత్యేకసమర్థులగు నమ్మహావీరు లిర్వురు
కార్యసాధనాయత్త చిత్తులై యుండిరి.

అంబరు మార్వారు దేశాధీశుల యవస్థ కడువిషమముగ నుండెను.
కర్తవ్యము నిర్ణయింపనేరకనే వారు పార్శ్వేషు శిబిరమునకు దూర

ముగ విడిచియుండిరి. యుద్ధసన్నద్ధులై యుండిన యుద్ధవేగలవారును, నానాగతి నశించియుండిరి. [illegible] గాజాసింగు జహాంగీరు పాదుషాకు కుడిభుజమువలె నుండెను. రణస్థలమున, మహాబతుఖాను విక్రమము తప్ప, నాతని కెదురువాడు వేఱొకడు లేడు. మహాబతుఖాను సార్వభౌముని విడనాడిన కారణమున గాజాసింగే ప్రధానపురుషుండై యుండెను. మొగలాయీ సామ్రాజ్య మహా మహోనంతటి సంకటమున నాతని మీదనే యాధారపడి యుండెను. మొగలులు మిక్కిలి కలవరపడుచుండిరి. గాజాసింగు దప్పున విడిచుట నేల? మొగలులయొక్క మొత్తముమీద నేబదివేలుండెను. వైరిబలము పదివేలు మాత్రమే యుండెను. అంబరు మేవారు దేశాధిపతులు మొగలుల పక్షము పోరాడినచో, ఖుర్రము పక్షపాతులగు భీమసింగాదులు భగ్నమనోరథులు కావలసినదే. ఐనను, అసాధారణ సాహసవంతుడగు గాజాసింగు తన మేనప్రాణముండునంతకాలము దనసైనికులు నిశ్శేషముగ రణరంగమున దెగువఱకు బోరాడవలయునని దృఢ కృతనిశ్చయుడై యుండెను. దప్పున నిలిచియుండిన రసపుత్రవీరాగ్రేసరు లొకవేళ వైరిపక్షమునం జేరింతురేమోయని పాదుషాను బరివేష్టించి యుండు మొగలులు తహతహలాడుచుండిరి.

నాటిరేయి మహారాజా గాజసింగు తనశిబిరమున నాసీనుడై చింతాక్రాంతుడై యుండెను. మొగలాయీ సామ్రాజ్యమునకు రానుండిన మహోపద్రవము నాతడు లక్షించియుండెను. మొగలాయీ సామ్రాజ్యభానుడస్తంగతుడు కానుండెనని యాతడు గుర్తించెను. తా మెవ్వరి పక్షపాతులమని భీమసింగాదులు పాదుషాపై గత్తికట్టిరో, అట్టి షాజాదా ఖుర్రము విజయోదిత్యుడై సింహాసనారూఢుడగునేని, మొగలాయీసామ్రాజ్య మవిచ్ఛిన్నముగ విలసిల్లును. కాని, ఖుర్రము సజీవుడై యుండవలయుగదా! ఆ దురదృష్టవంతుడు లోకాంతర

గతుండాయెనని వసంతి పరిపాలించుచున్నదే! ఆ ద్రోహియగు
నేని యిఁకలాయి స్వాతంత్ర్యంతనము, రజపుత్ర సామ్రాజ్యసంస్థాపన
మును సిద్ధించును. కర్ణాసింగు సార్వభౌముండు కాఁగలఁడు.

ఆ తెఱంగున రాజాసింగు ఆలోచనాపరుఁడై యుండ నొక సైనికుఁ
డేతెంచి "మేవారు దేశాధిపతి యరుదెంచెను" అని తెలియఁజేసెను.
రాజాసింగు నివ్వెఱపడి సైనికునివంక విలోకింప, వాఁడు వెండియు
నిట్లు విన్నవించెను. "దేవా! మీదర్శనార్థము భీమసింగు మహారా
జేతెంచియున్నాఁడు."

రాజపుత్రానాయందలి రాజ్యములలో నెల్ల మేవారు అగ్రస్థానము
నలంకరించియుండెను. తద్రాజ్యాధిపతులు మిగిలిన నృపాలురకు గౌరవ
నీయులై యుండిరి. రాణాను ఆ మహాసేనానికి సముచిత స్వాగత
మొసంగఁగోరి, ఆతని సగౌరవముగఁ గొనిరావలయునని యాజ్ఞాపించెను.

కాని, సారాసారముల నెఱుఁగని భీమసింగు పరిచారకుఁడు వచ్చెం
చువఱకు నిలువఁజాలక శిబిరముఁజొచ్చి, మూర్తీభవించిన విజ్ఞానము
వలె నాసీనుఁడై యున్న రాజాసింగును గాంచియు, దానెట్లు ప్రవర్తింప
వలయునో యెఱుంగఁజాలక డిల్లపడి దిశలు పరికింపుచుండ, రాజా
సింగు దిగ్గున లేచి సగౌరవముగ నెదురేగి నిజకరాబ్జమొసంగి, వినయము
ముగ స్వాగతమొసంగి, యుచితాసనంబొసంగి గౌరవాభిమానంబు
లుట్టిపడు స్వరంబున నిట్టులనెను. "మేవారు వంశతిలకమా! నీరాక
కతంబున ధన్యుఁడనైతి. కతంబెద్దియో వివరింతువేని, నాశక్తికొలఁది
నీహృదయాభిప్రాయము నెఱవేర్పఁబ్రయత్నించెద."

భీమ — "ఆర్యా! మనమెల్లరము యుద్ధసన్నద్ధులమై యున్నా
రముగదా. మీయభిప్రాయము నరయవచ్చితి."

రాజా — "పాదుషావారికి సాహాయ్యమొనరింతునని బాసచేసి
యుంటి. పవిత్రరాజపుత్ర వంశోద్భవులు ఆడి తప్పరుగదా!"

తీవ్రస్వరంబున భీమసింగు ఇట్టు లనెను.

"అట్లైన నీవీ యుద్ధమున మొగలులకు సాహాయ్యము నొసగింప బద్ధకంకణుఁడవై యున్నావా?"

గాజా — "మిత్రమా! నేనింతను మొగలుల పక్షము చేరలేదని నీవెఱుంగవా?"

భీమ — "నీవట్లు కృతనిశ్చయుఁడవై యున్నపుడు, ఇట్టి ద్వంద్వ ప్రవర్తన మేల? నాస్వాపక కళంక దిత్తుఁడవగు నీవిఁక తడయ నేల? తత్క్షణము మొగలుల పక్షమాశ్రయించి సంతుష్టాంతరంగుఁడవు కావేమి."

ఆ తీవ్రాలాపములచే గాజాసింగు హృదయము భగ్గున మండెను. ఐనను యుక్తాయుక్తముల నెఱింగినవాఁడగుటచే నాతఁడు తీవ్రపడక, మెల్లగ నిట్లు పలికెను.

"కారణ మెఱింగింతెద, గమనింపుము: సార్వభౌముఁడన్యులతోఁ [illegible] బోరాడునేని, యే నాలోచనాపరుఁడనై యుంతదనుక తటస్థముగ నూర కుండువాఁడను గాను. కాని, ఈ పోరాట మట్టిది కాదు. సార్వభౌముని కుమారులే యొకరి వినాశ మొకరు తలపెట్టి, యిరువురును యుద్ధసన్నద్ధులై యున్నారు. ఇట్టి యుద్ధమున నెవ్వరిపక్ష మూనవలయునో నిర్ణయించుకొనఁజాలక తక్షణమువరకు తటస్థముగ నూరకుంటిని."

పొంగి పొరలుచుండిన రౌద్రోద్రేకము నడంచికొనఁజాలక భీమసింగు ఇట్టు లనెను. "అట్లైన, యుద్ధసన్నద్ధుఁడవై నీవింతదూర మరుదెంచుటకుఁ గతంబేమి?"

గాజా — "పాదుషావారి చిత్తము."

భీమ — "మహారాణి యాజ్ఞ యనరాదా?"

గాజా — "రెండును నొక్కటే."

భీమ — "ఒక యబలకు దాసుఁడవై ఆత్మగౌరవము విడనాడి, యశోభరితమగు సుప్రసిద్ధ రాజపుత్ర వంగడమునకు గళంక మాపాదించి

తినే! ఆహా! దుర్భరము, దుస్సహము అధమాధమము!"

చందవ్యాఘ్రమానుబంధమునుండియు యుక్తాయుక్తములు నెఱింగిన యుక్తి యుక్తధర్మజ్ఞుఁడగుటచే గాజాసింగు ఆగ్రహమునకు లోలోన సంతసించుకొని సర్వ శాయుఁడై యిట్లు ప్రశ్నించెను. "ఆర్యా! నేనిప్పుడేమియొనరింపఁగోరెదరు?"

క్రోధకలుషితాంతరంగుఁడై యుండిన భీమసింగు, అక్కి మాహాసము యయిన నుచితానుచితముల నరయఁజాలక, మందబుద్ధియై, తీవ్రస్వరంబున నిట్లు పలికెను. "నీవిక చేయున దేమి? బాసనీఁడవై మొగలులకు సాహాయ్య మొనరింపుము; కాదేని"

గాజా — "కాదేని?"

భీమ — "రంగమునుండి రయంబున మఱలిపొమ్ము."

గాజా — "రిపుజనభయంకరుండగు రసపుత్రవీరుఁ డెన్నఁడైన రణరంగమునుండి తొలఁగునే?"

భీమ — "అట్లైన యుద్ధ మొనరింపుము."

గాజా — "తప్పక, రణమాచరించెద."

దుర్దాంతక్రోధావేశంబున నోడలెఱుంగక, యాలోచింపక, భీమసింగు రయంబున నాక్రమించెను. హా! రాజకుమారుఁ డెంత యవివేకముగ బ్రవర్తించెను! దేశభక్తిపరాయణుండును, మహాసత్వసంపన్నుండును, అప్రతిహతధైర్యసాహసాది గుణాలంకృతుండును నగు నా పురుషవరేణ్యుఁ డొకింత మాటఁ బొందెఱింగియుండెనేని, యెంత క్షేమకరముగ నుండెడిది! చిరకారియు, యుక్తాయుక్తముల నెఱింగిన రాజనీతిజ్ఞుఁడును నగు గాజాసింగు ఎంత సమంజసముగఁ బ్రవర్తించెను! ఒక్కయనుచిత వాక్యముచేఁ దనదేశఁ దప్పింపఁగోనవలసిన వీరవరేణ్యుని ధూర్తుఁడై, భీమసింగు కోల్పోయెను. సిరికా మొగలాధ్యుఁ వాని చందమున, బ్రాప్తింపనుండిన మహాసాహాయ్యలాభము నాతఁడు, మూర్ఖుఁడై కాలఁదన్నివైచెను. అతనికి సాహాయ్యమొసంగఁగోరియు, గాజాసింగు

మొగలాయిలకు సామంతముగ నిలిచియుండెను. అంతేకాక ప్రముఖుడగు తన స్వాభావికమైన కలితరాజసము కలుగనేరదని తన్ను జూచి సమాధానపఱచి కొని సంసిద్ధుడై యుండెను. అతని సాహాయ్యము భీమసింగునకు లభించ నేని, మొగలాయీ సామ్రాజ్యచారిత్ర మన్యథా పరిణమించియుండెడిది.

భీమసింగుయొక్క యుద్ధసంబద్ధప్రవర్తనము కడుంగడు సూక్ష్మముగ నుండుటచే, నా విశ్వాసఘాతమునను, గూఢచారకుల నుపదేశించి, రాజాసింగు మొగలులలో జేరెను. అంబరు దేశాధిపతియు నట్లే యాచరించెను. పరిభవానలదందహ్యమానమానసుడై యుండిన రాజాసింగు సూర్యోదయమగువఱకు దాళజాలక, రణదుందుభులు మ్రోగించి, మహాసంరంభముతో వైరిని దాకెను. మొగలాయీ సైన్యాధిపతియగు ఖైరముఖానుగూడ నిజసైన్యసమేతుడై వైరిని దాకెను.

రాజాసింగు నా తెలంగున దూలనాడి, నిజనివాసంబున కరిగిన భీమసింగు, మిత్రుడగు మహాబతుఖానున కావిషయ మెఱింగింప, నవ్వీరు లిర్వురు లెస్సగ విచారించి, సైనికులెల్లరు యుద్ధసన్నద్ధులై యప్రమత్తులై యుండవలయునని హెచ్చరించియుండిన కారణమున, శాత్రవులకు వారు సముచితస్వాగత మొసంగిరి. తోడనే సమర మతిదారుణాకృతి దాల్చెను. నేలయీనిన తెరంగున దండోపదండములుగ నరుదెంచుచుండిన మొగలులను అమేయబలపరాక్రమవంతులగు మహాబతుఖాను భీమసింగులు వారింపగడంగిరి. రసపుత్ర సైనికులు స్వల్పసంఖ్యాకులయ్యు, జలింపక కడు విజృంభించి, వైరుల నటుతూడగడంగిరి. నాటి ఘోరయుద్ధము వర్ణనాతీతముగ నుండెను. రణభేరుల భాంకారనినాదంబులును, శతఘ్నుల భయంకర ధ్వానములును, మత్తేభముల ఘీంకారరవంబులును, యోధుల వీరాలాపంబులును, క్షతగాత్రులై నేలగూలు దీనుల దీనాలాపంబులును గలసి, ప్రళయకాలసంక్షోభమువలె నుండెను. అచిరకాలమున మృతకళేబరము గుట్టలుగా నేర్పడెను.

సుధారసము త్రాగుటకై ప్రయత్నించుచుండెను.

తనక్కై దుర్యోధనుని సైనికులు రుచిరగణంబులవలె ప్రస్ఫురించిన సమూహములను, పాతాళభారతిని ముంచివేయు సార్వభౌముని వలె నిరీక్షించు చుండెను? సుధారసాస్వాదనముచే ప్రమత్తులై విలాసినీజన సాహిత్యంబులై మైమఱచి యుండిరి! ప్రభాతమైన వెంట్రుకలనెత్తి యొలుంగక ... తన్నుదయించి చంద్రకాంతి వలె చంద్రుడు సందర్శన మాచరించు, తప్పదమ్ము, తనకు రాగ మెఱుంగకుండెను. యుద్ధరంగమునందు జెలరేగు చుండిన మహాసంక్షోభము నాతడించుకేని యెఱుంగకుండెను.

సూర్యోదయము కాలేదు. యుద్ధమతి ఘోరముగ జరుగుచుండెను. శతఘ్నులు ఘనస్తనితవర్తి మేఘములవలె నతిభయంకరముగ గర్జించు చుండెను. సార్వభౌమమాత్రము సారాయి మైకముచే మైమఱచి యుండెను. అతని పరివేష్టించియుండిన మోహనాంగులు గూడ నాడుచు పాడుచు, తేలుచు, ఆనందపరవశులై మైమఱచియుండిరి. అంతలో నా మోహనాంగులు లదరిపడి తత్తతము వ్యాపారముల నట్టె విడిచి భయవిహ్వలులై యొకరినొకరు తిలకింపసాగిరి. అంతకంతకు తీక్ష్ణమగుచుండిన యుద్ధము క్రమముగా సార్వభౌము శిబిరమును సమీపింపగడంగెను. విషయాసక్తులై హర్షాబ్ధి నోలలాడుచుండిన వెలయాండ్ర కొమహాసంక్షోభము హఠాత్తుగ వినవచ్చుటచేతనే, వారు భయవిహ్వలులైరి. ఒక్కనిముసమైన నట నిలిచినచో సైనికులవలన దమకెట్టి యుపాయము వాటిల్లునో యని వెఱచి, దిగ్గునలేచి, వేఱువిచార మెఱుంగక, ఒకరు పోయిన దెస నింకొకరు పోక ఆ సుందరాంగు లందఱు నొక్కత్రుటిలో సంతరించిరి. పరిచారికాగణంబులును దాసీనివహంబులును నట్టులే యనుసరించెను. ఉత్సవాదులందు ఆభరణముల ధరించి మందహాస మొనరించుచు నడచు సుందరాంగనల వెన్నంటు చోరులవలె, వెలలేనివస్తువులతో నలంకరింపబడియుండు శిబిరముల నంటి

యీయందు ప్రమత్తులై పార్శ్వస్థ శిబిరమును నిరాఘాటముగ దోచుకొనిరి.

ఇట్టి దురాచారములు నాటి మొగలాయీ శిబిరములందు సర్వ సాధారణముగ జరుగుచుండెను. తమ పక్షమునకు విజయము కలుగని ముగ నుండు సమయమున నందరి స్త్రీజనముతోయు నాత్మసంరక్షణార్థ మన్ని స్వామిని విడనాడి పలాయన మొనరించుట సాధారణధర్మమై యుండెను. అన్యథా మెట్లుండును? ధనమున కాసించి యుద్ధమొనర్చు వెలవాండ్రకును, బంధితులై దుర్భరమగు నిర్బంధముచే మాత్రాడ సేవక వెంటనరుగు మానవపశువులకును స్నేహానురాగము లెటులుండును? ఐనను ఒక్కజవ్వని మాత్రము నట్లు జీవచ్ఛవంబువలెం బడియుండిన రాజకుమారుని దోడునీడవలె వీడకుండెను. ఆమె యాకృతి కడు భయంకరముగ నుండెను. సుందరమందహాసద్యుతుల వెదజల్లు నామె వదనారవింద మాగ్రహాగ్నిచే నెఱ్ఱనై యుండెను. నయనద్వయము నుండి యగ్నికణములు కురియుచుండెను. నాక్కన పాలు కాదు మును జెక్కులు జేవురించెను. పండ్లు పటపట కొఱుకుచు, హుంకరించి, దిగ్గున లేచి, తన చేలాంచలంబున భద్రముగ దాగియుండిన కటారును దీసి, రాజకుమారునిపైన కడు భయంకరముగ గడు విస్తృతముగ దిలకించి, చెంతనున్న మధురసమున నామె కలిపివైచెను. "హా దైవమా! నేడుగదా, నా కసి తీరు తరుణ మరుదెంచెను." అని లోలోన సంతసించి, మధురసపూరితంబగు సువర్ణకలశము నామె చేబూని, సాక్షాత్కరించిన మృత్యువువలె రాజపుత్రుని సమీపించి, వాని కోమల వదనారవిందముపైం జిందులాడు నీలంపు ముంగురులం బట్టి యెత్తి కూర్చుండబెట్టెను. తోడనే యాతఁడు కన్నువిచ్చి నిజబాహు వల్లరులచే నాసుందరాంగిని బంధింపంగడంగి యిట్లనెను. "కనుము కోమలీ! తగదు, తగదు, నీవ్వాజేయకు — రమ్ము — ఆశ్లేషసౌఖ్య మీ దీనునకుం బ్రసాదింపుము." అంత నాతని కా సుందరకోమల

కరపల్లవంబులఁ దగిలి [illegible] నమృతరసము గోచరించెను. తోడనే, అంతము లేనట్టి [illegible] దంబున నానందపరవశుండనై "ఆహా! ఈ [illegible]! ప్రాణసఖీ! సుందరీ! ఇందిదియేమి?" యని తత్తరపాటుతోఁ బలికి [illegible] ఆ జిహ్వాగ్రమునను హేమపాత్రము నంటి [illegible] గ్రీష్మాతప [illegible] ఛందంబున నా దౌర్భాగ్యుఁడు ఎత్తిపట్టి [illegible] గ్రాగివైచెను.

పాప మా [illegible] మధురసమని భ్రమించెనే గాని, తన ప్రాణములఁ గొల్లగొనుటకు హరించిన విషము నని తెలిసికొనలేకపోయెను. తన [illegible] సర్వసౌఖ్యప్రదాయినియని భ్రమించెనే గాని, సర్వజనకంటకమగు మృత్యుదేవతయని యెఱుఁగఁడాయెను!

ఆ విషము నాతని ప్రాణవినాశకమై [illegible] లోఁగిలికొనెను. గ్రుడ్లు తేలగిలి [illegible] బొగ్గువలె నల్లఁబడిపోయెను. తల [illegible] ప్రక్కకొరిగెను. ఇంతలోనే, విగతజీవుఁ డాయెను. [illegible] క్రోధావేశమున ననుభవించు నాసురదృష్టి వంతుల దెసఁ జెలఁగి, [illegible] భుజంగమువలెఁ దీవ్రక్రోధానలజ్వాలలఁ గురిపించుచు, నా జిహ్వ [illegible] ఇట్టులనెను. "ఓరీ! నరాధమా! సార్వభౌమపుత్రుండవైన [illegible] పాపపుణ్యముల గణింపక నావంటి మహాసతుల మానమును హరించిన పాపాత్మునకిట్టిదె గతి! మంత్రాలోచనలుగోల్పోయి, దురంతచింతాసాగరంబున మునిఁగి యుండిన నన్ను నీవు [illegible] మగువకుఁ బ్రాణముకన్న మిన్నయగు మదీయమానధనంబు నపహరించితివే! ఆ తెఱంగున భంగపడిన పిమ్మట నేను నాఁడే ప్రాణములఁ దొఱఁగవలసియుండెను. కాని, నీ ప్రాణము హరించినగాని నా చిత్తమునకు శాంతిచేకూరదాయెను. తత్కార్యసాధనాయత్తచిత్తనై, నాఁటగోలె నీ వెనువెంట దిరుగాడితి,

8

నీకు సంరక్షకములగునవి. ధర్మమే నీకు సహాయము. సాహాయ్యమే నీకాత్మబలము."

ఖానుఖానాను ... పోరాడుచుండెనో, ... విగతజీవుఁ డాయెనో ... మొగలాయీసైనికులు హాహాకారా రావము చేయసాగిరి. సర్వసైన్యాధిపతియైన పాశ్చాత్యఖరీఖాను వెనుక ... తెగబడెను. ఎటువంటి కాల్బలమైనను ... అనుమానముగ నుండెను. జయాశాపూర్ణహృదయముతో ... కనబడుటలేదు. రసపుత్రులు ప్రసంఖ్యాకులై దాఁగుండినను, ప్రాణములపై నాసవిడిచి, తెగబడిన వ్యాఘ్రములవలె సైనికులు ... మొగలు లధిక సంఖ్యాకులయ్యు జలింపసాగిరి. ఆ విషయమును మహారాజా రాజా సింగు గుర్తించి, పాశ్చాత్యుని యుద్ధరంగమున ప్రవర్తించినగాని జయము చేకూరదని ...ఖానును (మొగలాయీసైన్యాధిపతి) కోటిం గిన, నాతఁడు ప్రత్యర్థి ... తోడనే వెడలెను.

ఆ కాలమున జయాపజయములు సాధారణముగ నాయకులమీఁదనే యాధారపడియుండెను. నాయకుఁడు గోచరించినగాని సైనికులు ధైర్యస్థైర్యములఁ బ్రదర్శింపఁజాలకుండిరి. నాయకుని గాంచని మొదట సైనికులు విగతధైర్యులగుచుండిరి. దురదృష్టవశమున నాయకుఁడు మరణించినను, గాయముచేతనో, వాహనమును గోల్పోవుటచేతనో రణరంగమునుండి మరలినను, సైనికులు భయవిహ్వలులై పలాయన మొనరించుటయు సాధారణధర్మమైయుండెను. కడు విచారకరములగు నిట్టి వైపరీత్యములు మన దేశచారిత్రమునందెన్ని యోకలవు!

మొగలులు ఉత్సాహముతోఁ బోరాడకుండిరి. తమ నాయకుఁడగు పాశ్చాత్యుని గాంచినంతనే వారు ద్విగుణీకృతోత్సాహముతో విజృంభించి వైరుల జెండాడుదురని విశ్వసించియే ఖైరముఖాను పోయియుండెను.

పాశ్చాత్యునొక్క శిబిరము సమీపించుగొలఁది ఖాను బెగడుపడఁ

అని దొడంగెను. శిబిరముచుట్టు నిలిచియుండు రక్షకభటులందఱు, పరుగు పరుగున మగ్గఁ జూను గానరాకుండిరి. తనవారల నెఱింగించుకొను ప్రయత్నము గానరాకుండ జను కొండెను. ఆలసించినచో సహజముగను ప్రాప్తించునట్టి ఆపదలను, వృద్ధ మహా సంకటసమయమున మర్యాదలను సడలించి, తనుతానే విడిచిపెట్టి వైర ముఖాన శిబిరము జొచ్చెను. కాని కొంతదూరము ప్రయాణముగా నడచి రాజ కుమారుని మృత్యుంధరమందిరము సమీపించి, జననిక నొక్కసారి తలంగి గాంచినంతనే, యాఖాను మేను కంపించుచు కూలెను.

౨

విగతజీవుఁడై పడియుండిన షాజాదాను గాంచినంతనే సైన్యాధిపతి భయ విహ్వలుఁడాయెను. భావిసామ్రాజ్యాధిపతియొక్క మరణమును జన సామాన్యమునకు తెలియఁగజేసినచో వారు నిలుచుండరని తలచి బాధింపఁ దొడంగెను. ఆవిషయము నెఱుంగునంతనే, సైనికులెల్లరు విగతధైర్యులై యుద్ధరంగమునుండి పలాయనము నొనరింతురు. ఐనను, అట్టి కష్టభయం కరమగు విషయమును మఱుఁగు పెట్టుటకును అవకాశము లేకుండెను. అట్టివిషయమును మఱుఁగుపెట్టుట అసంభవము మాటఁగట్టఁజాలుటయే. "ఆహా! చతుస్సముద్రముద్రిత మహీమండలంబున నఖండిత వైభవ ముతోఁ బాలింపవలసిన సార్వభౌమపుత్రుండు నేఁడిట్టి దురవస్థ పాలయ్యెను. ఎట్టి నికృష్టపు మరణము ప్రాప్తించెను! నిరంతరము సహస్రాధిక దాస దాసీజన పరివృతుఁడై యుండు ఆగర్భశ్రీమంతుఁడు దిక్కుమాలిన మనుజుని చందంబున విగతజీవుఁడై యేకాకియై పడియుండెనే!" అని పరి పరి విధంబుల నాఖాను పరితపించుచుండ నావల యొక స్త్రీ పెద్దయెలుంగున నిట్లు లబలబ మని గగ్గోలుపెట్టుచు వాపోవఁదొడంగెను.

"సైనికులారా! షాజాదా మరణించియున్నాఁడు. రయమునఁ బలాయన మొనరించి ప్రాణముల రక్షించుకొనుఁడు!"

ఇంక నొక్కు చేసిన మహాబలి [illegible] గొప్పగాను ప్రోత్సహింపఁ జేయుచు [illegible] యొక్క, మొఱవ్రుగలె [illegible], [illegible], [illegible] యీ కేకలగుచు [illegible] హెచ్చరించుచు [illegible] సైనికులారా! షాజాదా [illegible] చేయుచున్నాఁడు. [illegible] — వైరులను చేరి చెండాడుఁడు!" అనెన్, మొగలులు ఉత్సాహప్రోత్సాహపూరితులై "దీన్, దీన్" యని బొబ్బలిడుచు విజృంభించిరి.

కాని, వైరముఖానుయొక్క ప్రయత్నమంతయు వ్యర్థములాయెను. ఆతని హెచ్చరిక యొక్క ప్రభావమునకు [illegible] వలదను నుత్సాహము కలిగించెను. కాని తత్పూర్వమే, ఉపరిచారిక [illegible] వెలువడిన పార్శ్వము మరణవార్త, మొగలాయీ సైన్యకాంతారమున దావానలమువలె నలుదెసల ప్రసరించెను. తోడనే మొగలాయీ సైన్యమున హాహాకారములు జనించెను. [illegible] సత్వరముగ ఝరీప్రవాహమువలె నామహాసైన్యము పిచ్చిన్నమై ఉత్తరమున దిశదిశల బరుగిడఁజొచ్చెను. ఒక్కక్షణముక్రిందట మొగలులకు విజయము పడయనుంటిరి. ఇంద్రునివలె విజృంభించిన మహారాజా గాజాసింగు నెదుట మహాబతుఖాను నిలువనేరకుండెను. దుర్దాంతక్రోధావేశమున ఘూర్ణిల్లు కోదమసింగము చండమున దెగఁబడి, వైరిజనుల నురుమాడ దొడంగిన భీమసింగు సహితము కారణాంతరమున ఖర్వితవీర్యుఁడాయెను. ఇఁక మొగలులు విజయాదిత్యులై వెలుంగుట కేమి కొఱత! కాని, పార్శ్వము మరణవార్త పిడుగువలె నా మహాముహూర్తముననే దెలియవచ్చుటచే మొగలాయీ సైనికులందఱు రక్షకభటులఁగాంచు చోరులవలె, భయభ్రాంతులై యుద్ధరంగమునుండి గిఱ్ఱునమఱలి, పరుగు పరుగున బలాయనము నొనరింపఁ దొడంగిరి. తోడనే క్రోధఘూర్ణిత మానసుండై యుండిన మహాబతుఖాను ఆనందపరవశుఁడై, నిజసైన్య సమేతుఁడై, యా పాఱుఁబోతుల వెన్నాడి సిద్ధయుఁడై, వధింపగడం

గను. ఆత్మసంరక్షణార్థమైయితఁడు నిలిచియుండుటకు ధైర్యముచాలని వెనువెంట రసపుత్రసైనిక క్రోధానలజ్వాలల కింధనములై బ్రుగ్గఁ జొచ్చిరి. అప్పుడనే, ఆప్రదేశమంతయు మృతకళేబరములతోడను రుధిరప్రవాహములతోడను నిండి కడు భీభత్సముగనుండెను.

హుమాయునదితో, తన రసపుత్రసైన్యమును జేరఁదీసికొని ఖిన్నుఁడై గాజాసింగు భద్రముగ సురక్షితప్రదేశమునకుఁ బోయెను. హతశేషుల వెంటనిడికొని బైరముఖాను శక్తికొలఁది నాగ్రానగరముదెస బలాయనమొనరించెను. పార్శ్వముయొక్క శిబిరమును మహాబతుఖా నాక్రమించెను.

కాని, విజయుఁడైన మహాబతుఖాను సంతసించుట కవకాశము లేకపోయెను. నిరుపమాన ధైర్యసాహసపరాక్రమ ధురంధరుఁడగు భీమసింగు మరణింపనుండెను. ఆ జగదేకవీరుఁడు నాఁడు ప్రదర్శించిన సాహసపరాక్రమములు కేవలము వర్ణనాతీతములై యుండెను. సహస్ర సింహబలుఁడగు రాజపుత్ర వీరాగ్రేసరుఁడు విక్రమాటోపంబున విజృంభించి రుద్రునివలె రణరంగమునఁ దాండవమాడఁ దొడంగెను. మహారణ్యమును దహించు దావానలమువలె నాతఁడు మొగలాయీ సైన్యమును భస్మీభూత మొనరింపఁజొచ్చెను. సముద్ర తరంగములవలె నవిచ్ఛిన్నముగఁ బఱతెంచు మొగలు సైనిక నికాయంబుల కించుకేనియుఁ జలింపక, మహానగమువలె నిశ్చలహృదయుఁడై వైరచమూ సమూహంబుల నాతఁడు తెగనఱుకఁ దొడంగెను. ఆమహావీరుని బరివేష్టించియుండిన రసపుత్రసైనికులుకూడఁ బ్రాణములపై నాసవిడిచి తెగబడిన వ్యాఘ్రములవలెఁ బోరాడిరి. మొగలాయీ సైనికులు తెగిన చెట్లకొమ్మలవలె నేలఁ గూలుచుండిరి. సంగ్రామరంగమంతయు శీఘ్రముగ మృతకళేబరములతో నిండిపోయెను. కొండలవలె నేర్పడిన పీనుఁగుపెంటలసందున నెత్తురు కాలువలుగట్టి ప్రవహింపఁజొచ్చెను. కాని, రసపుత్రసైనికు లెంతటి పరాక్రమము ప్రద

ర్పించుచుండినను, స్వల్పసంఖ్యాకులై యుండిరి. మొగలు సైనికులు తిప్పలు తిప్పలుగ వధ్యులగుచుండినను వారి సేనాబలము తరుగకుండెను. నేలయీనిన చందమున నాసైనికులు తండోపతండములుగ నేతెంచుచుండిన కారణమున, రసపుత్రసైన్యము క్రమముగా క్షీణింప నారంభించెను. అభినవ సవ్యసాచివలె గరవాలాది నిశితాయుధంబుల సిరుకీలను సవరించు రణరంగమున ప్రచండమార్తాండునివలె దుర్నిరీక్ష్యుండై వెలుగొందుచుండిన భీమసింగు క్రమముగా తేజోవిహీనుడు కాజొచ్చెను. తుదకా వీరాగ్రేసరుడు వైరిజన శస్త్రాస్త్రంబులకు గురియై, చేవచెడి, డిలువడి, నామమాత్రావశిష్టుడాయెను.

ఖరీముపక్షమూని రణమాచరించిన భీమసింగు మహాబతుఖానులిద్దరు నన్యోన్యానురాగ పాశబద్ధులై యుండిరి. వారి స్నేహము మిక్కిలి యుత్కృష్టమైనది. తను పవిత్రమైనది. మేనులు రెండై యుండినను, ఆత్మయొక్కటియే యని చెప్పనగును. మిత్రుని గాంచినంతనే, సజలనయనారవింద మొక్కింత వికసింప, భీమసింగు ఇట్లులనెను. "మిత్రమా! విజయుండవైతివిగదా!"

మహా — "రాజోత్తమా! దయార్ద్రహృదయుండగు పరమేశ్వరుని యపార ప్రేమాతిశయముచే విజయము గాంచితిని.

భీమ — "అట్లయైన, నీవిట్లు విచారగ్రస్తుడవై యుండనేల?

మహా — "ప్రియమిత్రమా! మహావీరుడవగు నీవిక మా వాడవు కావుగదా!" అనే యాతని నయనముల బాష్పవారి గ్రమ్మెను. భీమసింగు కాయమున దగిలినగాయములచే గడు బాధితుండైనవాడయ్యు మందస్మిత వదనారవిందుడై యల్లన నిట్టులనెను. "క్షత్రియునకు వీరపురుషోచిత మరణముకంటె వలయునదేది! మన మిత్రుండగు ఖరీము సార్వభౌముడు కావలయునని మాత్రమే, పరితపించుచుంటిని, నాకై యుంచుకొనియు వగచువాడను గాను. నాకై

నీవునువిచారింపవలదు. మిత్రమా! నాజీవయాత్ర యింతటితో ముగిసినది. మనప్రియపుత్రుని ఢిల్లీసామ్రాజ్యాధిపతి నొనరింతునని బాసచేయుము."

మహా — "మొగలాయీ సామ్రాజ్యాధిపత్యమున కిక ఖురీమే నిక్కపు వారసుండు."

భీమ — "ఏమీ! పార్వేజు తనహక్కును విడనాడెనా? అసంభవము."

మహా — "ఇంకను పార్వేజు ఎక్కడ?"

భీమ — "ఏమి? పార్వేజు మరణించెనా!"

తనడెందమున జెలరేగిన విస్మయానందములు బట్టజాలక, భీమసింగు లేవబోయెను. కాని, అతని యనుచరులు మెల్లగ వారించి, యాతని మగుడ నాతల్పమున బరుండబెట్టిరి. కాని ఆతీవ్రపుపాటుచే నాతని బాధ యధికమగుటచే, గనుదమ్ములు ముకుళించి, దీర్ఘ నిట్టూర్పు విడిచి, కొంతతడవాగి, మెల్లగ నిట్టులనెను.

"మిత్రమా! జరిగిన యుదంతము సవిస్తరముగ నెఱింగింపుము."

తోడనే, మహాబతుఖాను విషయమును బూసగుచ్చిన పగిది దెలియబఱచెను. అనంతరము భీమసింగు ఇట్టు లనెను. "ఇక నూర్జహాను తన యల్లుడగు షరియారుపక్షము బహిరంగముగ నవలంబించును. నాకాల మతిక్రమించినది. నేనికబోవలయును. నీవుమాత్రము మన ప్రతిన మఱువరాదు."

మహా — "మిత్రమా! ఖురీము నెన్నడు విడనాడను. జహాంగీరు మరణానంతరము మన పుత్రుడు ఖురీమే సింహాసనాసీనుడగును. కాని, జహాంగీరు జీవించియుండునంతకాలము మాత్రము, మిత్రమా—"

భీమ — "అంత కాలయాపన మొనర్చినచో, ఖురీము సార్వభౌముడగు నవకాశము సన్నగిలును." అని బిగ్గఱగ బలికెను."

మహా — "ఈవిషయమై యనంతరము సావకాశముగ జర్చింతము. ఇట్టి మహత్తర విషయముల గుఱించి నీవిపుడు చింతింపరాదు.

మన సైనికోద్యోగులతోఁ బ్రసంగింపవలసియున్నది. మిత్రవరా! మగుడ నే నేతెంచెదన" అని పలికి భూపాలుఁడు వెడలిపోయెను. భీమసింహుఁడిట్లనెను. "మిత్రమా! శరీరము కడు స్వప్రయత్నమై యుండవలయును. ఆతని కన్నఁ [illegible] [illegible] [illegible] [illegible]. నీ వాక్కింతఁ బొచ్చరింపుము. [illegible]"

మహా — "మిత్రమా! అతఁడు [illegible] కొనసంగిన [illegible] రూపవిషయము నాలోచింపఁగలను."

భీమ — "నిక్కము. మనస్మృతిఁ దప్పు నెచటి సన్యాసము?"

మహా — "సరియే దెలియదు."

భీమసింహుఁడు [illegible] [illegible]. అంత నాతఁడు సుందరవదనమున వాక్కుఁ జిలుకఁగ ప్రసంగించు నాతఁడు [illegible] [illegible]. "[illegible] చిత్తయము అనూనవతీమణి [illegible] [illegible] [illegible] నాతని కేమిఁ జెప్పఁగలము? మిత్రవరా! ఆ పుణ్యాత్మురాలు సురాత్ములకు మొగ్గ లల మహిమ [illegible] [illegible] శక్తిస్వరూపిణి [illegible]. ఆమె సాహాయ్యము లేనిచో, మన కేమైన సాధించియుందుమా? [illegible] నామహాత్ములైన [illegible]? [illegible], ఆమె [illegible] [illegible] [illegible] దెలియకున్నది."

మహా — "ఆమె రెండవ [illegible] బరిణమించునేమో."

భీమ — "కాదు, కాదు. వయసు మీఱిన యమ్మనవతి శరీ మును దల్లివలె, బ్రేమించుచున్నది. నీవన్యథా తలంపకుము. మిత్రవరా! నీవిక నిట తడయకుము. [illegible] సైనికోద్యోగులు నిరీక్షించుచున్నారు. [illegible] మన [illegible] [illegible]."

౮

పిడుగువంటి [illegible] మరణవార్త యెల్లరకుఁ దెలియవచ్చెను. [illegible] రణ్యమునఁ [illegible] దావానలమువలె నీవార్త [illegible]

సామ్రాజ్యమునందంతటను వ్యాపించెను. చిరకాలమునుండి మహా సామ్రాజ్యాధిపత్యము వహించియుండిన పాండ్యులు ఆ తెలుంగున నతి [illegible] మిక్కిలి [illegible] సైనిక [illegible] సైన్యాధిపతి [illegible] సైనికనివహమును [illegible] తీవ్రమగు [illegible] భయో ద్రేక [illegible] దండించి [illegible] సత్యాసత్యములు [illegible] అట్టి [illegible] తెలుపరాకుండెను. [illegible] కూడ జన [illegible] రాజకుటుంబము [illegible] మగ [illegible]

[illegible] ప్రకంపిత [illegible] వ్యక్తమగుచుండెను.

విచారమగ్నుడు [illegible] చింతాక్రాం తుండై యుండెను. [illegible] రసప్రవాహ తరంగ డోలికల [illegible] సముద్రంబుం చేసె. పరిచారకుడు [illegible] విసరివైచి, [illegible] ఇట్లు ప్రశ్నించెను.

“ [illegible] వచ్చినదా యేమి?”

కరములు జోడించి సచివుఁ డిట్లు విన్నవించెను. “దేవా! యుద్ధ రంగమునుండి యింతవరకు సత్యవార్తయేదియు రాలేదు.”

ఆగ్రహావిష్టుడగుటచే సార్వభౌముని సుందరవదనము రక్తారుణకాంతి దీపించ, తీవ్రస్వరముతో నిట్లు పలికెను. "ఈ కుత్సితమగు వార్తను వ్యాపింపజేసిన దుర్మార్గుడెవ్వడు?"

ఆసఫ్ — "దేవా! నే నీవిషయమై తీవ్రపరిశోధనము గావించు చున్నాను. ఆ వదంతి యెట్లు వ్యాపించినదో తెలిసికొంటిని. ఇప్పటికి నేను వారికి విశ్వసింపదగిన దృఢసాక్ష్యము, ఈ వార్త మహారాణి శిబిరమునుండియే వెలువడినది. ఈ వార్త జాటినది యొక పరిచారిక యని తెలియుచున్నది."

జహాం — "ఆ పరిచారిక యెవ్వరు? తక్షణము పట్టి తెమ్ము."

ఆసఫ్ — "దేవా! క్షమింపుడు. నే నంత్యప్రయత్నించితిని, ఆమె యెవ్వరైనది కనుగొనజాలనైతి. శిబిరమందలి పరిచారికలనందరిని విచారించితిని. తమ ఆ విషయము తెలియదనియే వారు పలికిరి."

జహాంగీరు వదనము కళావిహీనమాయెను. అంతరంగము కలతలాడు నాతని వదనబింబము విషాదమేఘాచ్ఛాదితమాయెను. పాశ్చాత్యు హై నాతడు తనయుని ప్రేమము గలవాడై యుండెను. తనయనంతరము తన కిరీటము ధరింపనున్న ఖుస్రూ మరణించెనని తెలియవచ్చుటచే నాతని కేర్పడిన పరితాపము, అనంతమై వర్ణనాతీతమై యుండెను. పుత్రుని విషాదకరణమున జనించిన దుఃఖమంతయు తాపమేగాక, ఇతర కారణములచేగూడ నాతని రాజదండము సమానమై యుండెను. నిజహృదయ పరితాపమును వెలిబుచ్చుట యాతని స్వభావము కాకుండుటచే నాతని దుఃఖము లోలోన క్రాగుచుండెను. తన చెంత నుండిన అమాత్యాది పరివారజనంబులం జూడనైనం జూడక, యాతం డవనతవదనుండై, కార్యాలోచనావిముఖుండై యుండెను.

భువనైకసుందరియగు నూర్జహానును బరిణయమాడిన నాటినుండి, జహాంగీరు సామ్రాజ్య పరిపాలనాభారమంతయు నామెమీదనే యుంచెను. మేధావంతురాలును రాజనీతి విశారదయునగు నమ్మహారాణి నేర్పరి

యొకఁడు నాపత్నిని చంపెంబాన్న, నతి కతిసముని ప్రాణాపాయస్థితిలో నుండు జనము ప్రవరముగ ప్రస్ఫుటముగ గాను. జహాంగీరు పూర్తిగ విశ్వసించి వరించిన భార్యయు నొసంగినయుల కానని యొకని యుత్సాహాం ధుని పాత్రయయును రంజిల్లునట్లు నిర్వహించుచుండెను. ఫిరంగి గాడు లానవిరమించుచుండిన కుట్రల నామినోమమునుదు కనిపట్టె. ఫతేపూరు సిక్రీనగరు రహస్య విచ్ఛేద మొనరించుటకై యామురో జాజిసింహుల నియోగించి యుండెను. భీమసింగు, హరీము, మహాబతుఖాను మొదలగువారల హృదయములు వ్రక్కలగునట్లు ఉజ్జులవిపింబవలె నాకస్మికముగ సిక్రీనగరమును గోడకట్టినచందమున ముట్టడించినది యీయువశక్తియే!

ఈ విషయములు నన్నియు గమనించుచుండిన జహాంగీరు తన యంతర్యామి యొసంగిన కృత్యములన్నియు విమర్శించి సామ్రాజ్యాధిపతి కావలసిన వార్షకయొక్క క్షేమమునకే యని విశ్వసించియుండెను. తనపాలిటి దినరాజము యువ క్షేమమునే పరమావధిగఁ బరిగణించుచుండెనని రాజా విశ్వసించియుండెను. ఇంతేనయుక నాతఁ డెన్నఁ డన్యథా తలంపలేదు. కాని తనకుమారుని మరణవార్త పిడుగువలె దెలిసినంతనే, నాతని విశ్వాస మంతరించెను. ఇంతకాలము తన ప్రాణములకంటె నెక్కుడుగఁ బ్రేమించుచుండిన నూర్జహానుపై నేఁ డాతనికి గాఢానుమానమంకురించెను. ఆతని యనుమానమును ధృవపఱచుటకు నొక ప్రబలకారణముకూడ నుండెను. ఈ హత్యగుఱించి మహారాణి యెఱుంగకుండిన చో, ఆవృత్తాంత మామె శిబిరమునుండి యెట్లువెలువడును? యుద్ధరంగమునుండి యింకను సరియగువార్త రాలేదే!

జహాంగీరు చక్రవర్తి సహజముగ వసంతసూక్ష్మజ్ఞానము గలవాఁడు. ఇన్ని సంవత్సరములును జచ్చినట్టు లణఁగియుండిన యాతని తెలివి తేట లన్నియు బునరంకురించెను. తనకుఁ దెలియవచ్చిన దారుణవిషయము గుఱించి యాతఁడు లోలోనఁ బరిపరివిధముల విమర్శింపఁదొడంగెను.

తీగ తాకిన దొంకంతయు గదలునట్లు ఈ విషయమై విమర్శించు సందర్భమునఁ బొడసూపిన వివిధాలోచనలా తని డెందమును గలంపఁ జొచ్చెను. ఆతఁడప్పుడప్పుడు స్వాకర్ణ్ణ మాలించు విషయములు యథార్థములై యుండునా? అంతవఱకుఁ నాతఁడా విషయము నణుమాత్రమైనఁ గల్లనైన విశ్వసింపలేదు. తన సంకల్పమునకు విరుద్ధముగ, పార్వేషును దొలగించి షహరియారునకు సామ్రాజ్యాధిపత్యము నొసంగఁగోరి నూర్జహాను అతి దారుణప్రయత్నముల నతి నిగూఢముగ నాచరించు చుండెనా? ఖుర్రముపై దండయాత్రకుఁగూడ నదియే ప్రధానకారణమై యుండునా? ఛీ! అట్లు లూహింపరాదు. సముజ్జ్వలరూపకాంతి విభవ నిత్యసౌభాగ్యభాగ్యాభిజాత్యభద్రలక్షణావళులచే విరాజిల్లు నూర్జహానునా యనుమానించుట? సుగుణరాశియగు నూర్జహాను అట్టి రాక్షస కృత్యముఁ దలపెట్టునని తలంచుట పాపవహము కాదే!

ఈ తెఱంగున జహంగీరు పరిపరివిధముల పరితపింపఁ గడంగెను. ఆదురదృష్టవంతుని డెందము దహించుకొని పోవుచుండెను. ఐనను, దుర్భరమగు దన పరితాపమును వెలిబుచ్చక, తన యెదుట శిలావిగ్రహమువలె నిలుచుండిన ఆసఫ్‌ఖానుం గాంచి యాతఁ డిట్లు ప్రశ్నించెను. "ఇందలి సత్యాసత్యముల నరయుటకై, రణరంగమున నున్న బైరము ఖానువద్ద కెవరినైన బంపితివా?

ఆసఫ్ — "దేవా! చిత్తము."

అంతలో నొక పరిచారకుఁ డరుదెంచి సవినయముగ నిట్లు విన్నవించెను. "దేవా! యుద్ధరంగమునుండి మన్సూరుఖాను అరుదెంచి యున్నాఁడు. దేవరవారిని దర్శించుటకు తత్తరపడుచున్నాఁడు. సెలవొసంగుడు."

అంతకంటె నధికమగు తత్తరపాటుతో నిరీక్షించుచుండిన సార్వభౌముఁడు తల యూప, అఖాను రయమునఁ బ్రవేశించెను. అతఁడు

యుండు వేలసైన్యములకు నధినాథుఁ డేగి యున్నయుండెను. సార్వభౌముని గాంచినంతనే, యాతఁడు సవినయముగఁ బ్రణామిల్లెను. ఆంగ్లేయశాస్త్ర ముల నొక్రొత్తరకమైన దండనకు, దారుణమగు ముడుపులనొసఁగు పేరాశముని ప్రకారము నొనరించుటచేఁ గాబోలు, ఖాను గడు డస్సియుండెను. అతని శరీరము వడఁకుచు హృదయమంత యూఁగులాడుచుండెను. ప్రత్యు త్తరమునకై యెదురుచుండెను. ... యూహించినట్టి యవకాశము లేకుండెను. కాని, వార్తాహరుని సందేశము వినుటకై యెంతయుఁ దత్తరపడుచుండిన జహాంగీరు క్రోధవివశుఁడై యిట్లు గర్జించెను. "ఓరీ! నీ సందేశ మేమో రయముగ నెఱింగింపుము."

ఎట్టకేలకు ఖానుసుభా నోర్మించి నేఁటి యుద్ధసమాచార ములను సవిస్తరముగ నెఱింగించెను. యుద్ధ మెట్లు ప్రారంభమాయెనో ఎట్లు బలరేగినో వర్ణించుచుండగా, సార్వభౌముఁ డేవిషయము నరయఁ గోరి సహింపరాని బాధ ననుభవించుచుండెనో యా విషయ మును ఖానింకను దెలుపలేదు. తుదకు, పర్వేషు మరణవార్త పిడుగువలె సార్వభౌముని శ్రవణకుహరముఁ దాఁకెను.

ఖాను ముగించువఱకు, పాదుషా యేమియుఁ బలుకక మిన్నకుండెను. ఆగ్రహముగాని, విషాదముగాని, యాతని మోమునఁ గానరా కుండెను. వాయువరుణాది దేవతల ఘోరాఘాతములఁ జెరికింగొనని మహా నగమువలె నాతఁడు నిశ్చలముగ నుండెను. కాని, చూచువారి కా నిశ్చలతయే కడు భయంకరముగఁ దోఁచుచుండెను. తుపాను ముందు నుండు నద్దువలె వారి కయ్యది భయోత్పాదకముగ నుండెను. నిరంతరము రాగరసనిర్మగ్నుఁడై వికసితవదనారవిందుఁడై స్మితేందుకాంతులను వెదజల్లు జహాంగీరుని నేఁడు తేఱిపాఱఁజూచుటకు వీలులేకుండెను. ఒక్క క్షణములో నాతఁడు పూర్తిగ మాఱిపోయెను. పరివారజన మంత్రులు నివ్వెరపడి చూచుచుండ, నాతఁడు నిర్వికారుఁడై విస్పష్టముగ

నెల్లూరు వదిలెను. "మహమ్మదుఖా తక్కిన సైన్యమునకు ముందుండెను. రహమాను భైరముఖానును గలిసికొనవలయును. పనిమీద సత్వరముగా సిక్రీనగరమునకు సమీపమునకు పోవలయునని సైనికులను ... నే నానావేగమునఁ బ్రయాణమాయెను. సార్వభౌముఁడంత మహమ్మదుఖాను నుద్దేశించి యిట్లు లనెను. "నీవు భైరముఖానునొద్దకు తక్షణము పోవలయును. షాజాదాను నెంబడించిన స్త్రీజన మేమాయెను?"

మహమ్మదు — "దేవా! మొగలాయీ సైనికుల పోరాటము ముగిసి నంతనే, వారందఱు సంతరించిరి"

అది వినఁగనే, డెందమును దహించివైచుచుండిన యాగ్రహమును భరింపఁ జాలక, జహాంగీరిట్లు గర్జించెను. "ఓరీ! మహమ్మదూ! వారు పక్షులవలె గాలిలో నెగిరిపోయిరా యేమి! ఇంతలో నెట్లు మాయమైపోఁగలరు? భైరముఖానునకు మా యాజ్ఞ నెఱింగింపుము. ఎట్లైనను, ఆ స్త్రీల నందఱను వెదకి, పట్టి బంధించి, శీఘ్రముగ నిచటకి బంపవలయును పొమ్ము!"

గ్రీష్మాదిత్యునివలె దుర్నిరీక్ష్యుఁడై వెలుంగుచుండిన సార్వభౌముని కట్టెదుట నిలువఁజాలక, పరివారజనమంతయు నల్లనల్లన సెలవుఁగైకొని మాయమాయెను.

జహాంగీరు యవస్థ కడుంగడు దుస్సహముగ నుండెను. డెందమునఁ బొంగి పొరలుచుండిన విషాదరోషములఁ బట్టజాలక దిగ్గున లేచి యాతఁడీపగిది విలపింపఁదొడంగెను.

"హా! దైవమా! ఎంతటి ప్రమాదము వాటిల్లెను! నాకుమారుని సముచితముగ నొక్కింత విద్యాభ్యాస మొనరించియుంటినేని, ఇంతటి ఘోరము సంభవించునా? హా! కుమారా! నా యవివేకము కతమున నిన్ను నిష్కారణముగా గోల్పోతిని! ఛీ! గతజలసేతుబంధనమేల? గతించినదానికై వగచుట హేయము. పౌరుషహీనము. ఇప్పుడు కర్తవ్య మెద్దియో విచారించి తదనుగుణముగ నాచరింతుఁగాక"

ఒక నిట్టూర్పువిడిచి, తోడనే యచటి ప్రధానసైన్యాధిపతిని రావించి జహాంగీ రిట్లు విస్పష్టముగఁ దెలియఁబఱచెను. "ఓయీ! ఒకగడియలో మేము ఫతేపూరు సిక్రీ నగరమునకు ప్రయాణము కావలయును. వలయు సన్నాహముల నతిత్వరితముగ నొనరింపుము."

సార్వభౌముని సంకల్ప మొక్క త్రుటిలో నూర్జహానుకుఁ దెలియ వచ్చెను. తోడనే, ఆమె సుందరవదనారవిందము సొంపుఁజెందాయెను. ఆమె యధికారము వహించినదాది, సార్వభౌముఁ డెన్నఁడు స్వతంత్రముగ నిట్లు వ్యవహరించియుండఁడు. ఇటులెన్నఁడు నాజ్ఞాపించియుండఁడు. మఱియు, నట్టిసమయమున నాతెఱంగున సంకల్పించుట కేవలము అవివేకము. అందలి యనర్థమును గుర్తించిన నూర్జహాను విచారాయత్తచిత్తయాయెను.

౬

పాదుషాగారి యాజ్ఞ జనసామాన్యమునకుఁ దెలిసినంతనే, యమ్మహా శిబిరమున మహాకలవర మావరించెను. గగనమునుండి దిగివచ్చిన దివ్యభవనమువలె వైభవసమన్వితమై యొప్పారిన శిబిరమును సైనికులు ముక్కలు ముక్కలుగ విడఁగొట్ట నారంభించిరి. అధికారుల యాజ్ఞలును, సైనికుల కోలాహలమును, కరితురంగాది జంతువుల మహారవంబులును గలసి ప్రళయకాల సంక్షోభమువలెఁ గాన్పించుచుండెను.

సార్వభౌముఁ డచట నొక్క క్షణమైనను నిలువఁజాలకుండెను. వీలైన సిక్రీనగరమున కెగిరిపోవలయునని యాతఁడు తత్తరపడుచుండెను. తా నెన్నఁడు జవదాటియుండని నూర్జహానును గలసి ముచ్చటించుటకైన నాతని కవకాశము లేకపోయెను. తోడనే 'గులామ్ మహమ్మ'ను, అనిఖ్యాతిఁగాంచిన యాతని భద్రగజము సముచితముగ నలంకరింపఁబడి యేతేర, జహాంగీరు వీరపురుషోచితముగ నలంకరించుకొని యా

వాహనమును రథమునునారోహించి, అంగరక్షకులు ముందఱ వెనుక నే తేర, ఆసఫ్‌ఖానునుగూడ వెంటనిడికొని, సిక్రీనగరమునకుఁ బ్రయాణమాయెను. తోడనే, సైన్యాధిపతులు తమ తమ పటాలములతో బాటు సార్వభౌముని వెంబడించిరి.

కాని, నూర్జహానున కెంతటి పరాభవము సంభవించెను! సార్వభౌముని సహితము నరకుఁ జేయుచు నిరంకుశముగ శాసించిన మహారాణి, యెంతటిదైన్యమునకుఁ బాల్పడెను! ఒక్క ముహూర్తమాత్రమున నామె యాధికారమంతయు నంతరించెను. ఎవరాడినమాటలుగని జహాంగీరు ఒక్కమాటైన బలుకక, వేమైనఁ జూపక, తన మనోనిశ్చయమునొక పరిచారకుని ముఖముననైనఁ దెలుపక వెడలిపోయెను. మహారాణిని దలంచినంత మాత్రమున గడగడలాడు సైన్యాధిపతులు సహితమట్టులే యామెను దర్శింపక నిర్గమించిరి. ఆ తెఱంగున భంగపడిన నూర్జహాను కోపలజ్జాపరవశయై, దందహ్యమానమానసయై రక్తారుణ నేత్రములనుండి యగ్నికణము లవిరళముగఁగురియ, నొక్కక్షణ మాలోచనాయత్తచిత్తయై తత్సమీపముననుండిన పరియాణశిబిరమున కేగెను.

షహరియారు స్వభావమును మన మెఱింగియే యున్నాము. నూర్జహానుమాట కెదురాడఁజాలఁడనే మాత్రము రణరంగమున కేతెంచి యుండెను. ఐనను, నిరంతరము వెలయాండ్ర భుజపంజరమున బ్రహ్మానందముగాంచు నా రాకొమరుఁడు వారితోడనే యుద్ధరంగమున కేతెంచియుండెను. బాహ్యప్రపంచము నెఱుంగక, అతఁ డెప్పటి యట్టుల తారకాగణ పరివృతమై విరాజిల్లు చంద్రబింబముచందమున వారకాంతాజన పరివృతుఁడై యానందరసప్రవాహమునఁ దేలియాడుచు మైమఱచియుండ, సార్వభౌముని యాజ్ఞ తెలియవచ్చెను. తోడనే, అతని సైన్యవిభాగము మహాసంగడి గావించుచుఁ బ్రయాణ సన్నాహము లొనరింపఁదొడంగెను. రణరంగముననైనను దనదుర్వ్యసనము

వీడక, వేఱు విచారమెఱుంగక, స్త్రీలోలుఁడై యుండిన షరియారును శక్తియాజ్ఞ కడునసహ్యకరముగ నుండెను. తనసౌఖ్యమున కంతరాయము కలిగినందుల కాతఁడాగ్రహపరవశుఁడాయెను. కాని సార్వభౌముని కఠినశాసనము నెవ్వఁడతిక్రమింప సాహసించును! కావున షరియారు సహితము, చేయునదిలేక ప్రయాణసన్నాహము లొనరింపఁగడంగెను.

అట్టి సమయమున నూర్జహా నరుదెంచెను. తద్వృత్తాంతము వినులఁబడినంతనే షరియారు భయభ్రాంతుఁడాయెను. అట్టి సమయమున మహారాణి రాఁగతం బెద్దియో యాతఁ డెఱుంగఁడాయెను. అతనికిఁగల గౌరవమంతయు నూర్జహాను కారణముననే గవా యుల వడెను. అంత నామె పల్లకిదిగి ప్రవేశించెను. ఆమెను గాంచినంతనే షరియారు వివర్ణవదనుఁడాయెను. అతఁడు తెచ్చవడి మహారాణి వదనము నట్టె వీక్షింపఁగడంగెను. బాలార్కప్రకాశభాసితంబై యొప్పు నావదనము నేడు కళాహీనమై తైలవిహీనమగు దీపమువలె వెలవెల బోవుచుండెను.

షరియారును గాంచినంతనే నూర్జహాను ఇట్లు ప్రశ్నించెను.

“నీవేమైన వినియుంటివా!”

“లేదు.” అని యాతఁడు వెంటనే ప్రత్యుత్తర మొసంగెను.

అతఁడు నిజముగా నేమియు నెఱుంగఁడు. వారకాంతల గాఢాలింగనాది సౌఖ్యములతప్ప నాతఁడు వేఱొండెఱుంగఁడు. అహా! విధివశమున నూర్జహానుయొక్క సంకల్పము నెఱవేరెనేని, ఈ షరియారే సామ్రాజ్యాధిపతి యాయెనేని, మనదేశచరిత్ర యెటులుండెడినోగదా!

రాజకుమారుఁ డట్టి ప్రత్యుత్తరమునే యొసఁగునని నూర్జహాను ఎఱింగియుండెను. ఐనను ఆమె క్రోధఘూర్ణితమానసయై తన యల్లుని గాంచి యిట్టులనెను. “రాజపుత్రా! మేము గారణాంతరమున సిక్రీ నగరమున కిద యరుగుచున్నారము. నీవు మాత్రము రానక్కఱలేదు,

కాని, నీవొక్క నిముషమైన నిక్కడ నిలచియుండక రక్షకమున నాగ్రానగరమునకుఁ బోవలయును."

నూర్జహాను ఇట్లు నాజ్ఞాపించినను మరియాద్రెస్నుఁడు భావింపలేదు. ఆ మహారాణి వచనమాత్రమున కత్యంతప్రేమముగ నుండెను. అతనికిఁ బట్టరాని యానందము కలిగెను. దుస్సహమగు రణరంగము వీడి నిజాంతఃపురమున కేతెంచి నాతనికి గావలసినదెద్ది? తన జెంతనున్న బాంగి పొరలుచుండిన యానందము నణఁపఁజాలక సాష్టాంగముగ మరియాలిట్లు వస్త్రపాటుతోఁ బలికెను. "తల్లీ! నీ కరుణాకటాక్షము నెట్లు గొనియాడఁగలను! కృతజ్ఞతాపూర్వకముగ నర్పించు వందన సహస్రములఁ గైకొనుము. నిజముగ నీవే నాతల్లివి!"

రాజకుమారుని యసంబద్ధప్రలాపములఁ గాంచి మహారాణి యాగ్రహ మాధిక మాయెను. ఐనను, తన యాగ్రహమును లోలోన నడంచికొని ఆమె మాటుమణిగెను, సార్వభౌముఁడు బోయిన దారిఁ బట్టెను. సార్వభౌముఁడు చాలకాలము క్రిందటనే ప్రయాణమాయెఁ గదా. ఆసఫ్ఖాను మహాను ప్రసిద్ధ సైన్యాధిపతుఁ డాతని వెనువెంటనే ప్రయాణమాయెను. కావున మరియాదు ఆగ్రానగరమునకుఁ బ్రయాణమైన సమయమున నొంటరిగ నుండెను. వొంటరిగ నుండుటయే యాతనికిని నూర్జహానుకును శ్రేయస్కరము. ఏమన, జ్యేష్ఠుఁడగు ఖుస్రో ద్వేష బాధితుఁడుగ వధింపఁబడియుండెను. రెండవవాఁడగు ఖుర్రము షాజహా నాగానగరము వీడి దక్షిణ సమరయాత్రాకార్యైకతత్పరుఁడై యుండెను. పరిస్థితు లావగిన మిక్కిలి యనుకూలముగ నున్నప్పుడే నూర్జహాను సహాయముచే మరియాదు సింహాసనారూఢుఁడై సామ్రాజ్యలక్ష్మిఁ జేపట్ట రాదా? కాని, రాజకుమారుని ప్రయాణ మెవ్వరికిఁ దెలియకుండుటచే నట్టి యనుమానమునకును, తత్కారణమున జనించు ప్రమాద

ములకును నవకాశము లేకపోయెను.

సార్వభౌముని శాసనము నెఱింగినంతనే, మహామ్మదుటోకీ తన సైన్యమును జేరఁదీసికొని యొక్క క్షణమైనఁ దడవుండక, రాజపుతానా యందుండిన భైరముఖానునకుఁ దోడ్పడుటకై రణరంగమునకు ప్రయాణమాయెను. కాని, ఆ కారణమున నొక్క చిక్కు తటస్థించెను. సలబతుఖాను, మహామ్మదుజాని హాంబాదాలు పట్టువడియుండిరిగదా. తాను పరీక్షించిన పిమ్మట మహామ్మదుటోకీ వారిని పాదుషావారి వద్దకు బంపవలసియుండెను. కాని, పైనుదహరించిన కారణములచే నట్టు లొనరించుట కవకాశమే లేకపోయెను. ఆ కారణమున, వారిని భద్రపఱచుటకై సుబేదారు కాశీముఖాను అను సైన్యాధిపతిని నేఁబది మొగలాయీ రౌతులతో టోకీ యచట నిలిపెను.

కాని, కాశీముఖాను యవస్థ కడు విషమముగ నుండెను. అచటి ఖైదీల నేమి చేయవలయునో యాతఁడు తెలియఁగఁడాయెను. సీక్రీనగరమున నేలుచుండిన పాదుషావారి సన్నిధికి వారిని శీఘ్రముగఁ గొంపోవలయునా? లేక పాదుషావారి యనుజ్ఞ నేతెంచువఱకు నచ్చటనే యుంచవలయునా? ఆ ఖానేమియు నిర్ణయింపనేరక, దాగఁటిలోని వెలగకాయవలెఁ గొట్టుకొనుచుండ, నొక సైనికుఁ డిట్లు సవినయముగఁ బలికెను. "సుబేదారుసాహెబా! ఈ సేవకుని సాహసము మన్నింపుడు. మన సైన్యాధిపతి యీ ప్రదేశము విడుటకుఁ బూర్వమే 'వీరిని శిరచ్ఛేద మొనరింప వలయునని' శాసించి యుండెఁ గదా? ఇఁక వేఱువిచారమేల?"

కాల్సేతులాడక, గిజగిజ లాడుచుండిన సుబేదారుని కంఠమున ప్రాణములు కుదుటబడెను. "ఓరీ! నీవు లెస్సగఁ బల్కితివి. నేను బేలనై యూరక విచారించుచుంటి. కాని, ఈ వృద్ధుని వధించుట కధికారము లేదే."

సైని — "అయ్యా! ఐనను ప్రమాదమేమి! వీనిని గాదికొను

బాధ తీరునట్లు వీనిని గూడ వధింతము."

సుబే — "ఓరీ! మన మట్లు తీవ్రపడరాదు. దాన నెట్టి యుపద్రవములు సంభవించునో!"

సైని — "అయ్యా! దీనికింత చర్చయేల! ఈగంద్రగోళములో వీనిని గురించి విచారించువారెవ్వరు! కాన వీనినిఁగూడ వధించుటే కర్తవ్యము."

సుబే — "ఓయీ! నీ కేమి! బాధ్యత నాపైనున్నదిగదా! పాదుషావా రేకారణమున వీరిని బంధింపనాజ్ఞాపించిరో యెఱుఁగరాదు. కాన, నేను తీవ్రపడినచో, నాకును వీరిగతియే పట్టును."

కాని, ఏకారణముచేతనో గాని ఆ మువ్వురను గడతేర్చుట కెంతయుం దత్తరపడుచుండిన సైనికుఁడు మాత్రము ఖిన్నుఁడై లోలోన గొణుగుకొన నారంభించెను. ఆ సైనికుఁడు పాఠకులెఱుంగనివాఁడు కాఁడు. గహర్జానే, యేలకో యీరూపు ధరించెను. సార్వభౌముని వెనువెంట సైనికులు మొదలగు వారలందఱు వెడలినను, ఈగహర్జాను మాత్ర మా ప్రదేశము వీడలేదు. ఈతని పూర్వచారిత్రము పాఠకులెఱింగియే యున్నారు. సలబతుఖానును ఆతని సేవకులనుగూడ నెట్టులైనను శీఘ్రముగ వధింపవలయునని యాతఁడు కృతనిశ్చయుఁడై యుండెను. ఆసుబేదారుఁ డెఱుంగని రహస్యముల నెన్నింటినో గహర్జాను ఎఱుంగును. కాని, వానిని వ్యక్తపఱచుట కవకాశము లేదు. విషయమును బూర్తిగ నెఱింగినగాని, సుబేదా రామోదించు వాఁడు కాఁడు. అట్టి విషమసమయమునఁ జేయునదిలేక గహర్జా నిట్లుపలికెను. "అయ్యా! అట్లులైన వీరిని పాదుషావారి శిబిరమునకు గొంపోదము."

గహర్జా నిట్లు పలికినంతనే యొకరౌతు వారికి గోచరమాయెను. ఆయశ్వము వాయువేగమున నేతెంచుచుండెను. సుబేదారు నివ్వెరపడి యటు చూచుచుండ, యాశ్వికుఁ డాతని జూసి, మెఱుపువలె గ్రిందకు లంఘించి, సవినయముగ నాతనికిఁ బ్రణమిల్లి, ప్రక్కలెగయ రోజుచు,

తత్తరపాటుతో నిట్లు పలికెను. "సుబేదారు కాశీముఖానా?"

కాశిం – "అవును. నేనే, నీ సందేశమేమి?"

అంత నాయాశ్వికుఁడు విద్యుత్కాంతులతో ధగధగ లాడుచుండిన వజ్రపుటుంగరము నాసుబేదారునకుఁ బ్రదర్శించెను. దానిని గాంచి నంతనే, యాతఁడు పెనుభూతమును గాంచినచందమున, భయవిహ్వలుఁ డాయెను. అయ్యది నూర్జహానుయొక్క యంగుళీయము. అందా మహారాణి దివ్యనామాక్షరములు విస్పష్టముగ నయనగోచరములగు చుండెను. అద్దాని ప్రభావము నెఱింగిన ఖాను తహతహలాడుచు, కరములు శిరముపై నిడికొని సవినయముగ నిట్లు విన్నవించెను. "త్రిలోకములను బాలించు మహారాణియాజ్ఞ శిరసావహించుటకీ సేవకుఁడు సంసిద్ధుఁడై యున్నాఁడు"

రాతు – "ఈసేవకులతోఁబాటు ఈవృద్ధుని తక్షణము విడిచిపెట్ట వలయునని మహారాణీ యాజ్ఞ—"

పలబతుఖాను మొదలగువారిని వధించుటకై తత్తరపడుచుండిన గహార్జాను పట్టజాలక, రాతు ముంగిచువఱకైనఁ దాళఁజాలక, ఇట్టు లనెను. "సుబేదారు సాహేబా! కేవల మసంభవము! మహారాణి యెన్నఁడిట్టు లాజ్ఞాపింపదు!"

కాని, వానిమాటల కొక్కింతయుఁ జలింపక రాతు ఇట్టులనెను. "సుబేదారుసాహేబా! ఈసైనికుని నీవెఱుంగవు. వీనిపేరు గహార్జాన్. ఈ టక్కరీఁడు నేఁడిట్టి వేషమువైచి పాదుషావారి సైన్యముఁ జేరి యున్నాఁడు. ఈ ద్రిమ్మరిని తక్షణమే బంధించి భద్రముగ నాగ్రా నగరమునకు గొంపోవలయునని మహారాణి యాజ్ఞాపించియున్నది. ఒక్క క్షణమైన నీవిట తడయ రాదు. షాజాదాషరియారవ్వాడే యాగ్రానగరమునకుఁ బ్రయాణమైయున్నాఁడు. మహారాణియు బ్రయాణము కానున్నది.

సైనిక వేషము ధరించిన గహార్జానిట్టు లఱచెను. "ఇదివట్టి మోసము!"

మానసింగునకు సంభవించినదంతయు వివరించెను. రాజు క్రుద్ధుడాయెను. "సుబేదారు సాహేబా! నా సందేశమును సావధానముగ వినుమయ్యది. నీవు నిలువుము. శీఘ్రముగ నేను, నెంత్రోమునకు యుద్ధమునకు పోవలెను. నీ వినయమును మహారాణి శాసనమును దేవరాణి సాహసించితివేని, నేను నిన్ను నుంచు మహారాణి కెత్తించి వదలుము. నీ కిడియే మాట. మహారాణి శక్తిని మహాసైన్యసమేతుండై వెడలుటకు పంపవలసియున్నది యని మహారాణి చెప్పియున్నది. శత్రుసైన్యమునకు నీ వికటు అనవసరముగ నాలసించితివేని నీ సైన్యముతో బాటు నీవు బంధింపఁబడెదవు సుమా!"

అనగా — "అయ్యా! సుబేదారు సాహేబా! క్షమింపుము. మీ వచనములను విశ్వసింపఁజాలను. సాక్ష్యముగ మహారాణీ సముద్రముద్ర దన వజ్రపుటుంగరమును గోల్పోయెను. నేనొక మహారాణిగారి యొద్దనుండి ఈ యుంగరమును జాగ్రత్తగ ధరించుచుంటిని."

అనగానే, వాని గాంచి వికవిక నవ్వుచు, సుబేదారు స్పర్ధించెను, రాజు ఇట్లనెను. "ఈ మహారాణి యుంగరము నీ చేతికి వచ్చినది ? అయ్యా! మంచి మాట లేవి! ఈ మహాసామ్రాజ్యమును పాలించు మూర్ఖురాను నాజ్ఞ శిరసావహింతువో, లేక నిరాకరించ సాహసింతువో, శీఘ్రముగ నెఱింగింపుము!"

రాజు తా తెలియుగున క్షితముగ బలికినంతనే, సుబేదారుడను శాలిముఖాను భయభ్రాంతుండై యిట్లనెను. "అయ్యా! మహారాణి శాసింప నతిక్రమించుట కెవ్వడు సాహసించును?"

రాజు — "అట్లైన, వీరిని వెంటనే విడిచివేయుము."

౧౦

గహార్జానువ్యవస్థ కడుంగడు దుర్భరముగ నుండెను. తాను విశ్వప్రయత్నములొనరించి బంధించిన సలబతుఖానాదులను రాజు కారణమున

[illegible] విడిచిపెట్టుకొనెను. [illegible] విడనరాని [illegible] యనేకవిధములు భోధించెను. [illegible] సర్వ [illegible] అంతే [illegible] [illegible], అతని [illegible] చెలువింపు [illegible] రక్షకము [illegible] గవహార్జాను [illegible] [illegible] బుజ్జగించెను. అనేక తెఱంగుల ముఖస్తుతి యొ [illegible], జ్ఞానహీనుండగు [illegible]ముఖా [illegible] వచనములు నిండా చేసికొని [illegible]. సూర్జమాను [illegible] గాండిన [illegible] మహారాణియొక్క యాజ్ఞ నతిక్రమించుచో గలుగు సుహార్పదమును [illegible] గోచరించు [illegible], [illegible] [illegible] విని [illegible] గవహార్జాను [illegible] కలి [illegible] [illegible] [illegible], రాతు చెప్పిన [illegible] [illegible] ప్రసారణ [illegible] [illegible] పిడప రాతు పకపక నవ్వసాగెను. [illegible] నవ్వు [illegible] అంతఃకజ యానంద మున [illegible] [illegible] నలుతుఖాను మెల్లగ నిట్లు [illegible]. "అహా! మన కష్టమింతను [illegible] గట్టెక్కినదని భ్రమింపకుము. అప్పుడే కాదా మనయానందము!"

రాతు — "ఖఁసన్, నాడెందమునఁ బొంగి పొరలు సంతసము నడంపఁజాలకున్నాను. మన వినాశముఁ దలపెట్టిన సూర్జమానునకును, [illegible] భారము వహించిన యీగవహార్జానునకును దగిన పరాభవము జరిగినది. రాజభక్తి తత్పరుఁడగు [illegible]ముఖాను వానిని విడుచువాఁడు

కాఁడు. నాకింకను నీవేషమేల?" అని పలికి తానింతవఱకు ధరించి యుండిన మాయగడ్డమును జుట్టునుగూడ నాతఁడు లాగివైచెను.

ఖాను — "రాజకుమారా! నీశక్తి యపారమైనది! నీవా యాకృతి దాల్చియుండ, నేనుగూడ గుర్తింపఁజాలనైతినే!"

మోమునఁ జిరునగవు తాండవింప విమలసింగు ఇట్లు ప్రత్యుత్తర మొసంగెను. "ఇయ్యది బెహారీచారణ వద్ద గఱచిన విద్య."

మహమ్మదుజాన్ — "రాజకుమారా! నేనింకను నీయుమ్రావు సాహేబును సేవించు మహమ్మదుజానునే సుమా!"

రాజ — "బెహారీచారణ! ఆసేతుహిమాచలపర్యంత మెంత వెదకి నను నీవంటివానిని గాంచుట దుర్లభము. నీశక్తిసామర్థ్యము లపారములు, వర్ణనాతీతములు. మన గుట్టుమట్టు లరయుటకై యేతెంచిన మహమ్మదుటోపీని ఎంతచక్కఁగ వంచింతివి! శిలాహృదయము నైనను బ్రక్కలుచేయు నా యార్తనినాదములను వాఁడెన్నఁడైన మఱచునా? ఓయీ! దయార్ద్రహృదయుఁడగు పరమేశ్వరుని కరుణాకటాక్షముచే మనము సఫలమనోరథుల మగుదుమేని, నిన్నుచితముగ బహూకరింప వలసియున్నది......"

మహమ్మదు — "ఆర్యా! నన్నింతగ నుగ్గడింపరాదు. ఈసేవకునిపైఁ గల కరుణాతిశయముచే నిట్లులాడెదరు గాని వేఱొండులేదు."

అంత, సమభవజ్ఞుఁడగు నలబతుఖాను మెల్లగ నిట్టు లనెను. "రాజకుమారా! సార్వభౌముఁడు శీఘ్రముగ నిచటికి కరుదేరనున్నాఁడు. కావున, కర్తవ్యమెద్దియో లెస్సగ విచారింపవలయు."

విమలసింగు — "ఉమ్రావుసాహేబా! నీకావిచారమేల? పాదుషా వారికిఁగూడ నీ బెహారీచారణు తగిన స్వాగత మొసంగఁగలఁడు."

ఖాను — "ఇంక నీ దుస్తులను మనము మార్చివేయుట క్షేమకరము. మన మీ తెఱంగున నిచ్చటనే యాలసింతుమేని, సార్వ

భౌముని జయించెదరు స్వయ్యైన గుర్తింపఁగలరు. దానమున కెంతయుం ప్రమాదము సంభవించును."

మహామునియు — "నే నుండఁగ మీ రావిషయమై విచారింపవలదు."

అంతలో విమలసింహుని కెద్దియో హఠాత్తుగ గోచరింప నాశ్చర్య చకితుఁడై యిట్టులనెను. "హా! ఇది యేమి?"

తోడనే యొక వాహనము నేల కుఱికెను. "ఇప్పుడిదికూడ బేహారీ చారన్ సృష్టియేనా యేమి?" యని నవ్వుచు విమలసింగు ప్రశ్నించెను.

అంత నా వాహనము చక్కఁగ నిలువఁబడి, సవినయముగ బ్రణామిల్లి రాజకుమారు నుద్దేశించి, యిట్టులనెను. "రాజాధిరాజా! ఈ సేవకు రాలు దేవరవారియాజ్ఞ శిరసావహింప సిద్ధముగ నున్నది."

విమలసింగాశ్చర్యపరవశుఁడై యిట్టులనెను. "ఏమీ! నీ వాఁడు దానవా? మర్కటుగాఁ భ్రమించితినే!"

అతని యాశ్చర్యమునకు సలబతుఖాను హఠాత్తుగ నంతరాయము కల్గించెను. "రాజకుమారా! ఈ దెసఁ దిలకింపుము! సార్వభౌముఁ డల్లదె, మహాసైన్యసమేతుఁడై యరుదెంచుచున్నాఁడు. మనల నతి శీఘ్రముగ సమీపించుచున్నాఁడు. అమ్మహాసైన్యసంచలనముచే లేగిన ధూళి మిన్నుముట్టుటచే దక్షిణదిశ యంతయు నంధకారబంధురమై భయంకరాకారముఁ దాల్చియున్నది."

నడగొండవలె నరుదెంచుచుండిన మహాసైన్యమును గాంచినంతనే విమలసింగు సంతోష మంతయు నంతరించెను. నిరంతరము మందహాసమున వాలవాలమై యొప్పు నెమ్మోము కళావిహీనమై, వెలవెల బోయెను. ఐనను, ధైర్యమూని యాతఁ డిట్టులనెను. "నా క్షేమము నరయు మీబోంట్లుండ నా కేమి భయము!"

సలబతు — "రాజకుమారా! నా కంఠముల ప్రాణము లుండు

నంతకాలము నీ స్వాధీనమునకు రాదు గాని, మన మిచట నిలువ రాదు. ముఖ్యముగా, నీ విచట నొక్కక్షణమైన నాలసింపరాదని, మనకు ప్రాణాంతక ఘోరమగు ప్రమాదము కావచ్చును. మన మొచట నున్నను ఈ సుల్తానీ సామ్రాజ్యమున నుత్తరప్రత్యుత్తరములు సులభముగా జరుపవచ్చును. అయ్యో! నీ విక రయంబునం బొమ్ము!"

వానరరూపధారిణి గారి, తీక్షణవీక్షణము ప్రసరించి విమల సింగు విస్పష్టముగ నిట్లు పలికెను. "దులాలీ! నేనుగూడ నిశ్చయముగ నట్లులే భావింతుంగాక!"

రాజకుమారుని పలుకులు వినఁబడినంతనే, యామె శోకవిహ్వలగు నావేశమును, పారవశ్యమును జెందెను. విద్యుచ్ఛక్తి ప్రవహించినట్లు లామె దేహము నొక్కసారి కంపించెను. ఘర్మధార యవిరళముగ స్రవించెను. నేత్రకమలములు తెఱచియున్నను, ఆమె కేదియుఁ గానఁ రాకుండెను. ఆమె తన్ను దా నెఱుంగునరికి, విమలసింగు కాన రాకుండెను.

కాలమేఘమువలె గర్జించుచుండిన మహాసైన్యము, సిక్రీనగర మును సమీపించుచుండెను. సార్వభౌముఁ డొక్క గడియలో నా నగర మును ముట్టడించుట నిశ్చయము. ఇంక నొక్కక్షణమైన నాలసింపరాదు. కావున, మాహిబాను వెంటఁబెట్టుకొని వలబతుఖాను దవ్వుననుండిన యొక గ్రామమునకు బోయెను. వానరాకృతి ధరించిన దులాలీ చూచుచుండఁగనే యాకాశమధ్యమున నెచ్చటో యదృశ్య మాయెను. తత్సమీపమున నుండిన గృహములో మహమ్మదుజాను ప్రవేశించెను. మఱల వాఁ డీవలకు రాలేదు. ఆగృహమునుండి వృద్ధుఁ డగు మౌల్వీ మాత్రము వెలువడి సమీపించుచుండిన మహాసైన్య మును విలోకింపఁదొడంగెను.

విమలసింగు తోడనే ఖానుయొక్క మందిరమున కేగెను. సింహ ద్వారము బారున దెరచియే యుండెను. అందు మనుజు లెవ్వరుగాన

బాధింపడెను. పిశాచిక గది వెడలిపోయెను, రాజకుమారుని శయన మందిరము కాంజొచ్చెను. కక్షాంతరముల నతిక్రమించి, యుండుండు నా మందిర మంతయు నెంత వెదకినను, ఆమెకు లూలియా కాన రాకుండెను. లూలియా లేని మందిర మంతయు నామెకు గాఢాంధకారబంధురముగాఁ దోచుచుండెను. అతఁడా తెఱంగున తమోసాగరమునఁబడి పరితాప తప్తమనస్కుఁడైయుండ, మబ్బునుండి వెలువడు పూర్ణచంద్రబింబము వలె లూలియా సాక్షాత్కరించెను. తోడనే, రాజకుమారుని డెందము నావరించిన యంధకార మంతయు పటాపంచలాయెను. శీఘ్రగమన ముచేఁ గలిగిన ఆయాసముచేఁ దనూలత కంపింప, వ్యసనపరితాప ముచే స్వరము సన్నగిల, గద్గదకంఠియై యామె యిట్లు ప్రశ్నించెను. “మా తాత, మా తాత — ?”

పూర్తిగా ప్రశ్నింపనైన నేరని యా భీతహరిణేక్షణను జేరఁదీసి విమలసింగు మందస్మితవదనారవిందుఁడై యిట్లు పలికెను. “కోమలీ! భీతిఁ జెందకుండుము. ఖానుని కెట్టి యాపదయు నొదవఁజాలదు. ఆమహనీయుఁడు సుఖియై యున్నాఁడు.”

లూలియా — “నా మీఁదా, మహమ్మదుజాను—?”

విమల — “సుందరీ! వారును క్షేమముగ నున్నారు. వారిని బంధించిన ముగలులు వారిని విడిచివెచ్చిరి. ఆ విషయమంతయు గడు చోద్యము!

లూలియా — “ఆర్యా! ఆచోద్యమెద్దియో వర్ణింపవేఁడెద.”

అంత నా విమలసింగు జరిగిన వృత్తాంతమును సవిస్తరముగ నెఱిఁగింప నారంభించెను. ఆసుందరాంగి మనమలర నవ్వుచు, నా చిత్ర విచిత్రముల నాలించి యిట్లనెను. “ఆర్యా! మన మీప్రదేశమున నుండునంత కాలము, నిర్భయముగ గాలము గడపవచ్చును సుమా! మనుష్యమాత్రులు మనల నరయుట దుర్లభము.”

విమల — “సుందరీ! పిశాచగణంబుల కాలవాలమగు నీప్రదేశ

మునకు మగఁడ నెవ్వఁడు రాఁ సాహసించును?"

లూలియా — "నా ప్రాణము లిప్పుడు కుదుటబడెను."

విమల — "సుందరీ! నేనీ కారణముచేత నేను నీకూ ఋణపడవలసి గితి. కాదేని, నా తలదాచుకొనుటకై వేఱొక ప్రదేశమునకుఁ బాఱి యుండెడివాఁడను.

తోడనే, లూలియా ప్రకంపితహృదయయై వెరగుజాడ్యాల రాజకుమారుని దిలకించుచు నల్లన నిట్లనెను — "రాజకుమారా! నీవీ ప్రదేశము విడనేల? ఇంక నీకెట్టియుపద్రవము గలుగనేరదే!"

విమల — "ప్రేయసీ! భవదీయ సుందరపాదారవిందసేవాపరాయణుఁడనై యుండేయుండఁగోరెదనా?"

ప్రాణేశ్వరా! పరిహాసమున కిది యదను కాదు. కరుణారసపూరితస్వాంతులగు మీ రీదీనురాలి విన్నపము మన్నించి, నన్నెడబాయకుందురుగాక."

అనిపలికి దీనాననయై యున్న లూలియాను జేఁదీసి, మనమలరఁ గౌఁగిలించి యానందపరవశుఁడై మందస్మితవదనారవిందుఁడై యిట్లనెను. "సుందరీ! నాభాగ్యరేఖ యెన్నఁడైన బయల్పడెనేని, నీపై గల యమితానురాగమునకు సాక్షిభూతముగ జగదాదర్శమై నిలుచు చిహ్నమును నిర్మించెద."

రాజకుమారుని బాహువల్లరులఁ జిక్కి, యనిర్వాచ్యానందజలధి తరంగముల నోలలాడుచుండిన లూలియా, యెట్టకేలకు దెలివిఁగాంచి వికసితవదనారవిందయై యిట్లనెను. "ప్రాణనాథా! నీవు నన్నెన్నఁడు నెడబాయనని బాసచేయుము. నేనన్య మపేక్షింపను."

భువనైకసుందరియగు లూలియాకోర్కె, మోహవిభ్రాంతచిత్తుఁడై యుండిన షాజాదా యెట్లు నిరాకరించును! అతఁడా తెఱంగున బాస చేసినంతనే, యాసుందరాంగి పెన్నిధిఁగాంచిన పేదచందమున నానంద

...దయారము... ...ంచి ... ...
నందక... ...రవి... ... ...త్ర పేలక లాలిస్తూ
...నెను ...మేమి ...రాఘము గావించుటేమి ... ...
భాము... ...ధించుచున్నారు!"

"...మతీ! ...నన్ను ...పాత్రురాజతంత్ర ...నము... ...
...కే... ...ధావియ... ...త ...ంచి వి...ంపగలను?"

"...స్థ ...కింప సామ్రాజ్యము ...న్న... ...
...లత్త్ర... ...కి ...వలె ...నుసాగి... ...యు...
సామ్రాజ్యమ సకాలమున ...గిన ...గించుకున్నను విలుకానున్నది.
...సుల ...నెంచి యాతన గారింపకుండుదురుగాక!"

...లసింగు వేడి... విడిచి యిట్లనెను "ప్రేయసీ! విధి
...న ...వ్వు ...వగలదు? ఈనాడు సార్వభౌముడ న్యాయముగా
...తెలియుచున్నాను."

భయభ్రాంతచిత్తయై లాలిస్తూ యిట్లనెను. "...షా ...రేల
రావలెను? ...ముద్దియా సవిస్తరముగ నెఱింగింపుడు."

"సుందరీ! ...పాయు ...డెఱుంగను. నేనెట్లు తెలుపగలను?"

"ఎంత విపరీతము! పాదుషావారే యు తంతురుగా! వారిచట
చేయునదేమి? హా! దైవమా! నేనంతయు ప్రేమించు ...
బంధించి సంహరించుటకు గాదుగదా!" అని యనేక తెరంగుల ...
లోన దల్లడిల్లెను. తల్లిదండ్రుల నెఱుంగని యాముద్దరాలి కా
...తలియుండెను ...ంటచే, ... సువాసియున ...
...ము ...టెల్లినోయుని వెలసి వెక్కి వెక్కి యేడ్వసాగెను. రాజ
కుమారుడు ... కౌగిలిం జేరదీసి, యనునయవాక్యముల బుజ్జగించి
ధైర్యము గఱపెను. అంత, నొక భయంకర శబ్దము బయలు వెడల నారం
భించెను. విమలసింగు లేచినగవుచూల్చి యిట్లనెను.

"సార్వభౌముఁడు [illegible] [illegible]యున్నాఁడు. [illegible] నిర్బంధము,"
[illegible] ప్రమాదకరమే!"

"ప్ర[illegible] సుమీ! [illegible] [illegible] [illegible] [illegible]చుండ గనే [illegible] [illegible]."

సార్వభౌముఁడు [illegible] [illegible] భయోద్విగ్న[illegible] [illegible] [illegible] [illegible] "అయ్యో! సార్వభౌముని నేనెన్నఁడు గాంచియుండను, కాపున [illegible]. [illegible], వారెట్లు [illegible]?"

[illegible] [illegible] [illegible] విమలసిం గిట్టు లనెను. "నావలనే [illegible]!"

బాలిక యా విభ్రాంతచిత్తయై సంధ్యారుణరాగ [illegible]వదనయై సహజ మృదుమధురస్వరంబున "నసంబద్ధము!" అని మందలించెను.

౧౧

సార్వభౌముని మహా సైన్యము స్త్రీనగరము చుట్టును విడిసియుండెను. సముచిత ప్రదేశమున వారి శిబిర మమరియుండెను. తన సైన్యాధిపతు లను రావించి తన కఠిన శాసనము నిట్లు తెలియఁగించెను. — "మీమీ శిబిరములను నగరము చుట్టు నేర్పఱచికొనుఁడు. మా యనుజ్ఞ వడసిన వారిని దప్ప నితరుల నిందు రానీయవలదు. ఈ నగరమును సూక్ష్మ ముగఁ బరిశీలించి యెవ్వరైన నిందు గోచరింతురేని తక్షణము బంధించి భద్రముగ మావద్దకు దీసుకొని రావలయును. ఎల్లరు నప్రమత్తులై మీమీ కార్యములను నిర్వర్తింపుడు. పొండు."

అంత నొక సైన్యాధిపతి భీతిచే మేనువడంక, మాట తడబడ, నల్లన యిట్లు పలుక సాహసించెను. "దేవా! పాదుషా బేగము—"

తోడనే, సార్వభౌముఁడు క్రోధపరవశుఁడాయెను. శీతాంశుబింబ

నష్ట్రశమగు పటన మొత్తముగాజు, సాక్షరణముగానున్నది, యూకేc దిక్కు విస్పష్టముగాc దెలియజేయుము. ఇదెం యాజ్ఞ నెట్టి సందర్భమున నందైన నెవ్వరూ జవదాటరాదు."

అంతట నే, సైన్యాధిపతులందరును సముచితముగ సంతృప్తినొంది, వారి వారి శిబిరములకుం బోయి, స్వాధీనమందున్న సైన్యములకు తగు ప్రయత్నములు నొనరింప నారంభించిరి. సైనికులందరును సేనాపతుల నాయకులు విధించిన కార్యముల నొనరింపుచుండిరి. అమ్మహాసైన్యమంతయు పిండుచందురునిగాంచు పారావారమువలె ఘూర్ణిల్లుచుండెను.

సార్వభౌముడు నిజరాజధాని వీడి యుద్ధసన్నద్ధుండై యుండినను ఆతని శిబిరము చూచిన నాతని నగరమువలెనే విరాజిల్లుచు సుందరమై సముచితాలంకార శోభితమై, దేదీప్యమానముగ నుండెను. ఒకనాడు హంసతూలికాతల్పముపై వ్రాలి, అమ్మహారాజు ఆలోచనాపరుండై యుండెను. పలువిధములగు తీవ్రాలోచనలచే నాతని చిత్తము వ్రేగుచుండెను. మధురరసముతో నిండియున్న సువర్ణపాత్రను పానము చేయుచు, చెంతనుండు పరిచారకు నుద్దేశించి, యూకేc దిక్కును జూచి "ఓరీ! నేను నిద్రించుచు విశ్రాంతి నొందినవిమ్మట, నిచ్చట నొకపని చేయబోవుచున్నానని తెలియజేయుము."

సార్వభౌముడంత నాసీనుడై వ్రాలి, సేవకుడేగి, వికసిత వదనారవిందుండై యుండ నొక పరిచారకుం డరుదెంచి శ్రద్ధమెయి ప్రణమిల్లి యిట్లు విన్నవించెను.

"దేవా! వలిననారి యాజ్ఞ చొప్పున మాల్కో సాహెబ్ విచ్చేసి వచ్చియున్నాడు. దేవరవారి యాజ్ఞకై యెదురుచూచుచున్నాడు."

అంతట వటుడు హంసతూలికా తల్పముపై వ్రాలి యుండిన పాదుషా, తోడనే, సమముగా నాసీనుడై, చేత నుండిన హేమపాత్ర నటుంచి యిట్లాజ్ఞాపించెను. "ఓరీ! మాల్కోను నిటు ప్రవేశపెట్టి

మీరెల్ల రావలయుంబోదురు!"

మహమ్మదీయులందరు సాధారణముగ గౌరవించు మతావేశము, భక్తియు, జహంగీరు సార్వభౌమునందు గానరావు. అతనికి ప్రాముఖ్యమగు ధనము సంగతి యట్లుండ, మాల్వీలయెడ సాధారణముగ విశేష గౌరవాదరములు కలవాడు కాడు. మాల్వీలు కూడ సహజముగ నట్టి భావమునే గలిగి, సమయము చిక్కినప్పుడెల్ల సార్వభౌముని నిరసించుచుండిరి.

ఈమాల్వీని పాదుషా చక్కగ నెఱిగియుండెను. ఆతడప్పుడప్పుడు దర్బారున కేగుచు, సిక్రీనగరము గుఱించి పాదుషా యడుగు విషయములకు సమాధానమొసంగుచు, దనకై యేర్పడిన వసతి నందుకొనుచుండెడివాడు. పాడువడిన సిక్రీనగరమునకు కావలియుండెడి కాపరియై యుండుటచేతను, మహనీయుడగు సలీముయొక్క కోరిక యథోచితముగ గనిపెట్టవలసిన బాధ్యత వహించియుండుటచేతను, ఈమాల్వీ యొకవిధమగు ప్రాముఖ్యత వహించియుండెను. జహంగీరు సింహాసనారూఢుడైన దాదిగ మాల్వీ యచటనే యుండెను. ఈతడు సిక్రీనగరము నెప్పుడు ప్రవేశించెనో యెవ్వ రెఱుంగరు. సార్వభౌముడు సహితము సరిగా నెఱుంగడు. వయోవృద్ధుడగు మాల్వీ యొకడు సిక్రీనగరమున నివసించుచుండెనని మాత్రమే జను లెఱుంగుదురు. కాని, యంతకంటె నెఱుంగరైరి.

వృద్ధుడగు ఉమ్రావు సంబతుఖాను గర్హితములగు వైహిక విషయములయెడ విముఖుడై, నిర్మానుష్యప్రదేశమున నేకాకియై పరమాత్మునిపై దృష్టినిల్పి, నిరాడంబరముగ, స్వార్థరహితముగ కాలముగడుపనెంచి, సార్వభౌముని యనుజ్ఞవడసి, సిక్రీనగరమునందలి యొక చిన్నగృహము నాక్రమించెను. ఆతడందు ప్రవేశించినదాది, వేఱు విచారమెఱుంగక, దైవచింతానిమగ్నుడై దినములు గడుపు

చుండెనని చెల్ల తెలిసికొనుండెను. ఆతఁ డానగరపు సరిహద్దులు దాటుట దుర్లభము. తాను సార్వభౌముని సాన్నిధ్యమునకు వెడలవలసిన యవసరము తటస్థించునప్పుడెల్లఁ దన మిత్రుఁడగు మాల్వీ దేశీయుండు గనే, ఖాను తనకార్యము నెఱవేర్చుకొనుచుండెను. ఆనాగరము దాటిపోరాదని భీష్మించుకొనినట్లు అతఁ డానగర మొక్క క్షణమైన వీడకుండెను. అనేక సంవత్సరములనుండి సిక్రీనగర బాహ్యప్రదేశమున నాతని నెవ్వ రెన్నఁడుఁ గాంచి యుండరు.

మహబతుఖాను, మాల్వీఖాను నిరువురు పౌరులు మాత్రమే యచట నివసించుచుండిరని జహాంగీరు విశ్వసించియుండెను. కాని, ఆగ్రా నగరమునుండి పాఱిన షాహజాదా ఖుర్రము సిక్రీనగరమున దాగియుండె నని నూర్జహాను తెలియఁబఱచెను. అందలి వాస్తవసత్యముల నరయుటకే, యామె అజితసింహుని యాప్రదేశమునకుఁ బంపియుండెను. సామ్రాజ్య పరిపాలనము విసర్జించి భోగాసక్తమనస్కుఁడై యుండిన జహాంగీరు ఖుర్రము పలాయనమును నణుమాత్రమును సరకుఁజేయలేదు. అదియొక బాల్యచాపల్యముగఁ బరిగణించి, యాతఁడు నిర్విచారముగ నుండెను. కాని, క్రమముగాఁ దనయభిప్రాయము నాతఁడు మార్చుకొనవలసినవాఁ డాయెను. మహాబతుఖాను భీమసింహులిద్దరు మంతనము లొనరించుచుండిరని యాతఁ డనుమానించెను. ఐనను, ఉపాయశాలియగు ఖానును, ముందువెనుక లాలోచింపనేరని భీమసింగును గలసి యాకాశ హర్మ్యమును నిర్మించుచుండిరనియు, తత్ప్రయత్నములు ప్రమాదకరముగఁ బరిణమింపనేరవనియు భావించి జహాంగీ రుపేక్షించెను. కాని యెంతకాల ముపేక్షింపఁగలఁడు. తన ప్రేమాభిమానములకుఁ బాత్రుఁడైన రాకొమరుఁడు తాను దివికేఁగినపిమ్మట మొగలాయిసామ్రాజ్య సింహాసనము నలంకరింపవలసిన కుమారశ్రేష్ఠుఁడు నేఁ డతిదారుణముగ నొక్క ఘాతుకునిచే దెగటారెనని యెఱిఁగినంతనే, సార్వభౌ

మునివ్రేళ్లు మునిపంటఁ జిలుక ముకుళించెను. తోడనే, వాని జడత్వ మంతయు [illegible] బోయెను. అంతవఱకు నణఁగియుండిన యాతని సహజ సూక్ష్మజ్ఞానము, బాలిసిన వెలుపల నొక్కకిరణమువలె, మెఱుఁగు బహిర్గతమాయెను. పుత్రుని నోట్లాడుచు రాణి జా వేయివిధముల విచారము పొందఁగెను. ఆవైపరీత్యముల కన్నిటికి నూర్జహానే కారకురాలైయుండునా! తన యిష్టదైవమువలెఁ బరిగణించు నూర్జహానే, పరిమారునకు సామ్రాజ్య మిప్పింపఁగోరి యిట్టిదారుణముల నొనరించుచుండెనా? చిరకాలమునుండియు నతినిగూఢముగ రగులుచుండిన యీ రాజకీయకృత్యములకెల్ల నామెయే నాయకత్వము వహించియున్నదా?

ఇట్టి తీవ్రాలోచనలచే జహంగీరు దండపాణిసమానుండై యుండ, మాల్వీ ప్రవేశించి యథావిధిగ బ్రణమిల్లి వేచియుండెను. తోడనే, సార్వభౌముఁడాతనికి సగౌరవముగ నాసనమొసంగఁగ, నాతఁ డాసీనుఁడాయెను. వెండివలె దళతళలాడు గడ్డము నొకచేతఁబూని మూర్తీభవించిన సత్యమువలె విరాజిల్లుచుండిన యామాల్వీ మధురస్వరంబున విస్పష్టముగ నిట్లు పలికెను. "[illegible] సార్వభౌమా! ఈనగరమున నేనొక్కఁడనే సజీవుండనై యుంటిని—"

జహాం — "ఏమీ! సర్వజనులు నేమైరి? సిక్రీనగరమున నివసించుటలేదా?"

మాల్వీ — "నేటి యుదయమువఱకు నిచటనే యుండెను. ఇంత హఠాత్తుగా మహమ్మదుటోకీ దరుదెంచి యాతని బంధించెను. ఆతనితో బాటాతని సేవకులు గూడ—"

జహాం — వాని కట్టియదికాక మెవ్వరోనంగిరి!"

మాల్వీ — "మహారాజా! నేనావిషయము నెఱింగియుండజాలం."

"వారిప్పు డెచట నున్నారు?"

"మహారాజా! నే నేమియు మనవి చేయఁజాలను. కాని, సైన్యాధి

పిదపను సమ్రాటులోకి జారిని కనవెంబడి గొంపోయె —

"అసంభవము! రణరంగమునకు బాధితుల నేల గొంపోవ్వ...?"

"అట్టులైన, ఓ మహారాజా! వా రీసరికిఁ గడతేరి యుందురు."

"ఏమంటివి? సర్వజనపూజ్యుండగు నసఫ్‌ఖానుని వధ్యుఁడనాలుగా! ఎవ్వరి యాజ్ఞవలనని, యిట్టి మహాపాపమును వహించిరి."

"నే నేమియు నెఱుఁగను. నా యుద్యానవనమును వెలిబుచ్చితిఁ గాని, వేఱొండు లేదు. తమ కీ తెలుపదగు వార్తవిని రయముగ నిటు లేతెంచితి. ఆర్యా! ఈ సామ్రాజ్యప్రదేశమున నొక్కెడ నివసించుచు యున్నాము. కాబట్టి, సామ్రాజ్యమునకు హాని వచ్చి యుండిన గావలసియుండు భారము నింకొకని పైనిడి నన్ను రక్షింపుము."

ఆలోచనాయత్తచిత్తుఁడై యుండిన సార్వభౌముఁడు ఖానుయొక్క పలుకులను నాలింపక యే, యొక పరిచారకునిఁ జీరి, యిట్లు ప్రశ్నించెను. "ఓరీ! అసఫ్‌ఖాను ఈసరికి నతెలియుండునా?"

"దేవా! సత్యము, సత్యము."

"తక్షణము తోడ్తెమ్ము."

అంత నాతఁడు మఱల మాల్వీదెసఁ దిరిగి యాతని హృదయము నరయుఁజాలిన యొక్క తీక్ష్ణవీక్షణము బ్రసరించి యిల్లని యిట్లనెను. "మాలవీసాహెబ్! నీ ప్రవర్తనము శోనియాడఁ దగి యున్నది. ఐహికవిషయములనెల్ల విసర్జించి నిరంతరము పరమాత్ముని పాద సేవాపరాయణుఁడవై యుండు నీవెంతయు ధన్యుఁడవు. తలంచునపు డెల్ల నాహృదయము నుప్పొంగును. నీవు రాజభక్తియుతుఁడవు. మొగ లాయీ సామ్రాజ్యాభివృద్ధి గోరువాఁడవు. మఱియు నామెయి నమితాభి మానము గలవాఁడవు—"

మాల్వీ — "మహారాజా! నేనొకఘనుఁడనే? ఇయ్యది కేవలము తమ యవ్యాజకరుణాకటాక్షము!"

జహాం — "నీవు న్యాయము గడపినవాఁడవు. నీతిశాస్త్రసారపారంగతుఁడవు. న్యాయస్థానమందలి సూక్ష్మములను గుర్తించి ప్రవర్తించువాఁడవు."

మౌల్వీ — "మహారాజా! ఇంతయు మీయనుగ్రహకటాక్షము."

జహాం — "నీవెన్నఁడును బొంకి యెఱుఁగవని విశ్వసింతును. నన్నెన్నఁడు వంచింపఁబూనవని ముఖ్యముగా విశ్వసింతును."

మౌల్వీ — "ఈ నాలుక కొడవ తెగనాడి, క్రిమికీటకాదుల కాహారము కావలదా?"

జహాం — "ఒక్క విషయము తెలిసికొనఁగోరెద. నీవు ఖాను, అతని యిరువురు సేవకులును గాక, సిక్రీనగరమున మఱి యెవ్వరైన నున్నారా? నీ వెఱిఁగింపవలసిన విషయ మిదియే. ప్రస్తుత మెవ్వరు లేకున్న నేమి! ఇంతకుముందైనను ఇంకెవ్వరైన నుండిరా?"

మౌల్వీ — "మహారాజా! ఇంకెవ్వరు నివసించుటలేదు. భూతకాలమునఁగూడ సింహద్వారముల నెవ్వరు నివసించియుండలేదని చెప్పఁగలను. ఒక్క విషయము గమనింపుఁడు. నే నెఱుఁగకుండ ఇం కెవ్వరు నివసింపఁజాలరు. ఏమన, ఈ నగర మెవ్వరు ప్రవేశించినను సలబతుఖాను నిశ్చయముగ నెఱిఁగియే యుండును. నా మిత్రుఁడగు ఖాను, ఎఱింగినచో నాకు వెంటనే తెలిపియే యుండును."

జహాం — "తర్క్యో! నీ వచనము లాలించితి. కాని, యందు సారము మాత్రము కానరాదు. కానిమ్ము; సర్వకాల సర్వావస్థలయందు భక్తితత్పరుఁడవై యున్నాఁడు నీ కిట్టి వ్యవహారము లేల? కాని, సలబతుఖాను గుఱించియు నట్టులే భావింపఁదగునా? సామ్రాజ్యాధిపత్యమునకై నిగూఢముగ జరుగుచున్న కుట్రలఁగూర్చి యాతఁ డెఱింగి యుండరాదా? ఆతఁ డందుఁ జొరఁబడనియుండవచ్చుననియు ననుమానింపరాదా? అట్టు లగునేని, ఆతఁ డావిషయము నీ కెఱిఁగించునా?"

మౌల్వీ — "మహారాజా! మీయాలోచనలు సమంజసముగ నున్నవి."

జహాం — "అట్లైన, సంబతుఖాను సిక్రీనగరమున నెవ్వరినైన బాధించుచుండునని భావింపనగునుగదా?"

మాల్వీ సర్వీకారుఁడై గడ్డము నడవికొనుచు నిట్టులనెను. "మహారాజా! మీ యాజ్ఞ యమోఘము. ఈ సేవకుఁడెన్నఁడు రాజకీయ విషయముల జోలికి బోవువాఁడు కాఁడు. కావున, ఈ విషయమునై తగిన సమాధాన మొసంగఁజాలఁడు. మతమే మాకుఁ బ్రాణముగదా!"

ఆతని హృదయాభిప్రాయము నరయఁగోరిన సార్వభౌముఁడు వానియెడ నొక్క తీక్షణవీక్షణము బ్రసరింపి యిట్లు ప్రశ్నించెను. "ఈ పిశాచకృత్యముల గుఱించి నీకేమి తెలియునో వివరింపుము."

"మహారాజా! పిశాచములా? అసంబద్ధము. అంతయు మిథ్య!"

మోమునఁ జిరునగవు చెంగలింప, జహాంగీ రిట్లు ప్రశ్నించెను. "నీవట్లు చెప్పఁగల హేతువు లెవ్వి?"

అంత నా మౌల్వీ యుచ్చైస్స్వరంబున ఖండితముగా నిట్లు తెలియఁబఱచెను. "కేవల మసంబద్ధము! జగద్యశోవిశాలుఁడగు సలీము మహాత్ముని మృతకళేబరముచేఁ బవిత్రితమైన యీప్రదేశమునను దయ్యములు! జగదాదర్శకమైన మక్కామసీదున కీడగు నీప్రదేశమున దినమున కైదుపర్యాయములు యథావిధిగ ప్రార్థనలు జరుగు నీప్రదేశమున దయ్యములు నిలువనేరవు."

సార్వభౌముఁడు మఱల మందహాస మొనరించి యిట్లు పలికెను. "నీకిఁక శ్రమ కలిగింపరాదు. ఈ తెఱంగునఁ గాలయాపన మొనరించుట నిరర్థకము. నే నీప్రదేశమునకు స్వయముగా నేతెరనున్నాను. రెండు రాత్రు లచ్చట నిలిచి, యీగంద్రగోళములకు మూలకారణమెద్దియో యరయువాఁడ. మనుష్యులో, పిశాచములో, తెల్లము కాఁగలదు."

తోడనే మౌల్వీ సవినయముగ సలాము లొనరించి రారాజు సన్నిధినుండి తొలంగెను.

అంత జహాంగీరు సమస్యాద్యుపరి తాపము నసంవజాలక దివ్యోష్ణం బగు ద్రాక్షారసము నొక్కింత గ్రోలి, యాలోచనాపరుఁడై యుండెను. అట్టి సమయమున, విడిసియుండిన సైన్యమున చెలరేఁగుచుండిన భయంకర కోలాహలమంతయు, మంత్రప్రభావముచేతనో యనునట్లు హఠాత్తుగ నంతరించెను. ఏమి ప్రమాదము వాటిల్లెను?

౧౨.

సార్వభౌముని మహాసైన్యము సిక్రీనగరము చుట్టును విడిసియుండెను. ఒక్కొక్క సైన్యాధిపతి యొక్కొక్క శిబిరము నేర్పఱచికొని యుండెను. శిబిరముచుట్టు నాయకసైనికులు యుద్ధసన్నద్ధులై విడిసియుండిరి. వారికి వలయు పరివారజనమంతయుఁగూడ నచ్చటనే యుండెను. అమ్మహా సైన్యమున వేనవేలు గజములు, హయములు, లొట్టియలు లోనుగాఁ గల జంతువులుకూడ నుండెను. అట్టి మహాసైన్యమున నమితమగు గంద్రగోళము ప్రబలియుండుట సహజము. ఒక్కొక్క శిబిరమునుండి చెలరేఁగు గంద్రగోళము ఆకసము చిల్లువడునంత తీవ్రముగ నుండెను. తుపాను సమయమున నతిభయంకరముగ ఘూర్ణిల్లు పారావారమువలె నుండిన యమ్మహాసైన్యమధ్యమున సార్వభౌముని శిబిర మొకనావవలె నుండెను. అట్టి సమయమున నట్టి కోలాహలము సహజముగుటచే, సార్వభౌముఁడు సరకు జేయలేదు. కాని, ఆ మహాధ్వని యంతయు నొక్క త్రుటిలో హఠాత్తుగా గట్టువడినంతనే, యాతఁడు భయభ్రాంతుఁడాయెను. ఘోరమగు నుపద్రవ మెద్దియో సంభవించినగాని, యట్టి వైపరీత్యము కలుగనేరదని యాతఁడు గుర్తించెను. కాని అట్టి సమయమున సంభవింపగల యుపద్రవమెద్ది? వైరులెవ్వరైన హఠాత్తుగఁ దన శిబిరముపైఁ బడియుందురా? అతడేమియు నిర్ణయింప నేరఁడాయెను. పరాక్రమధౌరేయుఁడగు జహాంగీరుయొక్క నిశ్చలహృదయము కంపిం

చేసెను. కోపమునే, మాతేమి కారణము నరయుటకై యావల కేగుచేర, మంత్రివరుడు ఆసఫ్‌ఖాను గోచరించెను. అమాత్యుని గాంచినంతనే తన తొట్రుపాటునకు కొంతలో లజ్జించి, వెనుకకు మఱలి తన యాసనము నలంకరించి మాతల్ జెప్పనో యనుచు జహంగీరు తత్తరపాటుతో నిరీక్షించుచుండ ఖాను సలాము వాల్చి, 'తస్లీము' అని చేసి నిట్టూర్పు విడిచి, "మహారాజా!" యని సంబోధించి యిన్నకుండెను. సార్వభౌమునకు క్షణ మొక యుగమువలె నుండెను. అట్టి సమయమున తన సందేశము శీఘ్రముగ దెలియఁజెప్పుటకు మాఱుగ, ఖాను, అవనతవదనుడై శిరము దించికొనుచు, కట్టెదుట నొక శిలావిగ్రహము వలె నిలిచియుండుటచే జహంగీరు కోపారుణనేత్రములనుండి యగ్నికణములు వెలువడ నిట్లు గర్జించెను. "ఓయీ! తెలుపవలసిన సమాచార మెద్దియో దయముంచి దెలుపక మూగవానివలె నిన్నకుండుటేల?"

చిరకాలమునుండియు రాజకీయములఁ జాల్గొనక కేవలము విషయానురక్తుడై కాలము గడుపుచుండిన జహంగీరు నేడు పొడసూపిన [illegible]వలె, జడత్వము వీడి మేఘమునుండి వెలువడిన సూర్యునివలె దీర్ఘరీక్ష్యోద్యుక్తుడై వెలుగుచుండుటఁ గాంచి భయవిహ్వలుడై స్వరము కంపింప నమాత్యుఁ డిట్లు లల్లన బలికెను. "మహారాజా! ఏమని విన్నవింతు? ఘోరము! దారుణము!"

జహంగీరింక కేమియుఁ జలింపక విస్పష్టముగ నిట్లు పలికెను. "ఓయీ! నీ సందేశమెద్దియో శీఘ్రముగ నెఱింగింపక యూరక వగచి వెనుదీయుటేల!"

"మహారాజా మహారాజా!" అని పలికి యింక జెప్పనేరక, సముద ద్వారమునుండి వెలువడు బాష్పబిందుసందోహముల నొత్తికొనుచు ఆసఫ్‌ఖాను యిన్నకుండెను. సార్వభౌముని యవస్థ యెటులుండెనో పాఠకులు గుర్తింపఁగలరు. పార్వేజు మరణించెనని తెలిసికొనవచ్చుట చేతనే గాత్రమంతయు సలసల గ్రాగుచుండెను. మఱి యెట్టి దారుణ

మగు వార్త వినవలసినవాఁడనో యెఱుంగనేరక యూరకఁ డెంతయుఁ గిల్లగిల్లు మనెను. అట్టి మనశ్శోకక్లిష్టసంక్లిష్టమానసుండై యుండిన సార్వభౌమునకు వినయమున నద్దియో శీఘ్రముగ నెఱిఁగింపక, చనవిన హృదయమును మునిఁగి చీకాకుపఱచు నసంబద్ధప్రలాపములచే ఖాను కాలయాపన మొనరించుచుండుటగాంచి, యతఁడంత సామ్రాజ్యహాసరసహీనుఁడై, జహంగీరము పసిది బిగ్గ గర్జించెను. "ఓయి యావృద్ధుఁడా! చెప్పవలసిన విషయమును సత్వర మెఱింగింపుము. లేకున్న రణంబున బొమ్ము."

ఆసఫ్ఖా నట్టి కోపకుఁ దనహృదయమును గాల్చెంత పదిలపఱచుకొని యవ్యక్తముగ నిట్లు పలికెను. "షాజాదా—షాజాదా—మరణించెను."

"ఓయీ! ఈ సమాచార మెఱింగించుటకా యింత శ్రమపడితివి? నేనావిషయము నెఱిఁగియుంటి. ఇప్పటికి నీవు తెలుపఁగంటివి కాఁబోలు!"

ఆసఫ్ఖా నద్దియో చెప్పఁజాలఁడయ్యెను. కాని, చెప్పుటకు సాహసము చాలకుండెను. దుర్భరమగు నాతని తొట్రుపాటునని సదనమున విచిత్ర మగుచుండుటచే సార్వభౌముఁ డా విషయము గ్రహించి సంధ్యారుణ బింబమువలె గోపరిద్దీపితుండై తీవ్రస్వరంబున నిట్లు పలికెను. "ఓయీ! ముదుసలీ! యింకను జెప్పవలసినదేదైయున్నచో సత్యము జెప్పుము - లేదేని తక్షణము పొమ్ము!"

అంత నాసఫ్ఖాను సార్వభౌముని వదనము జూడఁజాలక మోము వాల్చి యశ్రుధారార్ద్రనేత్రుఁడై హృదయమునఁపుట భేదన మొనరించు పిడుగు వంటి వార్త నిట్లు తెలియఁబఱచెను. "మహారాజాధిరాజా! వచింప రాని దుర్వార్త వచింప నేతెంచిన యీసేవకుని, ఈ దురదృష్టవంతుని ఈ పాపాత్ముని మన్నింపుఁడు; సర్వజ్ఞులగు తమరు ధైర్యమూనుఁడు. షాజాదా ఖుర్రము — విగత — జీవుఁడాయెను."

తోడనే జహాంగీరు సుందరవదనారవిందము ముకుళించెను. ఆగ్ర హాధిక్యముచే రవిబింబ సదృశ తేజో విరాజితంబై యుండిన మోము

నన్ను [illegible] దీని [illegible] తెలుపక పోయెను. ఆ [illegible] కంపింప, సర్వాంగ [illegible] షాజహాను ఖుర్రమా? కుతుబ్‌షాహా? [illegible] సమస్తము [illegible]!”

“[illegible] విన్నవింపగలను! [illegible] నగర [illegible].”

“నీ కీసమాచార మెట్లు తెలిసెను?”

“ఢిల్లీనుండి [illegible] ఈ వర్తమానము పంపినాడు.”

“మంత్రి యేమి?”

“షాజహాను [illegible] సుబేదారుగా [illegible] నగరమునకు [illegible] చున్నాడు.”

“[illegible] నొక్కచోటనే సముచితముగ శ్రాద్ధ పిండప్రదానములు [illegible] — సత్వరము పొమ్ము.”

ఆసఫ్‌ఖానుయొక్క [illegible] దెలుపవలసిన విషయమెద్దియో [illegible] వ్యక్తముగా [illegible]. సారంభాము [illegible] డుద్దేశముగా [illegible] ముగ ప్రసంగింపకుండెను, [illegible] భాముడు [illegible] నొక్క క్షణమైన నిలువనేరక, మహారాజసాన్నిధ్యమునుండి [illegible] దొలంగెను.

సారంభాముని [illegible]. తన [illegible] కుమారుల [illegible] నొక్క [illegible] కారణమున దహించి వేయుచుండిన దురంత విషాదము నడంపజాలని మహారాజు నోట నుండి యీమాట అప్రయత్నముగా వెలువడెను. “హా! నేనెంత దురదృష్టవంతుడను! నా యవివేకంబు కతంబున నెంతటి యనర్థము వాటిల్లెను! దీనికెల్ల నేనేగా కారకుడను! ఐన, నింత ఘోరమా!

[illegible] వృ[illegible]ప్రతము —”

[illegible] నృత్యము పరిపూర్ణ[illegible]రాగాలాపముల హాతాత్[illegible] [illegible] [illegible]యై నిలబడియుండిన [illegible] [illegible] యొలికివడి [illegible] వీక్షింప, సం[illegible] [illegible] నూర్జహాను సుందరవదన[illegible] గోచరించెను. [illegible], అతని హృదయము [illegible]ంచియుండి యథ[illegible] పటాపంచ లాయెను. [illegible] గాంచు నారీరత్న[illegible]నను, [illegible] నాదివ్యసుందర[illegible] సహా[ప్రా]ధిక సౌందర్య [illegible] సముల్లసితయై జహాంగీరునకు నయనపర్వ మొనరించెను. ఆ సుందరాంగి యౌవనము [illegible] వర్ణనాతీతముగా నా[illegible] సహజసౌందర్య [illegible] లోపించకుండెను. ముఖ[illegible] [illegible] [illegible]రత్నమువలె, సకలావయవ తారుణ్యప్రభాభాసురంబై, కన్నుల [illegible] గొలుపు నావిశ్వజ్జితాంగిని గాంచినంతనే, జహాంగీరు తన డెంద[illegible] దహించివై చుచుండిన దారుణ [illegible] [illegible]. నూర్జహాన్పైఁ గల అనన్యా[illegible] [illegible] [illegible]. [illegible] దెలుపు స్వరంబున నాతఁ డామె [ని]ట్లు ప్రశ్నించెను. “[illegible] వినియుంటివా?”

నూర్జహాను [illegible] శిబిరము జొచ్చి [illegible] సంభాషణ[illegible] [illegible] [illegible] తోడనే యిట్లు [illegible]ముగఁ దెలి[illegible] “నేను విశ్వసింపఁజాలను.”

ఆమె తన ప్రాణనాథుని చెంతనుండిన [illegible]నము నలంకరించెను. జహాంగీ రామె వదనా రవిందము నట్టె తిలకించుచుండ, నా సుందరాంగి తన కోమల కరపల్లవంబున నొక సువర్ణకలశము నందుకొని ద్రాక్షరసముతో నింపి తన జీవితేశున నోటి కందించుచు నిట్లు పలికెను. “జగదేక సార్వభౌమా! ప్రాణేశ్వరా! షాజాద లిద్దరు సజీవులై

యున్నారని నీ వెట్లు విశ్వసించెదవు!"

జహాంగీరు ఆ మాటలకు మిగుల సంతసమంది యాస్థానమున కెటులేగెదవు
యెట్టికేల కిట్టిన నిట్లు ప్రశ్నించెను. "నీ వా మహాత్మా పురుషుని
వినియుంటివా?"

"నాథా! వినియుంటి. వీనిని గూర్చి యనేకులు చెప్పఁగ వింటిని. రాజ
కుమారుఁడొకఁడైనను మరణించలేదని విశ్వసించుచున్నాను."

జహాంగీరు సంభ్రమాశ్చర్యపరవశుఁడాయెను. మహాత్మా పురుషుని
నొక చెంతనుంచి ప్రత్యక్షముగఁ జూచిన శక్తి సామర్థ్యముల నాతఁ
డెఱింగియుండెను. అట్టి శక్తి లోకమున వేఱొకనికి గలదని యతఁ
డాతఁడు విశ్వసించియుండెను. అట్టి మహాత్ముని మాటలకే సర్వ
మాగఁ బలికినదాన, సార్వభౌముని హృదయమునకు నిశ్చయము
ముదయించెను. సత్యాసత్యములను నిర్ణయించు నా బుద్ధి యొక్క మహా
మానుషశక్తి కలదని యాతఁడు భావించెను. అట్టి భావమునకుఁ
దగినంత కారణము లేకపోలేదు. జహాంగీరు మహాధైర్యము
గలవాఁడైనను, నొక్కమనుజుని పుత్రుని కుమారులు లోకాంతర
గతులైరని విని యెట్లు సహింపఁగలఁడు? అట్టి మహాకష్టసమయమున
దన జీవితేశ్వరిపలుకు మాతని కమృతప్రాయముగ నుండుట సహజము.
అంత నాతఁడు తత్తరపాటుతో నిట్లు ప్రశ్నించెను. "సుందరీ!
నీకు మరణించిరా? రాజకుమారులు జీవించియే యున్నారా?"

"నేనంత నిబ్బరముగాఁ బలుక నేరను గాని, విషయములను జక్కఁగ
గమనింప నట్టులే భావింపనగును."

"నీ వట్లు విశ్వసించుటకుఁ గల హేతువు లెవ్వియో సత్వరము విశదీక
రింపుము. నాచిత్త మిపు డెంతకలఁగియుండెనో నీవు గుర్తింపఁగలవు కాదా!"

"దయామయుఁడవగు నో ప్రాణేశ్వరా! ఇంతవఱకును నీ కెఱింగింపక
మఱుఁగుపెట్టిన విషయము లనేకములు గలవు. చిత్తగింపుము. ఎట్టిం

గింపవలసినయవసర మేరకుండుటచే నేనే, యింతకాలము దెలుపనైతి, వేశ్యాంగన [illegible] ముందుగా లేదని దేవర [illegible] గారా!"

"కాను!"

"దేవరయుండు [illegible] మహారాజా [illegible] మత్తులై [illegible] చుండుటచే అవివరముగా —"

తన [illegible] విని [illegible] సార్వ భౌముడు [illegible] యిట్లు అనెను. "[illegible] కూడ నెఱుంగుదును."

సూర్జహా [illegible] తరు [illegible] తడ పూరకుండి, విషయ మును సమస్తము [illegible] సంగింప నారంభించెను.

జాలేఖాకు [illegible] సంబంధము, విపరీత [illegible] జాలేఖా మరణము, [illegible] యాను [illegible] విషయమును [illegible] సూర్జహా [illegible] గించెను. ఖర్రముకు సామ్రాజ్యాధిపత్యము [illegible] భీమసింగుని [illegible] జాలేఖా [illegible] లోనరించుచుండిన కుట్రల [illegible] తెలియజేసెను. నాగస్వరము [illegible] ఫణీం ద్రునివలె [illegible] బలుకక, జహాంగీరు తదేకధ్యానముతో నాలించి, మహారాణి [illegible] దుర్భరమగు నిజవృత్తాంత పరితాపమును [illegible] స్వరమున [illegible] పలికెను. "నీకుంగల బుద్ధి శక్తి నిరుపమానమనియు, [illegible] నేనంతవఱకును గర్వించుచుంటి! అది వట్టిభ్రమయని [illegible] తెల్లమాయెనే!"

[illegible] మహారాణి సుందరవదనారవిందము [illegible] భావములచే [illegible] స్వరము [illegible] నయ్యబలామణి యిట్లు పలికెను. "జాలేఖా [illegible] నని యంగీక రింపకతప్పదు. ఐనను, మహారాజా! [illegible] వేచియుండుడు!"

జహాంగీరు [illegible] దచ్చుకొని యిట్లు బదులాడెను.

"సుందరీ! యిదంతయు నీకే జరిగినదని విశ్వసించెదను. కాని, ఇంకను జులేఖా మరణించెనని విశ్వసింపజాలను! ప్రియురాలిశిక్ష విధించినంతనే యామె మరణము నొందెనా? అయ్యో! ప్రాణము హరించు విషము కాదని మాత్రమే నెంచుచుంటిని; ఆ ప్రకృతి విస్మృతి గలిగించు మత్తు మందు కాని వేరొండు కాదు. అందుచేతనే జులేఖా తన ప్రియభావ ముచే దెలివిదప్పి, చైతన్యరహితయై, సన్నిపాతమంది, శవాకృతిని దాల్చినది. ఇది మరణము గాదనుకొనెద —"

నూర్జహాను యీకథ వినగనె విహ్వలచిత్తయై యిట్లు పలికెను. "నాథా! అట్టులే కావచ్చును."

నిజానందమునఁ జిరునవ్వు మోముగాఁగ జహాంగీరు నగుచు నిట్లు పలి కెను. "అమె మరణమును యుక్తాయుక్తవివేచనాసామర్థ్యము కలవాడనని ఖ్యాతిగాంచిన నిట్లు భ్రమియింపజాలుదునా! నిన్ను మహూర్తమున నొక్కింత పరిశీలించియుండినను, జులేఖా యాత్మహత్య గావింపఁబూనుట కడు వింతయనియు, విచారణీయమనియు, నిన్ను గుర్తించియుండనా?"

ప్రశంసనీయుఁడగు నూర్జహాను మనోధైర్యమంతయు విచ్ఛిన్నమా యెను. లజ్జావనతవదనయై, ప్రకంపిత హృదయయై, డగ్గుత్తిక జెంది, యవ్యక్తముగ నిట్లు పలికెను. "నాథా! నేనాపని యనుమున నించుక కనియు విమర్శింపఁజాలనైతి."

"నీవు విమర్శింపకయుండవలెను. గౌరవనీయమగు బ్రాహ్మణవంశ మున నుద్భవించి, గౌరవనీయుఁడగు బ్రాహ్మణుని జులేఖా వివాహ మాడియుండెనని నివేదింపుచుంటిని. హైందవవనితారత్నము తన భర్తను దైవముగ బరిగణించుననియు నివేదింపుచుంటిని. వారి వైవా హిక పాశము ఇచ్చవచ్చినపుడు తెగునది కాదు. అట్టి పతివ్రతా మణి యీ తెరంగున భంగపడి నిజప్రాణనాథుని గోల్పోయి, తదేక పుత్రికను వీడి, తుదకు మతము చెడి, యొకరియింట నూడిగ మొనర్చ

హైన్యమునకుం బొల్పడియు, నిర్విచారముగ నుండఁగలనా? నాటియు నామెయురవ్ధమంగా గారుకుందు నిలుగఁడే? బట్టియా యర్ధాంగివై యుండిన నిన్ను, పరిజనముల దండహ్యామూన మానమనముగు జులేఖా యుకారణముగ నంతటి గౌరవాభిమానములతో నేల సేవింపవలయు? నీ వాపాటి గుర్తింపనేర్చవైతివే? మూర్ఖుహాన్! ఇంకను గమనింపుము. అంతమాత్రమున నేమాయె? నీవు ప్రవర్తనము నెన్నడు ననుమానించితివో, దురాత్ములతో నామె కుత్రలాచరించుచుండెనని యెన్నఁడను మానించితివో, నాటినుండియు నీవు కడుజాగరూకతతో మెలంగ వలదా? పిశోరగమువలె నామె స్త్రీహముగ బ్రవర్తించుచుండుట గను నంచి నీవు, ఆమె విసము మెసవినంతమాత్రమున మరణించెనని విశ్వ సింపనగునా? నదిజలమధ్యమున మునిగి దౌర్భాగ్యునకు అప్రయత్న ముగఁ బ్రాణముఁ గోల్పోవలెననుకొ, చేజిక్కి గడ్డిపోచనైన నూతగఁ గొని బ్రతుకఁగడంగుట మనుష్యస్వాభావముగదా!”

“మహారాజా? ఇపు డావిషయము దలచినంతమాత్రమున దేహము గగుర్పొడుచుచున్నది. మీయెదుట నిలుచుట కెంతయు సిగ్గుగనున్నది.”

“జులేఖా మరణింపలేదు. మనవలె నామెయు సజీవియైయుండుట తథ్యము. ఆమెజాడ యేమైన గనిపెట్టితివా?”

“తద్రహస్యము భేదింప, గహర్జాన్ యనువానిని నియోగించితి.”

“ఈ గహర్జా నెవఁడు? వీఁడు విశ్వసనీయుఁడని నివెట్లువిశ్వసించితివి?”

“వీఁడు మనూయొక్క నమ్మకమైన సేవకుఁడు. వీని ననుమానింప వలసిన యవసరము కానరాకుండుటచే, విశ్వసించితి.”

“నీకు కుడిభుజమువలె నుండిన జులేఖానుగూడ, నట్టులే విశ్వసించి యుంటివిగదా!”

సార్వభౌముఁడా పగిది తిరస్కారభావముగఁ బలికినంతనే, వ్రేటు వడిన హరిణమువలె, మహారాణి యదరిపడి, వెఱఁజూడ్కుల నిటు

నటు జూడఁదొడంగెను. నేఁడాతని కెంతటి పరాభవము ఘటిల్లెను! సకలజన మస్తకన్యస్త దేశము గారవింపఁబడుచున్న స్థలమువలె, నఖండ వైభవసంపన్నుఁడై శోభించుచుండిన యతని దర్పము పూర్తిగ భంగపడెను. జహాంగీరు నోట నుండి వెలువడు పలుకులు శక్తి శాస్త్రముల వలె నాటుచు గాయపఱచెను. తన యుపదేశము నేఁడామెకు గరళతుల్యమలక్ష్యమై యుండిన కారణమున సార్వభౌమునకు సమాధాన మొసంగుట కవకాశము లేకుండుటచే, నామె యవస్థ కడుంగడు దుర్భరముగ నుండెను. విషయానురక్తుండై, జడుండై యుండిన జహాంగీరు తొంటి యవతారముఁ జాలించెనని యామె గుర్తించెను.

౧౩

కొంతకాలమైన పిదప జహాంగీరు మగుడ నిట్లు వినమ్రముగఁ బలుకఁ దొడంగెను.

"నూర్జహాన్! గమనింపుము, నాకమునుండి దిగివచ్చిన దివ్యాంగన వలె ననన్యసాధారణ సౌందర్యవైభవసముజ్జ్వలవై విరాజిల్లు నిన్నుఁ గాంచినంతనే, మోహపరవశుఁడనైతి. దైవవశంబున నిన్ను భార్యగాఁ బడయు భాగ్యముఁ గాంచితి. నిన్ను జేపట్టిన దాది రాజకీయముల నెందుకేనియుఁ బాల్గొనక నేఁటివిచార రహితుఁగ భోగానంద తరంగమాలికల నోలలాడితి. అపారములును అనన్యసామాన్యములును నగు నీశక్తి సామర్థ్యములఁ గాంచి సంతుష్టాంతరంగుఁడనై, సామ్రాజ్యపరిపాలనా భారమును నిర్వహించుటకు నీవే సమర్థురాల వగుదువని గుర్తించి యేనట్లు భావించితిని. నీ పరిపాలనా సామర్థ్యమును, నైపుణ్యము కేవలము వర్ణనాతీతములు. నా సాహాయ్య మించుకేనియు వడయకయే నీవంత జయప్రదముగ నిన్నాళ్లు సామ్రాజ్యమును బాలించుట కడుమాశ్చర్యకరము. కాని, నేఁడెట్టి యుపద్రవము సంభవించినది! హిమాచలమువలె

యుగాంతమువఱకును నిలువవలసిన నేఁటి మొగలాయీ సామ్రాజ్యము విచ్ఛిన్నము కానున్నదే! నూర్జహాన్! ఇట్టి దైన్యపరిస్థితికి కతంబెద్ది?”

నూర్జహాను ప్రత్యుత్తర మొసంగజాలకపోయెను. మహారాజావేశ వెలువడు కొలఁది ఒక్కొక్కటే నాటుకొనుచుండ మహారాణి వ్యాకులమున ప్రశ్నార్థ దృష్టితో కోపజ్వాలలను గ్రక్కుచున్న యాతని డేగకన్నుల గమనించుచు కొంత తడవు చూచెను. ఆమె సహనశక్తి మొనగజాలక చూచినచిత్తము నొకింత కరఁగి యత్యుక్తిగా నిట్లు ప్రశ్నించెను. “మహారాజా! కారణమెద్ది?”

“కారణ మెఱింగించెద గమనింపుము. నీవు స్వార్థరాహిత్యముగ మెలంగినంతకాలము ఎట్టి ప్రమాదమును రాకుండెను. నా క్షేమమే లక్ష్యముగనుంచి నీవు పరిపాలించినంతకాలము సర్వము సవ్యముగ నడచెను. కాని, నేఁడో! పరిస్థితులు మాఱినవి. నీచిత్తము స్వార్థ పంకకళంకితమైనది. నాఁడున్న నీలక్ష్యము మాఱినది. అనురాగము, అభిమానము భిన్నములైనవి. తత్కారణమున పలువిధములగు ప్రమాదములు సంప్రాప్తించినవి. సుందరీ! లేదందువా?”

“మహారాజా! ఎట్లాపదలగును?”

“నా యభిప్రాయము నీకు వివరించెద. పరిస్థితులు వేఱొక విధముగ బరిణమించినవి. నాపరిత క్షేమమే, సౌఖ్యమే నీ వభిలషించెను. వేఱొండు నీవు వహింపఁదలఁచినావు. నీ పుత్రిక చక్రవర్తిని కావలయుననియు, రెండవ నూర్జహానువలె చతుస్సముద్రముద్రిత మహీమండలము నిరంకుశముగ నామె పాలింపవలయుననియు నీవు నడుమకట్టి తత్కార్యసాధనాసక్తచిత్తవై సముచిత తీవ్రప్రయత్నముల నొనరించుచున్నావు. నీ యల్లుండగు షహరియారునకు సామ్రాజ్యాధిపత్యము నొసంగవలయునని విశ్వప్రయత్నముల నొనరించుచుంటివి. ఓ పాదుషా బేగమా! లేదందువా?

ఆ రాజకంఠీరవుని [illegible] కె [illegible], మహారాణి మహాసామ్రాజ్ఞి [illegible] నాపుత్రిక [illegible] డంతేకాక [illegible].

“మహారాణీ! ఆ కారణముచేతనే షాజాదా ఖుర్రమును నీపుత్రికను వివాహ మాడరాదని శాసించితివి. త్వరితకార్యము [illegible] నోల్లక నీవు చలమూని యుంటివి. నాపుత్రికస్వయము మతమును మించు వలెనని [illegible]. గతించినదానికై విచారించుట వ్యర్థ శ్రమము, బుద్ధిహీనత్వము, కాపురుషలక్షణము. నీవు గమనింపవలసిన విషయ మొక్కటికలదు. జ్యేష్ఠుండగు [illegible]గు సామ్రాజ్యమును నీయల్లుని కర్పింప సమకట్టనని నీవు బాస చేసియుంటివి. ఇంతలో మఱచియుండవుగదా?”

అమితానందదాయకంబగు వ్యర్థమధుర గానాలాపమునకుఁ జొక్కి పారవశ్యము జెందిన చైతన్యము దూలంగు భుజంగాంగనవలె నూర్జహాను మిన్నకుండెను. సార్వభౌముని నైజము పూర్తిగ మారిపోయెను. మధురసాస్వాదనాయత్తచిత్తుఁడై నిరంతరము స్త్రీలోలుఁడై విహరించు జహాంగీరు నూర్జహాను నాననమునను గాంచుట లేదు. సహస్ర రణరంగములు వైరిచమూసమూహంబుల నుగ్గుగావించి సుప్రసిద్ధుఁడగు రాణాప్రతాపసింగు ప్రభృతులతో సమానముగ లెక్కింపఁబడిన సలీము [illegible] నేఁడిట్లు పరిణమించినట్లు మహారాణికి దోఁచుచుండెను. సార్వభౌముఁడు నెమ్మదిగ నిట్లు పలుకఁదొడంగెను. “నూర్జహాన్! నీవు కడువివేకవంతురాలవు. షాజాదా ఖుర్రము స్వభావము నీ వెఱుంగుదువు. నీవు [illegible] వారసత్వము నించుకేనియు [illegible] జేయక షహరియారు పక్షమూని వానిని సామ్రాజ్యాభిషిక్తుఁ జేయ సమకట్టియున్నావు. నీవిట్లు అధర్మముగ నాచరించుటచేతనే ఖుర్రముకూడ సామ్రాజ్యాధిపత్యము నభిలషించి

యున్నాఁడు. సకల సద్గుణశోభితుఁడగు ఖుర్రము అకారణముగ విప్లవ దావానలమున [illegible] దహనము జేయుచున్నాఁడు. స్వార్థపరుల నీచపల్కులు వినుచు నెంతయు పక్షపాతియై ఖుర్రము కేవలము దురాశాపీడితుఁడై స్వాతంత్ర్యమైన జిహ్వ పుట్టించు దురాత్ముఁడు కాఁడు. మఱియొక్క విషయము గమనింపుము గుణరహితుఁడగు నీయల్లుండు రాజ్యార్హుఁడా? నీవద్దఁ గడుఁ గారాబమునఁ బెరిగి, సుకుమారుఁడు పరమ దౌర్భాగ్యుఁడైన వాఁడు ఈ మహాసామ్రాజ్యము నెట్లు పరిపాలింపఁ గలఁడు? సర్వజనసమ్మతుఁడగు ఖుర్రము మాత్రమే పరిపాలనాసామర్థ్యముఁ గలిగియున్నాఁడు. [illegible] దురాశ యెఱుంగఁడు. అగ్రజుఁడగు పార్వేజు కిరీటముపై నపేక్షయుండిన సామ్రాజ్యపరిపాలనాభారము తాను వహించుటకు నిరాకరించువాఁడు కాఁడు!"

దుస్సహమగు నీ హృదయపరితాపమును సూచించుచు వేఁడి నిట్టూర్పు విడిచి యొక్క క్షణమాత్ర మూరకుండి యాతఁడు మఱల నిట్లు పలికెను. 'నూర్జహాన్! నా పలుకులు నీహృదయమును గలంచుచున్నవని యెఱుంగుదును. సత్యము కెప్పుడిట్లే కర్ణకఠోరముగ కటువుగను దుస్సహముగ నుండును. అహా! నీవు యుక్తాయుక్తములను విమర్శింపక మందబుద్ధివై, షహరియారుని సార్వభౌముని నొనరింపఁ బూనుటచేత నేఁడా మహాబతుఖానువంటి సుప్రసిద్ధ సైన్యాధిపతులు విముఖులై, ప్రజావిరోధులై ఖుర్రమును రాజ్యాధిపతి నొనరింప సంకల్పించి యున్నారు! మఱియొక్క విషయము గమనింపుము. అదృష్టవశమున నీమనోరథ మొకవేళ సిద్ధించునుగాక. షహరియారు రాజ్యాధిపతి యగుఁగాక. నీకుఁ గలుగు లాభ మేమి? యశోభూషితమగు మొగలాయీ సింహాసనము నెక్కఁ జేయుటకునైనఁ దగని షహరియారుని ఉత్తమ వంశసంజాతులగు మన్సబుదారులు సేవింతురా? వారందఱు ఖుర్రమును రావించి సింహాసనము నధిష్ఠింపఁజేతురు. తుదకు నీసోదరుఁడగు

సఫ్ఘాను సహోదరుడు నిన్ను వినాశనపరచె యెక్కడను వజ్రాయుధము
బడబానల కీలాభీలంబగు నిజమనోవ్యథాభరంబు నెట్టకేలకు నాయావ్యాబలనోటినుండి యీపలుకు లప్రయత్నముగా వెలువడెను.

“ప్రాణేశ్వరా! ఎంతజేసినను నేనబలనే గదా!”

దుఃఖనిమగ్నుడై, విహ్వలచిత్తుడై దుస్సహపరివేదనము నెలిబుచ్చుచుండిన సార్వభౌముని కా వచనము లోకింతత తాపప్రశమనముగా తోపింప మరల నిట్టూర్పు విడిచి నుడువందొడంగెను. “నీ నేరము నీవట్టు లంగీకరించుట శ్లాఘనీయము. అదృష్టము కాని, నూర్జహాన్! నీయావిఱీక తుట్టి విపత్పరంపరలకు గుఱిభూతమై యున్నది! ఎంతో భరించితివో, జన్మాంతర్యామి యొక్క కుటిలమేలా యీయింతకష్టకారమున నతిభయంకరముగ కాలకూటము మునుముంచెనే! మొగలాయీవంశము నొక్కత్తుకలో దహించివేయుచున్న నీవిషమహిజ్వాలలు సార్వ జాలుదునా? నీకట్టిసామర్థ్యములేదు. ఇంక నుపేక్షింపరాదు. కావుననే, నిరంతరము దుర్వ్యసనపాశబద్ధుడై, జనానాపురమున నణగియుండిన జహాంగీరు తత్పాశముల భేదించి సర్వస్వతంత్రుడై సామ్రాజ్యసంరక్షణాయత్తచిత్తుడై యుప్రమత్తుడై యున్నాడు. పెనుభూతము వలెనావరించిన యిమ్మహోపద్రవము తొలగినంతనే, జహాంగీరీయుపకారము చాలించి తొంటిచందమున నవిరళభోగార్ణవతరంగముల నోలలాడును. నీవును ఎప్పటియట్లు సామ్రాజ్యతంత్రమును చెండువలెఁ ద్రిప్పగలవు.”

దావాగ్నివలె దహించివైచుచుండిన దురంతపరితాపము నాతి అంగన వెలిబుచ్చి నంతనే, సార్వభౌముని చిత్తమున కొంత విషమునకు శాంతికలిగెను. పుంఖానుపుంఖములుగ దన నోటినుండి వెలువడిన తీవ్రతరాలాపములు, పటుబాణ నిర్ముక్తనారాచములవలె నూర్జహాను కోమల హృదయమును నెంతయు గారించునని, యాతడు తలఁచెనే

[illegible] నిజకాంతాకాంతర ప్రదేశంబున మిక్కిలి గర్వించి, దానికి [illegible] సమీపించు కేసరివలె మహాసామ్రాజ్యమును నిరంకుశముగ పాలించు మహారాణి [illegible] చిన్నబుచ్చినంతటు [illegible] జగన్మోహనాకృతిగాంచి, కౌతుకభర [illegible] మోహావరవశుండై నిజబాహువు సల్లగలించి, [illegible] జేసెను, [illegible] ముపకరించి, [illegible] ముద్దాడి జహాంగీర్ [illegible]

అప్పుడా రాణియో, నిక్కమో, నూర్జహాను [illegible] సరసకూపమును [illegible], హఠాత్తుగ [illegible] స్వర్గము ప్రవేశించినట్లుండెను. ఆనందము పారవశ్యము జెంది, సమ్రాట్పతి [illegible] ముగ నిట్లు పలికెను. "మహారాజా! ఈ పరిచారిక [illegible] పాదారవింద సేవాపరాయణురాలై మరణించిన ధన్యురాలు!"

భావోద్రేకమొక్కింత చల్లార, నానంద దాయకంబగు [illegible] యము కొంత తావి, మందస్మితవదనారవిందుడై నూర్జహాను నుద్దేశించి సార్వభౌముడిట్లు పలికెను. "సుందరీ! క్షమింపుము. నీకు అక్కరు ఖుర్రమును [illegible]లుడు. నిలుచుటకు నీడవొసంగక నాడు దేశదేశములు త్రిప్పునట్లు కావింతు ఐనను, మరియొక విషయము కూడ గమనింపవలసియున్నది. నేను కనుల మూయునంతనే వాడే రాజ్యాధిపతి యగును. ఒక్కడైనను [illegible] పక్షమూనను."

అంత నూర్జహాను సార్వభౌముని బాహుపంజరమునుండి మెల్లగ దప్పించుకొని, ప్రకంపిత స్వరమున నిట్లు ప్రశ్నించెను "మహారాజా! ఖుర్రము సజీవుడై యున్నాడనియే మీరును భావింతురా?"

"సుందరీ! నాకిక్కి చెప్పజాలను గాని, పరిస్థితులను బరికింప నట్టులే తోచెడిని. ఆశ్చర్యకరమగు జులేఖా వృత్తాంతము నాలించిన పిదప

నట్లుగా భావించవలె. ఇరువురును కొట్టి కొట్టుకొనుచు చావక్క వ్యర్థజీవనము వలె నా కీడ రక్షించుము. గగనమున కెగ్గిరారా సంకల్పించి, గానల మధ్యను అపుట్టైనై యుట్టి దుర్వార్త నా కెవి వదలియుండు.

“అట్లైన, షాహాజా పార్శ్వము చేరించిరో?”

“హా! నాయన కరస్పర్శ తీసు. నాని నిక్కంచుగా జులేఖా లేదే! కావున, నాకు మన వారు నాడిదే భావింపవలయు.”

అంతనే, జహాంగీరు సహాజనోమలప్పటికయము స్థిరపరచెను. డెందమున బొంగపొరలు విషాదము నాతండు దమంపజాలకపోయెను. నేత్రకవాటములనుండి అశ్రుధార లవిరళముగ ప్రసరింపజొచ్చెను. తన అనంతరము తన సింహాసనము నలంకరింపవలసిన యువరాజగు కుమారుని దారుణమరణము కంటె దుర్భరము గదా.

నూర్జహాను విభ్రాంతచిత్త తదిత్రమై మౌనము వహించి యుండెను. జులేఖాకారణమున దనకు ఘటించిన నిరంతపరిభవమును, తన కారణమున సార్వభౌమునకు ఘటిల్లిన దుర్భరపరితాపమును గలసి, యామె మహారాణి కోమల హృదయమును ప్రమస్య లొనరించెను.

ఎంతటి విషాదమునైన సహింపజాలు దివ్యౌషధంబును — సుఘనమును — ఒక్కింత ప్రతావి, కాలము సేవజేసి, వ్రయ్యలగుచుండిన హృదయము నొక్కింత పదిలపఱచి కొని, జహాంగీరిట్లు వాక్రుచ్చెను. “నూర్జహాన్! తెన్నగ విమర్శింప, నీయూహయే సమంజసముగ గాన్పించుచున్నది. జులేఖా మొదలగు వైరులందరు నీ క్రీనగరము నందే దాగియుందురు. శిథిలగృహపంక్తులతో నిండి నిర్మానుష్యముగ నుండు నా ప్రదేశము వారి ప్రయత్నముల కనేకవిధముల తగియున్నది.”

నూర్జహాను మిక్కిలి తత్తరపాటుతో నిట్లు పలికెను. “అదియే నా దృఢవిశ్వాసము.”

“సుందరీ! నే నీరాత్రి యచట వెదకి పరిశీలించెద. దయ్యము

లైన నేమి, పిశాచములైన నేమి, సాహాయ్యకారిణులైన మానవ పుత్రులైన నేమి, నే నావిషయమును స్పష్టముగా గమనింపగలను—"

"ప్రాణేశ్వరా! వలదు, వలదు. దయ్యముల మాట యటుండ నిమ్ము. మానవాకృతి దాల్చిన యాక్కసి — జులేఖా యనువారు లంకె బొందియున్న నెట్టి ప్రమాదము వాటిల్లునో! ఆ మానవాక్షము లెంతటి సాహసమునైన నొనరింప వెనుదీయువారు కారు."

"సుందరీ! నీవిట్టి కేల భయమొందెదవు? అట్టి మహాకార్యము నొనరింప సమకట్టియున్నవాడు, నీవు నిరంతరము గాంచు జహాంగీరని భ్రమింపరాదు. జగదేక సార్వభౌముడని ఖ్యాతిగాంచిన యక్బరు కుమారుడననియు, అమేయబలపరాక్రమధురీణుడననియు నెఱుంగుము."

"ఓ నాథా. నీవు కృతనిశ్చయుడవై యున్నచో, నేనును నీవెంట నేతెంచెద."

"సుమతీ! అంతకుమున్నె నీ యనురాగము నేనెఱుంగనిదికాదు. కాని, నే డీవు సార్వభౌముడనని యెంచి నాయాజ్ఞ మన్నింపవలయు."

"ప్రాణేశ్వరా! నేనెన్నడైన నీ యాజ్ఞ జవదాటియుంటినా!" అని దైన్యస్వరంబున నూర్జహాను ప్రశ్నింప, జిఱునగవు దెచ్చికొని సార్వభౌముం డిట్లు బలుకాడెను.

"నీవన్యథా తలంపకుము. నాపుత్రుల గతి యేమాయెనో, యరయ వలసియున్నది. ఇట్టి మహాసంకట సమయమున సత్యాసత్యముల నిర్ణయింపజాలని నా యవస్థ యెంత దుర్భరముగనున్నదో గుర్తింపజాలవా!"

తోడనే యాతడొక పరిచారికను జీరి మంత్రియగు నాసఫ్ ఖానును గొనిరావలయునని యాజ్ఞాపించెను. ఆతం డేతెంచువరకు వారలిర్వురు నాలోచనాపరులై యున్నకుండిరి. అంత నా యమాత్యుం డేతెంచి, వినయ విధేయత లుట్టిపడునట్లు ప్రణమిల్ల సార్వభౌముం డిట్లు లాజ్ఞాపించెను. "షాజాదాల మృతకళేబరముల రెండింటిని

తక్షణ మిచటికిఁ గొనిపోవలయునని [illegible] వెంటనే వర్తమాన మంపుము. నేను [illegible], [illegible] భద్రతయు [illegible] ఆ [illegible] సాధనముల నెల్ల బ్రయోగింపవలయును. [illegible] గొని వచ్చు బాధ్యత నీది. భద్రము! రయమునఁ బొమ్ము."

వెడలనుండిన ఖాను నుద్దేశించి సార్వభౌముఁ డిట్లు ప్రశ్నించెను. "అంబరుమంతో [illegible] ఆజికేసింహుఁ డెందుఁ బోయెను?"

"దేవర వారి యాజ్ఞ వలనను రణరంగమునకుఁ బయనమాయెను."

"ఆతఁడు [illegible] బిశాచాముఁ [illegible] మెచ్చినో [illegible]"

"చిత్తము. [illegible] నందు."

"నే నీరాత్రి యుండు గడపెద; [illegible] రక్షణమున నాచరింపుము పొమ్ము."

ఖాను వెడలెను. సార్వభౌముని వారింపలేనని నూర్జహాను లోలోన గుందుచుండెను. కంటనీరు యా సుందర వదనబింబము [illegible] బోయెను. కనుబొమల [illegible] జెక్కులు [illegible] విహీనములాయెను. ఆ తొందరపాటు గుర్తించి, సార్వభౌముఁ డిట్లు పలికెను. "సుందరీ! [illegible] మనల కిట్లు కలవరము [illegible] భయపడవలయు."

చిత్తముఁగలంచు [illegible] స్మరించిన [illegible] నూర్జహా నిట్లు పలికెను. "రాజాధిరాజా! నా విన్నపము మన్నించి యీ దీనురాలిని గూడ—"

"సుందరీ! నీ కోరిక దీర్పఁజాలనని ఖచితముగ నాతఁడు పలికినంతనే, మహారాణి వదనసరోజము ముకుళించెను, సార్వభౌముని మనోనిశ్చయ [illegible] గ్రహింపజొచ్చెను. ఐనను వివేకవతియు,

ధీరురాలగు నామె నప్పటి తామసిక సంతాపమును మఱచి[illegible] మహాలు పొంకమ్ము చూపించిన [illegible] [illegible] నోటి కంపించి [illegible] [illegible] [illegible] కల్లోలము కలిగించెను.

౧౪

జహాంగీరు సార్వభౌముఁడు మెహరీబేగము మహాలునందు నాటి రేయి పరుండనుండెననెడు వార్త సైనికులకుఁ దెలియవచ్చెను. లోపలకు [illegible]యుండిన సైనికులందఱు నాశ్చర్యముగ నా విషయము గురించియె ముచ్చటింపఁ దొడఁగిరి.

ఒకానొక సమయమున జగదేక సార్వభౌముఁడగు అక్బరు మహా వైభవాక్రాంతుఁడై నివసించిన యీ ప్రదేశమంతయు నేఁడు పాడుపడియుండెఁగదా! కాని, జహాంగీరు బేగముమహాలునందుఁ బరుండనుండిన కారణమున, తత్ప్రాంతమంతయుఁ దొంటి వైభవముఁ దాల్చెను. బేగముమహాలుచుట్టునుండు పాడుపడిన యుద్యానవనమంతయు సముచితముగ సవరింపఁబడెను. [illegible] వృక్షరాజము లెప్పటియట్లు మనోహరముగ బారులు తీర్చెను. నవసౌరభంబుల వెదజల్లు కుసుమగుచ్ఛములు నేత్రపర్వ మొనరింపఁదొడఁగెను. సముచితస్థలంబుల సముచితంబుగ నమరియుండిన చంద్రకాంత శిలావేదికలు శోభాయమానంబుగ విరాజిల్లఁ దొడఁగెను. బేగముమహాలుకూడ సముచితముగ నలంకరింపఁబడెను. మేడమీఁది మహాలునందు హంసతూలికాతల్ప మమరియుండెను. సహస్రబాహులతో సలకారుణపూర్వమైన దీపస్తంభ మొండు దేదీప్యమానముగ వెలుఁగుచుండుటచే నంతలి యపూర్వాలంకారములన్నియు నగణీకృత వైభవముతో విరాజిల్లుచుండెను.

సార్వభౌముఁడు విడిసికొనుచుండుటకు నలుమూల సన్నాహములన్నియు సమకూర్చిన పిదప నా సమాచార మెఱిఁగించుటకై ఖాను జహాంగీరు వద్దకేగెను. ఆసఫ్‌ఖాను నగరమునందంతటను జక్కఁగ బందోబస్తు చేసి యుండెను. 'సలీముదర్గా' యను పేరొందిన మసీదును గనిపట్టియుండు మాత్రేతప్ప, అంతఃపురమునకు గావలివారైన తక్కు సేవకుల నివసించు వాఁడు ఇతఁ డొక్కఁడే యని ఖాను విశ్వసించవలసినవాఁ డాయెను. అజితసింహుఁ డెక్కడో విదేశములకు పారిపోయియుండుననియు, లేదా, అదృశ్యరూపి భూతప్రేతాది పిశాచముల కారణభూతుఁడై యుండవలెననియు నాతఁడు భావింపవలసినవాఁ డాయెను. ఐనను, తన దెబ్బను సహించిన యవమాన మింకను బాధించుచుండుటచే, నాతఁడు సార్వభౌమునకు సవినయముగాఁ బ్రణామిల్లి పలుమఱు ప్రశ్నము లన్నియు నొనరింపఁ బడెనని తెలిసిన పిదప నిట్లు విన్నవించెను. "దేవా! ఏలినవారి పరిచారకులును సైనికులును కూడ—"

సార్వభౌముఁ డాతని యభిప్రాయమును గ్రహించి యిట్లు పలికెను. "ఆ మందిరమునందు విశ్వసనీయుఁడగు ఖోజా అలంపొమాత్రమే నా చెంతనుండును. ఒకరెవ్వరు రారాదు. ధైర్యవంతులగు సైనికులను మందిరము చుట్టు గావలియుంచుము. వారెల్లరు అప్రమత్తతతో గస్తితిరుగవలెను. ఎవ్వఁడైన గోచరించునేని వెంటనే బంధింపవలయు."

సార్వభౌముఁడు ధైర్యమూని బీగము మహలునందు దానొక్కఁడె నిద్రించుటకు నిశ్చయించుకొనియుండెను. కాని వృద్ధుఁడగు ఖాను మాత్రము సహింపఁజాలకుండెను. అంత నాతఁడు గౌరవాభిమానము లుట్టిపడు స్వరంబున సవ్యక్తముగ నిట్లు పలికెను. "మహారాజా! నా విన్నపము మన్నింపుఁడు. మీరొక్కరు—"

"ఆసఫ్‌ఖాన్! ఏను పిఱికివాఁడనుగా నని తెలియఁగవా!" అని సార్వ

భౌముఁడు తీరస్థలంబున జేరినంతనే యింక చర్చించుట యనుచితం బని తెలిపి ఖాను వెడలెను.

అంత జహాంగీరు భోజన మారగించి రాత్రితొమ్మిదిగంటలకై నౌకలో విహారము వెడలునపుడు దీపికలు మార్గమునఁ బ్రకాశింప మారెను. భూమండలమాకాశ మంతయు దేదీప్యమానముగ జూపట్టె నద్భుతముగాం జేసు. కాలచక్రమువలె నల్లనైయుండిన విశాలమగు ఆకాశముల, నాయొక్క నడుమిందు నుండెను. తెల్లదనమువలె నతిథ్రువునకు దోచు సడనగిహారమున దీపస్తంభంబు ధవళకాంతుల ప్రకాశించు చుండెను. ధూమకేతువునకు సదృశమగు పుచ్చము విలసిల్ల సముద్రమునుండు దీపములవలె వాని ప్రతిబింబములు వాని ధవళకిరణములు నిప్పుల వలెఁ గణకణ లాడుచుండెను.

సార్వభౌముఁడేగు మార్గములకిరుప్రక్కల జేరొందిన సైనికులు సాయుధులై కరదీపికలఁ బూని బారు తీర్చియుండిరి. దీపికలు మందిరముమెట్లు నుండు ప్రహారిగోడలను గూడ దీపస్తంభములు ఎట్టులో వెలి యుండెను. ఇరువురు సైనికులనడుమ నొక్కొక్క కరదీపికఁ బూనియుండెను. సైనికులెల్లరు విద్యుత్తుబూని, మానము వహించి కడు జాగరూకులై యుండిరి. ప్రధానామాత్యుఁడగు నాసఫ్ఖాను స్వయముగా వారిపై నధికారము వహించియుండెను. కరదీపికా సహస్రంబుల కాంతిచే దిగ్దిగంతము తయుఁ బట్టపగలువలె దోచుచుండెను. ఆత్రోవఁబోవు చీమయైనను వారికంటఁబడకుండుట దుర్లభముగ నుండెను.

ఆసఫ్ఖా నొనరించిన సన్నాహములఁగాంచి, సంతుష్టాంతరంగుఁడై సార్వభౌముఁ డిట్టులనెను. "ఓయీ! పిశాచగణములున్నను రణమున పలాయన మొనరించునట్లు సన్నాహము లొనరించితివి! నరులైనను మూషకములవలెఁ దమ కలుగులలో దాగి యుండవలయుఁగాని, వెలికి రా సాహసింపనేరరు!"

“మహారాజా! ఈ నగరమునంతయును బరిశీలించితిని. మూలమూలల శోధించియుంటిని కాని మనుష్యులెవ్వరు గానరైరి.”

“మంత్రివర్యా! నేనెవ్వరిని గాంచకపోవచ్చును. ఐనను జూచెదవు గాక. కాని, నీవింక నిచట నుండవలెను! మరి సంరక్షణార్థము నీవొనరించిన సన్నాహములు ప్రశంసనీయములుగ నున్నవి. ఇప్పుడు, నీవింక నీశిబిరమునకు బొమ్ము.”

“మహారాజా! మహారాణియాజ్ఞ —”

“ఆజ్ఞ యేమి!”

“మీరిందుండునంతకాలము నేనీప్రదేశము వీడరాదని—”

తనపై నూర్జహానుకుగల యపరిమితాభిమానముల కెంతయు నలరి, వికసితవదనారవిందుడై, జహాంగి రిట్లనెను. “కానిమ్ము. మహారాణి యాజ్ఞ నెరవేర్పుము.”

తోడనే, అతడు బిగముగ మహలునందు ప్రవేశించెను. నడుమున కొక పిస్తోలు గ్రేలాడ సైనికులవలె మిఱుమిట్లుగొలుపు విచ్చుకత్తి నొకచేతబూని రక్షకులనైనను బరిమార్పజాలిన ఆలంషా సాన్విఘాముల వెంబడించెను.

ఆ మందిరమునందలి క్రిందిమహలు కొక దీపికా సహస్రములు వెలుగుచుండిన కారణమున దేదీప్యమానముగ విరాజిల్లుచుండెను. ఆ గోడల నలంకరించిన చిత్రపటములు సమసపర్చ మెఱయించుచుండెను. నాఁటి యజితసింగు రఘువీరులవలె, వీరిర్వురును ఆ మహలును బరిశీలింపఁ గడఁగిరి. నేలను గోడలను ద్వారములను గవాక్షములను ఒక్కొక్కటిగ పరిశీలించిరి. చూచిన తావు చేజూచుచు తన్నిన చోటునే దన్నుచు, గీచిన గోడభాగమునే గీచుచు, మఱల శోధించిరి. అనుమానము తీఱని మూలలఁ గరవాలములతో దడవితడవి పరీక్షించిరి. అందు గుప్తద్వారమేదియు నుండజాలదనియు, మను

వజ్రాలపొదిగి యుండెడి నొక్కయీఁగ యైన నందుఁ జొరనేరదని యెఱిఁగి,
జహాంగీరు సంతసించెను. అతని యభిప్రాయమును అలంపా దృఢపఱచెను.

అంత వారిద్దఱు మేడమీఁది కేగిరి. అప్పుడు సార్వభౌముని
వృద్ధసేవకుఁడు నిర్మించిన మేడపైభాగముయొక్క శయ్యామందిర మున్నట్టి.
ఆ శయ్యామందిరము సహస్రాధిక వైభవముతో విరాజిల్లుచుండెను. అం
దలి ద్వారములన్నియు గ్రిందిమహాలునందువలెనే లోనుండియు భద్ర
ముగ మూయఁబడి యుండెను. వారలిద్దఱు రీమందిరము మఱింత తెన్నుగఁ
బరికీలించిరి. సార్వభౌముఁడు వియగునొంటిక సహాసనమునములతో
శోధించెను. "ఇందెవ్వరు బ్రవేశింపఁ జాలరు" అని యాతఁడు సంతసించె.

సార్వభౌముఁ డంత చెంతనుండిన చారుతర హంసతూలికాతల్పం
బున సుఖాసీనుఁడాయెను. మహావిజయము గాంచిన సైన్యాధిపతివలె
నాతఁ డమందానందకందళితహృదయారవిందుఁడై యుండెను. సమీప
మున నుండిన హుక్కాకాయి నందుకొని సుగంధ బంధురంబులగు
సముచిత ద్రవ్యముల నందు భద్రముగ వైచి, అలంపా సిద్ధము చేసి
యుంచెను. సార్వభౌముని కమితానందదాయకంబగు సుమధురసము
చెంతనే పాత్రాదిపరికరంబులతో దంతపు మేజాలపై సమకూర్చియుండెను.
సార్వభౌముఁ డంత సేవకునిఁ గాంచి యిట్టులనెను. "ఈ మందిర
ద్వారము తెఱచియుంచి నీవు క్రిందికి పొమ్ము. రేయియెల్ల నప్రమ
త్తుఁడవై యుండుము. నేనును మేల్కాంచియుండఁ బ్రయత్నించెద.
కాని, దినమెల్ల వివిధవిషయములఁ బాల్గొనియున్న కారణమున, నేను
నిద్రాదేవి కధీనుఁడఁ గావచ్చు. కావున, నీవు మాత్రము ఱెప్పవాల్పక
కాచుకొని యుండవలయు. పొమ్ము."

అలంపా వెడలినంతనే, సార్వభౌముఁడు చెంతనుండి హుక్కా
గొట్టము నందుకొని మొగమును దిండుపై సగము వ్రాలి, నిజసామ్రా
జ్యమును గలంచు వివిధవిషయములఁ దలంచుచు గుడగుడ ధ్యాన

మొసరింపఁదొడంగెను.

ఆయంతఃపురమేకాక, యావద్దేశమంతయుఁ జూడఁగను నిశ్శబ్దముగ నుండెను. సూది నేలఁబడినను దెలియునంత నిశ్శబ్దముగ నుండెను. సార్వభౌముని విశ్రాంతికి భంగము కలుగునో యని కావలిగా నుండిన సైనికు లెల్లరు నిద్రించినవారు గాక, మూగవాండ్రవలె నుండిరి. ఆకరపెపి రాసమాన్యము విశేషకాంతివైభవమును, తత్ప్రదేశము నావరించిన వింతనిశ్శబ్దమును నిరుపమానములై, వర్ణనాతీతములై యుండెను.

సార్వభౌమున కట్టి నిశ్శబ్దము కడు దుస్సహముగ నుండెను. ఇష్టజనపరివేష్టితుండై నిరంతర మానందానుభవ మొనర్చుచుండెడు మహారాజేంద్రున కది సహింపఁగలదా! ఆ యంతఃపురము ఉత్సవదినములవలె దేదీప్యమానముగ వెలుఁగుచున్నను, ఏకాంతముననున్న రాజేంద్రుని శయ్యావని కళాహీనమై, కాంతిహీనమై, శోభావిరహితమై తోఁచుచుండెను. మధ్యందిన మార్తాండకిరణప్రభాదీపితమై యొప్పు నయ్యంతఃపురము, ఆ నిశ్శబ్దము కతమున గాఢాంధకార బంధురంబుగ నుండెను. అట్టి సమయమున దేహమున నొకవిధమగు దిగులు సహిత ముదయించెను. కాని సర్వసన్నాహముల దానే స్వయముగ నొనరించుకొని యంతఃప్రవేశింపనపిసవ, నింక కర్తవ్యమేమియుఁ జేయునదిలేక యెట్టిసమయమునందైన తాత్కాలికముగ చిత్తశాంతిఁ గలిగింపఁజాలు మధురసము నొక్కింత గ్రోలి, సార్వభౌముఁడు శయ్యపై వ్రాలెను. తెమ్మల్ల మేల్కాంచి యుండవలయుననియే నిశ్చయించుకొనినను, వేయివిధముల నలసి సొలసి యున్న రాజేంద్రుఁ డపరకాలమున మైమఱచి నిద్రింపఁదొడంగెను.

ఆతఁ డెంతకాల మట్లు నిద్రించెనో, యెఱుంగరాదు. కాని, అంతలో హఠాత్తుగ నాతఁడు మేల్కాంచెను. మైమఱచి నిద్రించుచు నాకస్మికముగ మేల్కాంచు మానవుని యవస్థ యెటులుండునో, పాఠకు లెఱింగియుందురు. ఆ తెఱంగున మేల్కాంచిన జహాంగీరు

దేహ మాపాదమస్తకము చెమటతో నిండియుండెను! కోడసే యాతఁడు భయవిహ్వలుఁ డాయెను. ఆ భయోద్రేకము వర్ణనాతీతముగ నుండెను. అతని యవస్థ చూచినచో బ్రహ్మాండముగ నుండెను. తన మానస కొలనులో పిడుగుపడెనని యెంచి, మధురస మొక్కింతయు ప్రాపించకయే నా భ్రాంతి తొలఁగునని తలంచి, చెంత నున్న కలశమును సార్వభౌముఁడు ముట్టఁబోయెను. హా! దరక మహాశయా! సార్వభౌముఁ డెట్టి దైన్యమునకుఁ బాల్పడెనో యెఱుంగుదువా? తన హస్తము దానే చాపలేకపోయెను! ఎంతటి ప్రముఖుఁడైన నొక్క ప్రేమనుఁ దెగనాడఁజాలిన మహానుభావుఁడు, తన హస్తము నావంతయు కదల్పఁజాలకపోయెను!

సార్వభౌముఁ డంతి దిగ్భ్రాంతి చెందఁబోయెను. అహా! ఒక్క యంగుళమైనను కదల్పఁజాలని తెఱంగున దన శిల్పమును బానిస వారి శరములచే బంధింపఁబడియుండెనని, సార్వభౌముఁడు గ్రహించెను. ఆసిందూరుని బలమంతయు వ్యర్థమాయెను! అయ్యారే! నాఁడు అజేయుఁడగు వాఁడు కూడ నీ తెఱఁగుననే, యీ మందిరమునందే, బంధీకృతుఁడై యుండెనని యెఱింగియే యుందురు! *

అట్టి యవస్థకుఁ బాల్పడిన సార్వభౌముని మానసమందు యెట్టి తలంపులు బొడమెనో పాఠకులే గుర్తింపవలయు. వర్ణనాతీతములగు దిగులు లాతని దేహమును నావరించెను. "ఇట్టిది పిశాచముల ప్రభావమని భ్రమింపరాదు. నేను మహాప్రయత్నము లొనరించినను, ఎవ్వరో యిందుఁ బ్రవేశించి యుండవలెను." అని చింతింపుచు, దన సేవకుఁడగు అల్తాఫును ఆతఁడు పిలువఁబోయెను. కాని, అతని నాలుకయు గట్టువడి యుండెను. గొంతుకతడియారి చిక్కిలి యుక్కిరి బిక్కిరిగ నుండెను. ఈ యవస్థ యటుండఁ గను విపరీతముగు దృశ్యమొం డాతని నయన

* ప్రథమ సంపుటమునందలి 6, 7 ప్రకరణములు చూడుఁడు.

గోచరమయ్యెను.

అప్పుడా తోఁటలో అజితసింహుఁడు కాంచిన తెఱంగునే కనుండెను. బీగము మహాలు మందిరము కేళీకల్పముగ నలంకరింపఁబడి యుండెను. అందు నీలపుబాన రూపమైన భాగ్యోదయముల సిరాజిల్లు సుందరాంగి యొక్కతె సింహాసనాసీనయై యుండెను. చంద్రబింబము చుట్టు నుండు నక్షత్రములవలె మెఱయు జవరాండ్రు ఆమెను బరివేష్టించియుండిరి. సఖీజనపరివృతయైయున్న చంద్రముఖి సుకుమారాకారుఁడగు నొక బాలకుమారునితో సల్లాపములాడుచుండెను. ఆ నవ మోహనాంగి మోహనాంగుల జిక్కి తాను తమ మోహపాశబద్ధుఁడై యెమఱియుండెను. నాఁడు అజితసింహుఁ డట్లే పాశబద్ధుఁడై చూచుచుండ, నా మాయలాడి యొసంగిన పానీయము త్రావియే గదా, మేవారు దేశపు యువరాజు దారుణముగ మరణించెను! అట్లే నేఁడు జహాంగీరు భయభ్రాంతుఁడై వీక్షించుచుండ, తన కుమారుఁడగు ఖుర్రము నాకరి యొసంగిన విషము నెసవి విగతజీవుఁ డాయెను! ఎంత విపరీతము! ఎంత దారుణము! జహాంగీరు భయవిహ్వలుఁడాయెను. మేనెల్ల గొంకువారెను. దేహమునందు కోటానుకోట్లు రంధ్రములనుండియును ఘర్మవారి యవిరళముగ స్రవింపఁ జొచ్చెను. ఆ పుత్రశోకము భరింపఁజాలక నోరు తెఱచి యఱవఁబోయెను. కాని గొంతుక తడియారియుండిన కారణమున, విఫలమనోరథుఁడాయెను!

అంత నాకస్మికముగ, నొక్క త్రుటిలో నాదృశ్యమంతయు మాయమై పోయెను. మంచువలె నంతరించెను. సార్వభౌముని బంధించిన పాశములు సహితము క్రమముగా, నత్యాశ్చర్యముగా సడలి యంతరించెను. అవయవస్వాతంత్ర్యము చేకూఱినంతనే, యాతఁడు దిగ్గున లేచి, చెంత నుండిన యొరనుండి ఖడ్గము నూడదీసెను. కాని, ఖడ్గమేల? ఆ మందిరము తాను ప్రవేశించినపు డెటులుండెనో యట్లే యుండెను.

ఆ దీపరాజ మధ్యమునే విరాజిల్లుచుండెను. తదితర పరికరములెల్ల దను తమ కాంతుల నమరియుండెను. మూనవలె క్రిందనుము దోపకుండెను.

సార్వభౌముం డది కలదో, లేకున్నదో, స్వప్నమున బోలుచుండెను. సర్వము వైభవజాలమువలె నుండెను. అతండు డోలాయమానమానసుండై శ్రీరాజలోచనాపహృతుండై యుండ, అతి భయంకరమగు నాగ్ర, సింహము పిడుగువలె వచ్చెను. వాతావరణమంతయు నిండి, మారు మ్రోగ నారంభించెను! వెంటనే, జహాంగీరు విహ్వలచిత్తుండై, భయభ్రాంతుండై, దాగియున్న గిరిగాసి మూసికొని, గజగజ వణకుచు దానిదిక్కుకు చూచుటకు సాహసము చాలక, ఆత్మసంరక్షణార్థము క్రిందికి రహస్యంబునకు బోయెను. సార్వభౌముం డెన్నడైనను, అట్టి దైన్యము నకుం బాల్పడియుండలేదు!

వజ్రఖచితమయమైనను తుత్తునియలు లోనరింపంజాలిన యారోదనము క్రింది మందిరమునుండియే వెలువడినట్లుండెను. కాని, మందిరము గాఢాంధకార బంధురమై యుండెను. అందలి దీపరాజ మేమాయెనో! దీప మేమాయెనో గాని, భయవిహ్వలుండైన సార్వభౌముం డంత ప్రవేశించినంతనే, యామందిరద్వారము తటాలున దెఱువంబడెను. వెంటనే, సైనికులకరంబులనుండిన దీపికల కిరణజాలము లందు ప్రవేశించెను. సార్వభౌముని ఆశ్చర్యమెట్లు వర్ణింపగలము? సింహబలధైర్యములు గలిగియుండిన పరిచారకుండు ఆలంపా వలకో భయవిహ్వలుండై, ప్రాణములు గరచేత నిడికొని, అటునిటు దిలకింపక, వాయువేగమున బరుగిడం జొచ్చెను. సార్వభౌముండు కూడ శక్తికొలది వాని వెంటం బరుగిడెను!

౧౫

ఆలంపా మిక్కిలి బలవంతుండు. నూరుమందినైన దానొక్కండే పరిమార్పంజాలు బలశాలి. వానిధైర్యస్థైర్యములునట్టివే. మానవా

తీక్షముగు వాని దీర్ఘదేహముఁ గాంచ, వాఁడొక రక్కసునివలె గాన్పించును. అట్టివాఁడు భయవిహ్వలుఁడై, పర్వతముపైఁ బ్రవహించు సెలయేఱువలెఁ జెమ్మటలు మేనఁ గాఱుచుఁ గట్టి పదహింప, నతిరయమున బయలుదేఱి, యంతఃపురావరణ ప్రదేశము దాటి యావలఁ బడి నంతనే, పిడుగుచే దెగి బడు బండరాయివలె గుభాలున నేలఁ గూలెను. పరాక్రమశాలియగు జహాంగీరు సహితము, తాను నిత్యము ధరించు నంబరములనైన ధరింపక, బెండువలె దూలిపోవుచు వాని వెనువెంటనే పరుగుపరుగున నేతెంచెను! తోడనే, సింహద్వార సమీపముననే కావలి యుండిన ఆసఫ్ఖాను మిక్కిలి భయభ్రాంతుఁడై, కృపాణములఁ బూనిన సైనిక నికాయము వెంటనరుదేర, సార్వభౌముని సమీపించెను. వారెల్లరు తెచ్చఁబడి వీక్షించుచుండ, నతిమోసమైన పరిస్థితి సంభవించెను. ఆకసమును జించివేయఁ జాలిన పెద్ద యేడ్పులు హఠాత్తుగ వినవచ్చెను. రణరంగమున కేగిన తమ కుమారులో, భర్తలో మరణించిరని యెఱింగినంతనే పెల్లుగ విలపించు నబలాజనంబుల యేడ్పులకంటెను గాఢముగ, తీవ్రముగ, భయంకరముగ నుండెను! సార్వభౌముఁడు పరుండియుండిన మందిరము నుండియే యా దురంతసంతాపము వెలువడుచుండెను తొల్లి మహామ్మదుటోకీ కూడ నట్టి యనుభవము బొందియుండెఁగదా!

నడిరేయి కావలియున్న సైనికులు తప్ప ప్రకృతి యంతయు నిద్రించియుండెను. చీమ యైనను, చిటుక్కు మనకుండెను. ఏనుగు వంటి ఆలంపా, పీనుగువలె బడియుండెను. శౌర్యనిధియగు సార్వభౌముఁడు విగతధైర్యుఁడై తహతహలాడుచుండెను. అంతవఱకును సుధామయధవళకాంతులను వర్షించేయుచు నానందము నొడగూర్చుచుండిన చంద్రుఁడు కాఱుమేఘమున దాగెను. అట్టి సమయమున నట్టి యేడుపులు హఠాత్తుగ వినవచ్చినంతనే సైనికు లెల్లరు

ధ్వనిచే గడగడ వణఁకఁజొచ్చిరి. అకటకట యీయావేళ వచ్చెనే యీ ఘోరాపత్తు యని తలపోయుచు సంభవించు విపత్తును దలంచిరి. సుశిక్షితులగువారల పరిస్థితియే యిట్లుండఁగ, కేవలము కట్టెబొమ్మలవలె దర్బారునకు సైనికులై వచ్చినవారి స్థితి చెప్పనేల? ధైర్యమునకు నెలవైన సైనికుల గతి యిట్టిదాయెను!

మొఘలుప్రభువులయాస్థానమున పిలువఁబడిన యా భయంకరశబ్దము మొఘలుప్రభులనే యాస్థానమునందుఁ గలవారల నట్టి సంకటమునందున వారి యవస్థ యేమనవలెనో, మాకు చెప్పవలయును. ఆసఫ్ఖాను వదనమున జలములు చిలికించెను. ఆమాత్యశ్రేష్ఠుండగువాఁడు జీవచ్ఛవంబు వలెనుండెను. భయవిహ్వలుఁడై పూర్తిగ మతిచెడియుండిన యాతఁడు గాలిలో నల్లలాడు తరుపత్రమువలె, వడవడ వడఁకుచుండెను.

తనసైన్యభాగమునకు ప్రాప్తించిన మహాసంకటమును గుర్తించి, ధైర్యమూని, తనపాదముల ముందఱ జచ్చినట్లు పడియుండిన యాతిశాయుని ఆలంఖాను నుద్దేశించి సైనికులనిట్లు లాజ్ఞాపించెను "సైనికులారా! వీఁడు మూర్ఛిల్లియున్నాఁడు. వీనికిటులాగి వలయు నుపచారము లాచరింపుఁడు."

సార్వభౌముఁడిట్లు పలికినతోడనే, సగముచచ్చియుండిన సైనికులు త్రుళ్ళిపడిరి. తమచుట్టకుఁగాళ్ళు సాగకున్నను, రాజాజ్ఞ నుల్లంఘింప నేరక, కొందఱు సైనికులు కరచరణాదులబట్టి కొంచెమాడ్చినంతనే ఆలంఖాను మెల్లగ మూల్గెను. కాని, మూర్ఛయింకను వదలకుండెను. ధైర్యసాహసములకు నిలయుండైయుండువాని మోమునందొక వికారము గనిపించెను. సార్వభౌముని యాజ్ఞచొప్పున నాసఫ్ఖానొక్కింత ద్రాక్షరసము మోమునఁజల్లినంతనే, కండ్లుదెఱచెను. పోయినప్రాణము మఱలవచ్చెను. కాని, భయభ్రాంతిమాత్రమింకను వదలలేదు. కావున మధురసము నొక్కింత త్రావించినంతనే వాని భ్రాంతివదలిపోయెను.

తోడనే, “నీకుమారుఁ డెచట నున్నాఁడు?” అని జహాంగీరు పలికెను.

జరిగిన విషయమును దలంచినంతనే ... వచనము జొప్పెను. ఎట్టకేలకు ఒక్కింత ధైర్యము వహించి, కన్నీరు బిందువులు విడుచుచు, నోరెత్తి చెప్పఁజాలక నెట్టె యెట్లో తన వృత్తాంతమును జెప్పెను. నాఁడు జరిగిన వెంబడించిన రఘువీరుని వృత్తాంతమువలెనే, అప్పటిది దారుణముగను, భయంకరముగను నుండెను. *

ఆలంపా ముగించినంతనే, జహాంగీరిట్లు పలికెను — “అసఫ్‌ఖాన్! దిట్టరులగు పదిమంది సైనికులను గుఱ్ఱములపై వెంటబెట్టుకొని నా వెంటరమ్ము. ఈ మందిరమును తెన్నుగ పరిశీలింపవలయును”

తోడనే సార్వభౌముఁడందు ప్రవేశించెను. మందిర మెవ్వరు లేనట్లుండెను. భేరీమృదంగాదులు గానరాకుండెను. అందలి దీపము మాత్ర మారిపోవుచుండెను. ద్వారము లన్నియు లోపలి భాగము నుండియే మూసియుండెను. కావున లోపలను ప్రవేశించు నవకాశము గానరాకుండెను. అంతియు, సైనికులెల్లరు సహస్రయత్నములతో గాలించుచుండుటచే, వారి కండ్లు గప్పి యాకసమునంటు గోడ దాటుట దుస్సాధ్యము, అసంభవము. అంతియు నాశ్చర్యకరమగు విషయమేమియున, మనుష్యులు తెంచిన జాడ యిసుమంతైనను గానరాకుండెను!

తద్రహస్యము నరయ నమకట్టిన సార్వభౌముఁడు పూర్తిగ భగ్నమనోరథుఁడాయెను. ఇంకను వెదకులాడుట నిష్ప్రయోజనమని యెంచి, యాతఁడిట్టు లాజ్ఞాపించెను. “ఇట్టి సాహసమునందున వెదకిఁ జూచుట వ్యర్థము. సైనికులారా! మీ రెప్పటియట్లు భూమిస్థలంబుల భద్రముగ నుండుఁడు. ఘారాపాంద్రము ఒక్కడును గదలక

* ప్రథమ సంపుటము 8వ ప్రకరణము చూడుడు.

జాగరూకతతో గావలి కాయుచుందుము. నా యాజ్ఞ [illegible] కెడలవాఁడు?"

ఇవ్విధముగ భాషించిన జహాంగీరు తనకై వేచియున్న పల్లకి నెక్కి సాయుధులగు సైనికులచే బరివృతుఁడై తన శిబిరమునకుఁ బ్రయాణ మాయెను. పల్లకిమోయు బోయీల కేకలుగాని లేవు, నా ప్రదేశ మంతయు గడు నిశ్శబ్దముగ నుండెను. [illegible] దమర్చిన వజ్రములవలె నక్షత్రములు [illegible] మిణుకుమిణుకు మనుచుండెను. [illegible] మహాలుచుట్టు [illegible] సైనికులు [illegible] ముపలెఁ దోచుచుండెను. సార్వభౌముని [illegible] కరవాలము లతోఁ బాటు, కరదీపములను గూడ ధరించి మోయుచుండిరి. అట్టిసమయమున నక్కస్మాత్తుగ ధ్వని [illegible] విన వచ్చెను. "జహాంగీరు సార్వభౌమా! నీ [illegible] నా మానాభిమానములను [illegible] దుర్మంత్రులను జేరి యొగ్గి నీవు [illegible] జెప్పగాని యపకార మాచరించుచున్నావు!"

ఆపలుకుల నాలించినంతనే, సార్వభౌముఁ డదరిపడి, పల్లకినుండి గుభాలున నేలకు లంఘించి, విభ్రాంతచిత్తుఁడై యిటునటు పరికించి, యెవరిని గానఁజాలక క్రోధవివశుఁడై యిట్లు గర్జించెను. "సైనికులారా! ఇందెవ్వరో దాగియున్నారు. రయమున వానిని బట్టి తేవలయును. లేదేని, మీ ప్రాణములకు దక్కవు జాగ్రత్త!"

కాని సైనికు లెంత వెదకినను ఎవ్వరు గానరాకుండిరి. జహాంగీ రాగ్రహపరవశుఁడాయెను. కాని, కర్తవ్యమేమి? ఆగ్రహించిన లాభ మేమి? చేయునదిలేక, యాతఁడు లోలోన గుందుచు, మరల బల్లకి నారోహించెను. "ఆహా, ఏమి వైపరీత్యము! నేను కలఁగాంచుచుంటినా యేమి! వినఁబడిన పలుకులవి మానవాతీతముగనే దోఁచెడిని!"

అని చింతించుచు, జహాంగీరు తన శిబిరము జొచ్చి, శయ్యపై

ప్రాతెను. కాని నిద్రమాత్రము రాకుండెను. జరిగిన విషయము లన్నియు నాకు కన్నులకు గోచరించుచుండెను. ఆలోచించుకొలఁది విషయములన్నియు స్వభావాతీతములుగనే కన్పించుచుండెను. కను లారఁ గాంచిన దృశ్యములు కల్లయని యెట్లు భావింపఁగలను? చెవులార వినిన నెట్లు నమ్మకుందును?

ఇంతకుముందు సిక్రీనగరమున కేగి యుండిన వారలందఱు నందు నరు లెవ్వరు లేరనియు, అందు వెళ్ళువారికి భయభ్రాంతులు గల్గించు దయ్య ములకు నివాసాలవాలమై యున్నదనియుఁ జెప్పియుండిరి గదా! వారి సమాధానము నిక్కము కానోపు. కాదేని, కరదీపికాసహస్రంబులఁ బూని, సహస్రసంఖ్యలతోఁ గావలియున్న సైనికుల కన్నుఁ బ్రామి మానవుఁ డెట్లు ప్రవేశింపఁగలఁడు, సింహాసనమువంటి అలంపా — వెలుఁగు వలె వెలుఁగు కొలుపు ధీమంతు మహానవుఁ డాంపి యట్లు బొగడువనునా! నిర్మానుష్యప్రదేశమున దయ్యములు దేవులాడుచు యుండును గదా సిక్రీనగరము గూడ నట్టులేకానోపు. కాని, ఒకవిషయము మాత్రము సార్వభౌముని బాధింపఁ బోడంగెను. సార్వభౌముని, యాతని యను చరులను మాత్రమే బాధింపనేల? సిక్రీనగరమున నిరంతరమునుండు సల బతుఖానును, మాల్వీని అవమ్యయు లేంబొంపరాదు? బాధించినచో వారచట నిలువఁగలరా? పిశాచములకిట్టి పక్షపాత మేల? హా! దైవమా! తలంచుకొలఁది నాహృదయము వ్రక్కలగుచున్నది. నాసామ్రాజ్య మున కెట్టిదో గొప్ప విపత్తు రానున్నదని స్పష్టమగుచున్నది. ఆచంద్రార్కము నిలువఁజేసిన యీమహాసామ్రాజ్యము గాజుపూసవలె నొక్కత్రుటిలో విచ్ఛిన్నమగును కాఁబోలు!"

అట్టితలంపులు చిచ్చువలె నాతనిడెందమును దహించివైచుచుండ నాతఁడు బాహ్యప్రపంచమును బూర్తిగ మఱచి నిజమనః ప్రభ వానల బాధ్యమానుఁడై ఘూర్ణిల్లుచుండ, నెవ్వరో యందు మెఱుపువలెఁ

ప్రవేశించిరి. సార్వభౌముఁ డంతటఁ దిగ్గునలేచి వెలుపలఁ జూచుచుఁ బరీక్షింప భువనైకసుందరి యగు నూర్జహాను దివ్యసుందర వదనారవిందము గోచరించెను. సార్వభౌముని భ్రాంతి తొలంగెను.

జహాంగీరును సింహాసనమునుండి బేగమువారలు బ్రవేశించుచున్నావని నూర్జహాను వారించుచును, బ్రతిమాలుచు నుండెగదా. కాని, యాతఁడు చేయుమువహించి వెడలిన దాది, మహారాణి డెందమును వివిధాలోచనలు కారింపఁజొచ్చెను. ఒక్కక్షణమైన గనుపడకున్న, నిజప్రాణనాథునకెట్టి యుపద్రవము సంభవించునోయని తల్లడిల్లుచు నేయుండెను. కావున జహాంగీరు తెల్లవారకముందె తన శిబిరమునకే తెంచెనని విని నంతనే, మహారాణి తనశిబిరమున నిలువనేరక, పరుగుపరుగున నే తెంచి తనరాక నెఱింగించి యనుజ్ఞనందుకొనుట కాలయాపనమని యెంచి, బిరబిరబోయి సార్వభౌముని శయ్యాగృహంబు సొచ్చెను. "మహారాజా! మర్యాద నతిక్రమించి, సాహసించి యిందుఁ బ్రవేశించితిరి. నా డెందమును గలంచుచున్న దుర్భరాందోళనము—"

వర్ణనాతీతమగు పరవశస్థితిఁ జిక్కి వలపించు సార్వభౌముని కామె రాక యానందదాయకముగ నుండుటచే, కృపణమై పలుకుచుండిన మహారాణిని వారించి యాతఁ డిట్లు లనెను. "సుందరీ! యిటు రమ్ము." తోడనే, యమ్మానవతి నిజప్రాణనాథుని చెంతంజేరి, చేతనున్న బంగరు వీవన నందుకొని విసరఁజొచ్చెను. మిక్కిలి బెగడువడి దురంత చింతాక్రాంతహృదయుఁడై, ఘర్మవారిపూరిత దేహుఁడై యుండిన మహారాజు శీతలగంధబంధురంబులగు పవనాంకురములు మేను సోకినంతనే సేదదేఱెను. ఆతఁడు సుందరవదనారవిందమున నాణిముత్తియములవలె విరాజిల్లు చెమ్మటను దన రుమాలుతో నొత్తుచు, మహారాణి యల్లన నిట్లు ప్రశ్నించెను. "మహారాజా! మీ రేమైన గాంచి యుంటిరా,"

తోడనే జరిగిన వైపరీత్యములు సమగ్రముగా నాతడు వివరపఱ చెను. తన దేశమునకు గలుగుచున్న ఉపద్రవములు నాతడు సవిస్తరముగ తెలిపెను. ఆ సామ్రాజ్యము నావరించు కష్టసుఖములు దన హితునకు తెలియించిన గాని మహారాజు చిత్తము శాంతి వడయ నేరదు. కష్టసుఖము లధికములగు నప్పుడు దుర్భరమగు భారము వలె బాధించును. అట్టి భారము బహిరంగమైన గాని చిత్తమునకు శాంతి చేకూరదు. మహాకష్ట సమయములలో సహాయకుండై యుండిన మహా రాజునకు సూర్యహాసకుండె హితు డెవ్వరు?

సార్వభౌముని కథ ముగియునప్పుడు వేది మహారాణి ఇట్లనెను.

"నాథా! నీవు చెప్పినదంతయు గమనింప నీకృత్యము లన్నియు మానవాతీతములని భావించుచున్నావని తెలియుచున్నది?"

"మఱెటులు సమర్థించుటకును వీలుకాకున్న!"

"ప్రాణేశ్వరా! సర్వజ్ఞుడవగు నీకు నా యభిప్రాయము తెలియింపం బూనుట సాహసము, ఐనను విన్నవించెద, చిత్తగింపుము. ఈ వైప రీత్యములన్నియు మన వైరులొనరించినవే గాని వేఱు కావలెను. ఈ దురాత్ము లెట్టిలో మానవునకసాధ్యములగు చేష్టల నొనరించుచు బాధించుచున్నారని నేను విశ్వసించితిను."

"సుందరీ! అసంభవము! కేవల మసంబద్ధము! సూర్యుడు పశ్చిమ దిశ నుదయించునేని, మానవునకట్టి కృత్యములు సాధ్యమగును! ప్రకృతి విపరీతముల నొనరించు నైంద్రజాలకుడైన నట్టి కృత్యముల నొనరింప జాలడు. సుందరీ! నేనన్నియు దయ్యములున్నవని విశ్వసించియుంటిని. కాని, నేను మాత్ర మానవశ్వానముతో కడము లేక, విశ్వసింపక తీరదు."

"నాథా! నాయభిప్రాయము—"

"ఎద్దియో శీఘ్రముగా నెఱింగింపుము!"

"చిత్తగింపుము. ఈ నగరమునందలి మందిరముల నన్నింటిని బడ

గొట్టి భూశాట్ట మొనరింపవలెను. అప్పుడు సర్వము బాహ్యమునకు దయ్యములో, మనుజులో, స్వప్నము కానున్నది.”

“సుందరీ! నీ అభిప్రాయము కొంతయు సహజముగ నున్నది. కాని, మాజ్జనకుని వైఖరిమును జూచి నీవనుమానించుచుంటి గాని ద్రోహించుట కిచ్ఛగించఁజాలను.”

“అటులైన మీరేమొనరింప నిశ్చయించితిరి?”

ఈ వైపరీత్యము లన్నియు నెద్దియో గొప్ప యనర్థమును సూచించుచున్నవని విశ్వసింతును. సామ్రాజ్య మచిరకాలమున విచ్ఛిన్నము కానున్నది.”

“ధీమంతుఁడగు సార్వభౌముఁ—”

“నూర్జహాన్! పలుమాటలేల? నేను సుంతయుఁ గలవరపడు వాఁడను గానని నీవెఱుంగుదువు. నేఁడుమాత్రము నేను హతాశుఁడనై యున్నాఁడ. సుప్రసిద్ధమగు మొగలాయీ సామ్రాజ్యమున కెద్దియో గొప్ప యనర్థము వాటిల్లనున్నదని నా మనోనేత్రమునకు గోచరించుచున్నది. స్వయంకృతాపరాధమో లేక పరకారణమో వితర్కించుట కిది యదను గాదు.”

నూర్జహాను మిన్నకుండెను. ఆమె సుందరవదనారవిందము మాత్రము సంధ్యారుణరాగశోభితమై యుండెను. జహాంగీరు పాదుష యిట్లు పలుక దొడంగెను. “ఆహా! నాపుత్రు లిర్వురును నిజముగ మరణించిరే కాబోలు! ఇఁక నొక్కఁడు గదా మిగిలి యున్నాఁడు! ఆ కొలఁదిగా మియును మనకు మిగులువాఁడు కాఁడనియే స్ఫురించుచున్నది. నిర్నిద్రప్రతాపతేజోవిరాజితుండగు బాబరు స్థాపించిన ఘన మొగలాయీ వంశము నాతో నంతరించుఁ గాఁబోలు. మొగలాయీ సామ్రాజ్య మిఁక—”

సార్వభౌముఁ డిక పలుక నేరకపోయెను. అతని డెందమున వెల్లి

విని పొంగి పొరలుచుండిన విషాదపారావార మాతని నేత్రకవాటములనుండి యవిచ్ఛిన్నముగ ప్రవహింపఁ జొచ్చెను. సూర్యకాంత మృదుపాదములకు నీరాజనము వలెను. ఐనను శక్తిస్వరూపిణి యగు నా వనితామణి సంతాపము నణఁచుకొని, సహజంబైన స్థైర్యముచే వ్యాకులిత వదనారవింద మెత్తి లాలించెను. "ప్రాణేశ్వరా! భువనైక సార్వభౌమా! మొగలాయి సామ్రాజ్యక్షీరదధిపూర్ణశశాంకా! నీవిట్లు గుండె ధృతిమాలి విలపించుట పాడియే?"

జహాంగీరంత లేచి కన్నులు తెరచుకొని యిట్లు పలికెను. "సుందరీ! ఈవిషయము గుఱించి చర్చించుట కేవలము నిరర్థకము. ప్రేయసీ! వారసులను రాజకీయములఁ బాల్గొనక నిరంతరానందార్ణవతరంగ డోలికల నుయ్యెలలూగు జహాంగీరు నేఁడేల యన్యథా ప్రవర్తింపవలయును? సుందరీ! సకలాభీష్టప్రదాయినీ! నీప్రేమమున్నంత — నీపూర్ణ కుచకుంభములపై వ్రాలి నేను జేరెదను!"

సార్వభౌముఁడంత నా చెంతనుంచిన నవరత్నదీపితంబగు వసించి వీణెనందుకొని పాట నారంభించెను. గానకళాసిద్ధియగు మహారాణి తోడనే తనకంఠంబున నాలాపించి రాగరంజన మొనర్చి యనన్యసామాన్య విద్యాప్రావీణ్యముచే నవ్యక్తమగు రాగమున ప్రదర్శించెను. కడుంగడు శోభిల్లుచుండిన సార్వభౌముని దేహము మీద గానసుధారసధారలు సోకినంతనే నేర్చెను. ఆతని డెందము నావరించిన దుఃఖాంధకార మంతయు బటాపంచలాయెను. ఆతఁడు తొంటిరీతిగ్గు అపర్యాప్తానందజలధితరంగముల నోలలాడఁ దొడంగెను.

౧౬

సిక్రినగరమున జరిగిన యద్భుతముల గుఱించి సైనికు లెల్లను జెల్ల వారినంతకే చెప్పుకొన దొడంగిరి. మహారణ్యమువలె సెలవేగు దావా

కలమువలె నా నవహారాదము సైనిక గొంతుకలబులను జీల్చను పట్టివ నారంభించెను. భీమమహోత్సాహముగా గానమొనరించిన సైనికుల కర్ణ పుటంబులందు నిశ్చయముగ నాంకిన యా నాదము మ్రోగుచు గింగురు మనుచునే యుండెను. ఆ దుర్నిమిత్తగానంబు ఎంత ప్రభావితమైనను మనుష్యజాతికి వింతయే. నీ హృదయమును అపహానకర నుత్సాహమును వారు మన్నిక ముంగిటకి సరిపోని విచిత్రపు దలంచుచు సంతసించు చుండిరి. కాని, సైనికులెల్లరు నా దుఃఖమునకు తమరి స్వప్న బోధం చునో యని వెఱచి, తత్కాలమును గూడ నెంతయు చిత్తరపడుచుండిరి. అట నిలుచుట ప్రాణభయమని తెలిసిన యా సైనికులు సార్వభౌముం డాలసించినచో నా సంచట నుండవలెనని నిశ్చయించుకొనిరి.

భూగర్భమునుండి వెలువడిన సూర్యుడు నిరాఘాటముగఁ బ్రయాణ మొనరించుచుండెను. చాల ప్రొద్దాయెను. కాని, సార్వభౌముం డింకను శయ్యామందిరము వీడలేదు. ఆత డెన్నఁడు దంతధావనము నిద్రించువాఁడు కాఁడు. సూర్యోదయము కాకుండగనే యాతఁడను దినము మేల్కాంచును. అట్టి సార్వభౌముఁడు నేఁ డేల అన్యథా ప్రవర్తించునో? మహారాణిగారు నందు శయనించెనని యెఱింగిన కారణ మున నా శిబిరముఁ జొచ్చి రసులు మరయుట కెవ్వరు సాహసింప రైరి. కాని, వారి యాందోళనము మాత్రము మంతకంతకు నధికము కాఁజొచ్చెను. శిబిరము జొచ్చుటకును, వేచియుండుటకును గూడ సహింపనేరని యా సైనికులు, ఏమము! కాలు కాలిన పిల్లులవలె నా శిబిరముచుట్టు దిరుగాడఁ జొచ్చిరి. ఐన నేమాయె? సార్వ భౌముఁడు క్షేమముగా నున్నాఁడను సంతసింపఁదగు సూచనమైన గాన రాకుండెను, వినరాకుండెను! అందనే, వారి యాందోళనము మఱింత తీక్ష్ణమాయెను. తమ సార్వభౌముని కెట్టి యుపద్రవము వాటిల్లెనో యని వారు తహతహ లాడఁ జొచ్చిరి.

నిజాము క్రమముగా ... లమున ... స్థానము నలంక రించెను. సార్వభౌముని ... ఉండెను. ఇక భరి. పంజాలక నాయకులందఱును గూడి కర్తవ్యము విచారింపఁ దొడంగిరి. ఆసఫ్‌ఖానున కా సమాచారము తెలియింపవలయునని నిశ్చయించి యుద్ధము ఆపరించిరి.

సార్వభౌము వాజ్ఞచొప్పున నాతఁడు బీగముమహాలు కాంత యుండెను. రేయెల్ల నాతఁ డప్రమత్తుఁడై కావలి కాచి యుండెను. తెల్లవారినంతనె యాతఁ డొక్కింత విశ్రమించి శీఘ్రముగ మేల్కాంచెను. వెంటనే కార్యనిర్వాహణమునకు గడంగెను. ఇంక నచట నిలుచుట యనవసరము. కాని, రాజాజ్ఞ కాకుండ నెట్లు విడఁగలఁడు? కావున రాజాజ్ఞకై యాతఁడు నిరీక్షించుచుండెను. అంతకై సార్వభౌముఁడు వర్తమాన మంపునని యాతఁడు ... నాచుచుండెను. అంతే రెండు ఝాములు లతిక్రమించిన పిమ్మట, నాయకు లంపిన ... వచ్చెను వచ్చిన నరుదెంచి, ఖానుకు ... ఇట్లు పలికెను.

“హజూరు సాహెబ్! మహారాజింకను మేల్కాంచలేదు!”

ఆసఫ్‌ఖా నదరిపడి యిట్లు లనెను. “ఏమీ? ఇంకను మేల్కొన లేదా? మధ్యాహ్నము దాటినదే!”

“ఖాన్ సాహెబ్! ఇంతవరకు మహారాజు నిద్రపరిస్థితిఁజేరకున్నాడు.”

“అలఁప యెచట నున్నాఁడు?”

“అతఁడు జ్వరపీడితుఁడై మంచ మెక్కియున్నాఁడు.”

“ఓరీ! సైన్యాధిపతులేల విమర్శింపరైరి?

“మహారాణికూడ సార్వభౌముని శిబిరమున నుండుటచేత.”

“మహారాణి యచటి కెప్పుడేగెను?”

“సార్వభౌముఁ డీ బీగముమహాలు విడి తన శిబిరము చేరినంతనే, మహారాణియు నందు బ్రవేశించియుండెను.”

తోడనే ఆసఫ్‌ఖాను విషణ్ణవదనుఁడై అలోచనాయత్తచిత్తుఁడై

యప్పటి సైన్యాధిపతింగాంచి యిట్టులనెను. "ఆర్యా! నీవ [illegible]
యుండు[illegible]. ఈ పాదుషా [illegible] నియో
గింపుము. [illegible] తత్వముతో సార్వభౌముని [illegible]."

ఒక్క క్షణమైన దడయక ఖాన్ రయమున సార్వభౌముని శిబిరము నకుఁ బ్రయాణమాయె. [illegible] మార్గమధ్యమున నాతని చిత్తమున పలు విధములగు తలఁపులు చెలరేఁగఁ జొచ్చెను. తలఁపరానివి దురాలోచనలాతని డెందమును దహింప నారంభించెను. మొగలాయీ సామ్రాజ్యము ఎట్టి విపత్తి వస్థయం దుండెననియు, తుద కెట్లు పరిణమించునో నిర్ణయింపరాదనియు నాతఁ డెంచుచుండెను. "అహా! సింహాసనము కై జనులు గుత్తులను జిలుంపఁ గోరుచు [illegible]. రాజదంపతుల కెట్టి యవస్థయు వాటిలునో గదా! మిత్రు లెవ్వరో వైరు లెవ్వరో గుర్తింప నవకాశము లేకున్నదే! అట్టి యసమయమున సార్వభౌముని శిబిరమునకు రాణి యేల పోవలయును? సార్వభౌముఁ డామెను రావించియుండునా? లేక, రాణి తనంతఁ దానేగియుండునా? హా! దైవమా! అపుణ్యాత్ములు వధ్యులై యుండరుగదా? తలంచినంతమాత్రమున దేహము కంపమెత్తుచున్నదే! దయామయుఁడగు పరమేశ్వరుఁడు రక్షించుగాక!

షాజాదా వార్వేష్ తనశిబిరముననె దారుణముగ వధింపఁబడెను. షాజాదా ఖరీముకూడ నమానుషముగ మరణించెననియు తెలియుచున్నది. ఈ తెఱంగున రాజదంపతులు కూడ దీర్ఘనిద్ర జెందినచో, దైవమా! ఇఁక జెప్పనేలయును? ఆసేతుహిమాచలపర్యంతము వ్యాపించిన యీ మహాసామ్రాజ్యము గాజుపూసవలె తుత్తునియలు కాదా? నీటిబుగ్గవలె తెప్పపాటు కాలమున నంతరింపదా? హా! ఘోరము! దారుణము! దుర్భరము!"

ఎట్టకేలకు అసఫ్ఖాను సార్వభౌముని శిబిరము సమీపించెను. తత్సమీపమునఁనున్న పరిచారకులఁజేరి సార్వభౌమునిగూర్చి తత్తరపాటుతోఁ

[illegible] విజయము [illegible] ఖానునకు [illegible] "హా జూర్! [illegible]"

అంతట నే, ఖాను [illegible] లోనికి [illegible].

ప్రత్యక్షముగఁ [illegible] జూచి [illegible] చేయుచుండెను. అనఘ [illegible] ప్రకాశించెను. సాధ్వీభాముని సుందరవదనారవిందము [illegible] ఖాను గుర్తించెను. సంపూర్ణచంద్రబింబము వలెనున్న [illegible] సుందరముగ హాస్యరేఖలు బర్వఁజేయు వదనము కళాహీనమై యుండెను. విస్ఫరితలోచనముల [illegible] గుర్తించెను. భీకరముగ [illegible] వెలువడిన సాధ్వీభాము [illegible] ఖాను అంతఃకలహ [illegible] సంభవించియుండు నని భావించి మిక్కిలి వెఱఁగందెను.

ఖాను భయవిహ్వలుఁడాయెను. భయాధిక్యముచే నాతఁడు ప్రకంపిత శరీరుఁడాయెను. "హా! సాధ్వీభామునకు సుఖమే యుండు భాగ్యము! కాని, నా సోదరియగు నూర్జహానున కిట్టి యుపద్రవము వాటిల్లి యుండదుగదా!"

ఖాను నూర్జహాను సోదరుఁడు. నూర్జహాను ప్రభావముచేత నే యాతఁడు అత్యున్నతస్థానము నలంకరింపఁగలిగెను. సూర్యుని కరుణాకటాక్షముచే [illegible] ప్రకాశించు చంద్రునివలె నాతఁ డుండెను. అట్టి సూర్యబింబమునకే లోపము గలిగినచో, చంద్రుని మాట వేఱుగఁ జెప్పవలయునా? కావున ఖానుయొక్క యవస్థ మిక్కిలి దుర్భరముగ నుండెను. మాటాడనుక యుప్రయత్నముగా నతఁడు లెక్కలేని సలాము లాచరింపఁగడంగెను.

ఖానుయొక్క హృదయాభ్యంతరమును భేదించు తీక్షణ వీక్షణము

లతో సార్వభౌముఁడు తిలకించెను. భయంకరులై వాని కిరణములవలె నుండిన యామహాపురుషులందు ననుమానముకూడ కలిగియుండెను. స్వామిభక్తిపరాయణుఁడగు ఖానున కిట్టి దైన్యమెంతయు దుస్సహముగ నుండెను. కాని, విచిత్రాలోచనలచేఁ గ్రాగుచుండిన సార్వభౌముఁ డట్టి పరిస్థితులం దెవ్వరి ననుమానించుటయు సహజమేగదా.

అంతట జహాంగీరు ఖపితమునిట్లు ప్రశ్నించెను. “నిశానము యమున నీ వేమైనఁ గాంచియుంటివా?”

“మహారాజా! మేమేదియు గాంచలేము. మందిరోపరిభాగమును, క్రింది మహాలును జక్కఁగఁ గనిపెట్టి యుంటిమి. పహరావాండ్రు తమ తమ స్థానముల స్థాణువులవలె నిలిచి సహస్రనయనములతోఁ గావలి కాచియుండిరి. నేను సింహద్వారమున నప్రమత్తుఁడనై నిలిచియుంటి. కాని, విశేషమేదియు సంభవింపలేదు.”

“ఒక్క శబ్దమైనఁ గాలేదా? ఒక్క జాడయైన గోచరింపలేదా?”

“లేదు, దేవా! లేదు.”

“సరే. ఆవిషయము మీకుఁ జెప్పింపను. దయ్యము కానిమ్ము, పిశాచము కానిమ్ము —”

“దేవా! క్షమింపుఁడు. ఒక్క యుపాయము మీ కెఱింగించెద. అన్యథా తలంపక గమనింపుఁడు. అనుజ్ఞ సేయుదురేని ఈనగరమును భూమట్ట మొనరించెద. రహస్యమవును”

“ఓయీ! మదీయ జనకుఁడు నిర్మించిన యీ నగరరాజము నేలపాలు ఒనరింపఁజాల. ఆసఫ్‌ఖాన్! నీ వొక్కక్షణమైన నిలువరాదు. ఈ మహాసైన్యమంతయు వెంటబెట్టుకొని ఢిల్లీనగరమునకుఁ బొమ్ము. నాచుట్టునుండు అంగరక్షకులు నాకుఁజాలు. పర్వేజుయొక్కయు, యథార్థమగునేని, ఖుర్రముయొక్కయు మృతకళేబరములతో నే నేతెంచెద. ఖుర్రము కళేబరమును లెస్సఁ బరిశీలింపవలయు. మరణించిన

కాదు ఖరీమునకో, లేదో తెలియకపోవును. ఖాన్! రెండుదినము లలో మిమ్ములను కలిసికొందును. నీవు వెంటనే సైన్యసమేతుఁడవై ఢిల్లీ నగరము పొమ్ము.”

“శేవా! చిత్రము. చిత్రము.”

“నీవు రహస్యముగఁ బొమ్ము. మహారాష్ట్రభూమిని సామ్రాజ్యమున నిలుపుకొనం దలఁచితివే? సంకల్పించితివా? నీ విఁక పొమ్ము!”

అనఁడనే ఖాను ఆవలకేఁగినాఁడై. సూర్యుఁడును యేనాఁడౌనో యని లోలోనఁ గుందుచు, వెనుక సూర్యునికై రాఁ గెడలెను.

౧౭

కొన్ని దినములు కలకలలాడిన సిక్రీనగర మిప్పటికిప్పుడు మరల నిర్జన ప్రదేశమాయెను. సార్వభౌముని శిబిరముండుచోట నొక నగర మేర్పడి యుండెను. ఇక్క సిక్రీనగరముననే గాదు. సార్వభౌముఁ డెక్కడ విడిసిన నక్కడ నొక మహాపట్టణ మేర్పడుట సాధారణధర్మమై యుండెను. సైనికుల కోలాహలము గజతురగాది జంతువుల ఘీంకారాది నినాదములును వర్ణనాతీతములుగ నుండెను. మహాసముద్రము నతిభయంకరముగఁ గలఁచిన ఝంఝామారుతము హఠాత్తుగ నిలిచి పోయినట్లు, ఆ కోలాహలమంతయు నంతరించెను. సైన్యమంతయు వెంట నరుదేర, ఆసఫ్ ఖాను ఢిల్లీనగరమునకుఁ బ్రయాణమాయెను. అంగరక్షక జనపరివృతుఁడై సార్వభౌముఁ డాగ్రానగరమునకుఁ బ్రయాణమాయెను.

సాయంకాల మాయెను. ఉగ్రుఁడై దినమెల్ల ప్రయాణ మాచరించిన ఖరకరుని వేడిమి చల్లారెను. కన్నెత్తి చూచుటకైన నవకాశ మొసంగని తేజోమయుఁడు, తరుశాఖాగ్రభాగముల నలంకరించు దాడిమీ ఫలమువలె, మనోహరాకారము దాల్చెను. కాలప్రభావమునఁ బక్వమై నేలకు దిగు దాడిమీఫలమువలెనే, సంధ్యారుణబింబము క్రమముగఁ బశ్చిమాంబుధిఁ జొరఁజొచ్చెను. సంధ్యారుణ కిరణజాల

ము[illegible] [illegible]ప్రవేశించినం[illegible] గను [illegible]రముగ దో[illegible]
త[illegible] [illegible] ఇంత [illegible]ము [illegible], [illegible]
శీతముగ [illegible] [illegible] [illegible]మున [illegible] చీక
[illegible] [illegible] [illegible]. [illegible] [illegible]
[illegible], [illegible] బాలికా [illegible] విమల
[illegible] [illegible], మున్నెన్నడు [illegible] గని [illegible] [illegible]!

బాలికా చిత్తము [illegible] స్త్రీనగరము ప్రవేశించెను. కాని, [illegible] నాము [illegible]. ఐనను, తాను మొదటి [illegible] [illegible]శమున [illegible] [illegible] [illegible] [illegible] [illegible] కలసి [illegible] [illegible] ప్రకాశ[illegible] స్త్రీనగరము ప్రవేశి[illegible] నా [illegible] [illegible] [illegible] [illegible] నానందియు [illegible] [illegible] [illegible]ప్రదేశము[illegible] [illegible] క్రమ[illegible] వికసించు [illegible]రాజమువలె [illegible]. [illegible] [illegible], [illegible], [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] సంవత్సరము [illegible] [illegible] [illegible] [illegible] లభించెను.

నగరము [illegible] [illegible] నాగరికమను విషవాయువుచే [illegible] [illegible] [illegible] [illegible]వరణమునందలి [illegible] [illegible] [illegible] [illegible] [illegible] దుర్గుణంబుల [illegible] బాలియా వర్ధిల్లు[illegible].

అహంకారాది దోషములకు వెలియై, [illegible] బాలిక సంపూర్ణస్వాతంత్ర్య సుఖానుభవంబు [illegible] హాయిగ మనుచుండెను. విచార మేఘము నా సుందరవదన మండలంబును [illegible] [illegible].

దారిద్ర్యమనోరథంబుల నెఱుంగని సుకోమలి యేమి యెఱుంగక, నిర్విచారముగఁ బెరుగుచుండెను. హమీదా మహమ్మదుజాను లిర్వురు నామెకు వలయు నుపచారములు సభిమానపూర్వకముగ నొనరించుచుండిరి. కన్నబిడ్డవలెఁ గను గారాబముగ నామెను హమీదా సాకుచుండెను. కనుపాపవలె మహమ్మదుజాను సంరక్షించుచుండెను. కాని, వయస్సు కడచుకొలది నామె బుద్ధియు వికసించెను. బాల్యావస్థ మీఱి యౌవనదశ ప్రారంభమాయెను. పదునైదేండ్లు మీఱిన యౌవనవతి నవలావణ్యతారుణ్యవిలాస వైభవ సముజ్జ్వలయై విరాజిల్లఁ దొడఁగెను. యుక్తవయస్సు ప్రాపించుటచే నామె బుద్ధియు వికసించెను. ముక్కు దన కగోచరమై యుండిన విషయము లెన్నియో, యామె మనోనయనముల సమక్షమునఁ దాండవింపఁదొడంగెను. దవ్వు నున్న నగము నున్నగఁ జూచు వంకమున, బాల్యావస్థ యందామెకు సర్వము సత్యముగనే గాన్పించుచుండెను. కాని, జ్ఞానమునందు కొలది, యథార్థము విశదము గాఁజొచ్చెను. బాలికయా తనను దా బరీక్షించుకొనఁగడంగెను. సర్వ మగమ్యముగ నుండెను.

తాను మహమ్మదీయ కుటుంబమున జనించితినని యామె విశ్వసించి యుండెను. తాతయగు సలబత్ఖాను, హమీదా పరిచారకులును గూడ నిస్సందేహముగ మహమ్మదీయులనియే, యాసుందరి నమ్మి యుండెను. వారి నామములు తదనుగుణముగనే యుండెను. కాని యొక్కసందేహమామెను బాధింపఁదొడంగెను. వారియభ్యంతర ప్రవర్తనము మాత్రము భిన్నముగ నుండెను. మహమ్మదీయ సాంప్రదాయములకు విరుద్ధముగనుండెను. హైందవపూజావిధానమున, తాను దైవము నారాధించుచుండెను. మహమ్మదీయాంగనవలె సంచరించు హమీదాయు, గృహంబున నుండుతఱి హైందవసన్యాసినివలె మెలంగుచుండెను. వారిర్వురట్లు మెలంగుచుండియు, బాలికయామాత్రము

మహమ్మదీయు సాంప్రదాయములచే యలవడఁజేయుచుండిరి. ఆమె వస్త్రాహార విహారవిధులు తదనుగుణముగ నుండెను. మాం సాశన మామెకు నిషేధించినను, ఆమెకు వెహారీ వారను ప్రత్యేకముగ నప్పుడప్పుడు తయారుచేయుచుండెను. మరి పెనుబడోంటి యాగు నమ్మెకు సంస్కృతములఁజేగాక, అరబ్బీ పారశీక భాషలందుఁగూడ ఖాను సాహాయ్యముచే నసమాన పాండిత్యము గడిం చెను. సకలవిద్యా పారంగతుండగు వృద్ధుఁడా బాలికను సకలవిద్యల నభ్యసింపఁజేసెను. ఉన్నతవంశ సంజాతలగు మహమ్మదీయాంగనలకు సహజమైయొప్పు మర్యాదలఁగూడ నబ్బాలికి కఱచెను. సంగీతమునం దామెకుఁగల పాండిత్య నైపుణ్య వైభవంబులు కేవలమువర్ణనాతీతములు. కవిత్వ మామెకు సామాన్యమైయెను. ఐనను ఒక్కసంశయ మామెకును బాధింపఁగడంగెను. "ఆహా! తాత యత్నప్రాయము మేమైయుండును! ఈ నిర్మానుష్య ప్రదేశమున, వృద్ధజన మధ్యమునఁ గాలహరణ మొన రించు నాకీయసాధారణ సంగీత సాహిత్యము లేల? ఈ కవితాప్రౌఢిమ యేల? ఈయుపచారములేల? ప్రపంచమును శాసించు పాదుషా నారి బీగములకు సహజాలంకారములై యొప్పుఁదగు భద్రలక్షణములు నాకేల? నాతాత వృద్ధుఁడైన కతమున మతిచెడి నన్నొక పాదుషాబీగము నొనరింప నాసించును కాబోలు!"

ఆతెలంగున లూలియూహింతర్కించుకొనుచుండును. వృద్ధుని ప్రవ ర్తన మామెకు నగమ్యముగను, వింతగను, హాస్యాస్పదముగను గోచ రింపనారంభించెను. ఒక నిఱుపేద కుటుంబమున జనించి విపినాంతర ప్రదేశమున బెంపొందు బాలిక సార్వభౌముని యర్థాంగి యెట్లగు? అయ్యది గగనకుసుమమనియు, కలనైన దలంపరాదనియు లూలియా మెఱింగియుండెను.

అనుదినముదయించి, యనుదినమస్తంగతుండగు సూర్యుని పగిది

కనుచినము సకాలమున నిత్యకృత్యముల నాచరించు నా బాలికామణికి రెండుమూడు సంవత్సరములనుండియు హామీదా ప్రవర్తనము విపరీతముగఁ గాన్పింపఁదొడంగెను. సర్వకాల సర్వావస్థలయందును దోడు నీడవలె మెలఁగు నా జన్మాంతర యుప్పు డిప్పుడు స్త్రీసంగరము వీడి వారములు పర్యంతము మఱుఁగు కానుండెను. మహమ్మదుజాను సహితమప్పటికే యింకెర్రి తుంటు కాఁజొచ్చెను. తన శైశవదశనుండి దట్టి వైపరీత్యములు సంధించినను, ముగ్ధ యగుటచే నా బాలిక విమర్శింప నేరకుండెను. కాని, జ్ఞానోదయ మగుచుండుటచే, నట్టి వైపరీత్యముల గుఱించి పరిపరివిధములఁ జింతింపఁదొడంగెను. ఐనను కౌతుకభరం బెంత యధికముగ నుండినను, నామె వెలిబుచ్చక సహించుకొనుచుండెను.

హామీదా మహమ్మదుజానులు సర్వోపచారము లొనరించుచుండుటచే లూలిమా గృహకృత్యముల నెంతకేనియు బాల్గొనవలసిన యవసరము లేకుండెను. కాని రెండుమూడు సంవత్సరములనుండియు హామీదా మహమ్మదుజాను లప్పుడప్పుడు గ్రామాంతరంబుల నివసించుచుండుటచే, నా బాలిక స్వయముగా గృహకృత్యముల నొనరింపవలసి యుండెను. నిరంతరము గాన కవిత్వాది కళలయందు నిమగ్నయై పసిగి యుండు నా కోమలాంగి కట్టిసేవ కష్టంబిడు నానందదాయకముగనుండెను.

లూలిమా తన తాతవద్దనే గాక బెహారీచారన్‌వద్ద గూడ విద్య నభ్యసింపఁ గడంగెను. మృగములవలె నడచుచుండుటయు, పక్షులవలె గూయుచుండుటయు యామెకుఁ డసాధారణ నైపుణ్యము గలిగి యుండెను. అతఁ డొక మృగమువలె నడచినపుడు చూచిన నెఱిఁగినవారలు సహితము గుర్తింపనేరరు. ఆ మృగము నిక్కముగ నడచునటులనే యుండును. వాని కింకొక విద్యయు నలవడి యుండెను. తాను దవ్వున నుండి సమీపమున నున్నటులను, సమీపముననుండి దవ్వున నున్నటులను జనులను భ్రమింపఁజేయు ప్రభావముగూడ గలిగి యుండె

డెను. అట్టి విద్యలయం దాతనికిఁ గల ప్రావీణ్యము అనన్యసాధారణమై వర్ణనాతీతమై యుండెను. అచిరకాలమున లూలియా కూడ నావిద్యల గఱచి తన గురువును మెప్పింపఁజాలు పాండిత్యము గడించెను. చేసిన పనినే చేయుచు, పలికిన పలుకులనే బలుకుచు, చూచిన మోములనే చూచుచు, విసిగి వేసారి విషణ్ణచిత్తయై యుండు నాతరుణీమణి కట్టి యభ్యాస మంతయు నానందదాయకముగ నుండెను. యౌవన దశారంభమున డెందమున గలంచు వివిధ తీవ్రాలోచనల బారినుండి తొలంగుట కా తెఱంగున జక్కని యవకాశ మా సుందరికి జిక్కెను. తన నిరుపమాన సౌందర్యము మఱుగుపఱచి పురుషవేషము ధరించియు, వృద్ధాంగనాకృతి ధరించియు నా చంద్రముఖి సంతసము తీఱ విహరింప దొడంగెను. అంతఁ దనివి జెందక, ఒక్క తఱి పిల్లివలె, మఱియొక తఱి కుక్కవలె, వేఱొక తఱి గార్దభమువలె నఱచుచు నమితానంద కందళిత హృదయారవింద యగుచుండెను.

క్రొత్త యొక వింతగదా. ఆవింత తీఱినంతనే లూలియా డెందమున నొక విధమగు నాందోళన ప్రవేశించెను. తన హృదయాందోళన మిట్టిదని యా ముద్దరాలు గుర్తింపనేరకుండెను. అయ్యది గాఢమై వర్ణనాతీతమై యుండెను. అట్టి సమయముననే, ఆ చంచలనేత్రి నేత్రచకోరములకు విమలసింగు వదనసుధాకరబింబము గోచరమాయెను. నిస్తేజమై, కళాహీనమై, శోభాదరిద్రాణమై దోచుచుండిన జగము తోడనే ప్రకాశవంతముగ, శోభాయమానముగఁ గానిపింపఁదొడంగెను. శూన్యమై యుండిన లూలియా హృదయక్షేత్రము విమలసింగున కాలవాలమాయెను. అతివిశాలమై యతిస్నిగ్ధమై యొప్పు నా హృదయఫలకమున నాతని దివ్యాకృతి చిత్రితమాయెను. ఆ సర్వాంగసుందరాంగుఁ డా సుందరి చిత్తము హరించెను. ఎటుచూచినను

లూలియాకు విమలసింగే గోచరించుచుండెను. నిద్రించునపుడు సహితము అతఁడే గోచరింపనారంభించెను. లూలియా బాహ్యప్రపంచమును పూర్తిగ మఱచిపోయెను.

విమలసింగెవ్వఁడో యామె యెఱుంగదు. అతని పూర్వచారిత్ర మెట్టిదో, యతనికి పిత్రాదులెవ్వరో యెఱుంగదు. ఎఱుంగవలసిన కుతూహల మిన్నఁడామెకుఁ గలుగలేదు. ఆ నవమోహనాకారుని గాంచినంతనే యామె విభ్రాంతచిత్త యాయెను. అతని సరసవచోనైపుణ్య సుమ్మృత ప్రాయముగ నుండెను. ఆరాకుమారుఁడు తనయొద్దనుండునంతకాలము నా పువ్వుఁబోఁడి బాహ్యప్రపంచము మఱచి యున్మాదానంద సముద్ర తరంగముల నోలలాడుచుండెను.

కాని, విమలసింగు సిక్రీనగరమున ప్రవేశించినదాది యొక్క యనర్థము వాటిల్ల నారంభించెను. బాహ్యప్రపంచమును గలంచివైచెడు పరివర్తనములు, విప్లవములు, యుద్ధములు మొదలగు గంద్రగోళముల నెఱుంగక సిక్రీనగరము శాంతికి నాలవాలమై యొప్పుచుండెను. నిర్జనారణ్యప్రదేశమున శోభాయమానముగ బెంపొందు నవమల్లికా కుసుమమువలె, లూలియా ఆ శాంతియుత వాతావరణమున ప్రకృతి ముద్దుబిడ్డవలె దిన దిన ప్రవర్ధమానయగుచుండెను. తన తాత మొదలగువారి కృపాభిమానములకుఁ బాత్రురాలై హాయిగ మనుచుండెను. కాని, విమలసింగేతెంచినదాది పరిస్థితులు మాఱిపోయెను. సలబతుఖాను సదా ఆలోచనానిమగ్నుఁడై, కార్యాతురుఁడై, డోలాయమాన మానసుఁడై, ప్రాణప్రదమగు లూలియాతో ముచ్చటించుట మానివైచెను. పాటూరా మహమ్మదుజానులు సిక్రీనగరమున నిలుచుటయే యపురూపమాయెను. నిలిచినపుడైనను, మనసార ప్రసంగించుట దుర్లభమాయెను. కారణ మెఱుంగని లూలియా తత్కారణము నరయుట కెంతయుఁ దత్తరపడసాగెను. కాని, ఆమెకు

సమాధాన మొసంగువా రెవ్వరు? విమలసింగైనను దగు సమాధాన మొసంగఁజాలను.

విమలసింగు స్త్రీనగరమున కేతెంచిన పిమ్మట కీ, యజితసింహుఁడును సైన్యసమేతుఁడై యరుదెంచి యుండెఁగదా. అతఁడా తెఱంగున భంగపడి మఱలినపిమ్మట, సైన్యసమేతుఁడై మహారాష్ట్రకోటలోకి ప్రవేశించెను. అతఁడు సహితము భగ్నమనోరథుఁడై, వెడలినంతలో, పాదుషావారే మహాసైన్యసమేతులై స్వయముగ నరుదెంచిరి! ఇఁక ముందేమి కానున్నదో యెట్లు తెలియంగనగును?

స్త్రీనగరమును సంక్షోభింపఁజేసిన మొగలు చమూనివహంబులు వెనుకకు మఱలెను. ఆ ప్రదేశ మెప్పటియట్లు నిర్మానుష్యమాయెను. ప్రశాంత వాతావరణ మేర్పడెను. అంత కాలము గొంది నడఁగి యుండవలసిన లూలియాకు స్వేచ్ఛాస్వాతంత్ర్యము లలవడెను. సూర్యాస్తమయ సమయమున నా తిన్నెలలోను మా బావిచెంత సుఖాసీనయై పరిణతారుణ కిరణజాలములతో నత్యంత శోభాయమానముగ విరాజిల్లు ప్రకృతి సౌందర్య వైభవంబుల దిలకింపఁ దొడంగెను. అనంతానంద సంధాయినియగు నా బావిచెంతనుండు భాగ్యమావనితామణి కెన్నిదినములకు మఱల లభించెను.

ఆ ప్రాంతమున కరుదెంచినంతనే తన మనోహరుఁడగు విమలసింగు సుందరాకృతి మనోనయన గోచరమాయెను. తోడనే, ఆమె సంతోషపారవశ్యమున మైమఱచెను. ఆసమయమున నలుకఁడు దూఁగుటచే గను విచ్చి తిలకింప, నవమోహనాకారుఁడగు విమలసింగు మందరవదనబింబమే దృగ్గోచర మాయెను. తోడనే, లూలియా హృదయపారావార ముప్పొంగెను. అనిర్వాచ్యానందరస ప్రవాహ తరంగముల దేలియాడెను. కాని, నిజహృదయసార్వభౌముని మఱల బరికించినంతనే యానందమంతయు నంతరించెను. సుధాకరబింబ

వశ్యశ్యమై, కలకలలాడు విశాలనేత్రములు మందసనవన మేలకో విశ్వ మేఘాచ్ఛాదితమై యుండెను. తోడనే, లూలియా విషాదాక్రాంత చిత్తయై తత్తరపాటుతో నిట్లు ప్రశ్నించెను. "ఇదియేమి!"

ఆచంద్రముఖిని నిజబాహువల్లికలం బట్టి యక్కునం జేర్చి తన డెందమును గలంచు నాందోళనమును మఱుగుపరచి, లేని నగవు నభినయించి, విమలసింగిట్లనెను. "ప్రాణేశ్వరీ! నేనిప్పు డీదేశ మచిరకాలమున వీడవలయు--"

పిడుగువంటి యావార్త వీనులఁ బడినంతనే, నా శీతహాసేక్షణ భయభ్రాంతచిత్తయై దుఃఖసాగర నిమగ్నయాయెను. "ఆర్యా! మమ్ము విడనాడెదవా!" యని దైన్యముగ నవ్యక్తముగఁ బ్రశ్నించెను.

విమల — "సుందరీ! నే నేమి చేయుదు! పోక తప్పదు."

తోడనే, లూలియాకుఁ బ్రపంచ మంతయు నంధకార బంధుర మాయెను. విషాదభరమున నాకోమలాంగి తనూలత కంపించెను. ఆయిందుముఖి నయనాబ్జములనుండి యశ్రుజలంబులు ముక్తాఫలంబులవలె జలజల రాలెను, అవనతవదనయై, మౌనముద్రాభిముద్రితయై, చింతావ్యాకులితచిత్తయై యున్న పద్మముఖి నక్కునఁ జేర్చి పరస్పర హృదయములు చుంబించునట్టులు గాఢాలింగన మొనరించి, పవనాహతి సుందరవదనారవిందమునఁ జిందులాడు నెఱికురుల నల్లన సవరించి, సుధారసధామంబగు బింబాధరంబును మన మలర ముద్దాడి యనంత ప్రేమాభిమానంబు లుట్టిపడు స్వరంబున విమలసింగిట్లు పలికెను. "మనోహరిణీ! ఈవిషయమై మన మెన్నఁడు ప్రసంగింప లేదు. ప్రసంగించుట కవకాశము కూడ చిక్కదాయెను. నే నీప్రాంతము వీడవలయు. సుందరీ! నీ వొక యభయప్రదాన మొసంగినగాని ధరింపఁజాల. దయామయుఁడగు పరమాత్ముని కృపాతిశయంబున, నేనచిరకాలమున సంకల్పసిద్ధుఁడ గానోపుదు. సుందరీ! గమనింపుము.

నిన్నువంటి భార్యగాఁ బడయు భాగ్య మీ భాగ్యహీనునకు లభించునా!”

తోడనే, లూలియా నిరుపమాన సుందరవదనబింబము సంధ్యారుణరాగ భాసురంబాయెను. మాటాడనేరక మౌనము వహించి యామె మిన్నకుండెను.

౧౭

కాంతతపనా యువతీ యువకు లిద్దరు వివిధ తీవ్రాలోచనాయత్త చిత్తులై, రాజసభామందిరము నలంకరించు సుందరతర సువర్ణమయ విగ్రహములవలె చైతన్యవిహీనులై మిన్నకుండిరి. సంతోషపారవశ్యమున లూలియా ప్రకృతము మఱచిపోయెను. నారీజనచిత్తచోరుండగు రాకుమారుని భర్తగాఁ బడయు భాగ్యము లభించినట్లే యా కాంచనకేతకీ కుసుమగాత్రి భావించి, సంతోషపారావార తరంగములనోలలాడ దొడంగెను. అంత నల్లన విముసింగిట్లు పలికెను. “కోమలాంగీ! నే నీప్రదేశము నిదె వీడనున్నాఁడ. ఈప్రదేశమున మఱుడగాఁజాలనని భావింతు.”

ఆపలుకులు వీనులఁబడినంతనే, హృదయము తీవ్రముగ గంపింప, మేనెల్ల గడగడవడఁక, ఘర్మవారిబిందు సందోహములు జలజల స్రవాల గద్గదస్వరంబున “అదియేమి!” యని లూలియా యల్లన ప్రశ్నించెను.

“సుందరీ! అదియొక పెద్దగాథ. చెప్పుటకిది యదనుకాదు. కాని నాప్రశ్నకు నుత్తరంబొసంగి, నన్ను ధన్యాత్ము నొనరింపుము. కోమలీ! గమనింపుము. నాయర్ధాంగివై నాకష్టసుఖంబులఁ బాల్గొందువా!”

ప్రకంపిత స్వరంబున నవ్యక్తముగ లూలియాయిట్లు బదులాడఁ బోయెను. “తాత —”

“సుందరీ! తాతయనుజ్ఞ వడయు భారమునాది. ఆవిషయమై నీవు విచారింపకుము. నీయనుజ్ఞ దయచేసి, యీదీనుని దుర్భరహృదయాం

దోశన ముపశమింపఁజేయుము. శీ [illegible] గాని నా తాపమును దహించు [illegible] సంతాపము [illegible] చల్లారదేమో. [illegible] లేదని పలుకును."

వ్రీడాభరమున నామె మొగము [illegible] వికసిత వదనారవిందయై పులకాంకిత శరీరయై లూసియా యోరఁగంట రాకుమారుని గాంచెను. విమలసింగు జయింపానంద పరవశుఁడాయెను. సంతోషాతిశయమున నా కుసుమగాత్రిని భుజవల్లరుల సందిటఁజేర్చి పొదవి కౌఁగిలించి, విద్రుమంపు చెక్కు-టద్దముఁ దనివిదీఱ ముద్దాడి, విమలసింగు కేవలము పరవశుఁడాయెను.

లూసియా యవస్థ వర్ణనాతీతముగ నుండెను. ఆమె యున్నఁ బట్టి సౌఖ్యమెఱుఁగదు. అనంత సంతోష పారావార తరంగము లామెనలఁచి యుయ్యాలలూఁగ నా సుందరాంగి బాహ్యప్రపంచమును బూర్తిగ మఱచి పోయెను. రాజకుమారుని భుజపంజరమునుండి విడిపించుకొన బ్రయత్నించుటకునైన నామెకు శక్తి లేకపోయెను.

అంత విమలసింగు సగర్వముగ మందహాస మొనరించి యిట్లు పలికెను.

"సుందరీ! నీకొఱకై, యే నీజీవము ధరించియుంటిని. నీకొఱకై నా దేశమునకు మఱుగుబోయెద. ప్రేయసీ! క్షమింపుము. ఈవిశాల ధరణీ సామ్రాజ్యమును పాలించు మహాభాగ్యము దైవవశమున బ్రాపించు నేని, నీకై జగదాదర్శకమై యొప్పు [illegible] మొండు గావించెద."

ఆ పలుకుల నాలించినంతనే లూసియా విస్మయాకులిత చిత్తయై, నివ్వెరపడి, రాజకుమారుని వీక్షింపఁదొడంగెను. ఆతని పలుకు లసంబద్ధముగను నర్థరాహిత్యముగను గాన్పించెను.

ఆమె హృదయాభిప్రాయమును గుర్తించిన విమలసింగిట్లు విస్పష్టముగఁ దెలియఁబఱచెను. "ప్రాణేశ్వరీ! నేను విమలసింగుఁ గానని యెఱుంగుము. రసపుత్రుఁడ నైనఁగాను. నన్నే 'షాజాదా ఖరీము' అని పిలుతురు. నా నామధేయము వినియుందువుగదా!"

విస్మయసంభ్రమవ్యగ్రాంతరంగయై, సత్వరముగా “శ్రీమతీ! షాజాదా ఖరేమా!” అని సాశ్చర్యముగా జూచుచూ పలికెను.

సార్వభౌమపుత్రుని యెంతే యాశ్చర్యముగ జూచుచు, ఆమె లేచి నిలువ బోయెను. కాని, ఆకోమలాంగి కోమల కరపల్లవములను అతడు వీడకుండుటచే నామె భగ్నమనోరథయై ప్రకంపితశరీరయై యటుండె షాజాదా యిట్లు పలికెను.

“సుందరీ! నీ యనుమానములు సమంజసములు. ఈ విషయమై బాలాతప్తకాంతితో ప్రసంగించుటతో సందేహవృత్తి గలదు. ఆహా! సలబతుఖాను నా పాత్యము నేమెతోనుయాడకగలరు? ఆమహానీయుడు కరుణించి నా కీసురక్షితప్రదేశమున నాశ్రయమొసంగనిచో, నా యన్నయగు ఖుస్రూకు గలిగిన గతియే నాకును గలిగియుండెడిది. నావలె నేనును గ్వాలియరు చెఱసాలలోనుండి జీర్ణించిపోవుచుండెడివాడను. సుందరీ! కరుణాసముద్రుండగు ఖానునకు నేనును కృతజ్ఞతాపూర్వకముగా వందనసహస్రముల నర్పించినను ఋణముతీఱదు.”

బాలికయా నిర్జీవప్రతిమవలె చైతన్యవిహీనయై నిల్చియుండెను. ఆమె హృదయక్షేత్రమున వివిధాలోచనలు పొడగడంజొచ్చెను. “ఈతడు సార్వభౌమపుత్రుడు గాబోలు! ఇంతవఱకును నాకగమ్యమై దురూహ్యమై యున్న కాలప్రవర్తనము నేడు గ్రాహ్యమాయె. షాజాదాను జెట్టపట్టుటకు దగియుండుటకే, యున్నతవిద్యలందు నా కామహానీయుడు నసమాన పాండిత్య మలవడఁజేసెను.

తీవ్రతరములగు విస్మయాశ్చర్య సంభ్రమములు తన కోమల హృదయమును గలంచివైచుచుండుటచే గాలివలె దూలిపోవు నా చంచలనేత్రి కరపల్లవములఁబట్టి, ముద్దాడి వినయముగ నిట్లు పలికెను. “షాజాదా వినినంత మాత్రమున దిగులొందకుము. సార్వభౌముని పుత్రులు ఇంద్రియలోలురు, దురాచారపరులు, గర్వితమతులనియు నీవెఱుంగు

జని యెనెఱుంగుదు గాని, నే నట్టివాఁడను గానని యెఱుంగుము. శ్రీమతీ! అన్యథా తలంపవద్దు!"

వినుచుండినది యా దేవి వివశించుకొని, దిగ్గున లేచి, చప్పున లేచి, సిగ్గున వంగి, ముకుళిత కరకమలయై, వినయము నుపకసాత్రయై లూలిపోవు చున్న త్రిపుర సౌందర్యంబున నిట్లు లనెను. "దేవా! సామర్థ్యంబుల సాత్వికుల కాలుజాలని నన్ను క్షమింపవేడెద. జగదీశ్వరుండగు సార్వభౌముని ప్రార్థించెదనని గుర్తింపనేరక సంభాషణ మొనరించితిని. భవత్పాదారవింద సేవా పరాయణనై, దాసినై, ధన్యతఁ గాంచెద. నాయంతియె చాలు, ననుగ్రహింపుము."

సహజ సౌందర్యవతియగు నా యువతిలలాము కామోద్దీపనము, సౌకుమార్యము, నా హావభావ విలాసములును నొక వింతమోహనము నొసంగుటచే, నా మహారాజు మహదానంద కందళిత హృదయారవిందుఁడై సుధాకరబింబ సదృశమగు నా సుందరాంగి ముఖారవిందమునందు దృష్టి నిల్పి యిట్లు పలికెను. "సకల సౌఖ్యప్రదాయినీ! సుందరీ! నీవిట్లు లాడనేల? అస్మదీయ హృదయ సామ్రాజ్యమును నిరంకుశముగఁ బరి పాలింపవలసిన నీకా దాస్యము!

"దేవా! నీవట్లు లాడుట పాడిగాదు. కరములు జోడించి మ్రొక్కెద."

"ప్రేయసీ! పాడిగాదా? నిన్ను ప్రేమింతునని, నేనిదె వేయి సారులు పలికెద! వారింపువారెవ్వరు? సుందరీ! నిన్నుఁ గాంచినంతనే నీ సౌందర్యమునకు వశీభూతుఁడనైతి. నా యనురాగము పట్టి పరిభ్రమ యని భ్రమింపకుము. నిరుపమానమై, యనంతమై, యగాధమై, యనిర్వచనీయమై నా డెందము నావరించియున్నది. నా నిర్మల హృదయక్షేత్రమును బరికింపుము. నీ నిరుపమాన సౌందర్యాకృతి గాఢముగ నాటియున్నది."

అని పలికి యా విద్యుల్లతావిగ్రహను జేరఁదీసి, రాగాయుణదీపి

తంబులగు నిద్దంపు చెక్కుటద్దముల ప్రేమాదర ముద్దాడి, షాజాదా మగుడ నిట్లనెను. "ప్రేయసీ! భువనైకసుందరివగు నీకు నేడు "నూర్ మహల్" యను సార్థకనామము నొసంగితి. నీ దివ్యతేజోమహత్త్వము లాచంద్రతారార్కము విలసిల్లుచుండుగాక! నీకై సార్వభౌమపద మొందెదగాక!"

సంతోష పారవశ్యమున లూలిగా మెలఁకువఁ గొనెను. నదీ ప్రవాహమున గొట్టుకొనిపోవు వెండువలె నాతని హృదయము ప్రేమ వాహినీ తరంగముల నోలలాడుచుండెను.

వికసిత కుసుమవిలసితంబగు మాలతీవల్లరివలె నిజదేహమున కంటియున్న లతాంగిని ప్రేమపూరితములగు జూపులఁ గాంచుచు షాజాదా ఇట్లనెను. "ప్రేయసీ! నా యుదంతము నీవు లెస్సగ నెఱింగియుండవు. నాయన్నలలో జ్యేష్ఠుఁడగు పర్వేజునకు సామ్రాజ్య మొసంగవలయునని మా తండ్రియగు జహంగీరు నిశ్చయించెను. నే నన్నల కిష్టుఁడఁ గానంటి. నే నెన్నఁడు పితాశ్రీ వీడితోడనైన రాజ్యము నాసింపలేదు. అట్టి పాపకార్యము నెన్నఁడు దలపెట్టలేదు. అంతే, పాదుషాబీగము నూర్జహాను, తన యల్లుఁడును నన్నకును కనిష్ఠసోదరుఁడును నగు షహరియారును సింహాసనాసీను నొనరింపఁగోరి, తీవ్రతర ప్రయత్నముల నతి నిగూఢముగ నాచరింపఁ దొడంగెను. ఆమె నిరుపమాన సౌందర్యమున కలరి, రాజ్యపరిపాలన మంతయు నామె చేతఁబెట్టి, యధికారరహితుఁడై, సార్వభౌముఁడు కీలుబొమ్మవలె దిరుగుచున్నాఁడు. ఆకారణమున నామె యెవ్వరిని లెక్కఁజేయక స్వేచ్ఛలాచరించుచున్నది. ఈ సమాచార మెఱింగి నంతనే, నా మిత్రులలో భీమసింగు, సుప్రసిద్ధరసపుత్రసైన్యాధిపతియును, అగ్రగణ్యుఁడగు మహాబతుఖానును గలసి నన్ను రాజ్యాధిపతి నొనరింప సంకల్పించియున్నారు. మా ప్రయత్నము అతి నిగూఢముగ జరుగుచుండెను. ఐనను, సహస్రనయనములతో గనిపెట్టు నూర్జహాను

కా రహస్యము తెలిసిపోయెను. నాఁటఁగోలెఁ నన్నిట్టులైనను రంగము నుండి తొలఁగింపవలయునని యాకెంత తొందరపడుచున్నది. తనయునోరధ—”

“ఔరా! ఎంతకారుణ్యము! ఆమె రక్షించినది నన్నే!” అని బూలియా భయంకరతిరస్కారముగ నవ్వెను. సమాలోచించుమాదిరి నిట్లు చెప్ప నారంభించెను. “ప్రేయసీ! స్త్రీజాతికి సహజముగ దుష్టాత్మకాదు. కాని, యొక మహాసామ్రాజ్యము కలుగు కారణమగుటచే నామె మూర్తీభవించిన స్వార్థపరత్వముగఁ బరిణమించినది గాన నామె సహజసద్గుణములన్నియు నశించెను.”

నాతోఁటి నూరగులాను వృత్తాంతముభంగి భయాధిక్యముచే గంపించి, బూలియానొద్దనున్నదియున నిట్లనెను. “దేవా! నన్నీ ఢిల్లీనగరమునకు గొంపొమ్ము. నేనచటనే నివసింప వాంఛించెద.”

ఖలీలు స్మేరాననుఁడై యిట్లు పలికెను. “ప్రేయసీ! అట్లే కానిమ్ము. నా జననియెద్దమున రెండు దినములు లెక్కుడు నిలిచితినేని, ప్రాణములఁ గోల్పోయియుండెడివాఁడనే! కాని నే నింకను జీవించియుండవలసిన కారణమున నా యుపద్రవము తొలంగెను. పరిచారిణి చెంతనుండు జులేఖా యను పరిచారిక యామె తలంపుల నెఱిఁగి, నాకు ముందుగఁ దెలియఁజేసి యుండుటచే, నే నామృత్యుకందరమునుండి తప్పించుకొనఁ గలిగి తిని. ఆ జులేఖాయే నన్ను నీ తాతవద్దకుఁ బంపినది. ఆమె సలహా ననుసరించియే, నా పౌరుషము విడుచుకొనుచు, స్త్రీవేషము ధరించి, యిచటకే తెంచితి. నన్ను నీవిప్పుడు కనిపట్టియుంటివా?”

“నేనప్పుడు భయభ్రాంతచిత్తనైతి.”

“అంత వికారాకారమున నుంటినా?”

“లేదులేదు, నాయభిప్రాయమది కాదు.”

“నా పక్షపాతులలో నెల్ల మహాబతుఖాను అగ్రగణ్యుఁడు. వీను

సింగు మదిని ప్రేమాభిలాషియగు మిత్రుడను. సహస్రవనయవనములతో బంధింపు [illegible] జాత్యా [illegible] [illegible] [illegible] అనెల్ల [illegible] [illegible] [illegible] [illegible] దెబ్బ తిందెను. [illegible] [illegible], [illegible], [illegible] నా కన్నులెత్త [illegible] [illegible] చిరి. [illegible] నన్ను [illegible] భరింపు [illegible], ఈరా బొందె నీ ప్రాణము [illegible]. [illegible] నరసి నన్ను [illegible] [illegible] జితసింహుడు [illegible] చెను. మహాప్పుడు టోకి [illegible] [illegible] [illegible] కారణము. [illegible] భంగపడి యుండుట [illegible], [illegible] [illegible] నరుదెంచెను!"

"ఆర్యా! ప్రాణములపై [illegible] [illegible] నీవు దేశమున గాలిడ [illegible]." [illegible] [illegible] [illegible], [illegible] పలికెను. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible].

"అట్లైన, నీవి ప్రవేశమును [illegible]?"

"సుందరీ! [illegible]. [illegible] [illegible] మొక్క ప్రాపించె. [illegible]! [illegible]. [illegible] మహాబలఖాను లిద్దరు నా సాహసమునకు [illegible] సమకూర్చి నారంభించిరి. నా [illegible] [illegible], భీమసింగు [illegible] రూపమున [illegible] నన్నుయు గాంచెను. తను రొనరించు చుండిన [illegible] నాతో [illegible]. [illegible] [illegible] [illegible] [illegible], నేను బహిరంగముగ నాయకత్వము వహించుట [illegible]. [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] [illegible] దాకి భంజించి జయలక్ష్మి గాంచుటకు [illegible] [illegible]. [illegible], అంతలో సూర్జహాను సింగము వలె మేల్కాంచి [illegible] [illegible] లొనరించి, భీమసింగు మహాబలఖానులను [illegible] [illegible] నొనరింప సంకల్పించి, మహా

సైన్యము [illegible], [illegible] [illegible] [illegible]. యుద్ధము భయంకరముగ ప్రారంభమైనది. కాని ర[illegible] నాగ సైకలవారికి [illegible] మే ప్రాప్తించెను!”

“అది యెట్లు!”

“నా క్షేమము [illegible] జేసినాకొ [illegible] ముష్కరాతురు విజయులైరి. కాని, వంచించుట కవకాశము లేకపోయెను. భువనైక వీరుండగు మడి [illegible] సామ్రాజ్యములో నగు భీమసింహ వీరస్వర్గ[illegible]గామి యయ్యెను. ఆహా! నాటి [illegible] మహాక్షత్రియుని జీవితము [illegible]చున్నది. స[illegible]ములు గిఱ్ఱున దిరుగుచున్నవి. నా ప్రాణము తొలి [illegible]రాముగ చేల్లనై [illegible] అయినను నేను, [illegible] [illegible]ముగ రణరంగమున కేగియుండినచో నా జీవితము [illegible]?”

దుఃఖసాగరనిర్మగ్నుండైన సూజా [illegible] టాడ [illegible]. విమల ముక్తాఫలములఁ బోలిన బాష్పబిందుసందోహము లాతని చెక్కుల వెంబడి జలజల రాలెను. హృదయవిదారకమగు దుఃఖము నొక్కింత యణచుకొని, యూశేఁడు మగుడ నిట్లు చెప్పసాగెను. “భీమసింగా తెలంగున మరణించెను. [illegible]సైనికులు [illegible] [illegible] తన దేశమునకు బలాత్కారమున మరలించిరి. అనంతరము, పాదుషా[illegible] స్వా[illegible]ముగ దాడి వెడలిరిగదా. కాబట్టి, చేసున [illegible] [illegible] ఖాను ఢిల్లీనగరము దెసఁబోయెను. “నీవు [illegible]ములు లెక్కించి వక, తక్షణ మరుదెంచి నాకు సాహాయ్య మొనరింపవలె, నేను సర్వసంగపరిత్యాగ మొనరించి, పవిత్రవంతముగు [illegible]నగరమునకు బోయెద.” అని యూశేఁడు నాకు సందేశ మంపియున్నాఁడు. సార్వభౌమునితో దానొక్కరుఁడు పోరాడుట కిచ్చగింపకున్నాఁడు”

“దేవా! మక్కాకుఁబోవుటనిని మీరు వారింపరాదు. ఈ ప్రజాసంక్షోభము, ఈరక్తపాతమువలన గలుగు లాభమేమి?”

చేసి నవ్వు తెచ్చుకొని ఖుర్రమిట్టులనెను.

“కుసుమగాత్రీ! గాఢాంధకారబంధురమగు [illegible] నాజీవిత మిక్కిలి బాధపడు పాంథునకు జంద్రునివలెనే నీవు నాకు గోచ రించినావు. నీ నెయ్యము లాచరించి [illegible] మోహమగు జాలుము. పేదకు పెన్నిధియనంబున నీవు నాకు భాగ్యాతిశయమున నబ్బితివి. నేనిక నాతండ్రిపై దాడికిడల సంసిద్ధుండనై యున్నాఁడ.”

“ఆర్యా! నీవక్రమాచారమునకు గడంగరాదని కరములు మోడ్చి మ్రొక్కెదను. చక్రవర్తి సింగాసనమునకు యేనిన్నుఁ జూసి నగును.”

“సుందరీ! దర్యాప్తి [illegible] విత్తము నేనెఱుంగుదును. సార్వ భౌమపదవి నేనభిలషించుచున్నాను గాని నిన్నుఁ భార్యగాఁ బడయు భాగ్యముఁ గాంచిన జాలు, ఈ మహోత్తర సామ్రాజ్యాధిపత్య మేలొల్లు. నా కీసర్వప్రదేశమే సకలానంద సంధాయిని. నా కీ[illegible]దె రాజ్యము, సామ్రాజ్యము, స్వర్గము. బాలా! నీకు [illegible] దాపనేల? ఈనగర మున, నీ సాన్నిధ్యమున గడపిన యీకొలది దినంబులే, నాజీవితచారిత్ర మున నమితానందకరంబులైనవి, సర్వోత్కృష్టములైనవి, అత్యంతపవిత్ర వంతములైనవి. గాఢాంధకారబంధురమై యుండు నాహృదయాకాశమున తేజోవిరాజితంబులగు తారకాగణంబులవలె వెలుగొందుచుండును!”

“అట్టులయ్యె యుద్ధమాచరింపవలయునని కృతనిశ్చయుండవై యుండ నేల? యుద్ధ మనర్థదాయకము; వర్జనీయముగదా!”

“సుందరీ! నావంటి దురదృష్టవంతునకు సంగరము తప్ప గత్యంత రములేదు. దివాంధమువలెనే నెన్నిదినంబులిందు దాగియుందును? ఏమహారాజుచేతనో పట్టుబడక తప్పదు. పట్టుబడితినా, నాపాట్లు దైవ మెఱుంగు. తలంచినంత దేహము గగుర్పొడుచున్నది!”

“అంత ప్రమాదమేమి!”

“కోమలీ! నీవెఱుంగవు బాలవు. నేను సామ్రాజ్యాపేక్ష జేపట్టితినా,

ప్రాణముల నడగాలుట తధ్యము. ఒక వంక స్వామి [illegible] నొక వంక [illegible] గోచరించుచున్నవి. [illegible] యుద్ధము తరణ్యాము."

(శ్రీమార్గ్ది) [illegible] తలాటము [illegible] విషా[illegible] యువ్యక్తముగ గల్లు పలికెను. "[illegible] జూన్, కిరీటము ధరించు [illegible] సామ్రా[illegible] [illegible]!"

అందలి యాథార్థ్యమును గుర్తించిన షాజాహా ఖురీము [illegible] సూచకముగా శిరఃకంపము నొనర్చెను.

౧౯

ఆ ఖాళీ చెంత నా యువతీ యువకు లిద్దరు ననోన్యానురాగ పాశబద్ధులై, యొక చంద్రకాంత శిలావేదికపై సుఖాసీనులై [illegible] ప్రపంచమును బూర్తిగ మఱచి [illegible] శ్రీ[illegible] [illegible] ప్రవేశించిరి. వారు మన పాఠకు [illegible] [illegible] బెహారీచాంద్; శ్రీ[illegible] గంగయ్య బెహారి "గంగయ్యా! ఈ యుద్ధకాలమున [illegible]."

గంగయ్య — "ఖాన్సుభారము [illegible] వెడలిన దులారీ [illegible] ముట్టడించుటనే [illegible]. ఇంకను రాలేదు!"

బెహారీ — "నిజమే. కాని, మనము [illegible] కష్టములు వలన [illegible] దులారీ రాకుండుటయే క్షేమకరము కదా."

"దులారీ సమీపించియే యుండును. ఆమె —"

"సంకేతామేమి! సామ్రాజ్యముని శిబిరము సమీపము ప్రవేశించియే యుండును. దానికి సామ్యము [illegible] దద్ది!"

"[illegible] బాలిక గోచరించునని, మన [illegible] ముందరెంచును."

"ఔను. షాజాదా యీప్రదేశమునకు వెడలినాడు. అతం

డాలసింపక, తక్షణము నిర్గమించుటయే క్షేమకరము. మఱియును, కాఁగలకార్యము సిద్ధించినది. కావున నాతఁడిఁకను నిట నిలుచుట యనవసరము. ప్రమాదభూయిష్ఠము."

"ఔను. షాజాదా లూలిమా హృదయములు రెండును గలసి పోయినవి. ఆ సుందరాంగి నాతనికిఁక గలనైన మఱువఁజాలదు."

"దానికేమి, కాని, రాజవంశమును బంధించిన యనంతరము, షాజాదాఖిలీము సింహాసనము నారోహింపఁడని తలఁచుకొనుచున్నాను."

"జహాంగీరు మరణించువఱకు, మనలూలిమా హైందవసామ్రాజ్యభారము రాలు రాజాలవు కాఁబోలునే! మన మెంతకాలము తాళవలయునో! ఈలోన నెట్టి యంతరాయములు కల్గునో!"

"ముందేమి యున్నదో పరమాత్ముఁడే యెఱుంగవలయు."

"నిజము. మనకాగొడవ యేల! మన మొక్కటి తలపెట్టిన, దైవము మఱియొకటి భావించును."

"ఏమైనను, నేను నాచరమకాలమున స్వదేశమున నొక గొప్ప జమీందారుఁడ గావలయును. నీవు నారాణివి కావలయు!"

"నిర్భాగ్యుఁడా! ఇదియా నీవుకోరునది! మన ఖిలీము పాదుషా యగు నేని — కర్మవశమున నాము నానస్థితి గాని — ప్రధానమంత్రి పదవి గ్రహింపవా! సర్వాధికారము చెలాయింపవా!"

ఒక్క లెంపకాయి వైచికొని, మోము వికారముగ జేసికొని, బెహరీచార నిట్టులనెను. "మనతల్లి మనదేశమున కేతెంచు నేని, మంత్రి పదవి యైన నేనొల్లను. మొగలాయీ రాజధానియందు నధికారము వహించుటకంటె నసంబద్ధమింకొకటి కానరాదు. బుద్ధిమంతుఁడెవ్వఁడు దానికై ప్రయాసపడఁడు."

"దానికేమిగాని, నీకు ఢిల్లీసింహాసన మొసంగినచో నేమిచేయుదువు?"

"నేనా? విషముతిని, వెంటనే యాత్మహత్య గావించుకొందును."

"విషముతిని చత్తువా?"

"సందేహమేమి? [illegible]కి స్వతంత్రించితిని. ఒకరి కత్తిచేతనో, విషముచేతనో, యేమహమ్మారిచేతనో ఆకస్మికముగా జచ్చుటకంటె నాత్మహత్య కావించుకొనుటయే మంచిదిగదా!"

"అంతకంటె సార్వభౌముడే, పరస్పృష్టవంతుడని భావింతువా?"

"నేను వేఱుగ జెప్పవలయునా! నీవు గ్రహింపలేవా?"

"ఏమో! నా తిమ్మలపాకుల దుకాణ మేమాయెనో యని నేను తలంచుకొనుచున్నాను."

"నీ దుకాణమా? గంగలో గలిసిపోయిన దనుకొనుము. దిక్కుమాలిన వెధవలంజలు అక్కడ నిలువట్టుచేసి, నోటికి తోచినట్లు సరసములాడుచు నీతో సంభాషించుట గాంచినంతనే నాయొడలు భగ్గున మండిపోయినది. హఠాత్తుగ వారిపైబడి, పీక నులిపియో, కత్తితో నొక్కపోటు పొడిచియో చంపివేయవలసినదే!"

ఆతిమ్మలపాకుల దుకాణము ప్రత్యక్షముగ గాంచినట్లే, యూతేడు పండ్లు పటపట గొఱికి, హుమ్మని హుంకరింపసాగెను. గంగమ్మ పకపక నవ్వి యిట్లనెను. "ముసలివాడవైనను ఇంత మత్సరమా!"

"మత్సరమని నిరసింతువా! నాయొడల, నీతో సరసము లాడ సాహసించిన ఆదౌర్భాగ్యులకు బుద్ధిచెప్పవలదా!"

"వారికి బుద్ధిచెప్పుటకేమి కాని, గట్టిగా నరవకుము. ఎవరైన విన్నచో నిష్కారణముగ జచ్చెదవు!"

"నే నెఱుంగుదు. భయములేదు."

"షాజాదాఖకీ మీప్రవేశము నెప్పుడు వీరును?"

"ఈరాత్రియే! నిశ్చయము."

"వివాహ మెప్పుడు?"

"ఈరాత్రియే జరుగును."

"ప్రయత్నము లేనిచో గానరాదే! నిశ్చయించెనా?"

"ఉత్కృష్టం బ్రాహ్మణత్వము వీరాంగికి, ముక్కంటికే సాధ్యమైనట్టుల తెలిసే రావలయును."

"విరాగాగ్ని రగిలించి శక్తిమాపక లేయుండునురా!"

"నా క్షేమము నేనెరుగుదును. నక్షత్రగ్రహములు లోపరించి వృద్ధుడు దయచేసిన పిమ్మట, వారి కార్యక్షేత్రము చేరి జయగలను. నా యుద్ధ రయమున సన్యాసిని నాదో నిక గాంచినవారెవరు! పెద్దనిం ఘాటు ముగా, జయప్రదముగా జరుగును."

"సరే. ఎందుకు? ఎవ్వరో పొంచి వినుచున్నట్లున్నది. భద్రము!"

"వారెవ్వరో యిక్కడ పొంచియున్నారు. మన మూల చెట్టు వెనుక దాగి, పొంచియున్నారు."

వాళ్లు సంచరించిరి. నూర్జహానులు సంశయించిరి. కాని, చీకటి దట్టముగా నుండుటచేత, వారిని గుర్తించుటకవకాశము లేకుండెను. కాబట్టి, బెహారీ గంగయ్య లిద్దరు పిల్లులవలె మెల్లగ వారిని దాయబోయిరి. మార్గమధ్యమున వారిట్లు సంభాషింపసాగిరి.

గంగయ్య—"నా తమ్ముడు పోకుండగనే ఏమాయెనో చెప్పితివి కావు!"

"సింహకర్ణము కథాప్రకారము సాగుచున్నదట. బెంగపెట్టుకొనకుము."

"నాగురించి యెవ్వరైనఁ బ్రశ్నింతురా?"

"నీ గురించి ప్రశ్నింపని వారెవ్వరు! అందరికి అదే పలవరింపు" అని పలికి, కోపావేశమున కంపమొందినట్లు బెహారీ పండ్లు పటపట కొరికెను. గంగయ్య కిలకిల నవ్వి యిట్లనెను. "నేనప్పు డప్పుడు నా మనస్తత్త్వమును తిరుగుచుండిన జనులు భావించుచుండిరి. ఇప్పుడుకూడ నట్లే భావింతురు కాబోలు!"

"నీద్వంద్వావేశము గురించియు, నీద్వంద్వ ప్రవర్తనము గురిం

చిన్నా, ఇంకా తెల్లవారలేదా? [illegible] మేలుకొలుపు పాడవలెనా
నేనొక్కడనే గదా!"

"జనకా, నీయుద్దేశ మేమి?"

"నీవు పట్టి తెలివి తక్కువ పెద్దమ్మవు. నాయనకుఁ బదిన నాకు విసుగెత్తుచున్నది."

"నిర్భాగ్యుడా! నీముఖమున నిప్పులు పెట్టవలయును సుమా!"

"పిరికిదా, పిల్లా, తేలి గొడ్డాలివి — ఎంత్తకైన జాలవు. దహన సంస్కార మొనరించుటకు నిజముగా నీవే తగినవాడవు!"

"ఓరి బుద్ధిహీనుడా! మర్కటుడా!"

హా! హా! హా! నాకు మంచిపేరు పెట్టితివి. పేరుకు దగినట్లు ఉండవలయును గదా! అతి మధురమగు నా గానామృతముచే నిన్ను వినోదింపజేసెదను!" అని పలికి బెహారీచాంను వెంటనే మర్కటము వలె కిచకిచ మని యరువ నారంభించెను. ఆ విస్మయకరం బాతఁడు పాటలేని మహాపండితుఁడగుటచే, లెక్కలేని వానరము లొక్కచో గుమిగూడి కూయునట్లును, కేకలిడునట్లును, కొట్లాడునట్లును, వివిధ ధ్వానము లొనరించెను. ఆ ప్రదేశమంతయు వానరసమూహములతో నిండిపోయి నటులాయెను. అట్టి సమయమున మనుష్యు లెవ్వరైన దురదృష్టవశమున సంచరించిరేని, దయ్యములవలె విజృంభించుచున్న ఆమర్కటము లెక్కడ మైబడునో యని భయవిహ్వలులై చావవలసిన దే.

ఆతఁ డట్టులా నిర్మానుష్యప్రదేశ మంతయు మారుమ్రోగునట్లు అరచి, సంతుష్టాంతరంగుఁడై విరమించినంతనే, దానికి జవాబువలె నట్టి శబ్దమే దవ్వున బయల్వెడలెను. "ఆహా! మన యదృష్టము బాగుగనున్నది. నా యనుంగు శిష్యురాలు—ములాలీ—యరుదెంచినది. తనరాక సూచించుటకై యల్లదె ప్రతిధ్వని గావించుచున్నది" అని బెహారీ గంగయ్యతోఁ బలికెను.

"అట్లయినను, మన 'రాణివాసా' మునందే యుండవలెనా! మనయింటి గృహమునకు క్షేమముగ పోయి, వారిని ప్రయత్నము లొనరింపవలయును. లెమ్ము!" అని తత్తరపాటుతో గంగయ్య పలికెను.

"నిశ్చల కదలెదవు? తా నటనే సుమర సిద్ధపటునే యుండవలయునని యామె ఆజ్ఞాపించి యున్నది గదా!"

"కాని, ఈ చిందరవందరలో నేమియు గానరాకున్నది. ఇంటికి పోయి దీనిని తెప్పించెదము."

"ఇంత బుద్ధిహీనుడవైతివా? ప్రపంచమున మన మొక్కరమే గూఢచారులమని గర్వించితివా యేమి? ఆవులించిన ప్రేవులు లెక్కించు సుల్తానుయొక్క గూఢచారులుకూడ నిండియుండరా? ఆ చక్కనాలిన రంజా[illegible]సంభూతుడు — గసూర్ఖాను — నక్కవలె నిందెందో నక్కియుండరాదా? వాడు నిజముగ పురుషుడో, లేక స్త్రీయో చెప్పజాలను. కాని, ఆ రక్కసి యుండగ మనకు సామాన్యముగా కాదు.

గసూర్ఖాను నిజముగ గోచరించినట్లయితే, బెహారీ ఆవేశపూరితుడై పలుకుచుండ, గంగయ్య పకపక నవ్వసాగెను. "వాడెంతటి ఘటికుడైన నేమి? వానిని బంధించి యీ నగరమున కంపితిమిగదా. ఈజన్మములో వాడు విడిపోడు!"

"ఓసీ! నామాట గమనింపుము. ఈ యల్లరి కంతకు వాడే కారకుడు సుమా!"

"వాడు శాస్తి ననుభవించి నాటనుండి కిరుదెంచియుండునా!"

"సందేహము! ఆసిగ్గుమాలిన దౌర్భాగ్యు డెంతకైన తెగించును!"

ఆ నూతనాగతు లెవ్వరో, [illegible] సమీపించిరి. అందొకరిట్లు ప్రశ్నించిరి. "మీ రెవ్వరు!"

బెహారీ — "ధన్యోస్మి! తల్లీ! ధన్యోస్మి. మేము — నీ పిల్లలము."

"బెహారీచారన్! నీవేనా!"

"తల్లీ! గంగయ్యగారండ నన్నది."

వారికంత ముఖ్యులు మనుష్యులు గోచరించిరి. అందొక్కతె, అనన్యసామాన్యరూపవతియగు సన్యాసిని. జడలుగట్టిన ఆ యోగిని కురులు, దీర్ఘములగు కృష్ణసర్పములవలె మనోహరముగ వ్రేలాడు చుండెను. నవరత్న ఖచిత సువర్ణహారములు ధరింపవలసిన యామె కంఠము, పవిత్రవంతములగు రుద్రాక్షమాలికలచే నలంకరింపబడి యుండెను. భూపతుల గుండ్లను అబ్బురగొలుపు త్రిశూల మొక్కటి యామె దక్షిణహస్తమునను, ఒకపాత్ర వామహస్తమునను నమరి యుండెను. కాషాయవస్త్రముల ధరించిన యామె యొడలంతయు బూడిదమయమై యుండెను. ఐనను, ఆమె సహజసౌందర్య మిసుమంతయు గొఱంతపడక, అపూర్వమై యనంతమై దుర్నిరీక్ష్యమై వెలుగుచుండెను.

సూక్ష్మదేహాయగు దులాలీ, సన్యాసిని వెంట నుండెను. అనేక వస్తువులతో నిండియుండిన సంచి యొకటి ఆమె శిరముపై నుండెను. వేద వేదాంగ పారంగతుండగు బ్రాహ్మణుండొకండు వారివెంట నుండెను.

నిజమృదుమధురస్వరమున నా సన్యాసిని యిట్లనెను. "బెహారీ! నా రాకకై మీరు మిక్కిలి తల్లడిల్లుచుంటిరి కాబోలు?"

"తల్లీ! సముద్ర కెరటములవలెఁ గష్టములపైఁ గష్టములు వచ్చి మా మీఁదఁబడుచుండుటచే, నిన్ను గురించి తలంచుటకే సావకాశము లేకుండెను."

"ఏమీ! పాపమా – పాపమా యనవేల! – మ్లేచ్ఛులు మిమ్ము మిక్కిలి శ్రమపెట్టినది కాబోలు?"

"తల్లీ! మే మెక్కుంత శ్రమపడితిమి."

"తరువాత?"

"మాయందు దయయుంచి వెడలిపోయిరి."

ఆ సన్యాసిని వదనమండలమున సుందరహాసవ్యక్తులు చిందులాడ నిట్లనెను. "జరిగిన యుదంత మెట్టిదో సవిస్తరముగ నెఱింగింపుము."

“రాజకుమారీ! నాపేరు, నాపై మహమ్మదీయుల టోపీని ధరించి వారు నాయందు దయచేసి, మహమ్మదీయ వేషమును గురించి సంకల్పించి, నామమాత్రమే స్వప్నముగా నడిపించిరి. ఉపాసకులారా యీగు సామ్రాజ్యము సమస్త మునుదెంచెను. వేరుగ చెప్పనక్కరలేదు గదా!”

“తరువాత?”

“మాకు (రేలు) విచ్చి కొంత ప్రయాణిస్తిమి. దారి మూసిరి. చూసిన తర్వాత, పోవుము కాబట్టి. అత్తి యింక జూడలేకపోయిరి!”

సన్యాసిని సాశ్చర్యముగా స్వేచ్ఛానందమై యిట్లులనెను — “సరళ వచ్చుటకు సాహస మొక్కటే! కాని, అతని జాడ తెలియుటకు గనిపెట్టి యుండవలెను గదా!”

“అణుమాత్రమైన వార్తలేదు.”

“పాదుషా సుఖమై యున్నారా!”

“తల్లీ! మీ దయచేత, వారిరువురు క్షేమముగా నున్నారు.”

“కరుణార్ద్రహృదయుడగు పరమాత్ముని యపార కృపాకటాక్షముచే విజయము గాంచితిమి. అనుగ్రహించిన సామ్రాజ్యము భంగమవకుండ యున్నది. సృష్టికి ప్రతిసృష్టి గావించు సామ్రాజ్యమునకు శృంగభంగమాయెను. ఏ నేలమహాత్తర కార్యసాధనమునకై యోగిజీవితము ధరించి యుంటినో, ఆయ్యది సఫలము కాకున్నది! బెహారిభాయిజాన్! నిన్ను నాకు మారుపేరు బరిగణించుచు, నమ్మితినో గదా!”

డెందమున బొంగి పొరలు సంతోషము నడంచికొని ప్రయత్నించి, యాతని ప్రశ్నల స్పష్టముగ బదులాడెను. “మే మందఱము, నీమీదనే యాధారపడి యున్నారము. నీవు గీచిన గీత దాటువారము కాము. మాకందఱకు బ్రాణప్రదమగు నమూల్యవస్తువు—లాలినూరా. అనుగుణ్యాశి హైందవ సార్వభౌములు కావలయునని గదా, యిన్ని పడరానిపాట్లు పడితిమి!”

"నాయాలి యెటున్నది?"

"తల్లీ! సంపూర్ణారోగ్యవతియై, సుఖముగా నున్నది."

"బెహెన్! మరియొక దర్శనమెప్పుడు [illegible], కదా!"

౨౦

షాజాదా ఖరీముయొక్క జీవితాంతకాలమున మైహర [illegible] తమ్ముభద్రమైనదని నిర్ణయుడగు మృగయుని గాంచి, పారిపోవు స్వీయసంరక్షణార్థము పరదిశకు పరుగిడి [illegible] దాగియుండు మృగమువలె, షాజాదా తన ప్రాణములను కాపాడుకొన [illegible] దేశమున ప్రవేశించిన కేవ్వ నిలువజాలక చౌరంగా ప్రదేశములకు జొచ్చి పడరాని పాట్లుపడి, మరణానికి [illegible] [illegible] జొచ్చెను. సామ్రాజ్యాధిపత్యము వహింపవలసిన మహారాజు డెట్టి దుస్థితి పాల్పడెను! తన యనుంగుమిత్రుడగు భీమసింగు వీరావేశముతో రణమొనరించి, ప్రచండమార్తాండునివలె [illegible] మాత్ర ధైర్యసాహసములతో రణరంగమున వెలుగొంది క్షతగాత్రుడై తుదకు వీరస్వర్గము నొందెను, ఆనాడే ఖరీముయొక్క ఆశలన్నియు నాశనసాధ్యములాయెను. భీమసింగు మరణించినంతనే, యావత్సైనికు లందరును నిరుత్సాహకులై, భయభ్రాంతులై, వారిదేశమునకు బోయిరి. శౌర్యధనులగు నాగసపుత్రసైనికులను బుజ్జగించి నిలువ వలయునని, మహాబత్ఖా నెంతయో ప్రయత్నించెను. కాని వారి నాయకుడు మరణించినను ఖరీమైనను గోచరించి యుండి నచో బాగుండెడిది. ఖరీము కానరాకుండుటయేగాక, ఆతని జాడ యైన దెలియకుండుటచే, వారిని మహాబత్ఖాను నిలువజాలక పోయెను. మఱియు, మహారాజాగాజాసింగ్ ఖానును మహాసంరంభ

మునిఁగి యుండెను. ఆఫ్ఘను దేశాధీశుఁడు కూడ నాతనిపై వైరమూని యుండెను. శత్రువులు చాలమంది యుండిరి, ఆతనిపై మహమ్మదు టోకీ ముస్సైన్యసమేతుఁడై, ఝంకే పహాడునువలె నడుచుచుండెను. తూరకని మహాసామ్రాజ్య సామర్థ్యమునంతయు బ్రోవుచేసి, శక్తి సమీకరించి నూర్జహాన్, క్రోధఘూర్ణితమానసయై, దండయాత్రాభిమాన మానసయై, కృతనిశ్చయయై, ప్రయాణమాయెను.

మహబతుఖానుని భక్తి భావమునకరించుటకై, నూర్జహాను తత్తర పడుచుండెను. కారణము చరిత్రలోకప్రసిద్ధము, సర్వజనైకవేద్యము. యుద్ధ సన్నద్ధుఁడై యుండిన మహబతుఖాను తెజిజూంది లాహోరు ప్రాంతమున రాజకుమారులను దాకి విజయుఁడై, వారిని బంధీకృతులఁగావించెను. కాని, ఓపికతోపాటు ధూర్తిణాముగు నూర్జహాను, ఖానుఁగన్నుబ్రామి, సాక్షాత్తామునితోడి పాటు తప్పించుకొనెను. నాఁటిగోలె నా మహారాణి దండతాడిత భుజంగివలె క్రోధవివశయై, తన నాకెట్టుంగున భంగపఱుప సాహసించిన మహబతుఖానుని మద మడఁపవలయునని సంకల్పించి సముచితప్రయత్నము లొనరింపఁగడం గెను. మహారాణియొక్క స్వభావమును ఖాను పూర్తిగనెఱింగియే యుండెను. కష్టపరంపరలు కాఱుమేఘములవలె జుట్టును గ్రమ్ముచున్నను, ఆభువనైకవీరుఁడు చలించువాఁడుకాఁడు. కాని ఆతఁడెన్నటికైన నిలిచిపోఁడవలయును! సౌందర్యరాశియగు లూలియా దివ్యసుందర మాధురవిరద సేవాపరాయణుఁడై ఖరీము సికీన్నగరమును వీడఁడాయెను. మోహసాగరనిమగ్నుఁడై యుండిన యా రాజకుమారునకు ఢిల్లీనగర సామ్రాజ్యము తృణప్రాయముగ నుండెను. ఆతని హృదయక్షేత్రమున నొకప్పుడు సామ్రాజ్యాభిలాషనాఁటికొని యంకురింప గడంగినను మోహనిర్ఝరీ ప్రవాహము తదంకురములను బెల్లగించివేయ సమకట్టెను. మహబతుఖాను నాహ్వానములన్నియు జెవిటిముందు శంఖనినాదముల

వలె నిరర్థకములాయెను, కావున ఖానుయొక్క యుత్సాహమంతయు నశించెను. ఆమహనీయునకు ప్రపంచమంతయు నస్సారముగ, నసహ్యాకరముగఁ గాన్పించెను. తోడనే, రణరంగమునుండి తొలంగి, మహమ్మదీయుల కత్యంత పవిత్రవంతమగు మక్కానగరము దర్శింప సంకల్పించి, మహాబతుఖాను సూరతునగరమునకుఁ బ్రయాణమాయెను.

ఆహా! మోహమెంతయనర్థదాయకము! ఖరీము మోహాంధుఁడై, సామ్రాజ్యమునుఁ గోల్పోయెను. అజితసింహుఁడు మరణించినంతనే, యాతఁడు సిక్రీనగరమువీడి, భీమసింగాది మిత్రులఁజేరి, వాడివెడలినచో నాతని వారించువారెవ్వరు! రాజదంపతులిద్దరు సులువుగా నాతని యధీనమై యుండెడివారు. ఖరీము యవసాన కాలమున, జనకుమారుఁడగు నౌరంగజేబు కారణమున నెట్టిదురవస్థఁ బాల్పడెనో, యారాజదంపతులు కూడ నట్టిదురవస్థకే పాల్పడనుండిరి. కాని, లూలియా యనెడు పెనుగాలిచే నాశలనెడు మేఘములు చెల్లాచెదరాయెను. ఇఁక నవకాశములనెడు ధారలు కురియుటెట్లు? మహాసంరంభముతో మహాసముద్రమునఁబడి, తత్తరంగడోలికలలో పొరలుచు నుయ్యెలలూఁగి, జయప్రదముగ ప్రయాణమాచరించి, దృష్టిగోచరమగు గమ్యస్థానమును జేరఁబోవు నావ, విధివశమున హఠాత్తుగ శిలాభగ్నమగు చందమున, సర్వసన్నాహములు సమకూరి జయలక్ష్మి ప్రసన్నయై కానున్న సమయమున, లూలియాకారణమున సర్వనాశనమాయెను.

ఖరీము మోహపాశబద్ధుఁడై, లూలియాదివ్యసుందర వదనప్రభూత లావణ్యాంబు తరంగములలో నోలలాడుచుండిన సమయముననే, మహమ్మదుటోకీ యను మొగలాయీసైన్యాధిపతి, మహాసైన్యముతో సిక్రీనగరమును ముట్టడించెను. ఆసమయమున నానగరముఁజొచ్చుట యెవ్వరికిని సాధ్యము కాకుండెను. ఐనను, ఖరీమునుఁ గలసికొనుటకై భీమసింగు ప్రచ్ఛన్నముగ నంతఃప్రవేశించెను. తనప్రాణములనొక తృణ

మును గణించి చూట్టి సాహసమొనగించిన సింగు మిత్రవాత్సల్యము [illegible] శ్లాఘనీయము గదా! ఐననేమాయెను! ఆతఁడు [illegible]నంతనే [illegible] మునివ [illegible] లయిన [illegible] చేరెను [illegible] బాన [illegible] వెడలినంతనే, యాతని మనోనిశ్చయము [illegible] యెను. నిజస్వామి సామ్రాజ్యలక్ష్మిగా [illegible] యినంతనే, మిత్రుని హితోపదేశమంతయు స్వప్నగతి [illegible] యెను. స్క్రీనగరమంతయు [illegible] యెను.

[illegible] తఁడు ప్రకోధితుఁడై పరికించు నరికి, సర్వము నాశన [illegible] గాక, స్క్రీనగరమున నిలుచుటకే యతని కవకాశము లేకపోయెను. [illegible] సంపద్వ్యాపారాన్వసత్తైయుండిన నూర్జహాను, [illegible] సమకట్టి, తీవ్రతర ప్రయత్నము లొనరింపఁ [illegible]. ఆ తెలంగున మహాబతుఖాను విముఖుఁడై, రణరంగము [illegible], మక్కానగరాభిముఖుఁడైనను, మహారాణి యాగ్ర [illegible] చల్లారకుండెను. పార్శ్వోష్మ మరణమున కాతఁడే కారకుఁడని భ్రమించి, సార్వభౌముఁడు సహితము క్రోధవివశుఁడై [illegible]. రాజద్రోహియగు మహాబతుఖానును జీవముతోడనో, లేక వధించియో పట్టి తెచ్చువారికి విశేష బహుమానము లభించునని, సామ్రా జ్యమంతటను ప్రకటింపఁబడెను. షాజాదా ఖుర్రము గుఱించియు నట్టులే ప్రకటింపఁబడెను! కన్నతల్లివలెఁ దన నంతకాలము సురక్షితముగా భరించిన స్క్రీనగరమున, నిలుచుటకునైన నాతని కవకాశము లేకుండెను. అవసరమగునేని, యీ నగరరాజమునందలి రమ్యహర్మ్యశ్రేణులను బునాదులతోఁగూడఁ బెల్లగించి వైచెదనని, సార్వభౌముఁడు తెలియఁబఱచెను! ఖుర్రమానగరమున సెంకను సలుచుటెట్లు?

కాని, తత్ప్రాంతము వీడి యాతఁ డెక్కడి కేగవలయు? ఆ సుకుమార రాజకుమారుఁడు ఏనగరమునఁ దలదాచుకొనఁగలఁడు? అతి

భయంకరమగు సార్వభౌముని క్రూరశాసనము కాలసర్పమువలె, నాతని వెన్నంటియుండ, నాతని కాశ్రయ మొసంగుటకెవ్వరు సాహసింతురు? అవలము బుద్ధిపూర్వకముగా నెవ్వరు మృత్యువుకట్టి నెదురుగ జూతురు! ఆహా! చతుస్సముద్రముద్రిత మహీమండలము నఖండ వైభవముతోఁ బాలింపఁదలచినవాఁడయ్యు, నేఁడీ తెరువులేని దైవోపహతుఁడైన షాజాదా ఖరీమున కిఁక దిక్కెవ్వఁడు?

ప్రపంచమున కెల్ల రసపుత్రులు పౌరుషవంతులు, సాహసవంతులు, ఆర్తత్రాణపరాయణులు, నిర్వ్యాజపరోపకారహృదయులు. షాజాదా ఖరీమున కట్టి మహాసంకటసమయమున నాశ్రయ మొసంగఁ జాలువారు వేఱొకరులేరు. కాని, మేవారు దేశాధిపతియగు కర్ణాసింగు యుచితానుచితముల నెఱింగినవాఁడగుటచే, ఖరీముపై నభిమానము కలవాఁడయ్యు, బలవంతుఁడగు సార్వభౌముని బహిరంగముగ ధిక్కరించుటకు సాహసింపఁజాలక, రాజకుమారు నాహ్వానింపఁడాయెను. కాని, ఉదయపూరు మహారాణా మాత్రము మిక్కిలి యౌదార్యముగ, కడుంగడు శ్లాఘనీయముగఁ బ్రవర్తించెను. మిన్ను విఱిగి పైఁబడినను వెనుదీయక, తానాశ్రయ మొసంగెదనని యామహనీయుఁడు ఖరీమునకు నిగూఢముగ వర్తమాన మంపెను. ఆహ్వానింపఁజాలని కర్ణాసింగు సహితము తనను రక్షింప సంసిద్ధుఁడై యుండునని ఖరీము ఎఱింగియుండెను. పాదుషా దండెత్తినను, రాజపుతానా దేశస్థులందఱుఁగలసి, తనకెట్టి యపాయము రాకుండ గాపాడెదరని యాతఁడు గుర్తించియుండెను.

కావున, ఖరీము ఉదయపూరు దేశాధీశుని యాహ్వానమునుసరించి, యచటి కేగుటయే తరుణోపాయము. కాని ప్రాణప్రదమగు లూలియాను వీడుట కాతఁడు సమ్మతింపఁడాయెను. నూర్జహానుయొక్క దురాలోచనలను గనిపట్టుచుండిన జులేఖా యొసంగిన హితోపదేశము

బాలికను, స్త్రీవేషము ధరింపించి, ఆగ్రానగరమునుండి రయంబున వెడలి, యూతఁ డీరీతిఁ బాలేయరా దుర్గముంపర వనవాంమిందమును నాకర్షిం చెనో, యావాలని మాటలను బాహ్యప్రపంచమును. వాఁడచిపోయెను అనన్యసామాన్య లావణ్యవతి యగు నాబాలికామణి సమాగమము నాసిర్హాజీషన్యా ప్రదర్శ మాతకిక స్వప్నప్రాయము సంజేను. ఆ హేమగాత్రిని విడఁ జాలఁ నేకదా, భీమసింగాది మిత్రవర్గమ్ము లోకవంక నవ్యాజానురాగ ము ప్రదర్శించుచుండెను, అనన్యమై యుప్పొంగు పరక్తి, దినసాక్ష్యమై యొప్పు ఢిల్లీసామ్రాజ్య లక్ష్మి చేజిక్కియుండెనను ఖరీదు తుడకెట్టి యపుడుకుఁ బొల్పెను! ఏమైనను, ఇఁక నప్రదేశమున నిలుచుటకు వీలు లేదు. ప్రాణభయముగల లూటీలను ఏమటు కాతఁ డంగీకరింపఁడు. కావున, నానుండి రాఁగల విష్యక్త కార్యము గ వివాహమాడి, యూమె తోడఁబాటు నిర్గమింపవలయునని, షాజాదా ఖరీము నిశ్చయించుకొనెను.

౨౧

మరియొకటి బేగము మందిరము నొక్కింత వర్ణింపవలసి యున్నది. కాల పరిణామముచే మన దేశమున నెలకొనిన శాంతిని గాంచుడు "లా" "ఆర్డరు" లు నాఁడు లేవు. కారణముల జర్చించుట కిది యదనుకాదు. పాఠకులాపటి గుర్తింపఁజాలకి పోరు. ధనికులందఱు దమ సంపదా ర్థములను భద్రపఱచుకొనుటకై, తమ మందిరములను దదనుగుణముగ నిర్మించుకొనుచుండిరి. ప్రతి మందిరమునందును ఒరులెఱుంగఁజాలని ఉన్నగములును, అన్యులు ప్రవేశింపనేరని రహస్యమార్గములును నుండెను. తద్రహస్యముల నెఱింగిన గృహాధికారి తప్ప, ఇతరులందు బ్రవేశింపఁజాలరు. ప్రాణములకుఁ బ్రాణమువంటి యర్థము నిట్లాం గున రక్షించుకొనుచుండిరి. ఒక్క ధనము కాదు కష్టకాలమున భద్ర ముగ దాగియుండుటకుఁగూడ నవ్వివి యనుకూలముగ నుండెను.

ఢిల్లీ ఆగ్రా నగరములందుండిన సార్వభౌముని దివ్యప్రాసాదము లెట్టి రహస్యప్రదేశములతో నిండియుండెను. సర్వసామాన్యముగా వారి వైభవనిలయముల బహుసమ్మతము, కాని, దురాశాగ్రస్తులగు యువ ద్వేష వశేషులు బహువారలు జీవములను కోల్పోవుట కద్దు. మీగము మహలునందే చిరకాలము సంచరించి, సూర్యోదయమున కిరణములు సోకని లివ్వి, యూబీగము మహలునందున్న దానినిగని రహస్యము లందక జాలవని గర్వించిన జులేఖా, ఎట్టి పరవస్థలం గాలుజెనో "ప్రిన్స్," మహలునందు మహాత్ముగ బంధింపబడి తా నెటుంగనిమార్గముల దానెటుంగకయే పడి, పిన్నయామికముచే వ్యాధము కలిగింప షాజాదా షాకేవ్నుయొక్క క్రీడామందిరము నెట్లు ప్రవేశించెనో, అనంతరము, షాకేవ్ను చూచుచుండగనే, ఆమాంతలీ యాత్మహత్యగ భూగర్భమున దిగిపోయి, యద్భుతముగా నెంతదూరమొ ప్రయాణ మొనరించి, దుర్గమున కావలనుండు మసీదు నెట్లు ప్రవేశించెనో* మనము వెనుక గమనించి యుంటిమి. అత్యద్భుతములగు నట్టి రహస్యములా యామందిరాధికారులకే తెలిసియుండెను.

దివ్యభవనమువలె మహావైభవముతో నలరారు సిక్రీనగరము కూడ నట్టి యద్భుతములు కలవారై యుండెను. జగత్ప్రసిద్ధుడగు అక్బరుసార్వభౌముడు తలపెట్టినపుడు వైభవాద్భుతములకు గొదువ యేమి! అందు ముఖ్యముగా దివ్యభవన మనదగు హరిణాము మీగము మహలుపై వారు డమితాభిమానము వహించి యత్యంత శ్రద్ధతో గట్టించెను. అందలిరహస్యములు వారికే దొరకుడే యెటుంగును. ఏ కారణము చేతనో తద్రహస్యముల నొరులు కెటింగింపకయే, ఆ మహానీయుడు దివి కేగెను.

ఆభవనరాజమును నిర్మించిన శిల్పకుని చివియైన నెన్నరెటుంగ

---

*ప్రథమ సంపుటమునందలి ౧౭. ౧౮. ౨౦ ప్రకరణముల జూడుడు.

హైరి. [illegible] సేనను గాని [illegible]ంతటి [illegible] ముగ నిర్మూ
లించ[illegible] సేనలను, క్రూర [illegible], [illegible]
దాఁడెను. [illegible] విశ్వాస[illegible] [illegible]ము
[illegible] గౌరవాభిమానములకు పాత్రుఁ
డైన [illegible], [illegible] ప్రభావముచే [illegible] [illegible]ము
నకుఁ బాల్పడెను. 'అన్నా రామచంద్రా' [illegible] వినిపించు నా
డు [illegible] నలుబదుగురును, దైవమునకు గోడ
రించెను. అపరాధ [illegible] [illegible]
త్సు[illegible] అని [illegible] దెంతయు [illegible], కష్ట
కాలమున [illegible] [illegible] ప్రత్యుప
కార మొనరింపఁగోరి, అన్యాయముగ [illegible] బీగము [illegible]
నంతటి [illegible] నలుబదుగురున [illegible], [illegible]
కాలమున నాతఁడు మరణించెను.

ఈమహాల్యమకు [illegible] నెలకొల్పిన యత్నమున [illegible]
సామ్రాజ్యప్రదేశ మెంతయు నసహాయముగ నుండెను. చిరకాలము
నుండియు నాతని దేశమునకు జన్మభూమి [illegible] యాత్రికులు [illegible]
చుట నా గ్రామ్యజనుల దేశ మెంతయు ద[illegible]డెను. [illegible]
యాత్రికుడు జహాంగీరు సార్వభౌముని ప్రార్థింప, ఖాను తన [illegible]
కాల [illegible] సమ్మతి నొసంగెను. ఆఖాను బంగాళా దేశస్థుఁ
డనియు, [illegible], విశేష [illegible]ముగల మేధావి
యనియు, [illegible]డైన కతమున [illegible] [illegible] [illegible]
గాంచి [illegible] [illegible] [illegible] మొనరించు
చున్నాఁడనియు నెంచి, సహాయో[illegible] జహాంగీ రాతనికి
ఉన్నత [illegible] నేర్పఱచెను. నాఁటంగోలె, తన సేవకులగు
[illegible] మహమ్మదు[illegible]లతోడను, మనుమరాలగు లూలియా

[illegible], నలుబదియేండ్లకు మించలేదుగదా. ఆ ముప్పదికి దప్ప బాలికగా గుర్తించి [illegible]. బాలికగా యున్న బాలిక [illegible] [illegible] [illegible] నెఱింగెను. ఆమె జాడ [illegible] [illegible] [illegible] ముప్పదిని దృఢముగ [illegible] [illegible]. కారణమేమి? రూపాదిక లావణ్యాదుల [illegible] నా బాలికావస్థయందు గాంచినయట్లే, ఎవ్వరైనను బాలికాకృతి శరీరము [illegible]. ఏ నవజాతుడో, ఏ మన్మథదాసుడో, ఏ విప్రుడో, ఏ మహారాజో, యూ సుందరాంగిని గాంచినంతనే యూ [illegible] [illegible] ప్రకృతి [illegible]. ఒకవేళ పాదుషాగారే యూ [illegible] [illegible], యూ [illegible] కేళికి కనుగొనిన నన [illegible] [illegible], [illegible]? కావున నా బాలిక [illegible], నా[illegible] శ్రద్ధముగ [illegible].

[illegible] కలుగకుండ ఆ నిర్జనమధ్యప్రదేశమునకు సార్వభౌముడైయుండెను. [illegible] మాల్వి యొక్క జాతనకి సహకారియై యుండెను. ఖాను [illegible] [illegible] [illegible]ధేయుడై యుండెను. ఈ మాల్వి [illegible] [illegible] [illegible]. ఖానుయొక్క సేవకుడగు [illegible] యీ వేషమున దిరుగుచుండెను! మాల్వి రూపుధరించియే [illegible] పాదుషాగారి దర్బారునకేగి ఖాను తరపున నవకాశ వేతనము [illegible]. సార్వభౌముడు సహిత [illegible] [illegible] మాల్వి [illegible]యే విశ్వసించి యాతని గౌరవాభిమానములతో నాదరించుచుండెను.

షాజాదా ఖరీము ఏతెంచువరకు నా నిర్జనమధ్యప్రదేశమున నల[illegible]ఖాను [illegible] గాలము గడుపుచుండెను. ఆ రాజకుమారుని రాకతోడనే, విపత్పరంపరలు ప్రారంభమాయెను. ఐనను నాతని యాగమనము ఖానునకు సంతోషదాయకముగనే యుండెను. ఆతఁ

డెన్నదైన సామ్రాజ్యాధిపతి యగునని ఖాను తర్కించియుండెను. విధి వశమున దమకును ఖరీమునకును గష్టములు ప్రాప్తించినను, యాతఁడు తప్పక సింహాసనాసీనుఁ డగునని ఖాను విశ్వసించెను. అట్లే ఖరీము తన మనుమరాలిని బ్రేమించి బద్ధానురాగుఁడై, మోహవిభ్రాంతుఁడై యుండెఁగదా. ఖరీము భావిసామ్రాజ్యాధిపతి యగునేని, లూలియా భావిసార్వభౌమురాలు కావలయును. తన మనుమరాలి కట్టి మహోన్నతపదవి లభింపనుండెనని యెంచి వృద్ధుఁ డమితానంద కందళిత హృదయారవిందుఁ డాయెను. లూలియాను వివాహ మాడుటకు ఖరీము తత్తరపడుచుండెను. తోడనే, ఖాను ఆనందపరవశుఁ డాయెను.

మరియముబీగము మహాలునందే వివాహమహోత్సవము జరుపుటకును నిశ్చయమాయెను. ఆమహాలుయొక్క యపూర్వవైభవమును పాఠకులు గమనించియే యున్నారు. అందు శయనించిన జహాంగీరు సహితమెట్లు భంగపడెనో, యెఱింగియే యున్నారు. కాని, దురదృష్టవశమున, నలబతుఖానెఱిఁగిన మహారహస్యమాతనితోడనే యంతరించెను. తద్రహస్యముల నిప్పుడెవరెఱుంగకుండుట కడువిచారకరము.

చూచుటకు నడికప్పువలె గోచరించు నా సౌధోపరిభాగమున నొక్క చక్కని మందిర మమరియుండెను. మందిరమును బరికించు వారి కయ్యది గోచరింపదు; అనుమానమైనఁ గలుగఁజాలదు. అయ్యది విశాలమై మనోహరమై వివిధాలంకారవిరాజితంబై యుండెను. అన్యుల కగోచరములగు ద్వారములు గవాక్షములు నందు బ్రవేశించుటకు భద్రముగ నమరియుండెను. మఱియొక విచిత్ర మొద్ది యున మేడమీఁద నుండు హంసతూలికాతల్పమున, శయనించు మనుజునితోడను, తదితర పరికరములతోడను గూడ, నారహస్యమందిరమున కెత్తికొను పోవుటకు వలయు సాధనము లతి నిగూఢముగ నమరియుండెను! అమూల్యములగు చిత్రవిచిత్ర వస్తువులతో నిండియుండిన

యీ యపూర్వ క్రీడా మందిరమునకు, దివిజేంద్రుని క్రీడామందిరమైనను సరిరాదని చెప్పవచ్చును. రసికాగ్రగణ్యుఁడగు నక్బరు సార్వభౌముని కాలమున, ఆ బీగముమహలునందలి మేడపై శయనించిన మోహనాంగులు ఎందఱుతో మెలంగకుండ, స్వప్నమున స్వర్గమునకు బ్రయాణమగు చందమున నా క్రీడామందిరమునకు గొంపోబడుచుండిరో యెఱుంగరాదు.

ఆ రహస్య క్రీడామందిరమునుండి రహస్యముగ నీవలకే తెంచుటకొక గుప్తద్వారముండెను. ఆమందిరద్వారము నొండు తెఱచి, గోడలో నమరియుండిన మార్గము ననుసరించి సోపాన పరంపరల వెంబడి దిగి, భూగర్భము జొచ్చి కొంతదవ్వేగినచో, మఱియొక ద్వారము గోచరించును. ఖానుగృహము దానికంటియేయుండెను. నలబతుఖానుగృహము నెవరైన హఠాత్తుగ ముట్టడించినచో, దన్నివాసులు ఆగుప్తద్వారము వెంబడిపోయి, ఆ రహస్యమందిరమున సురక్షితముగ నుండనగును. వారిజాడ నరయుట యెవ్వరికిని సాధ్యముకాదు. అనాఁడు లూలియా యూ తెఱంగుననే ప్రమాదమునుండి సులభముగా తప్పించుకొనఁగలిగెను!

మఱియొక గొప్పవిచిత్రము. పైనుదహరించిన రహస్యమార్గమునకంటె, భూగర్భమున మఱియొక రహస్యమార్గ ముండెను. అయ్యది చాల దీర్ఘముగ నుండెను. సిక్రీనగరమునకు గొంతదూరమున నున్న యరణ్యప్రదేశమున నొక దేవాలయము ముండెను. ఆ రహస్యమార్గమా దేవాలయమునందలి గర్భగుడిలోనికిఁ గొంపోవును. మనము గమనింపవలసిన చోద్యమెద్దియన నారహస్యమార్గమున కడ్డుగా నందలి శివలింగ మమరియుండెను! ఆ కారణమున నొకవేళ ఎవ్వఁడైన నాదుర్గమారణ్యముఁ జొచ్చి, యా దేవళంబుగాంచి, యందు బ్రవేశించినను, నయనగోచరమగు లింగమునకు సాష్టాంగదండ ప్రణామంబు లాచరించి వెనుదిఱుగవలసినదే గాని, తద్రహస్యము నరయుట యసంభవము. తద్రహస్యము నెఱింగినవారు మాత్రము, ఆలింగము

సునాయాసముగా గదల్చి, లోనికి జొచ్చి, ద్వారానికి మరల యథాస్థానమునకుఁ జేర్చఁగలరు. ఇట్టి మహాసాహసము ననుష్ఠించుటచేతనే, మహాసైన్యసమేతుఁడై మహారాజు మహాసింహాసనముతో స్వీకారమును ముట్టడించినను, బాదుషా ఖుర్రము పట్టుపడకుండ, నందందు మెలంగఁ గల్గిరి.

అన్యుల కగోచరమై, స్వర్గమువలె మహోజ్జ్వలమగు సౌందర్యాతిశయమై విరాజిల్లు నక్బరు సార్వభౌముని క్రీడామందిరమునకు నజీరసింహ్వాఁ డొక రేయి, జహాంగీరు సార్వభౌముఁ డొక రేయియును నెవ్వరికిఁ గానరాకుండఁ బోయిరో పాఠకులు గమనించియే యున్నారు. నేఁడు బాలికా వివాహము సహితి మందే జరుగుచున్నది! ముక్కోటి యప్సరోగణముగ నుండిన యానమందిరమున సంతతి సురక్షిత ప్రదేశ మింకొకటి యుండదుగదా.

వివాహ సన్నాహములఁ గాంచిన షాజాదా ఖుర్రము కేవలము విస్మయ పరవశుఁ డాయెను. అట్టి సర్వాంగసుందర ప్రదేశమున నట్టి సన్నాహముల వారెల్లు సమకూర్చిరో యూహింపఁజాలఁడాయెను. అత్యంత శోభాయమానముగ నలంకరింపఁబడిన యామందిరమున హైందవ వివాహమునకు వలయు సర్వసంభారములు సముచితముగ నమరియుండెను. చక్కని పీతాంబరముల ధరించి, బ్రహ్మజ్ఞానము నిజాననమున దాండవింప, నొక విప్రవరేణ్యుఁ డొక రత్నకంబళముపై సుఖాసీనుఁడై యుండెను. సకలాస్త్రశాస్త్రవిశారదుఁడును, గంభీరతరస్వాంతుఁడును నగు సలబతుఖాను, హైందవుని కనుఁగు వస్త్రాంబరముల ధరించి యాచెంత నిలుచుండెను. ఆతఁడు సిక్కుంపు హైందవుని వలెనే యుండెను. హాషీదా, మహమ్మదుజాను లిద్దరు గూడ హైందవులవలెనే, ఆసమయమునకు దగిన వస్త్రములు ధరించి, వలయు నుపచారముల నొనరించుటకు సంసిద్ధులై యుండిరి.

షాజాదా ఖుర్రము సహజముగ ననన్యసామాన్య సుందరాకారుఁడు.

అట్టి రాజకుమారుఁడు నేఁడు అగణిత చీనిచీనాంబరముల ధరించి అనర్ఘ్యమణి గణాలంకృతుఁడై, నవరత్నఖచిత చారుతర సువర్ణకిరీట ధారియై, కోటిసూర్యప్రభాభాసుఁడై, దుర్నిరీక్ష్యుండై వెలుఁగొందఁదొడం గెను. అతని నాఁటిదినమునఁగాంచు నలంతుభాగ్యసహిత మాతః యద్వితీయ వైభవ సముజ్జ్వలాకృతిఁగాంచి సంభ్రమాశ్చర్య స్వాంతుఁడాయెను.

వివాహసన్నాహములన్నియు బూర్తియాయెను. పెండ్లిపెద్ద యుచి టనే యుండెను.

పౌరోహితుఁడు సంసిద్ధుఁడైయుండెను. పరిచారకులు సదస్యులై చూచుచుండిరి కాని, వధువు మాత్రము కానరాకుండెను! వివిధా పూర్వాలంకారములఁ దాల్చియుండిన వరుఁడు తత్పాటుతో నటునటు బరికించి, శిలావిగ్రహములవలె మౌనము వహించియున్న సభాసదుల గాంచి, కోపోద్దీపితుండై "ఈకుటిలాత్ములు నన్నిగతాళిచేయుచున్నారా యేమి?" యని లోలోన ననుమానింప దొడంగెను.

అంతఁడా తెఱంగున డోలాయమానమానసుఁడై యుండ, కాఱుమే ఘముల చాటునుండి వెలువడు మెఱపుదీఁగలవలె, ననన్యసామాన్య రూపరేఖావైభవంబుల సొంపుమీఱు శతపత్త్రేక్షణ లిర్వురు సాక్షా త్కరించిరి. ఒక సుందరాంగి సన్యాసిని, రెండవది లూలియా! నిజ ప్రియాంగనంగాంచినంతనే, రాజకుమారుని హృదయము నావరించిన యాగ్రహానుమానములు పటాపంచలాయెను. అంతనాతఁడు సన్యాసినిపై దృష్టినిల్పి, తేఱిచూచి, విస్మయపరవశుఁడై, "ఏమీ! ఎవరిమె? హా! ఆపరిచారిక, జులేఖా కాదా! ఈయాకృతి దాల్పనేల! జులేఖా! నీవు—"

౨౨

సన్యాసినివలె గాషాయవస్త్రముల ధరించినను సముజ్జ్వల రూపవైభవ ములతో విరాజిల్లుచున్న జులేఖా మందస్మితవదనారవిందయై, రాజ

కుమారుని జూచి, దంతదీప్తులు నల్దిశలబర్వ నిట్లు పలికెను. "రాజకుమారా! ఈ తెఱంగున నంతరాయము కలిగింప సాహసించిన నన్ను మన్నింపుము. విషాదకంబగు నాపూర్వచారిత్రము నీవెఱుంగవు. సుమారు ఇరువది సంవత్సరముల దీర్ఘకాలము పలువెతల గుందుచు నూతగ మొనర్చిన యీ దీనురాలిని మన్నింపుము. రాజకుమారా! నీవొక్క విషయమును ముఖ్యముగ గమనింపుము. నీవు చేపట్టనున్న బాలికామణి యొక పరిచారిక కుమారిక యని యెఱుంగుము. నీవు లెస్సగావిచారించి, యభ్యంతరమున్న యెడల నప్పుడైన నిర్ణయింపుము. నీవు ఆగర్భశ్రీమంతుఁడవు —"

ఖుర్రము తత్తరపాటుతో జులేఖాను వారించి, యుద్రేకపూరిత హృదయుఁడై, యిట్లు తెలియఁబఱచెను. "ఏమంటివి! పరిచారికపట్టివా! నీవు వనితామణివనియు, మానవతీలలామవనియు, స్త్రీజాతికెల్ల గౌరవము దెచ్చిన దానవనియు నేనెఱుంగనా? నాభాగ్యరాసి నాహృదయ సామ్రాజ్యలక్ష్మియగు లూలియా పంచాశత్కాగర్భసంజాతయైన నేమి! క్రూరుఁడగు నరహంతకుని పుత్రికయైన నేమి! నేనాసర్వాంగసుందరాంగిని మనసార ప్రేమించితి. ఈ చంపకగంధిని బేగముమహాలునకు రాణిగ నొనరింతును. ఈత్రైలోక్యసుందరికి "తాజమహాల్" యను సార్థక నామ మొసంగి, మదీయ హృదయ సింహాసనమున నిలువ సమకట్టితి."

అంతనే, జులేఖా సుందరవదన మండలమున నపూర్వమందహాస ద్యుతులు తాండవించెను. "రాజకుమారా! నేనును నీకొక నామధేయ మొసంగెద గమనింపుము. నేటినుండియు నీవు ఖుర్రము రాకుమారుఁడవుగావు. "షాజహాను" సార్వభౌమాభిధేయుండవై, యఖిలజలధి వేలావలయిత మహీమండలము నాచంద్రార్కముఁ బాలింపుము!"

లేసినగవు దెచ్చికొని రాజకుమారుఁ డిట్లు బలుకాడెను. "అల్లీ! నేనట్టి యాశవిడనాడితి. నేనందులకై వగచువాఁడనుగాను. ఐనను,

నాప్రాణేశ్వరీ, లూలియా సార్వభౌమురాలు కాబోవునదిగదా, యని మాత్రము కరము విచారించితివి."

'రాజకుమారా! నీవట్లు తలంచరాదు. మేము మీకును నాశుభస్థులమై యున్నారము సుమా! అది యేమిగాదు. ఎన్నటికైన నీవు ధిల్లీసింహాసనము నారోహింతువని దృఢముగ విశ్వసించి యున్నారము."

ఉత్సాహోద్రేకపూరిత హృదయుడై రాజకుమారుడిట్లనెను. "కృపానిధియగు పరమేశ్వరు డనుకూలించుగాత! అది యట్లు సిద్ధించు నేని, నా రాజమహిషియొక్క విస్తృత కీర్తిచంద్రికలు దిగంతముల పర్యంతము నవిచ్ఛిన్నముగ, నవిరళముగ వ్యాపించునట్లు దివ్యభవనము నొండు నిర్మించెద. కాని, అట్టి విషయముల దలంచి సంతసించుట కిది సమయము కాదు. ప్రస్తుతకర్తవ్యము గమనింతము. లూలియా హైందవగర్భసంజాత, నాజననీ హైందవాంగనయే. పంచభూతముల సాక్షిగ వివాహమునకు బలికెద నమ్మినింపుము. లూలియా నేటి నుండియు, మదీయసహధర్మచారిణియై విరాజిల్లుగాత. ఆర్యులారా! ఆలసించుటకిది సమయముగాదు. వైవాహికకృత్యము సత్వరముజరిగింపుడు."

"ఆర్యా! నీవు నాతో నీప్రదేశమున నుండునంతకాలము నెట్టి యాపదయు సంభవింపనేరదు. నీకై మాప్రాణముల నర్పించుటకైన, సిద్ధముగ నున్నారము —"

"తల్లీ! నీ యౌదార్యము, నీయవ్యాజానురాగమును, నేనెఱుంగ నివా? నీకరుణాకటాక్షము చేగాదె, యేనింతకాలము జీవించియుంటి!"

"మహమ్మదీయకులాభరణా! నాముద్దులపట్టిని నీవు భార్యగాఁజేపట్టు చున్నావు. వివాహము కడుపవిత్రమైనది. ఆచంద్రార్కముగనిలువవలసినది. కాబట్టి, నీవు లూలియా పూర్వచారిత్రము సవిస్తరముగ నెఱుంగుట భావ్యము. ఎఱుంగకుండ వివాహమాడగడంగుట పాడికాదు."

"తల్లీ! లూలియావంశచారిత్రము వినుటకు నాకెంతమాత్రము

కుతూహలము లేదు. విన నవసరము లేదు. వినను, సెలవిత్తుము."

"రాజకుమారా! ఈ యాసన నలంకరింపుము. నే చెప్పబోవు యూదంత మొక్కింత దీర్ఘముగ నుండును. సావధానచిత్తులరై యాలకింప బ్రార్థించెదను."

అందఱు నాసీనులైరి. పలువిధములగు తీవ్రాలోచనలు చిత్తమును గలంచుచుండిన కారణమున హృదయము కంపింప, స్వరము కొంచెము తొట్రిల్ల, జులేఖా యిట్లు పలుకదొడంగెను.

"రాజకుమారా! గమనింపుము. నిజవిశాలఫాలభాగమున రజతకాంతులతో దళతళలాడు శిరోజములు వ్రేలాడు యీవృద్ధుండు ఈ పవిత్రచారిత్రుండు, యాధన్యగుణగరిష్ఠుండు, నాయనగారు. ఈ యన ఘుడు బంగాళా దేశమునందలి బర్ద్వాను రాష్ట్రమును పాలించుచుండెను. 'షేరుఆఫ్గను' అనువానిని బంగాళా దేశమును బరిపాలింప నక్బరు సార్వభౌముడు నియోగించిన విషయమును, మీ రెఱింగియే యుందురు. ఆరాజప్రతినిధి క్రూరుడై, నా ప్రాణేశ్వరుని వధించి, తన భార్యయగు మిహిరున్నిసాకు నన్నుం బరిచారికగా నొసంగెను. * ఆ మిహిర కాంతయే నేడు కాలప్రభావముచే, జహంగీరు సార్వభౌముని భార్యయగు నూర్జహానుగ బరిణమించి, ఈ విశాలసామ్రాజ్యమును నిరంకుశముగ శాసించుచున్నది. దయాహితుండగు నామాష్టుండు మమ్మెల్లర మతభ్రష్టులనొనరించె. పూర్వాచార పరాయణులగు నాయనగారట్టి యవమానభరంబును సైపజాలక, మనుమరాలగు బాలికూన సమేతుడై దేశాంతరగతుండాయెను. దాసినగు నేను నూర్జహానుతోం బాటు ఆగ్రానగరము ప్రవేశించితిని. రాజకుమారా! యథార్థము మఱుగు పెట్టరాదు. మహారాణి నన్ను దాసినని నిరసింపక, యనుంగు నెచ్చెలివలె విశేషగౌరవాభిమానములతో జూడదొడంగెను. కాని

* ప్రథమ సంపుటము నందలి ౧౨౨, ౧౨౩ పుటల చూడుడు.

ఏనాఁడు యౌవనారంభమునఁదు [illegible] తెలుంగున [illegible], [illegible] కనిపించినట్టి [illegible] మేము [illegible] సంకల్పించి యుంటిమి. నాఁటనుండె, [illegible] చున్నది! కృతకృత్యులమగుటకే, నేఁటి వఱ కీజీవము [illegible] యున్నారము."

జులేఖా యిఁకఁ జెప్పఁజాలకపోయెను. సుకంత [illegible] దండవ్యాఖ్యాన మానసయుగ్మ [illegible] దము [illegible] విషాద రోషములు భరింపఁజాలక, [illegible] గాంతయై రోషహారు తాష్టిస్థయై, శీఘ్రముగ [illegible] విడి, క్రోధాతిరేకంబున సుందర వదనారవింద [illegible] [illegible] తరళ నయనములందు [illegible] క్రోధాగ్ని కణములు గురిపించు, నామె మరల నిట్లు చెప్పఁదొడఁగెను. "రాజ కుమారా! మదీయ హృదయాంతర ప్రదేశము జొచ్చి పరికించినచో నా పరివేదన గుర్తింపఁగలవు. [illegible] [illegible] భగ్గున మండుచున్నది. నా హృత్ఫలకమున "పగసాధింపుము, సైరింపకుము!" అని లిఖింపఁబడి యున్నది. [illegible] [illegible] నిరంతరము మాఱు మ్రోగుచున్నది. మన్మనోరథము సిద్ధించినఁ గాని దుర్భర క్రోధాగ్ని జ్వాలలు చల్లార నేరవు; ఈ హృదయమునకు శాంతి యలవడ నేరదు. ఆర్యా! నేనిట్లు లాడుచుంటి [illegible] [illegible]; అన్యథా తలంపకుము. స్వార్థపంకకళంకిత చిత్తనై న్యాయమార్గము లేదని మాత్రము ఎఱుంగుము. అట్టాది విఘ్యకర్త ధర్మమని భావించి, పగబూని యున్న దానను. ఇఁకఁ గథాంశముఁ జింతింపుము. మమ్మింత కారించిన దురాత్మునకు — షేరుఆఫ్గనునకు ధర్మస్వరూపుఁడగు బరమాత్ముఁడు తగిన శిక్ష విధించెను. వానిని హంతకులు దారుణముగ వధించిరి. వాని యర్ధాంగిని బలిమిమై కొంపోయిరి. ఆపాతకమున కాశిక్ష చాలును. కాని, మదీయ పవిత్ర వంశమునకు

దుర్భరసంతాప మొదవఁజేసిన యా జహంగీరుని భార్య సర్వాధికార సమన్వితయై, యుత్కృష్టవైభవాడంబరాసక్తయై యీ విశాలధరణీ సామ్రాజ్యమును నిర్వంకగఁ బాలించుచున్నది! నేనో? దైవసమానుఁడగు పతిఁ గోల్పోతి: కూఁతురుపట్టి నెడఁబాసితి: మతమును వదలితి: తుదకు, స్వచ్ఛందజీవిత జనితామితానంద సౌఖ్యము సహితము గోల్పోయి దాసినైతి. తగు ప్రతీకార మొనరించినగాని, సహించుట యెట్లు! అనాఁడే, యిట్టి ప్రతినబూనితి. "నా కూఁతురుపట్టి లూలియా సార్వభౌమురాలు కావలయు; ఈ నూర్జహానువలె వైభవాధికార సమన్వితయై, వెలుఁగవలయు; అంతేగాదు, ఈ నూర్జహాను మదీయ పుత్రికారత్నముయొక్క చరణదాసియై మెలఁగవలయు." రాజకుమారా! ఇరువది సంవత్సరములు కావచ్చినవి. నేనింతకాలము నెట్టులో జీవయాత్ర సలిపియుంటిని. నేను సఫలమనోరథనగు సుముహూర్తము నేఁడే తెంచినది. నా ముద్దులపట్టి లూలియా 'తాజమహాల్' కానున్నది. పతినే దైవమని విశ్వసించి సేవించిన పతివ్రత పలుకు పలుకులు వ్యర్థము గానేరవు. మన్మనోరథమునకు గోచరించు విషయ మెఱింగింతు గమనింపుము. పది దినములలో నీవు భార్యాసమేతుఁడవై తప్పక ఢిల్లీసామ్రాజ్య సింహాసనము నలంకరింతువు.'

జులేఖా హృదయము ముప్పొంగెను. ఆ మహాదృశ్యమే గోచరించుచుండుటచే నామె సంతోషపారవశ్యమున మైమఱచి తీవ్రస్వరంబున మగుడ నిట్లుపలికెను. "అప్పుడు నూర్జహాను నా లూలియా చరణపద్మములపై వ్రాలి, దీనాతిదీనవదనయై, తగు భరణము దయచేయుమని ప్రార్థించును."

తల్లిని వారించి లూలియా రయంబున నిట్లనెను. "జననీ! నీవట్టు లాడరాదు. నేనట్టి యకార్యమొనరింపఁజాలను. తల్లివలె నామెను విశేష గౌరవాభిమానములతో సేవింతును. ఆమె ప్రేమకుఁ

ఛాత్రురాలనై ధన్యతఁ గాంచెదను."

లూలిజా యిట్లు పలికినంతనే యానందపరవశుఁడై, దిగ్గున లేచి షాజాదా ఖుర్రమిట్లనెను. "తాజమహల్! నీ యౌదార్యము కడుంగడు శ్లాఘనీయము, అనన్యసామాన్యము! నా స్వభాగ్యమురాలవు నకేతిగాను!'

ఆనంద బాష్పబిందు సందోహము లానేత్రయుగళములనుండి జలజల వ్రాల, హృదయము ముక్కలంత కదలింప, స్వరము గద్గదము తొట్రిల, సహానుభూతి మధురస్వరంబున జులేఖా యిట్లు పలికెను. "కుమారీ! నీ పలుకులెంతయు నసంజసముగ నున్నవి. నా కింక రాజకీయము లతోఁ బనిలేదు. నే నింక మొగలాయి బేగములవలె ప్రవే శింపఁజాలను. ఏకాంతమున పరమాత్మునిపై మనస్సు నిల్పి, యెప్పటివలె ప్రశాంతచిత్తనై, జీవయాత్ర ముగించెద. తల్లీ! అన్యు లకు దుస్సాధ్యములగు గౌరవాభిమానములతో, సోదరీ వాత్సల్య ముతో నన్నుఁ జూచి గౌరవించిన నూర్జహాను నట్టులాడరాదు. అట్టిది కృతఘ్నుల లక్షణము. ఉద్రేకముచే నాడిన పలుకులకై నట్టులంటినేగాని వేఱొండు లేదు. తల్లీ! నన్ను విశ్వసించు కాల మాసన్నమైనది. నీవు ఢిల్లీ సామ్రాజ్యసింహాసనము నలంకరించినపిదప, మరల నిన్నుఁ గాంచెద. అప్పుడు నూర్జహానుయొక్క పాదాంభోరుహములపై వ్రాలి వేయి సారులు క్షమింప వేడెద."

ఈతెఱంగున జులేఖా తన హృదయమును వెలిబుచ్చ, నెల్లరు చైతన్య విహీనులై మిన్నకుండిరి. షాజాదా ఖుర్రమ్ డెట్టకేల కిట్టులు వాక్రుచ్చెను. "తల్లీ! నీసద్గుణముల వర్ణించుటకు వేయినోళ్లైనను జాలవు! యశోభరితమగు పవిత్ర హైందవ వంశమున నుదయించి, సర్వ సద్గుణ విరాజితుఁడగు భూమీశుని యింట మెట్టి నాటితేసి శాంతి శూరుని యర్ధాంగివైన పూతచారిత్రవు. నీవు మహోత్కృష్టమగు ప్రతిన దాల్చియుంటివి. తల్లీ! పరమసాధ్వీమతల్లీ! నీ వచన మమోఘము: మదీయ జీవాధారమగు మనోరథము సిద్ధించునని యాశీర్వ

దీవింపుము: నీహరిభక్తి బీగము మహాజనంబు రాణివై యఖండ వైభవముతో విరాజిల్లునటు దీవించుము!”

జులేఖా — “ఆర్యా! పతియే దైవమని విశ్వసించు హైందవాంగన వచనము లమోఘములు. కావున, నీవన్యథా తలంపరాదు.”

షాజాదా — “తల్లీ! ధన్యుడనైతి. ఈ హమీదా యెవ్వరో, ఈమె పూర్వచరిత్ర మెట్టిదో యెఱుంగ —”

జులేఖా — “ఆర్యా! ఈమె నేటినుండియు హమీదా కాదు. ఈమె పూర్వచరిత్రము నీవు తప్పక వినవలయును. ఈ హమీదాయే యీనగరమున గంగమ్మ యను నామము ధరించి, తమలపాకుల యంగడి స్థాపించి విశేషఖ్యాతి గాంచెను. రాజకుమారా! యథార్థ మెఱుంగక గోటకుమ, ఈమె హమీదా కాదుగదా? గంగమ్మయైనను గాదు! నా పుట్టినప్పటినుండి శ్యామకు దాదియై, మమ్ము చిరకాల మపారభక్తివిశ్వాసములతో సేవించినది. లూలియా యభ్యుదయమునకు ముఖ్యముగ నేను కారణభూతురాలనైతిగాని, ఈమెయే నిక్కంపుతల్లి యని చెప్పవలెను. ఈమెను “శ్యామలాంబ” యని పిలుచుచుంటిమి.”

షాజాదా — “దైవ మనుకూలించునేని ఈహమీదాకు —”

“రాజకుమారా! ఇక హమీదా యనవలదు.”

“ఈ శ్యామలాంబకు దగు బహుమాన మొసంగెద.”

“రాజకుమారా! ఈ బెహారీచారనే యీమె భర్త. ఈతడు పుట్టిననాటి, నాయింటనే పెరిగి మమ్ముం గడుభక్తివిశ్వాసములతో సేవించియుండెను. అఖండసామ్రాజ్యపదవిచ్యుతులైన పాండవులను శ్రీకృష్ణునివలె, మమ్మీతం డుద్ధరించెననుట యతిశయోక్తి కానేరదు. ఇమ్మహాశయుని సాహాయ్యము చేగాదె, ఈస్వామిభక్తిపరాయణుని యప్రతిహతాద్భుతశక్తిసామర్థ్యములచేగాదె, మాకార్యములెల్ల నీతెఱంగున సఫలమాయెను! ఈతడు సాహాయ్య మొనరింపకుండిన, నాకూర్మి

వట్టిని నీకర్పింపఁజాలుదునా! రాజా! క్షమింపుము. ఈతఁడే మహమ్మదు జాన్; మసీదున సంచరించు మాల్వియు గూడ నితఁడే యని యెఱుఁగుము.

షాజహాన్ సంతుష్టాంతరంగుఁడై, మందస్మిత వదనారవిందుఁడై యిట్లనెను. "తల్లీ! మహమ్మదుజాన్ బెహారీ లిద్దరు నొక్క వ్యక్తియే యని యిపుడు మాత్రము నెఱుంగనైతి. ఈతని విద్యా ప్రభావము నెఱుంగుదుఁగదా! కాన, నేను సామ్రాజ్యభారము వహించు నంతనే, యీతనిఁ బందీకృత్యుం ... జేర్చి దర్బారునం దుచితా సన మొసంగఁదలఁచుకొనని వాంఛించితి. కాని, అట్లుకాదు. ఇట్టి మహా నీయుని నా వజీరుఁ గావించెదను."

బెహారీ కరములు మోడ్చి సవినయముగ నిట్లు పలికెను. "మహా రాజా! క్షమింపుము. గార్దభమువలెఁ జక్కగ నోండ్రపెట్టఁగలను. కాని, దుష్కరమగు వజీరు పనిమాత్రము చేయఁజాలను."

తోడనే, యాసభాసదులందఱు పకపకనవ్విరి. రాజ్యపదభ్రష్టుఁడైన వృద్ధుఁడంత వారిని వారించి యిట్లు పలికెను. "సుముహూర్తమాసన్నమైనది. ఇఁక గాలయాపన మొనరింపక కార్యమునకు గడంగవలయు."

తోడనే వివాహము హైందవసాంప్రదాయసిద్ధముగఁ బ్రారంభమాయెను. ఆమ్మహాకార్యము పూర్తియైనపిమ్మట, షాజహాను నుద్దేశించి వృద్ధుఁడిట్లనెను. "మహారాజా! మా హైందవాచారానుగుణముగ నీశుభకార్యము సంతోషదాయకముగ సమాప్తమైనది. మఱియొక ముఖ్యాంశము మఱువరాదు. లూలిమా యెన్నఁడైన సార్వభౌమురాలగుననియే దృఢముగ విశ్వసింతును. అట్టితఱి నీవైపులు ఈ వివాహము నామోదింపరు. నీవు మహమ్మదీయుఁడవైన కారణమున, వివాహము మహమ్మదీయ సాంప్రదాయసిద్ధముగ గూడ జరిగించుదుమేని, నీవైపులిఁక నోరెత్తఁజాలరు. కావున అందులకు వలయు సన్నాహములుగూడ నాయత్తపఱచియే యున్నాము.

షాజాదా — "ప్రియసఖ్యా! చాలా సంతోషించితిని. నీవు సహితము మా సంతోషమున [illegible] ఎంతో సౌభాగ్యము!"

తత్ప్రభావమున [illegible] సర్వ [illegible] లోనరించుకొని, వారి రాజ్యమునకై మహారాష్ట్ర [illegible] వరి వృత్తాంతై వధూవరులు [illegible], [illegible] సా[illegible] గణముగ కూడ వివాహము జరిగెను. [illegible] లానామధేయములు [illegible] "రాజకుమారి" "షాహజాను" అను నవీనదివ్య నామాక్షరముల నా ముహూర్తమున లిఖించిరి. తలపెట్టిన మహోత్సవ మా తెల్లవారువరకు [illegible] జరిగెను. ఆ ప్రవేశమున నిక నిలువబోట క్షేమకరము కాదని యెంచి, సూర్యోదయము కాకుండగనే వధూవరు లిద్దరు [illegible] ప్రయాణ మొనరింపవలయు ననియు, వారికి మార్గ[illegible]ము, [illegible]నైన బెహారీ వెంబడింప వలయుననియు నిశ్చయించిరి. [illegible] సురక్షితముగాఁ జేరిన సమాచారము తెలియవచ్చు * [illegible], నామె మామగారును, శ్యామలాంబయు నచ్చటనే యుండి, తదనంతరము వారుకూడ నా నగరమున కేగవలయునని [illegible] నేర్పఱచికొనిరి.

కావున, వైవాహిక కార్యము ముగిసిన తనే, ప్రయాణసన్నాహము లొనరింపఁగడంగిరి. రాజదంపతులు సురక్షితముగా నుదయపురముఁ బ్రవేశింతురుగాత!

౨౩

సుందరతరంబులగు నా[illegible]పవళీప[illegible]క్తు [illegible]బరము నంటియున్నవి. స్వర్గమునకు గట్టిన సోపానపంక్తులవలె గనుపించుచుండ నలరారు నాగిరిరాజములు, [illegible] వృక్షరాజముల

* జాలేఖాయొక్క తొంటి హైందవ నామధేయము.

[illegible]మున్నవై, [illegible] స్థానములకు నిలయ
ములై విరాజిల్లును. [illegible]
[illegible]మై, [illegible] నిండియుం
[illegible] రాజప్రాసాదా [illegible] నే
సుప్రసిద్ధ [illegible] మోహ[illegible] చేరగలను.
[illegible]మార్గమునం [illegible] అశోక [illegible]
కలకల [illegible] తత్ప్రాంతమున
కెల్ల నయ్యాడె [illegible] స్త్రీ[illegible] కుండల
బూని, శిరమున కై [illegible] చుండెడి [illegible]
[illegible]త్రై [illegible] వొనరించు [illegible] గ్రో[illegible] దెం
చిరి. పశువులును [illegible] నంగంగా [illegible] చుండెరి.
కాని, నేడేలకో [illegible] సంకా[illegible]
మాఱిపోయుండెను. [illegible] నృపరాజము
సింహద్వార [illegible] భైరవి భైరవులు సుఖాసీనులై
యుండిరి. వారిని [illegible]లై
[illegible]ముగాంగి, వారిని [illegible] వీక్షింపగడంగెను.
భైరవుని ప్రాయము [illegible]మై [illegible]. భైరవి ప్రాయము
వసునారేండ్లుండును. [illegible] పసిడి [illegible]ముపలె గడుశోభా
[illegible]ముగ [illegible] సంతోషము బూందినదియై
యుండెను. నవప్రభ[illegible] భాసించు నా పుణ్యాత్ముల [illegible]
యొకవింత [illegible]మునంగెను. [illegible] సముజ్జ్వలరూప లావణ్యముల
వారెన్నడు కాంచియుండుంగని కారణమున నిట్లు భాషించు కొన
దొడంగిరి. "ఈ యనఘులం గాంచిన తల్లిదండ్రు లెవ్వరైనను,
ధన్యులు! ఆహా! ఈ [illegible]ము, ఈచందనము, ఈమార్దవము, ఈకళ
కాంతులను మన మింతకు[illegible] దెన్నడైనం గాంచి యుంటిమే!

వీరి దాక్షిణ్యమున. నా నమ్మకము ధన్యమైనది. నాకేమి కొదువ నేల! ఈ రాజస్థానమంతయు పవిత్రమైనదని చెప్పవచ్చును. అయ్యలారా! వీరు సామాన్యమానవమాత్రులని భ్రమపడకుఁడు. మానవులు చొరరాని హిమాచల శృంగమున విహరించు భైరవులే, నేఁడు మన భాగ్యవశమున నిచ్చట సాక్షాత్కరించిరి."

ఆ వ్యక్తు లిద్దఱు వ్యాఘ్రచర్మములు ధరించియుండిరి. మహాపురుషులకు భయభ్రాంతులు గొలుపు త్రిశూలము భైరవుని చెంత నుండెను. కాషాయము ధరించిన వారి శిష్యుఁ డొకఁడు, చెంతనుండిన సర్వులతో రొట్టెలు తయారు చేయుచుండెను. అంత, భక్తితత్పరులై కొందఱును, కౌతూహలాధీనమానసులై కొందఱును, వారిని క్రమముగ సమీపించిరి. అందుఁ గొందఱు దండప్రణామములు భక్తిపూర్వకముగా నాచరించి కామూఁకల నొసంగుఁడనియు, పుత్రభిక్ష దయచేయుఁడనియు, దీవన లొసంగుఁడనియు, మనసార మే మొసంగు నీ తృణముఁ బరిగ్రహింపుఁడనియు వారిని బ్రార్థింపఁ దొడంగిరి. కాని, ఆ భైరవీభైరవు లిద్దఱు నిమీలితనేత్రులై, ధ్యానైకతత్పరులై, చైతన్య విహీనులై యుండుటచే వారందఱు విఫలమనోరథులైరి.

అంతలో రొట్టెలు తయారాయెను. తోడనే శిష్యుఁడు జనుల నుద్దేశించి, పార్వతీ పరమేశ్వరులు భోజన మారగించు సమయము మాయెఁ గాన, నిఁక బోవలయునని సంజ్ఞాపూర్వకముగాఁ దెలియఁ బలికెను. ఆతని యభిప్రాయమును గుర్తించి వారందఱు వెంటనే దవ్వున కరిగిరి. కాని తదభిప్రాయము గుర్తింపనేరక కొందఱట నిలువ, నాతఁడు డుగ్రుఁడై, చెంతనుండిన ఖడ్గముఁబూని, హుమ్మని హుంకరించి వారిపై నుఱుకునటు లభినయించుటచే, వారందఱు భయభ్రాంతులై రయమునఁ బలాయన మొనరించిరి.

జనసమూహ మీ తెఱంగున దొలంగి నంతనే, సంయమీం

ద్రుఁడు కనుదమ్ములు విప్పి, పకపక నవ్వి యిట్టు లనెను. "ఆహా! సామ్రాజ్యాధిపత్య మెంత కష్టసాధ్యము! ఈ ప్రాణముల నిలిపికొను టకై, యెన్ని పడరాని పాట్లు పడితిని! ఒక్కనెల దినములలో నెన్ని వేషములు వైచితిని! ఎన్ని యాకృతులు దాల్చితిని!"

"దేవా! ప్రమాదము నతిక్రమించి సురక్షిత ప్రదేశము జొచ్చితి మేని, మీ ప్రయాసము లన్నియు గట్టెక్కును" అని యా వనితా రత్నము బదులాడెను.

"ఇమ్‌తియాజ్‌మహల్" యని సంబోధించి, రాజకుమారుం డేదియో చెప్పబోవ, నాతని వారించి లూలియా యిట్లులనెను. "ప్రాణేశ్వరా! నేను మీకెల్లపుడు లూలియానే యనుమాత్రమే గణింపుము."

బహారీ — "నిన్ను మేము 'లూలియా' యనియే, యెల్లకాలము పిలుతుము సుమా!"

ఆ భైరవీభైరవులు లూలియా షాజాదాలే యనియు, శిష్యుఁడు బెహారీ యనియు పాఠకులు మునుపుగనే గుర్తించియుందురు. బెహారీ యొసంగిన రొట్టె నారగించుచు, రాజకుమారుఁ డిట్టు లనెను. "ప్రేయసీ! నీకై సామ్రాజ్యాధిపత్యము వహింప నిశ్చయించితి. నిక్క మెంతేఁ గించెద. పేదకు పెన్నిధి చందమున నీవు నా భాగ్యవశమున గోచరించితివి. లేదేని నేను ఫకీరునై భిక్షాటన మొనరించుచుండెడి వాఁడను సుమా! ఈ భైరవాకృతి దాల్చుట మనశత్రువుల కన్నుఁ ద్రాముటకే యైనను నాకెంతయు నానందదాయకముగ నున్నది గదా. ఇట్లుగాక నిజముగ ఫకీరునై యుండినచో, మఱెంత సంతోషదాయకముగా నుండునో! నీవు నాయొద్దనుండ నా ఢిల్లీ సామ్రాజ్యమునే గాదు, ఈ విశ్వమయ ప్రపంచాధిపత్యమునైన తృణప్రాయముగ గణింతును!"

"ప్రాణేశ్వరా! నీవు నాచెంతనుండ నాకు వేఱు సామ్రాజ్యమేల!

నాకిదియే రాజ్యము, సామ్రాజ్యము, స్వర్గము ప్రాణనాథా! నీవన్యథా చింతింపకుము."

"హా! ప్రాణేశ్వరీ! నా కారణమున నీవెట్టి యిడుమల పాలైతివి! నీ వీకఠినాహారము నెట్లారగించెదవు!"

"ప్రాణేశ్వరా! సుప్రసిద్ధ మేవారు వంశపురక్తము మీనాళములు ప్రవహించుచుండ నిట్టి దీనాలాపము లాడదగునా? క్షత్రియాన్వయమున కెల్ల వన్నె దెచ్చిన యింతటి యశోవిశాలుడు, రాణాప్రతాప సింహుడు భార్యాసమేతుండై దుర్గమారణ్యభూములనే, సకలసౌఖ్య ప్రదమగు స్వచ్ఛందజీవన మొనరించెనని యెఱుగవా? ఆర్యవర్యా! నాకీ జీవనమింతయు నానందదాయకమై యున్నది సుమా!"

తన యాలి గుణాతిశయంబున కెంతయు మనంబున నలరి, రాజకుమారుడు పరవశుడై తామున్నది బహిరంగప్రదేశమనియు, తాము ధరించినది ప్రచ్ఛన్నరూప మనియు మఱచి, యామె యిందు ముఖమున జేరదీసి గాఢాలింగన మొనరించి, నిద్దంపు చెక్కుటద్దముల ముద్దాడెను. చెంతనున్న బహారీ, చేయునదిలేక, కండ్లు మూసికొన రాజకుమారుడిట్లనెను. "సుందరీ! సర్వసద్గుణ సంశోభితురాల వగు నీవీ శిల్పసింహాసనమునకే గాదు. ఈ విశాలధరణీసింహాసనము సహితమలంకరింప దగియున్నావు!"

అట్టి సంభాషణ లొనరించుచు వారు భోజనమారగించిరి. శాత్రవుల మోసగించుటయం దసమానపాండిత్యముగల బహారీ సాహాయ్యముచే, నెట్టి యవాంతరము కలుగకుండ రాజదంపతులు మేవారు రాజ్యము సమీపించిరి. అంతమాత్రమున వా రపాయమునుండి పూర్తిగ దొలంగిరని భావింపరాదు. నూర్జహానుయొక్క గూఢచారి తమ వెన్నంటియుండుననియే, వారు లోలోన దల్లడిల్లుచుండిరి. మేవారు చేరువఱకు సంతసింపరాదని వా రెఱింగియుండిరి. వారు

మేవారు జేరుటకుంబూర్వమే, వారి రాకనుగూర్చి మహారాణా కర్ణసిం గున కెట్టులైన నెఱింగింతునని సర్వాంబుజరి (జులేఖా) వారితో జెప్పియుండెను. తద్వృత్తాంతము నెఱింగిన మహారాణా తానే ముందుగా నరుదెంచి తమకు స్వాగత మొసంగుననియు, లేదేని, గౌరవసూచకముగా నొక సైన్యవిభాగము నైన బంపుననియు విశ్వ సించి, షాజహాను నిరీక్షించుచుండెను. ఒక్కింత ప్రమాదమునకోర్చి మేవారు రాజ్యము ప్రవేశించినచో, నెట్టి ప్రమాదమైన సంభవింప నేరదు. అతిథిపూజా తత్పరులగు పవిత్రరజపుత్ర వంశోద్భవులు సార్వ భౌము నైన సరకుంజేయక, తమ ప్రాణముల నర్పించియైన, దమ యతి థులను సంరక్షింతురు. కావున, నిద్రాహారముల నంతగ సరకుగొనక మేవారు సత్వరము చేరవలయుననియే, రాజదంపతులు వమకట్టిరి. కాని, శరీరకమును సమోపేకలయగు లూలియాః మార్గాయాసమున గడు బడలియుండుటచే వారి నచట బెహారీ నిలిపెను.

కాని, భోజనానంతరము లూలియా వృథావ్యాలచిత్తయై, యిట్టు లనెను. "ఓయీ! బెహారీ! సార్వభౌముని గూఢచారి యీ సమీపముననే యున్నాడని నామనము బెగడొందుచున్నది. నీవేమందువు!"

"తల్లీ! నీ వకారణముగా భీతిల్లవలదు. మన కెట్టి యుపాయము రానేరదు. ఒకరు, ఇద్దరు, ముగ్గురు నల్వురే తెంచినను, ప్రాణములతో దిరుగం బోజాలరు. మన దరిజేర సాహసించు చెనటులను దోనకాయల వలె నఱికివేతునా! చీమలవలె రాసిరాసి చంపివేతునా! పక్షులవలె—"

ఆ తెఱంగున వదరుచుండిన బెహారీ హఠాత్తుగ నాగి, యాలోచ నాయత్తచిత్తుండై గద్గదస్వరంబున నిట్టులనెను. "తల్లీ! నీయను మానము నిజమగునట్లున్నది!"

తోడనే రాజదంపతులు ప్రకంపిత హృదయులై దిగ్గున లేచి "బెహారీ! ఏమి ప్రమాదము! పాదుషావారి గూఢచారులా! బదులాడ

వేషా... అని తత్తరపాటుతో ప్రశ్నించిరి. కాని, అగోచరాధీన మానసులైయున్న బెహరీ వారి తొట్రుపాటు నించుకంతయు గమనించక "వినుము, వినుము!" అని మాత్రము బదులాడి మిన్నకుండెను.

౨౮

రాజదంపతు లెంత శ్రద్ధాయుక్తులైయున్నను, నేమియు శ్రవణగోచరము గాకుండెను. కొమ్ముగాంచి సంభ్రమాకులచిత్తులై దవ్వున గిచకిచలాడు జనసమూహ కోలాహలము మాత్ర మొక్కింత వినవాయెను.

"బెహరీ దాదా! నీ వాలించిన నవ్వడి యెద్ది?" యని లూలియా ప్రశ్నించెను.

"అదిగో, గమనింపుడు!" అని బెహరీ బదులాడెను.

బెహరీ దీర్ఘశ్రవణ విద్యాపారీణుఁడగుటచేఁ దాము వినరాని శబ్దమెద్దియో యాతని శ్రవణపుటములు సోకియుండునని దంపతులూహించి మిన్నకుండిరి. బెహరీమాత్రము ధ్యానైక తత్పరుఁడై, చైతన్యవిహీనుఁడై, తనలో నాలోచింపఁదొడంగెను. రాజదంపతులును ఏమియు తెలియంగని కారణమున మౌనమువహించియుండిరి.

అంతట బెహరీ తటాలున "దులారీ!" యని యఱచెను.

"దులారియా! అదియేమి!" అని తత్తరపాటుతో లూలియా ప్రశ్నించెను.

"తల్లీ! దులారియే వెఱచు నవసరములేదు." అని పలికి బెహరీ మరల ధ్యానైకచిత్తుఁడాయెను. దులారీ మాత్రము వారికి గోచరింపలేదు. దీర్ఘశ్రవణ శక్తియుతుఁడగు బెహరీ కెద్దియో వినిపించియుండునని వారు భావించిరి.

"అమ్మా! మన శ్రేయోభిలాషిణియగు సాజ్జనని మన కీయపాయము రాకుండ కనిపెట్టుటకై దులారీని నియోగించినది. విషయము గమ

నిలవ, నామె పాదుషావారి గూఢచారుల గాంచియుండుననని భావింప నగును.' అని లూలియా నిజ్కు నాథునితో బలికెను.

ఆసమయముననే "గవాజ్జాన్" యని బెహారీ పలికెను.

రాజ — "వాడెవడు!"

బెహారీ — "వాడా! ఆ ఛటాలుని గురించి సవిస్తరముగ నాలోచించుట కిది యదనుగాదు. వాడు నూర్జహానుయొక్క గూఢచారి యని మాత్రమె మెఱుంగుదుము."

"ఎవ్వడైననేమి! ఒక్కనికై మనము భీతిల్లనేల!"

"మహారాజా! గవాజ్జాను ఏకాకియై వచ్చు బుద్ధిహీనుడు కాడు. మన యునికి యెవ్వరెఱుంగరని యుప్పొంగితిమి. కాని, ఈరక్కసి ముండకొడుకు కట్టులో కనిపెట్టియున్నాడు. వీడు తన పరివారము తోడనె యుతెంచియుండును."

"అల్పసంఖ్యాకులైనచో మనము వెఱువ నవసరములేదు. అస్మ త్ప్రతాపవహ్నికింధనములై భస్మమగుదురుగాక!"

"రాజా! నీవట్లు లాఘవముగా బలుకవలదు. వైరులు మనల జుట్టియుండురని నాకు స్పురించుచున్నది."

"అట్లైన మనకు గర్తవ్యమేమి!" యని యా భీతహారిణేక్షణ తత్తరపాటుతో బ్రశ్నించెను.

బెహారీ సహితము మొక్కింత చలించెను. కాని, యంతలో ధైర్య మూని యిట్టులనెను. "భయపడ నవసరము లేదు. ప్రతిక్రియ కలదు. కాని, మీరు శీఘ్రముగ లెండు, లెండు."

ఆ సమయమున దవ్వుననున్న దులారీ యిట్టు లఱచుచుండెను. "ఆహా! మీరెట్టి హైందవులు! ఎట్టి రసపుత్రులు! అటుచూడుడు. నేడు మనభాగ్యవశమున సాక్షాత్కరించిన జగజ్జనని, జగదీశ్వరుడగు ప్రాణేశ్వరునితో బాటు, భోజన మారగించుచుండ, ఏ ఫకీరుని,

ఈమ్లేచ్ఛుని నిను పోనిచ్చుట హానికరమే? అనుమానితులు వీని మోము గాంచినచో నెంత భయపడుదురో? కాన మన దేశమున కెంత యనర్థము వాటిల్లునో, మీరు గుర్తింపకున్నారు. భద్రము!"

మొగలాయీ పరిపాలనా కాలమున ఫకీరులు హైందవులకు గూడ గౌరవనీయులై యుండుటచే నారంగకట ఫకీరు నుద్దేశించి సగౌరవముగ నిట్లు పలికిరి. "తాపసోత్తమా! క్షమింపుడు. అటు పోవలదు. ఈమార్గము ననుసరింపుడు"

ఫకీరు క్రోధవివశుడై యిట్లనెను. "దాక్షిణ్యాలకు కాఫరులా, నాకు జెప్పనారు? పొండు! నేనెవ్వరో మీరెరుంగరా? పొండు!"

దులాలీ — "నీ వెవ్వడవైననేమి, మహమ్మదీయుడవు కావా?"

"సెబాస్! చక్కగా వచించితివి. అయ్యా! భద్రము! నీవటు పోరాదు." అని వారందరు నేకగ్రీవముగ పలికిరి.

"ఈబెండెలతో జావమోదగలము: జాగ్రత్త!" యని స్త్రీలఱచిరి. తోడనే, చంద్రుని గాంచు పారావారమువలె నారసపుత్రజన సమూహ మంతయు కోపావేశమున ఘూర్ణిల్ల జొచ్చెను. అంత, జలధరము నుండి వెలువడు భయంకరధ్వానములవలె "కొట్టుడు! తన్నుడు! మట్టుడు" అను కేకలు బయల్వెడలెను. ఆ కోలాహలము మధ్య "జేయ్ శంకర్!" యని దులాలీ గర్జించెను.

అప్పుడు బెహారీచారను సంతుష్టాంతరంగుడై యిట్లనెను. "అమ్మయ్య! గట్టెక్కితిమి. ఈ దెబ్బతో నాపై కాను గవాక్షాను తప్పించుకొనును. రెండుగంటలలో మనము మేవారు చేరగలము!"

అతడిట్లు పలికినంతనే, జొట్టుకున్న పర్వతముపైనుండి యొక యీల హఠాత్తుగ కర్ణకఠోరముగ వినవచ్చెను. తోడనే నలుదిశలనుండియు "దీన్, దీన్" అను భయంకరనినాదములు చెవులవరునట్లు బయల్వెడలెను.

"బెహారీ! శత్రుసైన్యములు నాలుగు దావానలజ్వాలలవలె ప్రవిస్త రిల్లి. ఇక నా [illegible] మొదలించిన [illegible] మదీయ [illegible] అ[illegible] కుమారుడు వలె, [illegible] క్రోధావేశ [illegible] ధురంధరుడై [illegible] లూలినా సహితము [illegible] వధింపఁబోవు భైరవివలె [illegible] రాలాయెను. అసదృశ పరాక్రమ [illegible] సముజ్జ్వలయై యుద్ధింపు భైరవీదేవివలె విరాజిల్లు లూలిబాలను గాంచి రాజకుమారుడు సహిత మత్యంతాశ్చర్యవ్యాకులుఁడాయెను. అతఁ డిట్లనెను. "శిరీషకుసుమకోమలీ! నీ కీ రణరంగమేల? కదనమేల? నన్ను బట్టుటకుగదా వీరింత [illegible] ముదిరించుచున్నారు! ప్రేయసీ! నేను వారికి వశమాయెద. నీవు సురక్షితముగా నుండవలెను."

పౌరుషపుంద[illegible] మానసయై [illegible] భుజంగాంగనవలె వేడినిట్టూర్పు విడిచి లూలియా యిట్లనెను. "ఆర్యపుత్రా! నీవు నా నైజ మరయఁజాలకుంట కడుంగడు శోచనీయము. నీవులేని తనువేల! జన్మమేల! అడవిగాచు వెన్నెలవలె వ్యర్థముగదా! ప్రాణేశ్వరా! నీ వట్టి వృథాలాపంబులాడరాదు. [illegible] సామ్రాజ్యాధిపత్యము వహింపుదము. లేదేని, రణరంగమున మ్రగ్గి, వీరస్వర్గ సౌఖ్యము [illegible]. [illegible]! [illegible]!"

"సుందరీ! నీపలుకులు [illegible]. కాని నీవు [illegible]."

"ఆర్యా! అబలనని భ్రమింపకుము. బెహారీ కరుణాకటాక్షముచే సంగ్రామ విద్యాకౌశలమునుకూడ గ్రహించితి. కావున నేనును నీచెంత నుండి, కొలఁది యొడుంగక దాయింబూను చేసటుల పనదూల్చెద.

అంతలో నంతవఱకు కంటకము లాగియుండిన మొగలాయీ సైనికులు వివిధాయుధపాణులై బాకులు తీసి, యాస్థానము ప్రవేశించిరి. కాని, అగణిత రూపలావణ్యవైభవపవిత్రను సముజ్జ్వలాకృతులై, మిఱుమిట్లు గొలుపు నా భైరవీ భైరవుల గాంచినంతనే వారు విభ్రాంతచిత్తులై, మంత్రపాశబద్ధులగు పిశాచగణములవలె చైతన్యముడిగి, యట్టె నిలిచిపోయిరి. అంత రెండవపక్షమునుండి యాశ్చర్యజనపరివృతుడై, యశ్వారూఢుడై, ఫకీరువేషధారి యగు గహజ్జాను ప్రవేశించెను. వాడుకూడ నా దివ్యసౌందర్యవైభవముఁ గాంచి విభ్రాంతచిత్తుడై చేష్టలుడిగి, శిలావిగ్రహమువలె స్తంభీభూతుడై పోయెను. అట్టి సమయమున బెహారీ దిగ్గునలేచి, కుప్పించి లంఘించి, "ఇఁక భయము లేదు!" యని సంతుష్టాంతరంగుడై పలికెను.

బెహారీచారను దీర్ఘశ్రవణవిద్య నెఱుఁగునుగదా. తత్ప్రభావముచే నాతఁ డన్యులాలింపఁజాలని దూరపుశబ్దములు నాతఁ డాలింపఁగలఁడు. కావున నాతఁడు మిగుల గంభీరముగ నిట్టులనెను. "రాజేంద్రా! రసపుత్ర సైన్య మేతెంచుచున్నది. మనమింక గట్టెక్కితిమి! చూచితిరా? రసపుత్ర సైంధవ రింఖాసినాదములు నా శ్రవణపుటములు నెట్టుకొని పోవుచున్నవో!"

బెహారీ [illegible] బొందిపోయిన బలిష్ఠులు [illegible] లిప్తమాత్రమున, ఉలుకుపలుకులేక, బెహారీపైఁబడి వాని నోరు కట్టి, కాళ్ళుచేతులు కలిపికట్టి, మెల్లమెల్లగ వానిఁగొనిపోయిరి. [illegible] దులాలీని, వారు కాంచ జాలకపోయిరి. వారు వేగముగ [illegible] మూఁడు [illegible] దాగియుండెను. అంతలోక [illegible] బెహారీని [illegible] లిప్తమాత్రము [illegible] నారోహించిరి. షేరుసింగు [illegible] మూఁడవ తేజిపై లంఘించెను. ఇంతలో నాతనికి దులాలీసంగతి జ్ఞప్తికి వచ్చుటచే, దుర్దాంత క్రోధావేశమున 'అసైతా నేమాయె' నని గర్జించెను.

"[illegible] గోచరింపలేదే" యని వారు బదులాడిరి.

"ఏమీ! ఇంకెలా నాదయ్యే మనుగును? ఇందెవరో నక్కియుండును. ఆరక్కసి నా పాపముల [illegible] విడిచినదో, చూచితిరా! [illegible] కాళ్ళలుకట్టి ప్రవహింపఁజేయుచున్నదే! ఎంత బాధ! ఎంత దారుణము!"

"అయ్యో! అయ్యది మార్పటమై యుండును. ఈ ప్రదేశమున [illegible] లేకున్నవి."

తోడనే, షేరుని క్రోధము మిన్నుముట్టెను. కండ్లెఱ్ఱఁజేసి పండ్లు పటపట గొఱికి, [illegible] కాలమేఘము వలె నిల్చి గర్జించెను. "మీరు మనుష్యులా! పశువులా! వాకండ్లు కావ

రావణి భావించుచున్నా, మహాత్ములారా!"

"అయ్యా! క్షమింపుడు. [illegible] కానీ, [illegible] [illegible] [illegible]."

"ఓరీ [illegible] [illegible] [illegible] ప్రమాణికరం."

శకీ రా తెలుపుచున్న [illegible] [illegible] [illegible] బ్రయాణ మారంభించెను. రాజపుత్రికా ప్రాంతమున [illegible] [illegible] వలయు [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] శిలామయమైన వృక్షముల గుహాంతరములలో నిండి [illegible] [illegible] యా ప్రదేశముం బ్రవేశించుట [illegible] [illegible]. శకీ రెంత యాలోచించినను శత్రుగమనమున కవకాశము లేకుండెను. జులాయీ కన్యను [illegible] [illegible] [illegible]. వృక్షమున దాగిన యా బాలిక వారు [illegible] [illegible] [illegible] [illegible]. వారు కొంత దవ్వేగినంతనే యామె నేల కురికి, [illegible] ప్రదేశమున దాగియున్న తన యశ్వముపై రయంబున [illegible] [illegible] రాకుండ వారిని వెంబడించెను.

ఆ దురాత్ములు ముప్పురు ప్రయాణ మొనరించుచుండిరి. కాని, బెహరీ [illegible] దుర్భరముగ నుండెను. [illegible] [illegible] ముగు కట్టుబడి యుండుటచే వారి బాధ వర్ణనాతీతముగ నుండెను. ఐనను, విశేషస్థిరచిత్తుఁ డగుటచే నెట్టులో నిగ్రహించుకొని [illegible] కనిపెట్టి వారిపై గసితీర్చుకొనవలయునని [illegible] [illegible] యుంచెను.

వా రాపిన ప్రాంతము వీడి, జనసమ్మర్దముగల ప్రదేశముం బ్రవేశింప నుండిరి. అంత నొక క్షత్రియుఁడు శకీను నుద్దేశించి యిట్లు లనెను. "ఆర్యా! ఈ వృద్ధుని మనమేల గొంపోవలయును? దీని మూలమున కెట్టిదైన నుపద్రవము సంభవించునేమో యని వెఱచుచున్నాను."

"ఈ సైతానే యీతని మూలకారణము." అని ఫకీరు క్రోధ విశిష్టుడై పలికెను.

"అయ్యా! కావచ్చును. కాని, పాదుషాబీగమునకీదౌర్భాగ్యమేల!"

"ఓయీ! నీ వెఱుంగవు. వీనిని జూపినగాని మనము పాదుషాను గలిసికొంటిమని, యామె విశ్వసింపదు. దురదృష్టవశమున నాముహూర్తమున రసపుత్రసైన్యమే లేకున్న మన మాతని బంధించి యుందుమని మహాత్మునకట్లోకి సాక్ష్య మొసంగును. ఆవిషయము బుఖా పైనతనే, మన బహుమానము మనకు ముట్టగలదు."

"అయ్యా! మీరు చక్కగా సెలవిచ్చిరి. వీనినిం బ్రదర్శింపనిగాని మహారాణి విశ్వసింపదు."

"కావుననే, ఈ దురాత్ముని బట్టి నెంతయు దత్తరపడుచుంటిని. దైవవశమున వీడు మన కప్రయత్నముగా దొఱకెను."

"అయ్యా! బహుమానము నందుకొను సమయమున మా సంగతి మఱువకుడు. మే మాసమయమున నచట నుండనిచో, మీరు వానిని బట్టజాలరుగదా. కావున, మాకుం గూడ బాలీమువలయు నని ప్రార్థించుచున్నాను."

ఇంతవఱకును మూగవానివలె మౌన మూనియున్న రెండవ వఠాను మెల్లగ నిట్లనెను. "అన్నలారా! బహుమానమును గతి యటుంచి, ప్రస్తుతాంశము విచారింపవలయు. ఇంతవఱకు సురక్షితముగా వచ్చితిమి. పైగ్రామము లన్నియు హైందవులతో నిండి యుండును. కావున, మన మీవిధమున నొక హైందవుని బంధించి కొంపోవుచున్నామని యెఱింగినంతనే, మన కెట్టి ప్రమాదము సంభవించునో, యాలోచింపుడు.

అందలి యథార్థము గుర్తించి, తల పంకించి ఫకీ రిట్లనెను. "నీవు చక్కగా నాలోచించితివి. వీనిపాశముల వెంటనే విప్పివైచి

సింహాసనముపై నీకాధారము నీయుంచి కూర్చుండి పెట్టుదురు. వాఁడు పాఱిపోకుండ నొక కంటఁ జూచుచుండుము."

"మనల దర్శించుకొను వీఁడు పాఱిపోవుట కల్ల. కాని, వీఁడు నమకాముఁ గాంచి తన సంరక్షణార్థము యత్నించినచో, మన గతి యేమగునో—"

"వాఁడట్లు లవంశ్యముగఁ బ్రవర్తించినచో, వానిని వెంటనే కడతేర్చి మలాబారున మొసఁగించెదనని స్పష్టముగ నెఱిఁగించెదను."

తోడనే, వారు మువ్వురు దమ గుఱ్ఱముల నిలిపి, బెహారీ పాళ్ళము విప్పి, వాని నొక గుఱ్ఱముపై నెక్కించిరి. ఇంతకాలము మరణవేదన ననుభవించుచుండిన యాతఁడు నేఁడు దేఱెను. వానిని గాంచినంతనే షకీను దేహము భగ్గుమనెను. బెహారీ గోహించి చేతుఁజాలు రూక్షణవీక్షణములు వానిఁ దలకించి వచ్చు గోతికి యిట్లు గర్జించెను. "ఓరీ! సైతాన్! నీ వంటి వాఁ డెవఁడు గలఁడు."

"జీవర చిత్రము" అని కడు వినయముగ బెహారీ బదులాడెను.

"రక్కసీ! వదరకుము. నోరు మెదల్చితివో, నీ నాలుక నుత్తరింతును, భద్రము!"

"మహాదేవా! దాసుఁడను, సెలవిండు."

"సైతాన్! పాదుషావారి దర్బారునకు నిన్ను గొంపోదుము."

"అంతకన్న నేమి కావలయును! నేను మిక్కిలి యదృష్టవంతుఁడను. పాదుషావారి దర్శనము నా యబ్బనాఁడైన నాకు దొరుకునా!"

"నీకచట బహుమానము లభించునులే! దాని కేమి, నేఁ జెప్పునది గమనింపుము."

"జీవరవా రానతిండు."

"నీవాయశ్వముపై మూగవానివలె నోరు మూసికొని యుండవలయును. పెదవి గదలునేని తల దొర్లిపోవును. తెలిసినదా!"

"అల్లా! అల్లా—"

"సైతాన్! నీవు హైందవుఁడవు. కావు మహమ్మదీయుఁడవైతె అల్లావారిని స్మరింపవేమి!"

"కష్టకాలమున తొందరపాటున అల్లా నామము కన్న వల్ల, వాగక, పైకి వచ్చినది. సాహేబులారా! తప్పేమి!"

అనఁడనే, యందఱు పకపక నవ్వి, సంతోషముచే నొకొక్కరు వాని వెన్ను విఱుగునట్లు చఱచి, తమ తమ యశ్వముల నారోహించి, మఱల ప్రయాణ మునరింప నారంభించిరి.

వారొక గ్రామముఁ బ్రవేశించిరి. ఇద్దఱు మనుజు లొక్క గుఱ్ఱము స్వారి చేయుటఁ గాంచి, యాగ్రామస్థు లందఱు విస్మయ క్రాంత చిత్తులైరి.

బెహారీ మాటాడ నేరకుండుటచే, యథార్థము వారెఱుంగరైరి. ఈ విషయము తమకుఁ దెలియకున్నను, ఏద్దియో కారణము నిరూపించి సంతసించుట మనుష్యస్వభావము గదా. కావున, ఆరౌతులు మార్గమధ్యమున నావృద్ధునిఁ గాంచియుందు రనియు, నడువలేని యాముసలిపై జాలిఁగొని యొక రౌతు తన ముందిడుకొని యుండుననియు సమాధాన పఱచికొని వారు వెడలిరి.

అది శుద్ధ యబద్ధమని బెహారీ యెఱుంగును. కాని, వాఁడేమి చేయఁగలఁడు! సమయమును నిరీక్షించి వారి పని పట్టవలయునని, యాతఁడు లోలోన దన యిష్టదైవమునుఁ బ్రార్థించుచునుండెను.

ఆగ్రామము దాటినంతనే, ఫకీరు నేల కుఱికి బెహారీని సమీపించి, కారణము లేకనే, వాని తెంపలు వ్రయ్యలగునట్లు నొక దెబ్బవైచి "భద్రము" అని హెచ్చరించెను.

మూర్ఖాధ్వాయిన ష్టీ ప్రమాదము సంభవించునేడ ప్రమాణము పోగి సంపుటము ఫకీరు మిక్కిలి సంతసించెను. వారు క్రమముగా హైరాన గ్రామములన్నియు నతిక్రమించి సురక్షితముగా మొగలాయిసామ్రాజ్యముఁ జొచ్చిరి. అందున్న ఫకీరు భయములన్నియు నంతరించెను. వాని తొంటి ధైర్యస్థైర్యములు మరల వాని కలవడెను.

సాయంకాల మగునరికి, మహమ్మదుటోకీ సపరివారముగా విడిసియున్న స్థలము వారు చేరిరి. బెహారీనిఁ గాంచినంతనే, టోకీ నివ్వెరపడి 'వాఁడెవ్వఁ' డని ప్రశ్నించెను.

"షాజాదా ఖురీము మొక్క యనుచరులలో వీఁడొకఁడు. కావున వీనిని బంధించి తెచ్చితి."

"వీనిని బంధించిన ప్రయోజన మేమి?"

"వీనిని బ్రదర్శించినచో, మహారాణి మనసుఁ దేశము విశ్వసించును."

షాజాదాను బట్టుకోయిన టోకీ భగ్నమనోరథుఁ డాయెగదా. వాఁ డాకారణమునఁ గుపితుండై చీకాకుపడుచు మాటచే ఫకీరు వంకకుల నరిగా నాలింపకయే తీవ్రస్వరంబున నిట్లు పలికెను. "ఆ బహుమానమేదియో, నీవే యుంచుకొనుము. నాకు వలదు."

టోకీ తిరస్కారభావము ఫకీరున కాగ్రహము కలిగించెను. వానిపై నెట్లైన గసితీర్చుకొనవలయునని యాతఁ డప్పుడే నిశ్చయించెను. కాని సైన్యాధిపతి నేమియు ననఁజాలక, బెహారీని గొరగొరపెడ్చి, యావంచఁ దిరుగాడుచుండిన వఠానుల కప్పగించి, వానిని జాగ్రత్తగ గనిపట్టవలయునని పలికి ఫకీరు లోనికిఁబోయెను.

బెహారీ యేమియు నెఱుంగని వృద్ధునివలె నుండెను. కావున నచ్చటి జను లందఱు నా మునుపలి నిష్కారణముగా బంధితుఁ డాయెనని

భ్రమించి, గర్హ్యావాక్యముల ఫకీరును తీవ్రముగ నిందించిరి. కొందఱు సాహసించి యాతని ప్రశ్నించిరి. ఆతని శాంతస్వభావముచే కడు గనలి యున్న యా జాన్ మహమ్మదు మిక్కిలి ఛీత్కారముతో "నాందొక వాంఛ పోనిచ్చినారా?" అని ప్రశ్నోత్తరముననేగెను. "కాటికి కాళ్ళు చాపి యున్న వృద్ధుండవై, దోపిడి చేతువా!" యని వారంతఱు లోలోననవ్వుకొనిరి.

సూర్యోదయమగుటతోడనే, వంటలు ప్రారంభమాయెను. ఆకసము చిల్లువడునట్లు సకిలించుచు నశ్వములు కేరింత మేయుచుండెను. మొత్తముమీద సైనికులు, పరివారజనము తురంగములును గలసి గొప్ప సందడి చేయుచుండిరి.

ఆ సత్రము విశాలమగు ప్రదేశములోనుండుటచే, యా ప్రదేశమంతయు కడు నిశ్శబ్దమై గాఢాంధకారబంధురమై యుండెను. వంటలు పూర్తి యాయెను. వారెల్లరు సత్యోత్సాహముతో భోజనమారగించు చుండిరి గాని బైరాగి వేసనివ్వరు జూడరైరి. వాడు కూడ నాకలి గొనియుండునని వారు తలంపరైరి. వారట్టు కేవలము స్వార్థపరులై పరస్పర సల్లాపముల వినోదించుచు హాయిగా భుజించుచుండ, కొందఱు పఠానులు హఠాత్తుగా దగ్గుచు లేచిరి! అందొకరుడు విషపు జ్వాలల వెదల్చు క్రూరసర్పమువలె భయంకరాకారముదాల్చి, జాన్ మహమ్మదు నుద్దేశించి, యిట్లు గర్జించెను. "ఓరీ! పాతకీ! నన్నింతటి గుప నిష్కారణముగా నిందించుటకు నీవెవ్వఁడవు!"

జానుమహమ్మదు ఏమియు తెలియని వానివలె మిన్నకుండెను, నోట నుండిన కబళము నమలుచుండెను. తోడనే, యాపఠాను ద్విగుణీకృత క్రోధాతిరేకమున నాతని తీవ్రతరముగ నిందించెను.

ఫకీరు విస్మయమునొంది యిట్లు లనెను. "ఓయీ! నీమతి భ్రమించి నదా యేమి! నేను నిన్నేల నిందింతును? నాకర్మమున నేను భుజించు చుంటినని నీవెఱుంగవా?"

"ఎంతటి ప్రారబ్ధము! ఇంతలో నింతటి యుపద్రవమా! చెవులార విని యుంటిమే!"

అంతలో, [illegible] భయంకరముగ [illegible] ఘోషించెను! కారణమేమి! ఆ పర్వత గుహ తీవ్రముగ [illegible] [illegible] "[illegible]!" యని [illegible] [illegible]. అచట నాసీనులై యున్న వారి కందఱికి నట్టులే వినవచ్చెను! తోడనే, వారందఱు దిగ్గున లేచి, ఒకరి నొకరు అనుమానించుచు, నొకరినొకరు [illegible] చెదరిన [illegible] గంధ్ఘు [illegible] శరీరము లుబ్బి, [illegible] ప్రారంభించిరి.

[illegible] సైన్యాధిపతి [illegible] టొక్క యార్భాటముగా [illegible], యింతలో నెట్టి ప్రమాదము వాటిల్లెనో, యని బెగడు పడి [illegible], సంతలో నొక వైపరీత్యము సంభవించెను. [illegible] గడ గడ వణకుచు [illegible] అత్యంత భయంకర వ్యాఘ్రగర్జనము [illegible]! [illegible] [illegible] గాఢాంధకార [illegible]! అట్టి సమయమున, నా వ్యాఘ్రగర్జనము! అట్టి విషమపరిస్థితు లందు నేనెట్లు [illegible]? ఆ వ్యాఘ్రము [illegible] నేతెంచి పైబడకముందే, యాత్మసంరక్షణోపాయము వెదకవలయునని యెంచి, [illegible] కు ఉరికిచూడగా వారందఱు నొక్కపరుగున లోపలికిబోయి దాగిరి. బెహారీనిబట్టిన పఠానులుకూడ వానిగుఱించి యించుకంతయు నాలోచింపక [illegible] లోనికి జారిరి. బెహారీ పారిపోవుట కదియే మంచిసమయము. కాని, యాతఁడట్టు లాచరింపఁడాయెను. వారందఱి వలె వ్యాఘ్రమునకు వెఱచి లోనికైనఁ బోఁడాయెను. అతఁ డావంచనే నిలిచి ముసుగువైచుకొని యట్టులే యుండెను.

అంతలో లోనికేగిన సైన్యాధిపతియగు టోకీ — వివిధాలంకారభూషణముల బూని కరదీపికలు పూనియున్న బిఱుంద నేతేర, తన శాంతికి భంగము కలిగింప సాహసించిన స్త్రీమణులను సంహరింపఁ దలఁచినవాఁడై యావల కేతెంచెను. సాయుధులైన వీరులు బాలసుల్తాను నావరి. పౌరులు మొక వంకను, భటులు మఱొక వంకను వ్యాపించుటను గ్రహించి లోపలి మనుజుఁడు, వారినందఱను పట్టుటకు సిద్ధముగ నిలుచుండిరి. కాని, బెబ్బులి కాన రాకుండుటచేత, సన్యాసి తమ యాడంబరముఁ గాంచి, వెఱఁగంది, వరా యున వెనుకకుఁ బోయి యుండునని యెంచి, సంతసించి వారు లోనికిఁ బోవుచుండ నొక వైపరీత్యము సంభవించెను. తోడనే, టోకీ యుగ్రుఁడై జానుమహమ్మదునుగాంచి "ఇది యేమి?" అని ప్రశ్నించెను.

ఆ సమయముననే యాఫకీరు వస్త్రము విడిచెను. వాఁడెవఁడు? కాదు జనవ్యాపారమును సాక్షాత్కరించు నిరాకారుఁడు వెలసినవాఁడే! మహాత్మ దీనిని సంకేతించు నవద్విజ యను పదార్థము చేయఁగల్గునుగదా!

"ఓరీ, ఫకీర్! నీవెవ్వఁడవురా? మోసము సైతానువలె నాచరించితివి! మహారాణిచే నియోగింపఁబడి వచ్చితివి. కాని, బ్రతికిపోతివి, శేషవ్వ ని స్వీకరింపవలయున మొక్కమొక్కలుగ నఱికివేయుదునా? మహాత్మ దీయుఁడవై యుండినను. నీ వస్త్రములో నొక పందిపిల్ల నెట్లు దాఁచితివిరా! ఈయింట మేమింక భుజించుటయెట్లు? నరాధమా! పశువా! రక్కసీ! సైతాన్! —"

టోకీ యాతెఱంగున రోషానలజ్వాలల వెడఁగ్రక్కుచుండెను. ఆతఁడు సైన్యాధిపతియగుటచే సహించి వానిని శిక్షింపకున్నను, సైనికుల కట్టి శాంతి యెక్కడిది! క్రోధావేశమున నొడలెఱుంగఁజాలని యా మహమ్మదీయులు, మృగములను హింసించు జాగిలములవలె నాతనిఁజుట్టు జేరి, యాఫకీరు నొక్కొక్క రొక్కొక్క తన్ను తన్నిరి. "అన్నలారా! క్షమింపుడు! నిరపరాధిని. పాపాత్ముఁడగు కాఫరు ఎవ్వఁడో యిట్టి

లోనరించి యున్నాను. నేను మహాత్ముఁడనుగానా? నాకదము నాకేల" అని పలుకుచు ఫకీరు సమాధానమొసఁగెను.

అంతలో నొకఁడు లోపలికేగి, యెదుటని మూరల పొడుగుగల వెడఁదకత్తినొకఁడు తెచ్చెను. అందుచే మఱి తెగటార్చక నలుగురు సైనికులు కలసి, భద్రముగ నా దీర్ఘదండాగ్రభాగమునకు నా వస్త్రముల గుభాళించు ఫకీరునకు విసరివైచిరి. కాని, వారి విస్మయము నెట్లు వర్ణింప గలము! అంతట ఆ తుప్పు కానరాదాయెను! ఫకీరుని యొక్క కంఠమాత్రము మిగిలెను గాని, వారి వస్త్రములజాడ యేమియును గానరాకుండెను!

"అయ్యవారా! ఈ జాగరూకమున నశబ్దమెచ్చటనుండి వెలువడునో, సరిగా నిర్ణయింప నేరము. కావున, శ్రమించుని వెనుకొనక మన ముందు వెదకిననో, నాదరాబాదు దృగ్గోచరము కాకతప్పదు." అని యొకఁడు పలికినంతనే, వారందఱును తొల్లి వ్యాఘ్రమునకై వెదకి నట్లులే, మాఁగుడు నా స్వతము చుట్టును ప్రమత్తులై తిరుగాడిరి. కాని, ఆవ్యాఘ్రమువలెనే, యెవరియును కానరాదయ్యెను!

అంతలో నొక సైనికుఁడటునిటు పరికించి కొల్లమొగమువాఁడై, శిరము దడవికొనుచు, సైన్యాధిపతిని సమీపించి, యిట్లని పలికెను. "ఆర్యా! ఇట్టి కలికాలమున నీప్రదేశమున జడధారులుందురా?"

"ఓరీ! దయ్యములు గాలునని భయపడుచున్నావా యేమి?" అని టోకీ ప్రశ్నించెను.

"అయ్యా! తీఁవపడకుఁడు. ఇట్టి గృహములే దయ్యముల నాకర్షించును. హా! హా! వింటిరా? ఆకసమునుండి వెలువడు ఈ మాటలు గేమిటి అయ్యా! భయము! ఒక క్షణమైన నీపాడు స్థలమున నిలువఁజాలను. ఇదె పోయెద."

మేఘములులేని నిర్మలాకాశమునుండి, యా సైనికుఁడు పలికినట్లులు నిజముగానే యొక ధ్వానము మందముగ బయల్వెడలెను. వాఁడు ముగించు

క్షణంలో, నిశ్శబ్దము వ్యాపించెను. స్పష్టతరమాయెను. ఆ నిశ్శబ్దతలో నా భయంకర ధ్వానము దగ్గిరకాజొచ్చెను. ఇంకను మొగలాయి సైని కులకు ధైర్యమెక్కడ? గాలిలో నల్లబోవు దీపమువలె వారి ధ్యానము లు భీతిచే వణకజొచ్చెను.

భయాధిక్యముచే సైనికులు కష్టతరమాయెను. సైన్యాధిపతి యగు మహమ్మదుఖాను టోకీ సహితము అచట నిలుచుట క్షేమకరము కాదని యెంచి, గుఱ్ఱముల నెక్కి పలాయనము ప్రారంభించెను.

సైన్యాధిపతి యిట్లు కలికించెడి తరుణమున, ఇతర సైనిక శ్రేష్ఠ ముఖ్యులు జేరిరి. బెహారీసు కనే, వాయువేగమున గుఱ్ఱముల నారోహించిరి. ధైర్యశాలి యగు మహమ్మదు (ఫకీరు) సహితము భయభ్రాంతుడై, మెరుపువలె గుంటిన నిజాశ్వముపై లంఘించెను.

ప్రాణములపై నాసవీడి రణరంగమున హాహాకారము జేయుచు సైనికులన్న ఘననినాదము భయా నకముగ విజృంభించి, గగనమంతయు నిండిపోయెను. సైనికులందరు నశ్వారూఢులై యుండిరి. కాని, ఆశబ్దమంతలో హఠాత్తుగ నిలిచి పోయెను. తోడనే వందమంది యువతులు, పాప మేకారణము చేతనో, వినినవారి గుండెలు పగులునట్లు, ఏడువ నారంభించిరి. నాయక సిక్రీనగ రమున నట్టి తీవ్రరోదనమునే టోకీ వినియుండెను. తోడనే, భయం కర సింహగర్జనముల కదరిపడి యాత్మసంరక్షణార్థము పరుగిడు హరి ణములవలె, వారందరు పిటుపిటుల జూడజాలక మనోవేగమున బలా యన మొనరించిరి.

బెహారీ యపుడు నిట్టూర్పు విడిచి, పక్కున నవ్వి, మునుగు దార వైచి, సగర్వముగ నిట్లనుకొనెను. "ఈ దౌర్భాగ్యులా, నన్ను బంధించువారు! నను దూలనాడిన ఫకీరునకు దగిన పరాభవమైనది.

వస్తువస్తున శ్రావ్యవస్తు జరుగుచున్నా, వాని వెన్నంటి వెళ్ళుచున్నట్లు నాకు తోచుచున్నది!"

బెహారీ క్రమముగా మహోగ్రవేశమున గదబెంచి, యిటునటుఁ దిలకించి యిట్లనెను "దులాలీ కూడ నాయొద్ద నెంబడించినట్లే యున్నది. ఈ బాలికకు నాపై నెంతయనుభవమానము! దులాలీ!"

"ఇదిగో, ఇదిగో!" యని మాఱుపలికి దులాలీయే ప్రత్యక్షమాయెను. "అన్నా! నీవద్ద నేర్చిన గుడగుడధ్యాన మంతయును చేసి నదో చూచితివా?"

"అమ్మాయీ! నేనుగఁ జెప్పవలయునా! పరిశ్రమించి యా పికివందరు దద్దూములని గ్రహించి వలాయన మొనరించిరో. దానికు త్తరముగనే నీవే తెచ్చియుంటివని గ్రహించితిని. కత్తూర్పాక్యమునా ప్రభావముఁ జూపనారంభించి యుంటివి. బాలా! వారు బుద్ధినైన బంధింప వచ్చునుగాని, మనల బంధింప నెవ్వరికి సాధ్యమగును!"

31

"ఇఁక నీవేమిచేయుదు" వని దులాలీ ప్రశ్నించెను.

"పాదుషా వారిని దర్శింపవలయునని యున్నది."

"ఏమి ప్రయోజనము? రక్షింపయుగు గహ్వరాపవని పట్టుట ముఖ్యముకదా. ఆపాపిని విడిచిపెట్టినచో, పాదుషా శరీరమునకు ప్రమాదము సంభవించును."

"ఆనూరుని వలన రాజకుమారునికి గలుగు నష్టమేమి?"

"పాముకంటె విషముగల యీ వదరు నీచుఁడెంతటి దారుణమైన నేరమైనఁ గలఁడు. రాజకుమారుఁడెంత జాగ్రత్తగ నున్నను, ఈ విషోరగము పట్టువీడక సమయము గొని యాపదుర్వ్యాత్ముని ప్రాణము హరింపఁగలఁడు. ముదటికే మోసమువచ్చినయెడల మన శ్రమయంతయు

వ్యక్తములేదా? కావున, వానిని విడువరాదు."

"నేనందుకే మా గ్రామాంతరము పోవుచున్నాను."

"వాఁడు నిన్నే సంహరించినచో?"

"నష్టమేమి!" అని వారికి బెహారీ యనుచు నిట్టూర్చెను. "వాఁడు గాడిదవంటివాఁడు! పవిత్రవంతమైన మా గొల్లవాని ఇ[illegible] తీసి ఎక్కడైనఁ జంపఁగలఁడా!"

"ఏమైనను నేనును వచ్చెదను. అదే నా కోరిక."

"అవసరమున్న యెడల వచ్చెదవుగాని! నీవు వచ్చిన ప్రయాణము హెచ్చగును. మఱియు నాకై తల్లి మూసోదరులు నిరీక్షించుచుందురు. కావున ఉదయపు రైలులో నా సహోదరిని జూచెదను. నేను నిన్నచట శీఘ్రముగ గలసికొందును."

"వారికేమైన నీ తరపున దెలుపవలయునా?"

"జరిగిన సమాచారమంతయు నివేదింపుము. గవర్నరు పై పగ సాధించుటకై, నేను ఆగ్రామాంతరమునకు పోవుచున్నానని యెఱిఁగింపుము. కాని, నీకేమైన సొమ్ముకావలయునా!"

"నాకు సొమ్మునకేమి కొఱత?"

"సరే మనమిఁక నాహారమునకై ప్రయత్నించవలయును. రాత్రి యెక్కువకాలేదు. కాన, ఆగ్రామమున మనకేమైన దొరకవచ్చును"

వెంటనే వారలా గ్రామముఁజేరిరి. అందొక దుకాణము యుండెను. తమకుఁ గావలసినపిండి, నేయి, పప్పు, మొదలగు తినుబండారములను, మూఁడు నాలుగు కుండలనుగొని వారు ముఱల నాస్థలమునకే పోయిరి. దులారీ వంటచేయ నారంభించెను. బెహారీ వందినతో నఱమువలచే నావు సొమ్మసిల్లియున్నవారలు భుజింపఁజాలక పోయిరిగాని. పులి [illegible] పుత్రునివలె, నప్పుడే దయ్యముకూడ దాపరించుటచే, వారు పాపము భుజింప నేరకయే పలాయనమొనరించిరి. ఆ విషయములన్నియు నాకేడు

ము లాలించెదను గాక.

ఆ రాత్రియు నట్టి యోగాభ్యాసమునందే, ఆ చలనసే సుఖముగా నిద్రించిరి. సూర్యోదయ సమయమున ... ప్రాతః ... మేల్కొంచిరి. దలాలీని వెనుకను పాదములకంటి, ... సర్వ ... సత్కారించి పంపుచు, మహా ... టోపీని గనిపెట్టుటకై బెహారీ యాత్రాసందర్భము ప్రారంభమాయెను.

ఆ ... విభాగము చారమారంభ మాయెను. ... మూలముచే పరిత్యక్తులైన దౌర్భాగ్యులు ఏకమార్గము ననుసరించుచుండ, కొన్ని చెదిన ... గుంపులుగా బయలుదేరిరి. ఫకీరు కలవర ... ఆగానకరము దెసబోవుటకు ... తానే తెలిపిన ... అసహాయులై ... తల్లి ... వారికి ... వారంతట క్రమముగా ... కలిసికొనిరి.

దారితప్పిన ఫకీరు టోపీని గనిపెట్టబోవుచుండగా, బెహారీయాత్రకు గోచరించెను. కేవలము శీఘ్రముగ ప్రయాణము చేసి ... యున్న కారణమున నాతని ... వేషము లేక ... నడుచుచుండెను. ఆ వృద్ధ బెహారీ యాతని సమీపముగా చేరంగలిగెను. "స్వామీ!" యని సవినయముగ సంబోధించినంతనే, ... వెనుదిరిగి, నివ్వెరపడి, వానిని ఫకీరు వీక్షింపదొడంగెను. రాత్రి జరిగిన గందరగోళము చేదన ... దిరుగుచుండిన కారణమున, నాతడు బెహారీని గుర్తింపజాలక పోయెను. నాలుగైదు నిమిషములు గడచిన పిమ్మట "ఓరీ! దౌర్భాగ్యుడా నీవేనా!" యని నాశ్చర్యముగ ప్రశ్నించెను.

"మహాప్రభూ! నేనే దాసుడను వృద్ధుడను,"

వానిని గాంచినంతనే, ... ఫకీరు ... సమక్షమున ... ప్రారంభించెను. చిత్తము పరిపరి విధముల

పలుకడేవో చెప్పుము. "వీడు సామాన్యుడని భ్రమింపరాదు. సామాన్యుడైనచో, షాజాహాను వీడేలో రాజకుమారునితో నేకాంతముచేసికో కలహించి వీడి వచ్చినరావచ్చును. కాని, వీ డెవ్వడో యరకుట చాలకష్టముగానున్నది. ఏమొగలాయీ సైన్యాధిపతి యో లేక, తత్పుత్రులలో, ఇట్టి రూపున షాజహానుకు సేవింపక యుండునా? అట్లైన, నేనాతని గుర్తించి యుండనా! మొగలాయీ దర్బారున, నేనెఱుగని స్త్రీపురుషు లెవ్వరున్నారు? ఐనను, వీ డెవడు?

చూడఁజూడ వీడు విదేశీయునివలె గాన్పించుచున్నాఁడు. కాని హైందవునివలెనో మహమ్మదీయుఁడో యెఱుఁగరాకున్నది. కాని ఏ సంతతుఁడైనను వీని మాటల వైఖరి గమనింప తక్కువ జాతివానివలె దోచుటలేదు. సన్యాసివలె డెట్టితుద్రవేషము వైచినను వాని సహజోదార స్వభావము బహిర్గతము కాకతప్పదు. వీని మోము నంతపరికించినను మహమ్మదీయ లక్షణములు కానరాకున్నవి. కాని వీఁడు కాఫరనియే యూహింపనగును."

యుక్తాయుక్తముల నెఱింగిన గవాజ్ఞాను ఆతెలుంగున వివక్షించి యథార్థము గ్రహించెను. ఐనను వానిని బరికించి "ఓరీ సైతాన్! నీ వెవ్వఁడవురా?" యని ప్రశ్నించెను.

"దేవా! నేనొక హైందవుఁడను. చుట్టములు, పక్కటములు లేని నిర్భాగ్యుఁడను. కాసైనను లేని దౌర్భాగ్యుఁడను. ఇరువురు సన్యాసులు మా గ్రామమునకు వచ్చిరి. నావంటి దిక్కులేని వారలకు దేవుఁడే దిక్కనియెంచి వారివెంటఁబోతిని. వారికి సేవజేయుచుంటిని."

"హైందవులు సాధారణముగ సన్యాసులగుదురు. వీనివంటి నిఱుపేదలు వారిని వెంబడింతురు. అట్లులే ఈ సైతాను సన్యాసివేషధారుఁడగు షాజాదాను నాశ్రయించియుండును. అట్లైనచో, వీఁడు రాజకుమారుని గృహకోట్లలో నివాసుడై యుండడు. ఇట్టి పరమదౌర్భాగ్యుని

గొంపోయినవో, నేను హాస్యాస్పదుఁడ నగుటయేగాక దుర్భరమగు షాజహాను క్రోధమునకు గూడ బాత్రుఁడ నగుదును. ఇంతవఱకు మార్గమున నేమాము కనపెత్తుచున్నదే!" యని లోలోన జింతించి ఫకీ రిట్లు ప్రశ్నించెను.

"ఎక్కడకుఁ బోయెదవు?"

"వలినవారి సముఖమునకు."

"నిజా శాస్త్రీ! నాయొద్దకు రానేలరా?"

"అయ్యా! క్షమింపవలెను. నేను నయ్యాసివద్ద సురక్షితముగా నుంటిని. అట్టి నన్ను నచటనుండి దీసుకవచ్చి కొన్నైన నాఁ జేతఁబెట్టక, విడిచివేయుట న్యాయముగాదా! దరిద్రుఁడనైన నేను కడుపుకాలి చావవలసినదేనా?"

"పిచ్చిమొత్తుకోకుము, పొమ్ము!"

"నాకీ కాలమున భిక్షము పెట్టువారెవరు?"

"వీఁడు నిజముగా షాజాదా యనుచరుఁడేయైనచో, మఱల నాకంటఁ బడునా? నన్ను గోరికినంతనే వలాయన మొనరింపఁడా? కావున, వీఁడు చెప్పినదెల్ల సత్యము కానగునని లోలోన జింతించి, ఫకీ రిట్లు ప్రశ్నించెను. "ఈ మార్గమున నీ వెక్కడకుఁ బోదలఁచితివి?"

"వలినవారెప్పటికి గొంపోయిన నప్పటికే వచ్చెదను. శ్రీ షాజహా వారి దివ్యసముఖమునకుఁ గొంపోదుమని తమరు సెలవిచ్చియున్నారు గదా. నేను వారియొద్దకుఁ జని నావిషాదచారిత్రమును వెలిబుచ్చి రక్షింప వలయునని ప్రార్థింతును. వారు తప్పక రక్షింతురు. అంతకంటె నిక్కేమి వలదు!"

మనుష్య స్వభావమును జక్కఁగ గుర్తింప జాలినవాఁడును, కఠిన హృదయుఁడును నగు గఫూర్ఖాను జాలిగొని బెహారీ కొక రూపాయి నొసంగి పంపివేయవలయునని భావించెను. అంతలో నన్యథా తలంచి యిట్లు వితర్కించుకొనెను. "ఛీ! వీనిని విడువరాదు. ఇతఁడేమో వట్టిబాలుఁడు గాదా! వివిధోపాయధురీణులగు నిపుణులు రాజ

కసాయివాని వెంబడించియున్నావని వినుచుంటిగదా! [illegible] [illegible] వర్తించుచుంటివని [illegible] కావున [illegible] గోమాంసభక్షణమే క్షేమకరము."

అనంతరము [illegible] బెహారీ [illegible] కార్యము [illegible] తన [illegible] తోడనే వాఁడా ఫకీరు [illegible] [illegible] యాత్రయు [illegible] సాగెను.

మార్గమధ్యమున వానిని పరీక్షింపఁదలంచి ఫకీరిట్లు ప్రశ్నించెను, "ఓరీ! నీవు మహమ్మదీయుఁడవు కావలయును. కావున గోమాంసము భక్షింపవలయును."

"మహాప్రభూ! అట్టికార్యము మాత్రము చేయఁజాలను; వేరు పనులు [illegible] ఆచరింతును."

"ఓరీ! నీవు గోమాంసము తినకున్న, నావలె జాతిమహమ్మదీయుఁడవు కావు."

తోడనే, బెహారీ [illegible] ఏడ్వసాగెను.

"వీనివైఖరి గమనింప వట్టి [illegible] వలెను, మూర్ఖు [illegible] గన్పడుచున్నాఁడు." అని భావించి, ఫకీరిట్లనెను. "ఓరీ! భయపడకుము. నీవు మహమ్మదీయుఁడవు కానక్కరలేదు."

తోడనే, బెహారీ యేడుపు కట్టిపోయెను. [illegible] ప్రవహించిన కన్నీరు కట్టిపోయెను.

అంత అశ్వారూఢుఁడై ఫకీరును, పాదచారియై బెహారీయును కలిసి ప్రయాణము మొనరించుచుండిరి. క్రమముగా వారొక గ్రామము ప్రవేశించిరి. అచ్చట హైందవజనసంకీర్ణమైయుండెను. రానున్న యుపద్రవము [illegible] [illegible] [illegible] భరితుఁడై, [illegible] [illegible] బెహారీ [illegible] వెనుకకు మరలి, గ్రామ జనుల కిట్లు బోధించెను. "అయ్యలారా! మేల్కొనుఁడు! ఈ ఫకీరు

హైందవులను మహమ్మదీయులు బాధించుచున్నారు. వారి గా క్లిపమే కారణము. భద్రము!" అనెడుశబ్దములాకాశమున నాకస్మికముగ నలుదిక్కులనుండియు [illegible] గ్రమ్మె [illegible] ములవలెనె, నాగ్రామస్థులందరు జేరుకొని యెత్తరంబులుగా, మహాత్ముని [illegible] జుట్టి, [illegible] దయ [illegible] భయంకరముగ [illegible], "భ్రష్టుడవు! దుష్టుడవు" అని వికృతముగ గర్జించుచు, నాగార్జునుని దాకిరి. మేఘములేని వర్షధారలవలె యెడతెరిపిలేని పిడుగులవలె, నాపాదమస్తక పర్యంతముగ బడుచున్న దండతాడనంబుల నాఘనుడు భరింపజాలకుండెను. "బ్రాహ్మణులారా! నానేరమేమి? రక్షింపుడు! చచ్చెదను!" అని యాతండతి దైన్యముగ మొఱలిడెను. కాని వాని మొఱనాలించు వారెవ్వరు? తత్సమీపమునునుండిన స్త్రీలు పెడబొబ్బలు [illegible] యాఘోషకు నభిషేచన మాచరించిరి. క్రోధాతిరేకమున నొడలెఱుంగని యా జనులంతయు వాని యస్త్యమునుగూడ జూడమోని వాని వసేర తెలుంగుల నిందించుచు గ్రామమునుండి తరిమివైచిరి.

దూరమునుండి చూచుచు నంతయు గనిపట్టుచుండిన బెహారీ న తుష్టాంతరంగుడై, సింహనాదము నొనరించి యిట్లనెను. "ఓరీ, నిర్భాగ్యుడా! నీవటరా? బెహారీకోట గోపురమును బెట్టవాడవు? బెహారీజోలికి బోవుట వ్యాఘ్రముతో నాడులాడుట యని యిప్పుడైన గ్రహించితివా? ఇంకా [illegible] దేనిపని! ముందున్నది ముసుళ్ళ పండుగ! పద, పద!"

ఆ తెలుంగున బరాభవింపబడిన నాగార్జును బాహ్యప్రదేశమున నొక భూరిభూరుహచ్ఛాయను విశ్రమించి, ఆనందదాయకంబగు నొక పొగచుట్ట నోటబూని, తనదురవస్థను గుఱించి లోలోన గుందుచు నాలోచనా ప్రవాహమునబడి కొట్టుకొని పోవుచుండ బెహారీ యాతని సమీపించి చేతులు జోడించి, అతివినయవిధేయత యుట్టిపడునట్లు

మున "దేవా!" యని ప్రార్థించెను.

ఆలోచనా సమర్థుడైనవాడు సాధువు మార్గమధ్యమున హఠాత్తుగ నొకవస్త్రగమును గాంచి భయవిహ్వలుడగు చందంబున నాఫకీరు అంగరించి వానిని దిలకించి, దుష్కర మహోగ్రహావస్థలముల చేఁద్రిప్పుచు, "ఓరి దుర్మార్గుడా! నేనెవరో? నాకంటఁబడకుము, పొమ్ము!" అని గర్జించెను.

33

వినుము, బెహారీ! నన్నులేవు. పాతవస్త్రములు బాటవేయుచుండుమున, వినయవిధేయతల నటించి, నిలువెల్ల నిలిచి, విస్పష్టముగ నాతఁడిట్లు పలికెను. "ఓరి దుష్టాత్మా! నేను నీప్రాణములు దీయుదునని క్షితిల్లకుము. ఈశిక్ష నీముఖమున లిఖింపఁబడియున్నది. పాదుషావారి సముఖమున నీవాచరించిన దురాచారములను వర్ణించెదను. ప్రాణనాయకురాలైన నేను షాజాదాఖకీమును నర్తకాలయ స్వాస్థలంబునను రక్షించుచుంటిని. కావున, నీవికనైన బుద్ధి తెచ్చుకొని, ఆయనఘుజోలికిఁబోకుము!"

అనంతరము మరేకోరిక యంప్రదేశమునుండి బెహారీ తొలంగెను. వాఁడక్కడ్యుఁడై కువఁటి నాజాన్ మహాత్మను (-ఫకీరు-గవర్గాను) వానినే తిలకించుచుండెను. వాని డెందము దుష్కరాగ్రహా విస్మయములచే దహించుకొని పోవుచుండెను. దెబ్బలచే వాని వాడియున్న శరీరభారము ధరింపఁజాలక, తిట్టుచు, గేయుచు, విలపించుచు నాతఁడెచటికో పోయెను. వాఁడెటుపోయెనో, యెవ్వరెఱుఁగరు. నాఁటగోలె వాఁడెవ్వరికి గోచరింపలేదు.

బెహారీ మహానగరముఁజేరెను. ఆసమయమున బాదుషావారు దర్బారుచేయుచుండిరి. సామాన్యజను లంతఃప్రవేశించుట కస్వాతంత్ర్యము. గర్భాలయముఁ జొరనేరని జనసమూహమువలె, బెక్కండ్రు ద్వారపరములఁ దిరుగాడుచుండిరి.

ఆసేతుహిమాచల పర్యంతము వ్యాపించియున్న మహాదేశమునకు జహాంగీరు సార్వభౌముఁడై యుండెను. పూర్వాపరదిగ్భాగముల యందు దెస్సి, రెండు సామ్రాజ్యములు వర్ధిల్లియుండెను. అమేయ ధైర్యస్థైర్యాదిగుణ విరాజితుండగు యవన సార్వభౌముఁడు — అలెగ్జాండరు, అనంతాకాశ సీమనంటుచు ధూమకేతువువలె, భూతలంబున నుదయించి, భువనైక వీరుఁడనియు, మహాసామ్రాజ్యాధిపతియనియు, విఖ్యాతిఁగాంచెను. అనంతరము, వీరాగ్రేసరుఁడగు జూలియస్‌సీజర్ మొదలగు మహాపురుషుల బాహుబలిమిచే సుప్రసిద్ధ రోమక్ సామ్రాజ్యము మహావైభవాక్రాంతమై విలసిల్లెను. తదనంతరము, ఆకస్మికముగఁ జెలరేఁగు ఝంఝామారుతమువలె విజృంభించిన ముసల్మానులు మూడుఖండములందలి పెక్కుదేశములను జయించి, శ్రేష్ఠతర సామ్రాజ్యములను నిర్మించి, కీర్తిసాంద్రులైరి. కాని, వాని యన్నింటి కంటెను మహోత్కృష్టతమ మైనది మేటి మొగలాయీ సామ్రాజ్యము. అట్టి మహాసామ్రాజ్యమున కధినాథుఁడగు జహాంగీరు మహావైభవాక్రాంతుఁడై యమర పురాధీశుని వలె దర్బారు చేయుచుండెను.

మహారాజు దర్బారు చేయు నాదివ్యభవనము కడు విస్తీర్ణమై మనోహరమై వర్ణనాతీతమై యుండెను. వివిధమణిమయవిరాజితంబై తారాగణంబులచే దీపించునాకాశము చందమున ననంతశోభాయమానమై, ధగద్ధగాయమానమై మనోహరమై యొప్పు నాదివ్యమందిరోపరి భాగము చూడనలవి గాకుండెను. జీవకళతో నుట్టిపడు వివిధజంతువుల తోడను, నవవికసిత కుసుమగుచ్ఛములతో నిండియుండు సుందరతరవల్లరులతోడను సమృద్ధంబులై యొప్పునందలి చంద్రకాంత శిలావినిర్మిత కంబములు లెక్కకు మీఱియుండెను. వజ్రవైడూర్యాది మణులతో దీపించు కుడ్యభాగంబులు కూడ సాటిలేని మేటిశిల్పుల యనన్యసామాన్య ప్రతిభా విశేషముచే నత్యంత రమణీయంబుగ నలరారు

చుండెను. ఆ సువర్ణఫలకంబులయందుఁ బొదిగిన రత్నంబులు సముచ్ఛ్రితస్తం బుల నిర్మించిన రత్నశాలను ఆధారభూతమై ప్రతిబింబించుచు, వెలుంగుచు శోభిల్లు ప్రవేశించిన ప్రకాశమంతయు తీక్ష్ణకిరణజాలములు వజ్రవైడూర్యాది మణులపై ప్రసరించినచో, వివిధ ప్రతిబింబించు కిరణజాలము లతిశోభాయుతంబుగ గనుపట్టి, యత్యంత మనోహర వైభవంబుల నలరారు నింద్రధనుస్సువలె శోభిల్లును.

వెంటనే చంద్రకాంత శిలలతో నమర్చబడిన ఎత్తైన వేదిక యంతయు సప్తవర్ణములగు రత్నకంబళములచే గప్పబడియుండెను. అమాత్యాది ప్రసిద్ధపురుషులకా భాగము ప్రత్యేకింపఁబడి యుండెను. వివిధమణి విరాజితంబులై యొప్పు బంగరు టాసనంబులు వారి కం దమరించబడియుండెను. ఆ భాగమునందలి సముచ్ఛ్రితంబగు నొకచోట, అనర్ఘ్య మణిమయ విరాజితంబై వివిధాభరణాలంకార శోభితంబై ప్రచండ మార్తాండ ప్రభాభాసురంబై యొప్పు సుందరతర సువర్ణ సింహాసనము మహోన్నతవైభవాడంబరసమన్వితమై యుండెను.

సుఖోపవిష్టుండై, సుందర మందహాసయుక్తుండై వెలుఁగొందుచుండిన జహంగీరు సార్వభౌముఁ డంతలో యుక్తికిపడి, ప్రధానామాత్యు నుద్దేశించి, "ఇప్పుడు మాట్లాడిన వారెవ్వరు!" అని ప్రశ్నించెను.

అమాత్యుఁడు వెలవెలఁ బోయెను. సభాభవనమున నున్న వారందఱు మౌనమును వహించియే యుండిరి. కాన నాతఁడు భయభ్రాంతుండై యెవ్వరు మాట్లాడలేదని సవినయముగ బలికెను.

అంతలో సార్వభౌముఁ డదరిపడి, ప్రకంపితహృదయుండై, వెనుదిరిగి తిలకించెను. "నేను వచ్చితిని!" అని యెవ్వరో యందఱు కర్ణముల గుసగుస లాడిరి. కాని ఎవ్వరు గోచరింపకుండిరి. మఱియు, కేవలి చూచుట కవకాశములేని పాదుషా వారి పీఠముల నెవ్వఁడు గుసగుస లాడ సాహసించును! కాని, యాతఁడు స్పష్టముగ నాలించి యుండుటచే

ప్రాణములు బ్రోసినదే యుండవలెనని తలంచెను. అట్టి వైపరీత్యము సమస్థితిఁ జూచి, [illegible] రాజ సమావిష్టులుగ పరితపించుచుండ, [illegible] [illegible] [illegible] శ్రవణపుటములఁ దాకెను. [illegible] పోసినదే [illegible] మూర్ఛవోయెనని నేలకుఁ జెప్పనక్కరలేదు.

"రాజాధిరాజా! ఈ దినమున చెరసాలనుండు బెహారీవారసుఁడొక్క విద్యను జేసి [illegible] తప్పించుకొని పోయినాఁడు."

ఆ వార్తను విన్నంతనే, జాబ్బేగ్ వ్రాసిన జాబులోని విషయములు మహారాజునకు జ్ఞప్తికి వచ్చెను. తోడనే, యాతని విస్మయ మంతరించెను. అంత మహారాజు మొఱలిడి, తన యమాత్యు నుద్దేశించి యిట్లనెను. "బెహారీవారసుఁడు దొంగఁ దాచిన వేదియున్నాఁడు. రక్షించుటకు రప్పింపుము!"

తోడనే, రాజాజ్ఞ ననుసరించిన యుద్యోగులు లావణ్యఁడై కొని [illegible] రంగున 'బెహారీ, చిరంజీవ! బెహారీవారసా!' యని గంభీరముగ బిలువ నారంభించిరి. రాజోద్యోగుల యాతొందరపాటున నేకస్వరముగ నొక్కని బిలుచుటగాంచి, యుప్పుడే జనసమూహమంతయు అచ్చెరువడి, ఝంఝా మారుతపీడిత పారావారగులవలె ముక్కిలి ఘూర్ణిల్లఁ జొచ్చెను. అంతటి యదృష్టవంతుఁ డెవ్వఁడో, యని విస్మయపూర్వకమనస్కులై రొకరినొకరు వీక్షింపఁ జొచ్చిరి. అంత నొక హైందవఫకీరు జనసమూహము నిటునటు ద్రోసికొనుచు మెల్లగ ముందునకేతెంచెను.

ఒక్కపూటకు గతిలేని యీ ఫకీరునకా యింతటి రాజోద్యోగు లరుదెంచిరి! పెద్దపెద్ద ఉద్యోగులు దినములకొలఁది వేచియున్నను దర్శనమొసంగని మహారాజు, ఈ యల్పున కిట్టి స్వాగత మొసంగ నేల? లేక, మఱియొకఁ డెవ్వఁడైన జనసమూహమున నణఁగియుండునా?

రాజోద్యోగులు సహితము నేకతలంపుల చింతించుచు, డోలాయ

మానవమానసులై యుండిరి. ఏమైనను, పాదుషావారి యాజ్ఞ యనుల్లంఘనము. ఆలసించుట కవకాశము లేదు. కావున, వారినే బిలబిల నీడ్చుకొని, సార్వభౌముని దివ్యసముఖమునకుఁ గొనిపోయిరి.

మొగలాయీదర్బారు బెహారీ యెఱుంగనిది కాదు. ఫతేపూరు సిక్రీనగరమునందలి మౌల్వీ యాకృతిధరించి, యాతఁ డనేకసారు లందుఁ బ్రవేశించి యుండెను. కావున, నాతఁ డించుకేనియు గలవరపడక యెప్పటియట్లు సార్వభౌమునకు సవినయముగ, సగౌరవముగఁ బ్రణమిల్లెను. ఆతఁడు మందహాస మొనరించి యెద్దియో పలుకనుండ, నాసీనుఁడై యుండిన మంత్రిపుంగవుఁడు హఠాత్తుగ భయవిహ్వలుఁడై చటాలున లేచెను. ఆవృద్ధుని యవస్థ గాంచిన జహాంగీరు, అంతలో నాతని కెట్టి యుపద్రవము సంభవించెనో యెఱుంగఁజాలక, నివ్వెఱపడి చూచుచుండఁగ నాతఁడు గద్గదస్వరంబున నిట్టు లనెను.

"మహారాజా! హా! దైవమా! సర్పమెట్టులో నాదుస్తులఁ బ్రవేశించినది. నాపని సరి!"

ఘోరవిషోరగమునకు సహజమై యొప్పు భయంకర ఝూంకారము నిజముగనే యాతని దుస్తులనుండి వినవచ్చుచుండెను. ఆకారణమున నాచుట్టుంగల వారెల్లరు భయభ్రాంతులైరి. భయాధికముచే మతిభ్రష్టులై యున్న తత్సభాసదులకు మంత్రి ధరించిన వస్త్రముల నొక కృష్ణసర్పము గోచర మాయెను! మఱియొక యనర్థముకూడ, నా సమయముననే వాటిల్లెను. సార్వభౌముఁ డాసీనుఁడై యున్న సింహాసనము చెంగట, క్రొవ్విన రెండు మార్జాలములు ద్వంద్వయుద్ధమునకుఁ దలపడి, భయంకరముగ నఱచుచు, పాముకారణముననే భయవిహ్వలులై, యున్న సభికులను బూర్తిగ విగతధైర్యుల నొనరించెను. ప్రతివాఁడును మృత్యువాసన్నమాయెనని యెంచి, యెల్లరు జచ్చినట్టు లుండిరి.

సార్వభౌముఁ డంత పకపక నవ్వి, తన మంత్రివర్యుని గాంచి,

"ఓయీ! ఇంత భయమేల? ధైర్యమూనుము." అని హెచ్చరించెను.

కాని, ప్రాణములదీయు కాలసర్పము తనవస్త్రముల నణగియుండ, నాతనికి ధైర్య మెక్కడ? శాంతి యెక్కడ? కాని నాతఁడు గడగడ వడఁకుచు డగ్గుత్తికఁజెంది యిట్లు విన్నవించెను.

"దేవా! ఈవస్త్రముల విసర్జించుటయే తరుణోపాయము. ఈదీనుని రక్షింపవేడెదను."

మందస్మితవదనారవిందుఁడై సార్వభౌముఁ డిట్టులనెను. "విగత వస్త్రుఁడవై, యీసభాభవనమున నెట్లు నిలువఁగలవు? కావున, భీతిఁ దక్క కూర్చుండుము."

ఇంతలో, జగమును శాసించు మహమ్మారి దర్బారుకైన గణిం పక, క్రొవ్వి, గర్వించి, భయంకరముగ అంగలు వేయుచుండిన మార్జాలద్వయమును భంజించుటకై, వేత్రధరులు దూరముగుండి సద్దుచేయఁ గడంగిరి. వారినిగూడ వారించి, సార్వభౌముఁడు బెహారీని సంబోధించినంతనే, యామార్జాలార్భాటము కట్టువడెను. సర్పము కూడ సందడి చాలించెను!

బెహారీ! నీవిద్య నిజముగ నిరూపమాన మైనది. నీకీనగరమున మేము స్వయముగాఁ జవిచూచి యుంటిమిగదా! ఆభయంకరధ్వాన ముల నిట మఱలఁ బ్రదర్శింతువా?"

తోడనే, వారికి సాష్టాంగమాచరించి, కడుదైన్యముగ బెహారీ యిట్లు విన్నవించెను. "దేవరవారి యాజ్ఞ శిరసావహింప సంసిద్ధుఁ డనై యున్నాఁడను. కాని, నామనవి చెల్లింప వేడెదను."

"ఏమది?"

"ఈదర్బారున నుత్సాహ మంతకంటె కాగలదనుచు, మనవి చేయుచున్నాను."

"మంచిది అట్లు లేకాకనిమ్ము"

"మహారాజా! నా పుత్రుడు నవకస్నైం ప్రకాశించినను, భరింపజాలక ప్రాణవిసర్జనము చేయుచున్నాను. కావున, శరణమంటి —"

ఆ వాక్యమును బెహారీ పూర్తి చేయకుండగనే, సార్వభౌముడు సింహాసనము నుండి పడిపోయెను. మహాసామ్రాజ్యమును పాలించు సార్వభౌముడు సమున్నతమగు సింహాసన మొనరించుట సహజమగును, గాని, కట్టెపుల్లవలె నేల విరిగి పడుట అసహజము; అసత్యమును గాదు. కాని, దుఃఖప్రవాహములవలె వెల్లువగా వచ్చు విజృంభణమును - రోధించుట దుస్సాధ్యముగ నుండెను. కావున, చేయునది లేక, అతడు ఖడ్గమును తీచి, సింహాసనము డిగ్గి, ప్రక్క లుబ్బునట్లు లోలోన నవ్వుచు, స్థలాంతరమునకు రయమున నడచెను. పాదుషా వారు కాపాడుచుండి తీవ్రముగ నవ్విన బేగంలకు మొగలాయి మహోత్కృష్ట ముతో సహించుకొనియుండిన సభాసదుల నడుమ గవ్వాలు తటాలున వినిపించెను. వారందఱును గలసి తోడనే, ప్రక్క లుబ్బునట్లు నవ్వ నారంభించిరి. వారట్లు రణముగ, తీవ్రముగ నవ్వి నవ్వి, మహా కోలాహల మొనరించుచు వెట్టివాండ్రవలె నుండిరి. బెహారీయొక్క యుపాయ ప్రావీణ్యమున కెంతయు నలరి, సాంతమేల ప్రధానా మాత్యుం డగ్గలించెను.

కాని, అభినందించిన యమాత్యుడు దట్టి నిలిచిపోయెను. కారణ మేమి? అసంఖ్యాయుత స్త్రీజన రోదనధ్వానము హఠాత్తుగ బయలు వెడలెను! తోడనే, వారి నవ్వంతయు గట్టిపోయెను. కారణ మెఱుంగజాలక, వారందఱు నిశ్చేష్టితులై పోయిరి. అంతలో, రాణీవాసజన మున కెట్టి ప్రమాదము వాటిల్లెనో, యని వారెంతయు తహతహపడ దొడంగిరి.

సభ్యులా తెఱంగున శూన్యహృదయులై, విచారాయత్తచిత్తులై, చైతన్యవిహీనులై, నిర్జీవ ప్రతిమలవలె వెల్లవాటియుండ, సార్వ

భ్రాంతము చేయుచు నుండెను. శిక్షింపవలసినవాడు ధూర్తుడై యున్నసిత వచనావిముక్తుడై విస్పష్టముగ నిట్లు ఆజ్ఞాపించెను. “మంత్రివరా! నీకొక లక్ష మహర్ల బహుమానము, కొన్ని బిరుదములు నొసంగితిమి. — బెహారీ! నిన్ను గాంచుకొలది మా యానందము వృద్ధి పొందుచున్నది. ఏమి నీ విశ్వాసనైపుణ్యము!”

అట్లు బహిరంగముగ జహంగీరు గంధర్వశాలయందు నిల్చి, బెహారీ సేవకుని కారకుడని పొగడినంతనే, తత్సభాసదు లెల్లరు సమయోచిత భరితులై, విస్మయాక్రాంత స్వాంతులై, యట్టి విశేష బహుమానము లందుకొనుట కాతడు తప్పక తగియున్నాడని ఏకగ్రీవముగా నామోదించిరి. బెహారీ మాత్రము సంతసింపక, చేతులు జోడించి, దైన్యముగ నిట్టు లనెను.

“రాజాధిరాజా! తమరు సర్వజ్ఞులు. నాకింత ధనమేల! ఏమి కావింపవలయును?”

“ఐన, నీ కేమి కావలయును?”

“దేవరవారు కటాక్షించి యున్నారు. దుస్సాధ్యమగు భవదీయ కృపాభిమానముల కీపిన్నడు పాత్రుడనైతినో, నా ప్రార్థన లాలించి యువరాజును, (ఖుర్రము) ఆ మహానీయుని యువతీలలామను కూడ క్షమింతురుగాక. వారే భావిచక్రవర్తి యనియు, చక్రవర్తినియనియు, ప్రజ లామోదింతురుగాక. నే నంతకంటె కోరున దేముండును?”

జహంగీరు సహజముగ కరుణార్ద్రహృదయుడు. తోడనే, యాతని చిత్తము కరగిపోయెను. నిజ తనయునిపై గల యనురాగప్రేమకు సాక్షీభూతముగ, నాతని నేత్రాల నయనకోశంబులనుండి ప్రవహించు సంతోషబాష్పములు జలజల రాలెను. అంత కాసుల నొక్క తృణప్రాయముగ విసర్జించిన బెహారీకి, షాజాదా ఖుర్రమునెడ గల స్వామిభక్తిపరాయణత్వాది మహోదారగుణము లాతని హృదయమున గాఢముగ

నాకిట్లనెను. ప్రమోదితాత్ముఁడై, ప్రకంపితవ్యాకులుఁడై, యాతఁడు ప్రకంపిత స్వరంబున సభాభవనంబున నిట్లు పలికెను. "సభ్యులారా! గమనింపుఁడు. నా యనంతరము కుమారుఁడగు షాజాదాఖుర్రము "షాజహాన్" యను సార్థకనామధేయము ధరించి నా వెనుక సింహాసనము నారోహించును. అతని యర్ధాంగియగు "తాజమహాలు" చక్రవర్తిని కాఁగలదు. నా యభీష్టమునకు విరుద్ధముగ మీ రెవ్వరు ప్రవర్తింపకుఁడి, పరమాత్ముని సమక్షమున బాసచేయుఁడు!"

అనఁడనే, తత్సభికులెల్లరు దిగ్గునలేచి సర్వమయుఁడగు దైవమును స్మరించుకొని సార్వభౌముని యభిప్రాయానుసారముగ మెలంగుదుమని యేకగ్రీవముగ బలికిరి. ఈ తెఱంగున సర్వజనామోదము పడయుటచేతనే, సకాలమున ఖుర్రముసులువుగా సామ్రాజ్యాధిపతి కాఁగలిగెను.

తాను సంకల్పించిన ధనరాశి బెహారీ కొసంగి సూర్యుఁడస్తంగతుఁడగునంతనే, వానిని 'దివానీఖాను' నందు ప్రవేశపెట్టవలయునని తన యమాత్యున కాజ్ఞాపించి, సార్వభౌముఁడు సభచాలించెను.

౩౮

శక్తిస్వరూపిణి యగు నూర్జహాను దర్బారు చేయు దివ్యభవనము దివానీఖాన్ వివిధాలంకారవిరాజితంబై మహావైభవసమన్వితమై యొప్పు సార్వభౌముని సభాభవనముకంటె నియ్యాది సహస్రాధిక శోభాయమానముగ నుండెను. నిర్మలచంద్రకాంత శిలానిర్మితంబులైన యందలి కుడ్యములు స్నిగ్ధములై, మనోహరములై దేదీప్యమాన మణిమయ విరాజితంబులై చిత్రవిచిత్రాలంకారశోభితంబులై, కరం బానందదాయకంబులుగనుండెను. సుందరతరశిలానిర్మితంబులైన యందలి స్తంభములుకూడ నానామణిగణసంకీర్ణంబులై, నేత్రపర్వంబులై యుండెను. నవవికసితకుసుమ విరాజితంబులగు మనోహర వల్లరులవలె నమందా

నందనవనముఁ గూర్చు నొక పుష్పబాటికం దసిరళ్రముగ నుండెను. సహస్రాధిక వైభవాడంబరములతో రాజిల్లు సింహాసన మొకటి సముచితస్థలంబున నమర్పఁబడె. రాజవంశములందు సుఖాసీనులై యుండుటకై నవసింహాసనాళికాతల్పము జనాన వైభవముతో నలంకరింపఁబడెను.

మనోహరాకారుఁడగు జహంగీరు సార్వభౌముఁడా సింహాసనము తల్పమున్నై, సుఖాసీనుఁడై యుండెను. భువనైకసుందరి యగు నూర్జహాను నిజప్రాణనాథుని చెంగట నాసీనయై యుండెను. తారకాగణంబుల వలె విరాజిల్లు సుందరతర పరిచారికాగణంబులందు పరివేష్టించియుండిరి. నిజగాన సుధారసధారలచే రాజదంపతుల యుల్లముల రంజింపఁజేయు కోమలాంగులు మనోహర కాంచనాభరణ ధారిణులై, చిత్రవిచిత్రాలంకృతులై, బారులు తీర్చియుండిరి. అందు సముచితస్థలంబుల గేలాడు సహస్రబాహువులుగల దీపరాజముల కాంతిచే రాజమందిరము సహస్రాధిక వైభవసమన్వితమై, అసమాన తేజోవిరాజితంబై యుండెను. ఇంతియు నపూర్వ సుగంధ సౌరభముల వెదజల్లు ననేక ల్యాకరిమళ పదార్థములం దసిరళ్రముగ నమరి యుండుటఁ జేసి గల భాగ్యవంతుల హృదయానంద లహరీతరంగముల నోలలాడించుచుండెను. పాఠకమహాశయులారా! స్వర్గమును మించునట్టి వైభవాక్రాంతమై, యమితానందదాయకంబై యుండునా? ఆ సమయమున దర్శనమగుటచే బెహారీ యందు ప్రవేశించెను.

దర్బారుసాంప్రదాయము ననుసరించి యాసింహాసనము సమీపించి, సముచితముగ సాష్టాంగదండప్రణామంబు లాచరించి, దైవాంశ సంభూతులగు నారాజదంపతుల దివ్యపాదారవిందముల చెంతనున నిల్చికొని నేలను ముద్దాడి బెహారీ సవినయముగ లేచి కరములజోడించి సార్వభౌముని యాజ్ఞకై వేచియుండెను. అందలి జనులందరు వానినే దిలకించుచుండిరి. వాని యనన్య సామాన్య విద్యానైపుణ్యము వెల్లించిన జహంగీరు వాని నాకార్యమునకు నియోగింపఁబోయి, మహారాణి

వంక నొక్కసారి తిలకించెను. కాని, జహాంగీరు విస్మయము నెట్లు వర్ణింపఁ గలము? సుధాకరబింబసదృశ విరాజితంబై యుండు స్వర్ణకేశాచ్ఛాదనం బగు నొక గూఁడి నూర్జహాను మొక్క సుందరవదనబింబము నూహ్యనిం గాంచు చంచరీకనిచయంబులు, బూర్తిగ గళావిహీనమాయెను. కారణ మేమి?

కారణ మదెట్లుకైనను, జహాంగీరున కపకారము లేదాయెను. మహాసత్త్వసంపన్నులగు వాయువదనాది సేనతలం జీరికింగొనక, నిశ్చలముగ నిలుచు హిమాచలమువంటి గంభీరశరస్కాంతముగు మహారాణి బెండువలెనూగి గాలిలో నల్లలాడు నవపల్లవమో కుసుమవల్లరివలెఁ గంపించెను. ఆ భీతహరిణేక్షణను బరివేష్టించి యుండు కోమలాంగు లందఱు భయభ్రాంతచిత్తలై వీక్షింపసాగిరి. ఆ భువనైకసుందరాంగియే సర్వాభీష్టప్రదాయిని యని యెంచి సంతసించు సార్వభౌముఁ డగు జహాంగీరు వేఱుగఁ జెప్పవలయునా? ఒక్కక్షణకాలమున నంతటి వింతజరుగుట నైంద్రజాలికుని సామర్థ్యమువలెనుండెను. విస్మయపారావారమున మునిగిపోయిన జహాంగీరు లేచి కనువిచ్చి కారణ మరయు నంతలో నూర్జహాన్ మహారాణి సజావుగ నొకదిక్కుగా నెత్తి గాలిపై దృష్టి నిల్పి, దురంతభయాక్రాంతచిత్తయై యావిరళఘర్మకణ విరాజిత శరీరయై, గద్గదకంఠియై, యవ్యక్తముగ నిట్లు పలికెను. "హా!—హా! అదే—అదే—హా!—ఏమి!—అ—దే!—"

"ప్రేయసీ! ఏది? ఏమది!" అని తత్తరపాటుతో జహాంగీరు ప్రశ్నించెను.

"హా! ఆ కంఠమె—అదే స్వరము! భ్రమ యనుట కవకాశము లేదు. స్పష్టముగ వింటినే! ఇంకను సందియమా! హా! దైవమా! ఇంత కాలము భూగర్భమున నణఁగియుండియు, నిపుడు ప్రకోపించికొని యురు దెంచెనా యేమి? లేక పునర్జీవనమా! హా! హా! హా!"

మూర్ఛరోగపీడితురాలివలె నా వనితామణి క్రుంగిక్రుంగి, యప్రవ

మూర్ఛితురాలగా నిజప్రాణనాథుని విశాలవక్షస్థలంబున వ్రాలెను. కారణ మేర యెఱుఁగని శోకావేశంబున భయవిహ్వలులైరి. బెహారీ సహితము కంపించుచున్నట్లే యుండెను. మహారాణి యేమాత్రమో గాని, తనమనంబు కేవలము శ్రవణగోచరము కాకుండెను. ఐనను నూర్జహాను గొనకొని కోమల శ్రవణపుటముల నీ పరుషభాషణంబు లతిదారుణం బుగఁ దాకెను. "నూర్జహాన్! నన్ను గుర్తింపఁజాలవా? పాదుషా వారి భాగ్యవైతివని నన్నుఁ బూర్తిగ మఱచితివా?"

అనవమోహనాంగి కోమల తనూలత యొక్కసారి తీవ్రముగఁ గంపించెను. దుర్భరమగు హృదయసంక్షోభము కాఱుమేఘము వలె నామె సుందరవదన బింబము నాచ్ఛాదించెను. కారణ మెఱుఁగని జహాంగీరు మిక్కిలి బెగడొందెను, "ప్రేయసీ! ఈ కలవర మేల? ఇందెవ్వరు లేరే! ఇంతలో నంత దైన్యమేల సుందరీ! నన్నుఁ జూడుము." అని పరిపరి విధముల నిజహృదయ పరితాపమును వెలిబుచ్చెను.

"హా! దైవమా! అయ్యో! ఇందెవ్వరైన నున్ననేమి, లేకున్న నేమి! అయ్యదే కంఠము! స్వర మయ్యదే! ఇంకను సంశయమా? ఆ స్వరము—షే-షే-షేరు—ఖాహా—ను—దే—"

పలుక లేక, పలుకలేక, నూర్జహా నా తెఱచిన గద్గదస్వరంబున బలికినంతలో, పిడుగువంటి శబ్ద మొకటి బయల్వెడలెను. తొంటి మాటు లొక్క మహారాణియే గాక అచటి జనసమూహ మంతయుఁ గూడ విస్పష్టముగ నాలింపఁగలిగెను.

"హా! హీ! హా! నన్ను గుర్తింపజాలవా, నూర్జహాన్! సార్వ భౌముఁడు పలికిన మఱువనగుదు, గాని నీవెన్ని మఱువఁగలవు!"

ఆవ్యక్తి మహారాణివలెఁ గంటికి గోచరమై యుండినను, ఆస్వరము మాత్ర మెఱుఁగనిది కాదు. ముఖ్యముగ జహాంగీరు హృదయక్షేత్రమున బిడుగువలె నాటుకొనెను. ధీరస్వాంతుఁడగు

ని మహారాజు నిర్జీవప్రతిమవలె కదలక నిలుచుండెను. అనేక సంవత్సరముల క్రిందట జరిగిన చరిత్ర లాతని మనోనేత్రముల సమక్షమునం దాండవించెను. తోడనే, పౌరుషవంతుడు వ్యాఘ్రమువలె [illegible] వలె నిలిచెను. ఐనను, అంతలో ధైర్యమునాతని జహాంగీరుపై నొక్క తీక్షణవీక్షణముఁ బ్రసరించి, తోడనే [illegible] నిజ హృదయాభిప్రాయమును [illegible] దైన్యస్వరంబున, తన యర్ధాంగి కిట్లు ధైర్యము చెప్పెను. "ప్రేయసీ! భీతిల్లకుము. ఇదంతయు చిత్త విభ్రమము, మనో వైకల్యము. ఈ స్వప్నపు మంద [illegible] నేను దేలుదము. ధైర్యమువహింపుము."

కాని, గంధగజేంద్రయూధములు సొచ్చిన పద్మాకరము చాడ్పున గడుంగడు సంక్షోభించు మహారాణి చిత్తమునకు శాంతి యెక్కడిది! ఆ కుసుమగాత్రి నిజహృదయ పరివేదన మతిశయింప గమకింప, నా సభాభవనమున మఱియొక వైపరీత్యము సంభవించెను. రాజదంపతులఁ బరివేష్టించియుండిన యూడిగపు లందఱు భయాధిక్యముచే గడగడ లాడఁ జొచ్చిరి. కారణమేమి?

ఆ మహాలుచుట్టును సైనికనికాయంబుల కోలాహలంబును, వివిధాయుధ సంఘట్టనంబుల భయంకర కణకణధ్వానంబులును విననాయెను. పోరాటము జరుగుచుండెనని స్పష్టమాయెను. సమరచిహ్నములగు హుంకారములు, ఝూంకారములు, హాహాకారంబులును గూడ బయల్వెడలెను. అంతలో హఠాత్తుగ, "హా మహారాజా! రక్షింపుడు. ఘోరము! ఘోరము! మమ్మారక్కసుల బారినుండి రక్షింపుడు," అను దీనాలాపంబులు సింగిముట్టెను!

అట్టి విషమపరిస్థితులందుఁ బరిచారికాగణము కంపించుట సహజముగదా, కారణమరయఁజాలని నూర్జహాను సహితము ప్రకంపిత హృదయయై దిగ్గునలేచెను. కాని, జహాంగీరామెను వారించి ధైర్యముఁ

గలిసి, విషయమును విమర్శింప వాంఛించెను.

కాని, విమర్శించుట కవకాశ మెక్కడ? వారుండిన దివ్యాగారమే, యంతఃపురమో, రణరంగముగా పరిణమించెను! నక్షత్రములవలె విరాజిల్లు నట్టి సుందరాంగు లందఱు నేలకో, క్రోధావిష్ట భుజంగాంగనల చందంబున గసుగసలి, యొండొరులు జూరచూర వీక్షించుచును, తిట్టుచును, కేరుచు నంతమాత్రమున దనివినొందక, వాగ్దండపారుష్య సముత్సుకలు యొకండొకళ్లైయెన జలింపక, తుదకు ముష్టియుద్ధమునకుగూడ సిద్ధపడిరి.

"ఓసీ! ఇంత పొగరమేమే!"

"ఇదేమిపాపమే! నిష్కారణముగ జగడమా?"

"ఓహో! సంగతి చిలవలె నున్నావే! మనిషికో దెబ్బ గొడ్డుకొక తాపు, అన్నారు, కాబట్టి ఇదిగో!" (ఒకదెబ్బవేసెను.)

"ఛీ! పాపాత్మురాలా! ఊరుకొన్నకొలది నల్లేరు మీఁదికి బండివలె నెగిరి పడుచున్నావే. ఇది మంచికి గాలము గాదు. కావున, ఒకటికి రెండు!" (అని రెండుతన్నెను.)

* * * *

"ఓసీ! ఏమంటివి!"

"నేనేమంటినే!"

"నోటికివచ్చినట్టు ప్రేలడమే కాకుండ, అబద్ధముకూడనా? గయ్యాళీ! మఱల నోరెత్తుము, ఏమిచేసెదనో చూచెదవు!"

"అబ్బా! సహించినకొలది నువ్వాదివివలె త్రుళ్ళిపడుచున్నావే! భద్రము!"

"శ్రుతిమించినది. ఇదిగో నీపొగరణచెదను!" (అని పలికి, పైఁబడి లెంపలు వాయించెను. రెండవస్త్రీ, కసిదీఱ, అఱచెను. మొదటి స్త్రీ కఱచెను!)

* * * * *

స్వర్గమునకే మహావైభవసముజ్జ్వలమై యొప్పు నా సభాగార మా తెఱంగున నొక్క ఘటికలో భయానకరణరంగమాయెను. స్థలిమీఁద స్ఫుటవలె నుత్పన్నమైన యాగంతుకగోళములో, నాలిలి కోలాహలము గుఱించి మఱియు, కొంత యుండు కేనియు నరసింహజాలక, మహారాణి చేషలుడి, శిల్పవక్త్రి, తెప్పవాడ్యక వీక్షింపఁదొడంగెను. జహాంగీరు మాత్రము నిజాననము మాఱుగుపఱచి, లోలోన నవ్వఁదొడంగెను. అంతలో సభయొక్క వైపరీత్యము సంభవించెను. రక్కసులవలెఁ బోరాడుచుండిన జవరాండ్రకోపోద్రేక మెట్లు ప్రారంభమాయెనో, యట్లుశీ చల్లారెను. నాటకరంగమునందలి దృశ్యమువలె నదృశ్యమంత రించి, మఱియొక దృశ్యమేర్పడెను. క్రోధమంతరించిన, భయము ప్రవే శించెను. ఆసుందరాంగులందఱు భయవిహ్వలులైరి. గాలిలో నల్లలాడు కోమలలతిరుచ్ఛత్రమువలె, వారు కంపింపఁజొచ్చిరి! వారందఱు నొకరాశిగా నేర్పడి, యిటునటు నెరగుబాటుల వీక్షించి, ఏమియు నొనరింపఁజాలక, రాజసభపతుల జూసి "మహారాజా! రక్షింపుఁడు. వ్యాఘ్రము మెట్టులో పడుబడి యేతెంచుచున్నది!" యని విలపించి యా విశాలసింహాసనముక్రింద డాగియుండఁ బ్రయత్నించిరి.

వ్యాళయువిదారణం బొనరించు వ్యాఘ్రగర్జనలు నిజముగనే విన వచ్చుచుండెను. ఆ భయంకరధ్వానము లంతకంతకు సమీపించెను. తుదకు బీగము మహాలునం దయ్యది ప్రతిధ్వనింప నారంభించెను.

సార్వభౌమునకు తద్భయానకప్రదర్శనము మిక్కిలి యానంద దాయకముగ నుండెను. అమితానందపరవశుఁడై యాతఁడు బెహారీ నుద్దేశించి యిట్లు పలికెను. "బెహారీ! నీవిద్యాకౌశలము కడుంగడు శ్లాఘనీయము. ఇక్కటమందాది విద్యలందారితేఱిన యైంద్రజాలికుల నెందఱినో గాంచియుంటిని గాని, నీవంటి యసాధారణకృత్యము లొనరించు వానిని మాత్రము, నేటివఱకుఁ గాంచియుండలేదు. గారడీ

వారలను సాధారణముగా సమానేంద్రియములుగల ప్రాణులఁ జేసియుండెను. కాని, ఓహో! పంచేంద్రియములను వశపఱచుకొని, మహాప్రభువుల బొమ్మలవలె నాడింప జాలియున్నావు. నీయనన్యసామాన్యప్రభావమును నేను తొల్లి వినియుంటిని చూచుటచే నిశ్చయహృదయుఁడనై యుండఁజాలితిని. కాదేని, పికారదివాన నేనును గీలుబొమ్మవలె నల్లలాడవలసినవాఁడనే. స్వర్గమునకు మహావైభవముతో నవరాత్న నీమందిరము రెక్కపాటులో భయంకర నరకకూపముగా మార్చివేసిన నీవిద్యాప్రభావమునెంతో కొనియాడినను గడువితీరదుగదా. కాని, ఇట్టివాని కెట్టి బహుమాన మొసంగవలయునో తెలియకున్నది.”

అంత బెహారీఖాను వినయపూర్వకముగాఁ బ్రణమిల్లి, సముచితముగా నిట్లు బల్కెను. “మహారాజా! దైవాంశసంభూతులగు రాజసంపతుల కొక్కక్షణమైన నానందము నొసఁగఁజాలితి; ధన్యుఁడనైతి. నాకిదియే పదివేలు. ఇంతకంటె మహాభాగ్యమేమున్నది.”

యథార్థము నెఱింగినంతనే, పరిచారికలందఱు విస్మయపరవశులై లజ్జావనతవదనలై, తామొనరించిన యుద్భావచేష్టలకై యెవ్వరి ముఖముఁ జెప్పుకొనవలయునో యెఱుంగఁజాలక వెలవెలబోయిరి.

నూర్జహాను దిగ్భ్రాంతురాలాయెను. ఒక్కపూటకు గతిలేనివాఁడు — ఫకీరు — మానవాతీతకృత్యములొనరించి, తనవంటి వివేకవంతురాలిని సహితము కీలుబొమ్మవలె నాడించుటగాంచి, మహామహారాణి విస్మయాక్రాంతచిత్తురాలాయెను. ఐనను, ఆమె యుదారస్వభావముగలదగుటచే, వాని విద్యావైభవమున కెంతయు నలరి, తన హృదయానందమును సార్వభౌమునివలె నాగ్రహముగ వెలిబుచ్చెను. నాఁటఁగోలె, బెహారీ ఖా యాస్థానమున స్థాన మలవడెను.

స్వామిభక్తి పరాయణత్వమున బెహారీని జేరొక్కరు, మఱియొకని జేరొక్కనవలయునుగదా. వాని స్వామిభక్తి యపారమగుటయేగాక, అవిస్మరణీయమై, శాశ్వతప్రాయమై యుండెననుట, యతిశయోక్తి కానేరదు. ఆ సమయము మతిదారుణమైనది. స్వరాజ్యమునకై తీవ్రకాంక్షులు యుద్ధసన్నద్ధులై దేశమును మానవ రుధిర పారావారమున ముంచివేయవలసిన మహా సంకటసమయమై యుండెను. సస్యశ్యామల శోభితమై, సకల సంపదభిరామమై, యొప్పు భారతీదేశమును దహించివైచెడు దావానలము ప్రజ్వరిల నుండెను. అట్టి మహోపద్రవమును నేర్పుమీఱ, బెహారీ తొలగించెననుట యతిశయోక్తి కాదు. చక్రవర్తియొక్కయు, చక్రవర్తిని యొక్కయు సహోదర్యాభిమానముల కాతండు పాత్రుండాయెను. బీగము మహాల సందలి బీగములును పరిచారికలును గూడ వానిని ప్రేమాభిమానములతో గౌరవింప దొడంగిరి. సర్వశక్తియుతుండగు భగవంతునివలె, వారిని నవ్వించుచు, గారించుచు, నాడించుచు, వెఱపించుచు, సర్వకాల సర్వావస్థలయందును వాడు వినోదింపఁ జేయుచుండెను. మురళీగానలహరీతరంగ డోలికలలో నుయ్యాలలూగు సుందరతర భుజంగాంగనవలె, మహారాణి సహితము వాని చెయిదముల కలరి, పారవశ్యముఁ జెంది, యనిర్వాచ్యానందము ననుభవించుచుండెను. ఒకానొక సమయమున వాని విద్య గాంచి, యమందానందకందళిత హృదయారవిందయై, కంఠసీమ నలంకరించిన యమూల్యమణిమయ విరాజితంబైన హారముఁ దీసి, మహారాణి వాని కంఠమున వైచెను. ఒక్క కాసైన వెలలేని బెహారీ, యీ కారణమున, నొక్కక్షణమాత్ర కాలమున నొక కోటీశ్వరుఁ డాయెను.

మహాప్రాభావమును జూపింపు మహావ్యక్తులకు నరిజేయుదురే దృష్టాంతముగా. ఆ యీమ, నారీజాతి గల్పకమును సార్థకము జేసి, నారీ మహారాష్ట్రాభిమానమునకు ప్రాప్తించె దగును, అసాధ్యమనియే చెప్ప వలయును. బెహారీ శక్తికార్యము సాధించెను. అట్టివాఁడే ధన్యుఁడు, భాగ్యవంతుఁడు. రాజులు ఉమ్రావులు సైన్యాధిపతులు మొదలగు వారు సహితము సాష్టాంగము వహింపవలసిన మహాదృష్టవంతుఁడు. అతఁ డొక రాష్ట్రాధిపత్యము కాంక్షించినను, సులభముగా పడయఁ గలఁడు. కాని, వాఁ డట్టిదానికై కోరక, అమాత్యాద్యధికార వర్గమును హరసింపక, సేవక బృందమును బీడింపక, అంతఃపురమెడ సమాన ముగ మెలఁగుచు, సంపత్తిని హర్షాంబుధి నోలలాడించుచు, సర్వజన వంద్యుఁ డాయెను. “ఒక లక్ష మొహరీలే కాదు, అంతకంటె నెక్కుడు పారితోషికము గ్రహింపఁ దగియున్నాఁ” డని వారందఱు నేకగ్రీవముగాఁ బలికిరి.

కాని, గగనతలంబున విహరించు విహంగమువలె సమస్తప్రదేశములు స్వైరవిహార మొనరింప వలసిన బెహారీ, యెంతకాల మిచ్చట నిలువఁగలఁడు? ఆతఁ డాగ్రానగరము వీడు కాల మాసన్నమాయెను. తన దివ్యనామాక్షరములుగల పదివేల సువర్ణనాణ్యము లాతనికి బహుమానముగా మహారాణి యొసంగెను. నూర్జహాను నామాక్షరములు ధరించు నొక్కొక్కనాణ్యము నూఱిటికంటెను విలువైనదని జహాంగీరు శాసించి యుండెను. కావున, ఆబహుమానము పదిలక్షలని మనము గమనింపవలయును!

అంత బెహారీ కృతజ్ఞతా పూర్వకముగాఁ బ్రణమిల్లి, వినయపూర్వకముగ నిట్లు పలికెను.

“తల్లీ, జగదీశ్వరీ! దీనాతిదీనుఁడగు నీసేవకుఁడు శలవుకోరుటయర్పింప దలచి యున్నాఁడు.”

"ఓయీ! నాకీవొకసారి నీవిద్యఁ బ్రదర్శింతువా యేమి? కావిమ్ము!"

"తమకుఁ జెందవలసిన వస్తువును దయతో సమర్పించెదను."

అట్లు పలికిన బెహారీ తనసంచి విప్పి, సూర్యునివలె వెలుఁగు వజ్రపుటుంగరమును దీసెను. అందు నూర్జహాను నామాక్షరములు లిఖింపఁబడి యుండెను. దాని నామె తోడనే గుర్తించి, విస్మయము దెలుపుచు నవ్వు నవ్వి యిట్లనెను. "వలదు. నే నీయంగుళీయక మెవరి కొసంగితినో, యామెయే ధరించుఁగాక. ఆమె దుర్వినియోగము చేయు దని విశ్వసింతును."

"జగదీశ్వరీ! ఐహికవిషయముల నామె పూర్తిగ విసర్జించి యున్నది. కావున, ఈయుంగరము అమూల్యమైనదైనను, ఆమె కేల?"

"ఐనచో, నీవే ఈయుంగరమును బహుమానముగా గైకొనుము. నేఁటినుండియు నీవు మొగలాయీ దర్బారునందు బ్రధానోద్యోగ భారము వహింపుము. నీపదవి కీయంగుళీయకము తగియుండును."

"జగదీశ్వరీ! నేను సర్వసంగపరిత్యాగ మొనరించినవాఁడనే! కావున నేనెట్లు ధరింపఁజాలుదు?"

అంతవఱకును మౌనము దాల్చియున్న సార్వభౌముఁ డిట్లు ప్రశ్నించెను. "నీవు బహుమానముగ గడించిన ధనరాశి నేమిచేయుదువు?"

"ఆవిషయము గుఱించియే తమతో మనవి చేయవలసియున్నది. ఆధనమంతయు నొకరి కిచ్చివేయఁ దలఁచియున్నాను."

"ఎవరికి?"

"ఒక చిన్న బాలికకు. సంతానహీనుఁడ నగు నాకు అయ్యదే పుత్రుఁడును, పుత్రికయును. మహారాణి యెఱింగియేయుందురు."

"ఏ బాలిక?" యని యామె ప్రశ్నించెను.

"తమ పరిచారిక యగు జులేఖావద్ద కష్టపడిప్పుడే తెంచుచుండెడి దుఃగాలీ."

"ఔనౌను. చాలసారులు మూచినట్లుగే జ్ఞప్తికి వచ్చుచున్నది"

"తమరు నాకే మొసంగినను, ఆబాలికకే చెందును. కావున నేను ప్రార్థించున దేమన — ఆధనమును ఈ హారమునుగూడ దులారీ దేవి కేచుచుటవరకు దమ కోశాగారమున భద్రముగ నుంచునటు లాజ్ఞాపింపుడు."

"ఆబాలిక యిప్పుడెచటనున్నది?"

"సరిగాఁ జెప్పఁజాలను. ఆవయూపురము విడిచిపోయి తనతల్లిని— తమ తొంటిపరిచారికను గలిసికొనును."

"సరే! ఆయుంగరము నాబాలికకే పసదనముగా నొసంగెదము. నేనుతల్లిని గోల్పోతినిగదా! ఆస్థానమున బిల్లను నిలిపెదను."

"చిత్తము, చిత్తము. ఏలినవారి యభిప్రాయము నామె కెఱింగించెదను. పూజ్యులగు రాజదంపతులు నాకిఁక సెలవు దయచేసెదరా."

వానిని విడనాడుటకు వారిద్దరును సమ్మతింపఁజాలకుండిరి. కావున సార్వభౌముఁడిట్లనెను. "సెలవా! వలదు. నీకొక యుద్యోగ మేర్పఱచెద."

"మహారాజా! పేరుప్రతిష్ఠ లెఱుంగని యొక చిన్నగొల్లవంశమున జన్మించిన, నాకా యుద్యోగము! విద్యాగంధ మెఱుంగని శుంఠను; మరియు వయసు చెల్లినవాఁడను. అనుభవజ్ఞులకైనను దుస్తరములగు పెద్దపెద్ద రాజకీయోద్యోగములు దౌర్భాగ్యుఁడను నాకేల! మఱియు, నే నైహికవిషయములను విసర్జించియుంటిని."

"ఏమైనను, నీవాచరింపవలసిన కార్య మొకటి యున్నది. కృతకృత్యుఁడవై మా మెప్పువడసిపొమ్ము."

బెహారీయవస్థ దుర్భరముగా నుండెను. పాదుషావా రెట్టి కార్యభారమును దనపై వైచెదరో యూహింపఁజాలకుండెను. వారంతగాఁ గోరునపుడు కాదనుట యసభ్యము; మీఁదుమిక్కిలి ప్రమాదకరము. కావున నాతఁడు శిరము వాల్చి "దేవరయాజ్ఞ నెఱింగింపవేడెద" నని సవినయముగఁబలికెను.

"మంచిది. ఢిల్లీనగరమునందలి హత్యలంగురించి వినియుంటివా?"

"చిత్తము, దేవా!"

"తత్ప్రధానహత్యాపిచ్ఛేదనమునకై మొదటనే నియోగింపఁబడియుంటివి గాని, కార్యము లేకపోయెను. ఈ కార్యము సాధింపఁగలవని విశ్వసించెదను!"

"ఏలినవారి దాసుఁడను."

"నీ శక్తిసామర్థ్యముల నెఱుంగుదును. అన్యులకిట్టి కార్యము సాధ్యము కాదు. ఆహంతకులఁ గనిపట్టుదేని, నీకు కలకాలమును బహుమానము లభింపఁగలదు. అనంతరము, నీవిచ్ఛవచ్చిన స్థలమునకేగ వచ్చును. కావున, నీవు రయంబున ఢిల్లీనగరమునకుఁ బొమ్ము."

"చిత్తము, దేవా!"

"మఱియొకటి. పాక్వేషును వధించిన నరాధమునిఁగూడ బట్టవలయును. నీవిఁక నాలసింపక, ఢిల్లీకిఁ బ్రయాణమగుము. దీవాను గంగామల్లు నీకు కావలయు సహాయములనెల్ల సమకూర్చును."

"జగద్రక్షక సార్వభౌములగు తమరు కృపాయుక్తచిత్తులై, నన్నిట్టి మహత్కార్యమునకు నియోగించునప్పుడు, ఈ దీనుఁడు ఢిల్లీపట్టణము బోవలయునా?"

సంభ్రమాశ్చర్యయుక్తుఁడై "ఏమీ?" యని సార్వభౌముఁడు ప్రశ్నించెను.

"ఢిల్లీనగరమున నొక్కహత్యయైనను జరుగలేదు. కావున, అంత దూరము పోనేల?"

రాజదంపతులిద్దరు నాశ్చర్యనిమగ్నమానసులై, "హత్యలెక్కడ జరిగినవో శీఘ్రముగఁ జెప్పుము!" అని కోరిరి.

"ఇక్కడ — ఈ యాగ్రానగరముననే."

"ఆగ్రానగరముననా? ఇక్కడనే! ఆశ్చర్యకరముగా నున్నదే!"

"మహారాజులారా! ఆగ్రానగరముననే గాదు. ఈ దుర్గముననే

ఈ బీగము మహాలునందే —”

రాజకుమారుఁడు నివ్వెరపడెను. బెహారీపై దృష్టినిల్పి, సాశ్చర్యముగా మహారాణి కిట్లు పలికెను.

“కాని, సుగ్రతికలేఖనము లన్నియు ఢిల్లీనగరమున గోచరించు చుండెనే, వధ్యులందఱు పురుషులే!”

సార్వభౌముఁడు తీవ్రస్వరంబున నిట్లు లనెను. “పోతుటీఁగయైనఁ జొరఁ జేరని యీ మహామహలునందు పురుషు లెట్లు ప్రవేశించిరి? అసంభవము!”

“నా పల్లవముల సైకిలప వేడెద. పురుషు లీ మహలునందప్పుడప్పుడు ప్రవేశించుచుండిరి. ఒకపురుషుఁడు మాత్రము స్త్రీవేషము ధరించి సదా యుండుఁ దిరుగాడుచుండెను.”

అది వినఁగనే, సార్వభౌముని సుందరవదనము క్రోధముచే సంధ్యారుణ రాగభాసురంబాయెను. దొండపండువలె జెలతేగిన క్రోధాగ్నులను నొక్కి తత్ చల్లార్చికొని, నిజవిశాలనయనముల కెంపుసొంపు వహింప, రూక్ష స్వరంబున నాతఁ డిట్లనెను.

“నీ వచనము లసంబద్ధములు. ఎట్లు విశ్వసింపనగును? పౌరుషహీనులగు ఖోజాలు మాత్రమె యిందుఁ బ్రవేశింపఁగలరు. తత్కార్యభారము వహించియే, మత్సరా కావలి కాచుచుందురు.”

“దేవర యనుజ్ఞ యొసఁగునేని, సర్వము విశదీకరింతును.”

“అవును! నీవు సర్వము విశదపఱుపవలయు.”

“చిత్తము! బీగముమహలునందు సంచరించుచుండిన గహ్వర్జాను పురుషుఁడని జగదీశ్వరి యూహించియుండుగదా.”

“ఔను. షరీఫుబాను నెరనూటబై గహ్వర్జానును నియోగించియుంటి నని జ్ఞప్తికి వచ్చుచున్నది. వాఁడు స్త్రీరూపముననే యుండెను. కాని ప్రసంగ వశమున వాఁడు పురుషుఁడని యనుమానించుట కవకాశము కలిగెను. కాని, నానియమమంతయును నవి స్మరణముగ నెఱుంగఁగోరెద.”

బెహారీ తనలో దానిట్టు లనుకొనెను.

“ఆహా! “రాజుతోడి చెలిమి పులితోడి చెలగాటమువంటి” దని చెప్పిన మహనీయుని వాక్యము నిజముగ వేదవాక్యము. ఏక్షణమున నాయుత్సాహ మణగునో, ఏక్షణమున నాపైబలి క్రోధమూని, హాలాహలరీతి మానవతను లంఘించునో యెఱుంగరాదు. రాజుల దయాదయ లట్టివే. అవ్యాజ కరుణాచంచలము. నీటిబుగ్గవలె క్షణభంగురము. జయకల్గిన, ప్రభువు లందల మెక్కింతురు. కోపించిన, నరకకూపమునంబడద్రోయుదురు. ఒకక్షణమునఁ గోటీశ్వరుని నొనరింతురు. రెండవక్షణమున గర్భదరిద్రునొనరింతురు. అనుగ్రహ ముదయించిన, హంతకుని మన్నింతురు. అనుగ్రహమంతరించిన, మానవోత్తముని వధింతురు. ప్రస్తుతము, కోరినవిషయము నెఱిగింపకున్న చిక్కు: ఎఱిగించిన నేమిచిక్కు! కానిమ్ము: సాధుజనబాంధవుఁడగు పరమాత్ముండు పైనుండ బెహారీ కేమిభయము!”

౩౬

ఆ తెఱంగున, పరిపరివిధములఁ జింతించి బెహారీ యిట్లు ప్రారంభించెను.

“సర్వజనసంస్తుత్యులగు నో రాజదంపతులారా! గమనింపుఁడు. నేనెఱుంగు విషయములను సమగ్రముగ వెల్లడింతును. పూజ్యురాలగు జాహెబా యొక సామాన్యపరిచారిక మాత్రమే యైయుండియు, మహారాణియొక్క యపారప్రేమాభిమానములకుఁ బాత్రురాలాయెను. ఆకారణమున, బీగముమహలునందలి సమస్తవిషయములును, ఎప్పటి కప్పుడు నాకుఁ దెలియుచుండెను. ఆకారణముచేతనే, విషము మ్రింగిన జాహేఖాను, సమయానుకూలముగ రక్షింపఁగలిగితిని. ఈవిషయమును తమ రిద్దఱు నెఱింగియే యుందురు.

మఱియు, గంగయ్య యను నాముఖభార్య హౌకునందు తమాలపాకుల

దుకాణము సాగించుచుండెను గదా. బీగము మహాలునందు సంచరించు చుండిన దులారీ యను మాబిడ్డ యొక్కడి కేతెంచెను. రహస్యవృత్తాంతములం దనతల్లి కెఱింగించుచుండెను. కావున, అన్యులెఱుంగని ఈ రహస్యము లెన్నియో నాకుఁ దెలియుచుండెను. ఒకపురుషుఁ డిట్లు స్త్రీ రూపమునఁ దిరుగాడుచుండెననియు, వానిని మసూరా యొుంటికిఁ బ్రవేశ పెట్టెననియును గ్రమముగాఁ దెలిసికొంటిని. వాని దేహశుద్ధియో యెఱుఁగఁజాలనైతిని. మోమున మీసము గడ్డము లేకుండుటచేతను, వాని శరీరము సహజముగ కోమలమై సుందరముగ నుండుటచేతను నెవ్వరు గుర్తింపఁజాలరైరి. ఆ రహస్యము గుర్తించినవాఁడను నేనొక్కఁడనే. అట్టి టక్కరీఁడు మఱియొకఁడుండఁబోఁడు. కాని, వాని తెలివితేటలు మాత్రము అద్భుతములని యంగీకరింపవలయును. ప్రచ్ఛన్నరూపమున సంచరించు షాజాదాఖురీమును గుర్తించినవాఁడీ దుండగీఁడే గదా."

"వాఁడిప్పు డేమాయెను" అని సార్వభౌముఁడు జలధరధ్వానముతోఁ బ్రశ్నించెను.

అంత, ఫకీరు వేషమున వెంబడించిన గవ్హర్జానుయొక్క యుదంత మంతయు సవిస్తరముగ బెహారీ యెఱింగించెను. తన కసిదీర వానిని దానెట్లు భంగపఱచెనో కూడ విశదీకరించి, యాతఁ డిట్లు మరలఁ జెప్పఁదొడంగెను.

"వానినిఁ గడతేర్చుట నాయభిప్రాయము కాదు. కావున, వాని నంతటితో విడచివైచితిని. అచిరకాలమున నాపాపాత్ముఁడు తగిన శిక్ష ననుభవింపకపోఁడు. కాని, వాఁడు తిరుగో పాయము మెఱింగి, వెంటనే పలాయన మొనరించినచో నదృష్టవంతుఁడు; వాఁడు సజీవుఁడై మనఁ గలఁడు. కాని, వాని స్వభావ మట్టిది కాదు. ఎప్పుడో శీఘ్రముగనే వాఁ డిందు మహలు ప్రవేశించును. వాఁడీ బీగము మహలు వీడుట యసంభవము."

“ఏమిరా! మహాత్మ్యమాచరించిన వాఁడు, వాఁడేనా!”

“దేవరవారికి సమస్తము తెలియఁగలదు, నిజమునువచ్చెదను. మన్సూరా దయచేత వారిని పట్టుకొనఁగలదా. కావున, వారిని బాధించుట వారెవ్వరుండరు. ఒకపల్లకిని సిద్ధపఱచుకొని, యందు దాసీలనుంచి, ఇష్టము కలుగునప్పుడెల్ల వారికు బీగములు వాలుగించి, నగరమునకుఁ బోవుచుండెను. పల్లకీ పూర్ణముగ మూసికొనియుండుటచే నందెవ్వరుండిరో, యెవ్వరెఱుంగఁజాలరైరి. మన్సూరా కటాక్షముచే నా పల్లకి రాకపోకల కెట్టి యభ్యంతరము లేకుండెను.

దానిపై నాకనుమాన ముదయించుటకుఁ గల కారణ మొకటిఁ గాంచెదను. దుర్గమునుండి యీవల కరుదెంచుచుండిన యా పల్లకీ యొక్క నాఁడు నాకంటఁబడెను. ఆవైఖరిఁ గాంచినంతనే, నాకొకవిధమగు ననుమానమంకురించెను. అచ్చోటి నగరమునందలి చౌకున కరుదెంచెను. విమర్శింపఁ, అందలి వ్యక్తి పురుషుఁడని యెఱింగితిని. వెంటనే, వాఁడు పోవు గృహమొక వృద్ధాంగనచే జెందియుండెననియును దెలిసికొంటిని.

మహాసముద్రమువంటి యాగ్రానగరమునకు, లెక్కకు మీరిన జను లనుదిన మరుదెంతురు. వారు తమతమకార్యముల నిర్వర్తించికొని, ‘హోటేలు’ లందు భుజించి, స్వగ్రామముల కేగెదరు. వాఁడు వీరుని యుండుహోటేలులకుఁ బోయి, యందు మనోహరాకారుఁడగు యువకు నొక్కనిఁ గనిపెట్టి వానికి [illegible] మాటలఁ బోధించి, తన యింటి కామె కొనిపోవుచుండెను. నేను తత్పూర్వమే, గహార్జాను యొక్కయు, ముసలిదానియొక్కయు చర్యలను గనిపెట్టుటకై, దులాలీని నియోగించితిని. ఆవృద్ధాంగన వెంటఁబోయిన యువకుఁడు తిరిగి వచ్చుటలేదని దులాలీ గుర్తించెను. కాని మహాపట్టణ మగుటచే, నావిషయము నెవరును గమనించరైరి. ఒకవేళ వానితో సంబంధముండు వారికి వాఁడు కానరాకున్నను, వాఁడు మఱియేకార్యమునకో, యెచ

టికో, పోయి యుండునని భ్రమించి తమ దారిని బోవుచుండిరి.

జులాలీవలన నాకీ విషయములు తెలిసినంతనే, నా యనుమానము మఱింత గాఢ మాయెను. ఒకనాడు మేము రుపురము చాటునుండి వీక్షించు చుంటిమి. పల్లకి వృద్ధాంగన గృహముచెంత నిలిచెను. గహజ్జాను దిగి, యాయింటఁ బ్రవేశించెను. రెండునిముషములు గడచినపిమ్మట, వాడును, ఒక యువకుండును ఈవల కరుదెంచి పల్లకిలోఁగూర్చుండిరి. పల్లకి లేచి ప్రయాణ మాయెను. మేము దానిని గను నిశ్శబ్దముగ వెంబడించితిమి. మా యాశ్చర్యము నెట్లువర్ణింపఁగలము! ఆపల్లకి సూటిగ బీగముమహాలునందే ప్రవేశించెను! ఆహా! అమాయకులగు యువకులు గహజ్జానుయొక్క యింపుమాటలకుఁ జొక్కి విభ్రాంతచిత్తులై, యువివేకులై, వానిని వెంబడించుచుండిరని గ్రహించి, నే నిట్లు చింతించితిని.

"ఆహా! ఎంత దారుణము! ఎంత చిత్రము! ఇట్టి ఘోరములు బీగముమహాలునందే జరుగుచున్నను, పాదుషావారు గాని, పాదుషా బీగముగాని యేల కనిపట్టరైరి? బీగముమహాలుఁజొచ్చు పురుషునకు మరణము నిశ్చయము. కాని, వారి మృతకళేబరము లేమగును? వారిని వధ్యశాలకుఁ గొంపోయినచో, నా సమాచారము పైకి బయలుపడును. వారు జీవించియున్నచో, తద్రహస్యవృత్తాంతము వెల్లడికాక మానదు కదా. కావున, వారందఱు మరణించియే యుందురు. కాని, ఆమృత కళేబరము లేమగును? హా! తెలిసినది. ఈ దుర్మార్గుఁ డెట్టులో వీనిని ఢిల్లీనగరమునకు గొంపోయి, తన్నగర సింహద్వారమున నా తెఱంగునఁ బ్రదర్శించుచుండవలయును. గహజ్జాను, మల్లూ, వృద్ధురాలును గలసి యెట్టిదారుణము లాచరించు చున్నారు."

"నే నా విషయమును గనిపట్టిన మఱునాఁడే, వస్త్రములు లేని మానవమృతకళేబర మొకటి ఢిల్లీనగరసింహద్వారమున గోచరించెనని యాగ్రానగరవాసు లందఱు భయవిహ్వలులై యేక కంఠముతోఁ

చెప్పికొనఁ దొడఁగిరి. కావుననే, నాయూహ వ్యర్థము కాలేదని భావించితిని. నాఁటినుండి నేను బీగముమహలునందు దూరాలీయును, బాహ్యప్రదేశమున నేనను, సహాసవచనములతో సంచరించుచుంటిని. తుదకు యథార్థము తెలియవచ్చెను.

బీగము మహలునందలి పరిచారికలు పురుషుని సాంగత్యమునకై మోమువాచియుందురు. కావున, మహిషా యనుజ్ఞవడసి, గహ్జాను బయల్వెడలి, వృద్ధాంగనతోఁ జెలిమి జేసి, తిమ్మాలమున, సుందరాంగులగు యువకులను దిగ్బంధించుటచే మోహపరవశుల నొనరించి, నిగూఢముగ బీగము మహలునకుఁ గొంపోయి, వనితలవలపు తీఱిన పిమ్మట, తేనె లొలుకు మాటలాడి, అనంతరము విషపూరితముగు ద్రాక్షరసముఁ ద్రావించి విగతజీవు నొనరించుచుండెను. యథార్థమట్టులే యుండెనని విశ్వసించినవాఁడ నగుటచేతనే, నాఁడు సిక్రీనగరమున మరియాబీగము మహలునందు తమరు విచారించినపుడు, అట్టి దృశ్యమును బ్రదర్శించి యుంటిని.”

పలువిధంబులగు తీవ్రాలోచనలు తన డెందమున గలంచుచుండినను సార్వభౌముండు సహించికొనియుండెను. బెహారీ మగుడ నిట్లు చెప్పఁదొడఁగెను.

“ఆ మృతకళేబరంబు లెట్లాగులఁ బడినవో, నెట్టిప్రమాదము సంభవించునో యని యెంచి, వానిని దూరమునుండిన ఢిల్లీనగరమునకు దరలించుచుండిరి. కాని, నా యీకార్యము నతిజయప్రదముగ, నతి నిగూఢముగ నెట్టులొనరించుచుంటినో, యరయవలయునని సంకల్పించితిని.

నా మనోరథము నాటికాలమున సిద్ధించెను. యథాప్రకారము మా పాపాత్ముఁ డొక యువకుని బీగము మహలునకుఁ గొంపోయినంతనే, రాత్రియెల్ల నచట బహుజాగరూకతతోఁ గావలి కాచుచుంటిని. ఎట్టకేలకా పల్లకి యావల కరుదెంచెను. ఎప్పటియట్టు లయ్యది మూసి

కొనిపోయుండెను. ఎవ్వరికిఁ గానరాకుండ నేను దానిని వెంబడించితిని. సహజముగా వారు మునలిదానిని [illegible] బోవుదురని భావించితిని. అట్లుగాక, వారు యమునానదీతీరమునకుఁ బోసాగిరి. దులాలీకూడ నాయండ నుండుటచే, గంగబక్ష్ యంగడినుండి [illegible] నాయశ్వమును శీఘ్రముగఁ దెప్పించుకొంటిని. ఈలోన, నే నాపల్లకి ననుసరించిపోతిని.

నదీతీరమున, నిర్మానుష్యప్రదేశమున నా పల్లకి నిలిచెను. వందమంది తెడ్లను బూనియున్న యొక పడవ యచట సిద్ధముగ నుండెను. పల్లకియు, నిర్వాహకులుగూడ పడవ నారోహించిరి. తోడనే యాపడవ ప్రయాణ మొనరింపసాగెను. సమయమునకు దులాలీ నాయశ్వమును దెచ్చియుండుటచే దాని నారోహించి, వారి కంట బడకుండ, తీరము వెంబడి ననుసరించితిని.

సుమారు మూడు ఘామలగునరికి, ఆపడవ ఢిల్లీనగరము సమీపించెను. ఎవ్వరు గానరాని రేవున నపడవ నిలిచెను. ఆపల్లకి నగరమువంక బోయెను. గుఱ్ఱము నొకవృక్షమునకుఁ గట్టి, నేను వారిని వెన్నాడితిని. మార్గము నిర్మానుష్యమై యుండెను. కాని, నగరద్వారములన్నియు మూయఁబడియుండెను. మహారాజా! గమనింపుఁడు. సింహద్వారమును దాసినంతనే వారా పల్లకిని నిలిపి, యందుండిన మృతకళేబరమును దీసిరి. అయ్యది పూర్తిగ వస్త్రహీనముగ నుండెను. దానిని గోడచెంతనిలిపి, యాదుర్మార్గులు పల్లకితోఁ బోటువెనుకకు మరలిరి!

ఆ తెఱంగున, నే నెఱుంగఁగోరిన విషయము నెఱుంగఁగలిగితిని. కావునఁ వారి నిఁక వెంబడించుట మానివైచితిని. నాగుఱ్ఱము కడు బడలియుండుటచే, నేను నడచియే మరునాఁటికి నగరము చేరుకొంటిని. ఆ దొంగపడవ యాస్థలమున నే నిబ్బరముగా నుండెను. మహారాజా! అత్యద్భుతములగు ఢిల్లీనగరపు హత్యల రహస్య మియ్యదే!"

రాజదంపతులు మానమువహించి విన్నకుండిరి. క్షేమశుద్ధాంత

మందిరమున నట్టి దురాచారములు, అట్టి నికృష్టకృత్యములు జరుగునని వారు కలనైన నెఱుంగరు. విస్మయము, ఆగ్రహము, లజ్జ వారి డెందముల దహించివైచుచుండెను. సార్వభౌముఁ డట్టికేల కిట్లు ప్రశ్నించెను.

"మఱి యెవ్వరికైన నీవిషయము తెలియునా?"

"దేవా! నేనుతప్ప రెండవాఁ డెవ్వఁ డీవిషయము నెఱుంగఁడు."

"దులాలీయో?"

"ఆబాలికయు నెఱుంగదు. హత్యలగుఱించిన రహస్యముల నేమియు నెఱుంగదు."

"ఒరులెవ్వ రెఱుంగరని యేమి, నేను విశ్వసింపవచ్చునా?"

"చిత్తము. ప్రమాణమాచరించి చెప్పఁగలను. ఈరహస్యమునకు సంబంధించిన ఏయొక్క స్వల్పవిషయమునైన నెవ్వరికిఁ దెలుపనైతిని."

"ఓయీ! నీప్రవర్తనము కడు శ్లాఘనీయము. నీవు చాల బుద్ధిమంతుఁడవు; పొరపాటుననైన నీరహస్యమును బయల్పఱుపరాదు సుమీ! మఱియు, ఈయుద్భుతముల శోధించి తద్రహస్యమును గుర్తించువానికి లక్షనాణెముల నొసంగెదనని ప్రకటించియుంటిని. కావున, ఆధనమునీది."

బెహారీ యిట్లు చింతించెను. "అహా! ఇయ్యది బహుమానము కాదు, నానోరు కట్టివేయుట కొసంగు లంచమువలె నున్నది."

సార్వ—"హాక్వేషును వధించినవా రెవ్వరో యెఱుంగుదువా?"

"ఆవిషయ మణుమాత్రము నెఱుంగను."

"సరే. నీవిఁక నియిచ్ఛకువచ్చు స్థలమునకు బోవచ్చును."

సార్వభౌముఁ డట్లు పలికినంతనే, నవినయముగ సెలవుఁగైకొని, బెహారీ నిష్క్రమించి, ఈతెఱంగునఁ జింతించెను. "నేఁటితో మత్రుహా పని సరి!"

తనకు లభించిన ధనము స్వామాజ్యకోశాగారమున భద్రపఱచి, బెహారీ యానగరమునుండి రయుంబునఁ దొలంగెను.

అమావాస్యవెళ్ళిన సప్తమినాఁటగుటచే, నాఁటిరాత్రి సుమారు పదిగంటలకు తమోసాగరమున మునిఁగియుండిన చంద్రుఁడు సుందరహాసదంతస్ఫురణను ధిక్కరించుచు మహావైభవముతో గగనభాగము నలంకరించి యుండెను. సముజ్జ్వల రూప వైభవసమన్వితయై రాజిల్లు మహారాణిం బరివేష్టించియుండు సుందర మందహాసాలంకృత విలాసినీ నివహంబువలెఁ దారకాగణం బాకసంబునఁ దోఁచెను. సుధాకరుఁడు నిజసహస్రకరముల నిజసుధారసధారల నవిరళముగ వెదజల్లుటచేఁ బ్రకృతియంతయు వర్ణనాతీతమగు పారవశ్యముఁ జెంది, కేవలము తన్ను దానెఱుంగకుండెను.

పగలంతయు నాగ్రానగరమును సంక్షోభింపఁజేసిన జనసమూహముల కోలాహల మణంగెను. జనసంచారము క్రమముగా సన్నగిల్లెను. నగరమంతయు మైమఱచి నిద్రాసౌఖ్యము ననుభవించుచున్నటులుండెను. రక్షకభటుల హెచ్చరికలును, వినోదముల నోలలాడు విలాసినీజనంబుల కలకల నినాదములును మాత్ర మచ్చటచ్చట విననగుచుండెను.

అట్టిసమయమున నొకచిన్ననావ, గగనతలంబున విహరించు విహంగమువలె, నల్లని యమునానదీతోయములంబడి, తిన్నఁగఁ బోవుచుండెను.

నదీతీరమున, నాగ్రానగరమునకుఁ గొంతదూరమున గుజ్జుగాబెరిగిన వనములు కలవు. ధనికులందు రమ్యహర్మ్యముల నిర్మించుకొని, వియత్తలమునుండి దిగివచ్చిన యమరులవలె మహావైభవాక్రాంతులై, భోగార్ణవతరంగడోలికల నోలలాడుచుండిరి. అవ్వి సకల దురాచారములకు నాకరములై, పాపపూరితములై యుండెను.

అట్టి యొకవనము చెంగట, నానావ నిలిచెను. అందలి పడవవాండ్రు నీట నురికి, పడవను పగ్గములతో బిగియఁ గట్టిరి. తోడనే, మబ్బునుండి వెలువడు చంద్రబింబమువలె నా నావయందలి గదినుండి యొక వనితారత్నము ఈవల కరుదెంచి, నలుదెసల బరికించి, బిగ్గ

రగా మూఁడు ఈలలు వైచెను.

ఆమెతోఁ బాటియున్న మాలాంగి యుండెను. "మన మెక్కడికి కరుదెంచితిమి?" యని మాలాంగి యక్కజపడి స్వామినిఁ బ్రశ్నించెను.

ఆవచనము లంతగాఁ సరకుజేయక, మొదటిస్త్రీ యథాలాపముగా నిట్లు బదులిచ్చెను.

"అకారణముగా, నీవు కలవరపడెదవేల? ఎచ్చటికి కరుదెంచితిమో, యేనెఱుంగనా? ఎక్కడకు రావలసియుంటిమో, యక్కడకే వచ్చితిమి."

అని పలికి, యా సుగుణ యెదుటనుండిన యుద్యానవనముపై దృష్టి నిలిపి మఱల నెవ్వనికొఱకో తీక్ష్ణముగా నిలువఁబడెను.

అంతట, నెదురున్న సౌధమునుండి మూఁడు యీలలు వినవచ్చెను. మేడమీఁది గవాక్షమొక్కటి యంతనే తెరువఁబడెను. దీపపు వెలుతురులో నొకయువకుఁ డొకఁడు సంజ్ఞచేసి వెంటనే తలుపుమూసెను.

ఈచేష్ట లన్నింటిని రెండవ స్త్రీ కనిపెట్టుచునే యుండెను. పాపమా కోమలాంగి తనలోలోఁ గంపించెను. హృదయము దడదడ గొట్టుకొనెను. గవాక్షమున గోచరించిన వాని యాకృతిఁ గాంచినంతనే, యామె సుందరవదనము వన్నె తొలంగి, వెల్లవారెను.

"జాన్! ఈసమాచారము నా కేమియు గ్రాహ్యము కాకున్నది. వాఁ డెవ్వఁడు?"

జాన్ యిట్లు ప్రత్యుత్తర మొసంగెను. "బిడ్డా! నీకింక భయ మేల? నేను నీచెంత నుండునంతకాలము, నీకెట్టి యపాయము రానేరదు. వెఱ్ఱిదానివలె నకారణముగ వెఱఁగందకుము.

అట్లు పలికిన యాకాంత యొక్కయిఱుకైన నేలకుఱికి, చరచర నా వనమువంకఁ బోయెను. అటునుండి వింతరూపుగల యొక వ్యక్తి మెల్లగ నదీతీరమునఁ గరుదెంచుచుండెను.

వానిని గాంచినంతనే, పడవపైనున్న యబల భయవిహ్వలయై,

మెల్లగ వెనుకకుఁ బోయి యిట్లు ప్రార్థించెను. "ఓహో! దైవమా! ఈ గహ్జాను పాపాత్ములచేతులఁ జిక్కి, ఖేలనై యున్నదానిని. ఈ వనిత చిన్నప్పటినుండి ప్రాణసమముగఁ జూచి, పదునాలుగు మినుకుంభ ముని, గోముఖవ్యాఘ్రమని యెఱుంగనైతిని. ఏ మహాత్ముని నా హృత్కమలమున నిలిపి పూజించుచుంటినో ఆ సుందరుని హృదయము నొక్కసారి సంకల్పించి చూచుటకుఁ గనుగొని యుండ, ఈ పాపాత్ము రాలి వెంటఁ బడితిని. దైవమా! నా పాతకఫలము లిట్టి సత్యశీలాహానము. నాతీవ్రపాతకమునకుఁ దగిన ఫలము ననుభవించుచున్నాను. దైవమా! నా నేరము సైరించి నన్ను రక్షింపుము. ఆర్తత్రాణ పరాయణుండవు; దీనజన సంరక్షకుండవు. ఈవిపదంబుధిఁ దరించు కేవలము నావవు నీవె; రక్షింపుము! రక్షింపుము!"

ఆ తెలుఁగున బరమాత్మునకు శరణుఁ జొచ్చిన నిమ్మట నా యువతీ లలామ యీ తెలుఁగుఁ జింతింపఁ దొడంగెను.

"ఈ దురాగతముల గమనించిన, నిక్కముగ నిజముగ నబలను రక్షింపఁ గా యని నందియ ముఖంబుజపుచున్నది. ఈ గావసంకి దరికి చందన లంఘించుటఁ జూడ పురుషునకు సయితము భావింప శక్యము. అబల కట్టి కార్యము దుస్సాధ్యము గదా!"

తోడనే, యాజన్మాశిక్షయను సహస్రానికమాయెను. ఒడలంత యూ గంపించెను. రక్తము ఘనీభవించెను. కన్నులు ప్రజ్వలనదిగ నాగెను.

అట్టి మహాసంకట సమయమున నామెకు దక్కెవ్వరు! కావున, నామె మగుడ బరమాత్ముని మీఁదనే భారము నిల్పెను.

పరమాత్ముఁ డాయబల దీనాలాపముల నాలించెనో, లేదో యెఱుంగము కాని, పరోపకార పరాయణుండగు నొక వ్యక్తి మాత్రము నాలించెను.

గహ్జానుయొక్క నావతోఁ బాటు మఱియొక చిన్న తెప్ప

బయలుదేరెను. అయ్యాది మొదటి నావ ననుసరించి యవ్వలి కుంచున బోవుచుండెను. తన నావను, గహ్జా నావనము చేత నిలుపుటచే, రెండవనావ కొంచెము దూరమేగి, కొంచెము విరామముగా నద్దుతిరిగి యాతీరమునకే జేరెను. నావనటనిలిపి, పడవవాండ్ర చెవిలో నెద్దియో చెప్పి, యాయిలి పురుషుఁడు తీరమెక్కెను. అచ్చట సహస్ర శాఖాలు గల విశాల వటవృక్షముండుటచే దట్టాంత్ర మంధకార బంధురమై యుండిన కారణమున నాచేష్టలెవ్వియును గహ్జాను కంటఁబడకుండెను. అంత నా పురుషుఁడు బహు జాగరూకతతో క్రమక్రమముగా మొదటి నావను సమీపించెను.

ఆనావ కడ్డుగా నొకపెద్ద తుప్పయుండెను. ఆపురుషుఁడాతుప్ప వెంబడి క్రమముగా నీటదిగి, ఆపడవయొక్క వెనుక భాగమును సద్దు జేయక చేరెను, చుక్కాని త్రిప్పువాఁడు తనస్థానమునిడచి, తన యనుచరులతోఁ బాటు గంజాయి సేవించుటకై పోయెను.

అనూతనాగతుఁడు పడవకొన నానుకొని యుండ నాయబల విలాపము వినులఁబడెను. ఆ తొయ్యలి మొఱ విని నంతనే, వానికిఁ బట్టరాని యాగ్రహముదయించెను. క్రోధాతిరేకమునఁ బండ్లుకొఱికి యాతఁడిట్లు చింతించెను.

"హా! ఏమి వీని సాహసము! మఱి యేదురాత్ముఁడో యిట్టిదురాచారమునకు గడంగెనని యెంచితిని. ఈరాక్షసుఁడు తప్పక ఆగ్రానగరమున కేతెంచునని యెఱింగియుంటినిగాని, ఇంతలోనే ప్రత్యక్షమగునని కలనైన దలంపనైతిని. ఈఘాతకున కెద్దియో యొకచిక్కినది. కాని, పాపమా చిన్నది యెవ్వతెయో! వీని ప్రవర్తనము పాపభూయిష్ఠమైయున్నను, సాహసము మాత్రము ప్రశంసనీయమే. ఈ దురాత్మునిచే నాతేఁబడిన యీ యబల నెట్టులైనను రక్షింపవలయును. కేవల మదృష్టవశమున నన్నిదెసకు రప్పించిన పరమాత్ముఁడు నాకుఁ

దోడ్పడుంగాక !"

అనంతర మాతఁడు నాలుగు తెన్నులఁ బరికించెను. అంతలో వాని యనుచరులిద్దఱు దరిఁజేరి "అయ్యా! వచ్చితి" మని మెల్లగ నెఱిఁగించిరి.

"ఎందఱు?"

"ఇరువురము."

"చాలును. మీరా స్తంభముపైకిఁ బోయి, కర్ణమున కంటియున్న పగ్గముల నుత్తరింపుఁడు. కర్ణధారుఁడు హాయిగా నిద్దురలో నున్నాఁడు. కావున నిదే సమయము. కడు నిశ్శబ్దముగ, సూక్ష్మముగ, శీఘ్రముగ నుత్తరింపవలయును. వాని సంధులను, నటకేని త్రెంచి, కర్ణము నెప్పటియట్టులు కట్టబోయి, నాఁడు కర్ణము వలయు దానను నీటఁబడుదును. అడుగ మాటించితిని. వారలు కూడ దెప్పరా?"

"చిత్తము, ఇదిగో!"

"దినకరుఁడు కొండఁబోయి యస్తమించుముందఱ నొక్కఁడ కక్కయుండలము. ఒకపిట్టకాని యిప్పుడెక్కడనక్కే, పడవను తీరమునకును మధ్యభాగమున నున్నదోయున్నది. వేఁడుకొనివచ్చిన బట్టలయినసుడీ! నాయభిప్రాయము తెలిసినదా? మీరు చాతుర్యమున వ్యక్తముకావలయును. ఒక్కక్షణమాలస్యమైన నిష్ఫలమగును జెడిపోవును భద్రము!"

"అయ్యా! సంశయింపకుఁడు. ఈ కార్యము జయప్రదముగా గావించి, మిమ్ము సంతోషపెట్టఁజేయఁగలము." అని పలికి వారిరువురు నిష్క్రమించిరి. కర్ణమున కట్టఁబడియుండిన పగ్గము నొకఁడు ఛేదించెను. వానితోఁ గాటు నాయుడు జహాజుయొద్దఁ బోయి, ఆయుబలను దాసి, యాముదిపిలో న్యాసముగ కట్టి పలికెను.

"నాయనుండా! తల్లీ! ఎన్ని తెల్లవారినను, ధైర్యము వహింపుము. దయామయుఁడగు పరమాత్మునిపైఁ బున, నిన్నురక్షింప, మేమరుదెంచి

యున్నాము. నీ వీ పడవనుండి మాత్రము నేనొకనిగ కాదు. గహ్జారాను దిగుమని కోరునప్పుడు, నీవు స్పష్టముగ నిరాకరించవక, ఎద్దిమోసైన మువ్వం గాలి గూడన వెంబడింపుము. ఒకవిట్ట్రకాంత నీ వాలి చుంచునంతనే, అనుమానించక, నీటను ఉరుకుము. ఒక చిన్నవావతో నా నిన్నుచను లిచటనున్నాను. ఈ చక్కనువలవాలోనుండి నిన్ను నక్కుమగనద్దరి వం గలము. ఈ సాధ్య నేమైనను, భీతిల్లక నిశ్చింతచిత్తవై యుండుము. తల్లీ మమ్ము నీవ్రతులుగ భావింపుము.”

తోడనే, నా వృద్ధురాలు దాసీమ కార్తికలపై బోయిరి. అంత వఱకును, నదీజల ప్రవాహమున బంధింపబడి, దుర్భరదుఃఖాక్రాంత చిత్తయై దురపిల్లుచుండిన నాకు హఠాత్సమయమున నష్టప్తనశ మున నమూల్యములు మిణికిలాడుము చభించుటచే నా మనసు ప్రహ్ళా నందము కలిగెను. అంతలో, నల్లని వేషముదాల్చిన యొకనిని వెంట నిడు కొని, గహ్జారా యరుదెంచి, యిట్లు ప్రశ్నించెను.

“గుల్! ఎచ్చటనున్నావు?”

“ఇక్కడ. నావగర్భమున. కాని, సమాచారమేమి! ఆతనిగాంచితివా?”

పకపకనవ్వి, గహ్జారా యిట్లు ప్రత్యుత్తర మొసంగెను.

“కాంచకేమి? ఆ! కాంచియేయుంటిని. నాకట్టి నమ్మకము లేని యెడల, చెలీ! నేనేల ఇంత శ్రమపడుదును? నీ కింత శ్రమ గలిగింతునా? నిన్ను కారణముగ నిటు రప్పించుటవలన నాకు కలుగు లాభమేమి!”

“కాని, యాతడెక్కడ?”

“అప్పుడే! అగ్నిహోమమునకే యున్నాడు. జాగుసేయక సత్వరము రమ్ము.”

అంతనావనిత నావగర్భమునుండి పైకరుదెంచి, తత్తరపాటుతో గట్టునుబరికించి, తీరముదెస కేతెంచి, విహ్వలచిత్తముతో నిట్లు పలికెను.

"హా! ఈ యంధకారమెంత భయంకరముగా నున్నది! ఓహో! ఈ వృక్షరాజములు గగనమును దాకుచున్నవే! ఈ వటవృక్షము లెంత విశాలములుగ, ఎంతగంభీరములుగనున్నవి! ఇవి యెన్ని శతాబ్దములైనవో? ఈమహాభూరుహములఁ బలకింప, నాయొడలు కంప మెత్తుచున్నది. ఇయ్యవి తెలుపురంగు పోసికొనిన పిశాచభూతములవలె నాకు గోచరించుచున్నవే!"

"హా! హా! హా! ఇదియేనా నీతెలివి! చెలీ! ఇంత మాత్రమున భయమా! వాయుసంచలనమునకో, ఆకుల చప్పుడునకును భయపడవలయునా? ఇచట చీఁకటిగానున్న నేమి? కొంతదూరము నడచితిమేని, ఆప్రభువు నీకై చంద్రకాంతశిలలతో నిర్మించిన మార్గముగాననగును. ఆ మార్గమున కిరుకెలంకుల సరససుగంధసౌరభముల వెదఁజల్లు వల్లరు లల్లిబిల్లిగనల్లుకొని నీ కమితానంద మొడఁగూర్చును. కావున భీతిఁదక్కి రమ్ము."

"చెలీ! నీవన్నదేమున్నను, దారితెన్నుకానరాని యీ నిబిడాంధకారముఁ గాంచినంతనె మేను గడగడవణంకుచుండ, నేనెట్లు రాఁగలను. అటుజూచినకొలఁది నాభయము వృద్ధియగుచున్నది. వర్ణనాతీతమగు వెఱపెద్దియో నాడెందమును గలంచుచున్నది."

"చెలీ! వెఱవేల? నిన్నుభద్రముగ గొనిపోవుటకై యిరువురమేతెంచి యున్నారము. మానసము నిబ్బరించవచ్చును. మేమంగరక్షకులవలె నుందుము."

అంతనాస్త్రీ యారెండవవాని నింతవఱకు గాంచనట్టులు నటించి, ప్రకంపితస్వరంబున నిట్లుపలికెను.

"హా! వాఁడెవఁడు? మనిషా, దయ్యమా?"

పకపక నవ్వి, గహార్జాను ఇట్లుపలికెను.

"ఈవలకరుదెంచి [illegible] నీకే తెలియగలదు. వారలో సిద్ధి మా ప్రభువుయొక్క నమ్మకమైన [illegible] నమ్మగొంతెర స్వామిప [illegible] యున్నాఁడు?"

"ఆహా! అమహా [illegible] స్వామి [illegible] వ్యక్తముగు చున్నది. నాకు స్వా [illegible], ఓ నా ప్రభువు! [illegible] పాపపహముని పెద్దల చెప్పుదురు. [illegible], [illegible] కునము [illegible] దైవమా! [illegible] దెట్టి [illegible] నున్నదో!"

"ఛీ! హైందవ [illegible], [illegible] జగదీశ్వరుఁ డగు పరమాత్ముని సేవించు మన [illegible] కాఁడు. శకునములు మంచివైనను, చెడ్డవైనను, [illegible] లేదు. శకు నములపై నాధారపడుట కేవలము [illegible]ము. మరియు, సిద్ధులు [illegible] మనకెంతయు సహాయులు. వారి సాహాయ్యము లేకుండ మనము కాలక్షేపము చేయజాలము."

"నేనొక విధముగ హైందవుండనే. [illegible] హైందవుఁడు. కావున, ఒకటి రెండు తరములలో [illegible] విశ్వాస [illegible] లంతరించునా?"

"సరే. నీవిశ్వాసములు నీవి. [illegible] నాకేమియుఁ బనిలేదు. కాలయాపన మొనరించిన లాభము లేదు. [illegible]"

"చెలీ! క్షమింపుము. ఈ [illegible] కారమున [illegible] లున్నను ప్రయోజనము లేకున్నది. దీనికితోడు, [illegible] భవించిన చీకటివలె నున్న నీయనుచరుని గాంచినంతనే, యున్న ధైర్యముకూడ నంతరించినది. వచ్చుటకు సాహసము చాలదు, క్షమింపుము."

"అట్టులైన, మోహవ్యాపారమున నేల దిగుచుంటివి? ఇట్టి కార్య మున కేల పూనుకొంటివి? ఇంతదూరము రానేల? మోహమను దైవ మును గొల్చెడు భక్తులు ఎట్టికష్టములనైన నోర్వవలయును, ఎంత శ్రమపడుటకునైన సంసిద్ధులై యుండవలయును. ముండ్లులేని గులాబి

యుంటివా? నీవేటికిటులుండగాదు, శీఘ్రముగ రమ్ము!"

"ఆహా! అర్థరాత్రి యందలి నన్ను తెలుగున మాటలాడు నీవెంత కఠినురాలవు! నిన్ను గావమెంత హేయమైనది! నీవంటి మర్యాద నెఱుంగనివా? ఇంతేయసంబద్ధప్రలాపములా! దుర్భరము, దుర్భరము!"

అంత నా యువతి యుండి గహ్వర్ణానారెడ్డితో సద్దియూ యుపదేశిస్త, తదర్థము గ్రహించి, నాడిట్లులనెను.

"చెలీ! ఈగాఢాంధకారమున, నీవనమధ్యమున గాలివాన మొన రించుట వలన ప్రయోజనమేమి? ఈ యుచితకేదోషము, ఈదోషములు మెండగు నల్పజంతువులు కూడ మమ్మెంతయు బాధించుచున్నవి. నీవో! హాయిగ నుండుగూర్చుండి, ఈ కారణముగ గలవాము పెంచు చున్నావు. నీకేమి తడికాదు — రమ్ము!"

విను సభినయించి, యూ యువతి యిట్లు పలుకాడెను.

"ఓహో! దీనికంతయు నీవే బాధ్యురాలవు. ఇంక నా నేరమేమి యంతయు లేదు. అంతయు నీబుద్ధిమాంద్యము, నిత్రవపాటే! ఈయంధ కారమున, అంధకారకరములగు వస్త్రముల ధరించిన యూనీలవర్ణుని, ఈ కాలమేఘాకారుని నాకిస్వాగతమునకుం బంపిన యమ్మహానియుం డొక సింత మృగమువలె దోచుచున్నాడు! తన విశాల భయంకర వదనగహ్వరములం దెఱచికొని మహారక్కసులవలెనున్న యీవృక్షరాజ ములంగాంచినంతనే, నాప్రాణము లెగిరిపోవుచున్నవి! చెలీ! క్షమింపుము. దీపమున్నగాని రాజాలను."

గహ్వర్ణానెద్దియూ ప్రత్యుత్తర మొసంగబోయెను. కాని, వాని నహాకారెద్దియూ మఱల నుపదేశించుటచే "నెంత బాధకరము" అని యొక్కసారి యాఱచి, వడవచాంద్ర నుద్దేశించి యిట్లులనెను.

"మీరు నలుగురున్నారుగదా. ఇరువురచట నేయుండి, ఇరువురు శీఘ్రముగా నా మందిరమునకుంబోయి యొకదీపమును గొనిరండు.

పోదము!" అనోడనే, ఆరుపురుషులున్నను నేలకూలికి, తనశక్తికొలది నామంచముదెసం బరుగిడుచుం బోయి, యాసబిహాంధకారమునం గరగి పోయిరి. గవాక్షాంతమునే, నాపక్కనున్న సుందరి నుద్దేశించి యిట్లులనను.

"నీవిక సంతుష్టి బొందినదాన వుగదా? ఇలీ! దయయుంచి యిక రమ్ము. ఈదోముల బాధ భరింపజాలకుండ కష్టముగానున్నది. రమ్ము!"

అనుసుందరి నాపక్కొన కరుదెంచి, యిటునటు బరికించి, స్మేరాననయై, వట్టుజాలక పకపక నవ్వి యిట్లనెను.

"ఎంత మంచిదానవే, నీవు, ఇలీ! ఆ మహాసౌఖ్యమును నేను గూడ చూరగొనవలయునని యభిప్రాయమునా? ఏమి స్వభావము! ఎంతదయ! నీకు బహువేలవందనములు. ఇదోముల సౌఖ్యము పూర్తిగ నీవే యనుభవింపుము. నాకెందుం బోలేదు! మనసారా నీవే యానందింపుము!"

"ఇలీ! పలుమాటలేల? నీ వంగీకరింతువేని, నిన్ను నాభుజపంజరమున భద్రముగం బట్టి కొందుకొనెదను. అంతలో, దీపము రాంగలదు."

"ఆహా! ఏమి, నీయాలోచన! క్షీరము త్రావ నభిలషించువారు, నీరముంగాంచి సంతసింతురా? నీవు పురుషుండవైన నేమో యనుకొనవచ్చును; ఎవండైన నేమి, దోంకగదా యని సంతసింపనగును. కాని, మన మిప్పుడు నేకజాతివారము, యువతులము, నైయుండ నట్టి యాలింగనమునంగలుగు సుఖమేమి? ఆనందమేమి? సంతసమేమి?"

"దగ్గరనుమ్ము, పొందినచో, నీకే తెలియుంగలదు. తృప్తికరముగ నుండనిచో, నిచరణములపై నీవు నడువవచ్చును. అంతలో, దీపము రాగలదు. ఇలీ! ఆలసింపక రమ్ము!"

"కానిమ్ము! దగ్గరగాని లోతు తెలియదుగదా. నీమాట లాలించుకొలది, నీవద్దకు రావలయుననెడు కుతూహల మధికమగుచున్నది. ఇంక రాకతప్పదు. అట్లు పలుకుచు నాయువతి నావద్దకే తెంచి, నేలకు దిగుదానివలె నధోముఖియై పరికించి, రంధ్రమున వెనుకకు

మాటలాడి యిట్లు పలికెను. "ఓహో! ఎంత ముద్దుగా నున్నది! అబలను నేను [illegible]. నీ వెన్ని [illegible], చాల విచిత్రగానున్నావు. నీవ గతిం జూడ నా [illegible] [illegible]. [illegible], ఇక నీవు మొత్తుకుండి నీయంతటనే నీవెట్లు [illegible]? [illegible], మిక్కిలి [illegible]!"

గహ్జాను [illegible].

"ఛీ! నీ సంతోషమునకు నేల తీర్పుకొన రాదు! కానిమ్ము, నేను వచ్చి నిన్ను నా భుజములపై నదుముకట్టి, ఘాతమిచ్చి [illegible]."

స్త్రీ రూపమునందున్న గహ్జాను [illegible], ముందుకు నడవబోయెను. కాని, ఒకటి రెండడుగులు వైచిన తోడనే [illegible] భయంకరములగు వ్యాఘ్ర గర్జనలు తెరపి లేకుండ [illegible] వినవచ్చెను. శ్రవణమునకే కాక, గహ్జాను యొక్క [illegible] హృదయమును కూడ [illegible]. [illegible] గుండె [illegible] నెట్టివైచెను. వాడు గడగడ వణకజొచ్చెను.

నీటిలో నా వద్దనున్న [illegible] నేలపైనున్న గహ్జానుయొక్క [illegible] [illegible] [illegible]. [illegible] మునసే పెద్ద [illegible]. [illegible], భయంకర ధ్వానములు వెలువడెను. ఒక్క [illegible] వ్యాఘ్రము కాదు. రెండుమూడు కలసి యొక్క పెట్టున [illegible]. అట్టి పరిస్థితియందు గహ్జాను భయభ్రాంతుడగుటలో [illegible].

నా రివ్వాగు చేయునపుడేకత [illegible] పై దృష్టినిల్పియుండ నా గర్జనలు మతింత భయంకరముగ [illegible]. [illegible] [illegible]. ఆపాదయు గదలెను. ఇంకను [illegible]!

హృదయవిదారణ [illegible] నా భయంకర నినాదమును మొదటిసారి వినినంతనే, [illegible] సరుపొందిన [illegible] ధైర్య మంతరించెను. ఐనను, గహ్జాను నాకింగన మొనరించి

యూసెఫ్‌ఖా నరిచెను. పిడుగువంటి యీమాటలు చెవులు వినవచ్చి నంతనే, ఆపొద కదలినంతనే, గుఱ్ఱపుగెల్ల సరిగొనునట్లు జెప్పుట ప్రమత్తు, మాటకునైన ధైర్యము చాలక, "అ — హా — కిబ్ — బులి — బులి" అని యవ్యక్తముగ పలుకుచు, కొరిప్రాణముల నోట్లలో నిలిపికొని, అటు నిటుజూడక, శక్తి కొలఁది పరుగిడుచు పోయెను. సహజ్జానుకు మాత్రము ధైర్యమెక్కుడు! "లంకరత్తివేయుము" అని మాత్రము పలికి, వాడును రణంబున బలాత్కార మొనరించెను.

పడవవాఁడొకఁడు వెంటనే పడవను కట్టియుండిన పగ్గములను క్షణములో నుత్తరించెను. రెండవవాఁడు చుక్కాని భాగమును బిగ్గరగ బట్టెను. కాని, వాని ప్రయత్నమంతయు వ్యర్థమాయెను. చుక్కాని వానిచేతనే యుండెను. గాని నావమాత్ర మాతని స్వాధీనమున లేదాయెను. రౌతునకు లొంగని గుఱ్ఱమువలె, ప్రాణము తెగిన గాలిపటము వలెను నున్న యానావ యొకతరంగాఘాతమునకు తీవ్రముగ దూసుకొని నదీ జలమధ్యభాగమునకు బాఱెను. జరిగిన మోసము నెఱుంగక, చుక్కాని దనశక్తికొలఁది త్రిప్పబోవుచున్న నావికుఁడా నిమిషమున దనపరికరములతో బాటు గుభాలున నీటఁబడెను. ఆ గుభాలు శబ్దము వినఁగనే, మొక్కసిట్టకాత స్పష్టముగా వినవచ్చెను. వెంటనే, యాబాలిక సుందరి కేలుపిచ్చార మెఱుంగక తటాలున నీటఁ దూకెను. గిఱ్ఱున దిరుగుచు నావ యెచటికో పోయెను.

ఆసుందరి సంరక్షణార్థము ఉరుదెంచిన యూసుఫ్‌ఖానుని యాజ్ఞ ననుసరించి, వలవైచుకొని సిద్ధముగనుండిన యామనుజులిద్దరును, నీట నుఱికిన యాబింబాధరను, పట్టిపీడి కొనవచ్చు మాణిక్యఫలమును చేర్చు మొయి బట్టు సరణి, దమ నాల్గుకరములను జాతుర్యముగాఁబట్టి యాయంత వేచియున్న తమ చిన్నదోనె నుంచిడిరి. వ్యాఘ్రములయచట, భయ విహ్వలుఁడై తన యనుచరునితోఁ బాటు సహజ్జాను పలాయన మొన రించుట, పడవవాండ్రు పడవను నిలిపియుంచిన పగ్గములను ఛేదించుట,

కట్టు తెగిన మృగమువలె నానావ స్వైరవిహార మొనరింపఁబూనుట, రహస్యము నుంచక చుక్కానిఁ ద్రిప్పబోయిన నావికుఁడు నీటఁబడుట, కిట్టుకూఁతుఁ, అందలి సుందరి నీటఁ మునుఁగుట, అంతలో నాపడవ యాంగ్లేయులగుట, నీటఁబడిన జవ్వని మనుజులచేతఁ జిక్కి వేఱొక నావను జేరుట — మొదలగు నీయద్భుత విషయము లన్నియు నొక్క క్షణ మాత్రకాలమున సంభవించెను. మెఱపువలెఁ దోఁచిన యానావమెఱపు వలెనే యదృశ్యమాయెను.

ఆకోమలాంగి నాతెలుంగున రక్షించిన యాపురుషుఁ డనంతర మామె నుద్దేశించి యిట్లనెను.

“తల్లీ! నన్ను అన్యునిగాఁ దలంపరాదు. నేను బెహారీచార నను నాఁడను! నీ కుమారుఁడను. మీకవెన్నె పెఱ్ఱులివలె స్త్రీరూపము ధరించిన యీపాపాత్ముని, ఆ యధమాధముని, ఆ రాక్షసాధముని, అగహ్యాను నేఁటినుండి నిన్ను నేను పరమాత్ముని కరుణాతిశయముచే రక్షింపఁ గలిగితిని. నేను నిజముగ ధన్యుఁడను. తల్లీ! తడిసిన వస్త్రములు విసర్జింపుము. భీతిఁ దక్కియుండుము. నిన్ను గమ్యస్థానమునకు శీఘ్రముగాఁ జేర్పఁగలను?”

౩౮

నాటికిఁ గూడ యైనఁ జోరనేరసు లేమ శుద్ధాంతమందిరమున నట్టి దురాచారములు జరుగుచుండెనని, రాజదంపతులు కలనైన నెఱుంగరు. స్త్రీవేషముననున్న గహ్యాను బీగములు ప్రవేశించి కావించుచుండిన దురంతములను బెహారీ యభివర్ణించినంతనే, రాజదంపతుల డెందములు భగ్గున మండెను. తలంచినంత మాత్రమున, వారు దండవ్యామాన మానసులు కాఁజొచ్చిరి.

తలంపరాని దురాచారములు జరుగుట యొకటి. తద్రహస్యముల

నితరు తెలుసుకొనుట సాధ్యమొకటి, రెండవ యౌవరాజ్యము మాటిమాటికి దుర్భరముగ నుండెను, ఆవిషాదపద సామ్రాజ్యము వెతికించినవారు ముగ్గురు — బెహారీ, గహార్జాను, ముష్తూ.

బెహారీ స్వామిభక్తిపరాయణుడనియు, సహజముగ సాధుశీలుఁడు సత్యసంధుఁడు ననియు జహాంగీరు గుర్తించియుండెను. మహాత్యాగసాహస్యములు గూడ నాతఁడే యుద్యానరాగపూరితస్వాంతుఁడై మెల్ల కష్టముల నోర్చి భేదించెను. తా నా రహస్య మెవ్వనికి నెఱింగింపలేఁడ యాతఁడు తెలిపియుండెను, కావున నాతఁడు తద్రహస్యము నెఱుంగుట వలన నట్టిప్రమాదము సంభవింపదని రాజదంపతులు గుర్తించియుండిరి.

ఇఁక ముష్తూ గహార్జానులు కలిసియుండిరి. అట్టి స్వార్థపరులు, అట్టి పాపాత్ము లింకొక రుండరు. దురాశాపీడితులగు నామహాత్ములకు స్వామిభక్తిసున్న. సర్వాధికారపదమున్నత్తుండై లోకమునా లను శాసించుచు, సకల భోగభాగ్యముల నోలలాడుచుండవలెనని నా తెలంగిన ముష్తూ స్వామిద్రోహ మొనరించుచుండెను. ఇఁక, గహార్జానో! ముష్తూను మెప్పించువాఁడు! వాఁడెట్టి యకార్యమునకైన, నెట్టిసాహసమునకైనను వెనుదీయువాఁడు కాఁడు. కావున, నంతఃపురరహస్యములు బహిరంగము కాకుండ నుండవలయునన్న వారిరువురిని వధించుటయే కర్తవ్యము.

ముష్తూ యెప్పటియట్లు, బీగము మహాలునందుఁ గావలి కాచుచుండెను. కావున, వాని నెప్పుడైన సులువుగఁ బట్టి వధింపనగును. కాని, గహార్జానింకను బీగము మహాలునందుఁ బ్రవేశింపలేదు. కావున, తీరబడి ముష్తూను వధించినచో, గహార్జా నావిషయమును గుర్తించి, రాజదంపతులను దప్పించుకొని పలాయన మొనరింపఁగలఁడు. తానొనరించిన పాపకృత్యములకై తప్పక కాఁదగిన నరాధముఁడు సజీవుఁడై యుండుటయే గాక, వాఁడు మా యంతఃపురరహస్యములను బహిరంగ

కలుపఁగలఁడు. కావున, స్వముష్కుల నిర్వాక నొక్కసారియే పట్టి వేయును. నాటినుండి సికందరు మొహమ్మదుస్థానమందలి పాషండము గ్రోలా మానుపములై, బీగము మహాలయమందలి యాంగనాజనసాధ్యమున స్వైర విహారమొనరించు గజ్జాను, ఉభయకాల మితప్రదేశమున మసలఁ జాలఁడనియు, నిర్దిష్టకాలమున బీగము మహాల్ప్రవేశించుననియును, శాహాకి తెల్పెనుండెను. కాని, అపరిమితక్రోధలజ్జాపరివశులై యుండిన సాదంపతులకు దినమొక యుగముగఁ దోఁచుచుండెను. ఐనను, ఉపాయాంతరము కానరామి, తమపరాభవమును వెలిబుచ్చక, తద్రహస్యమును దమువర్గము వారికైనఁ దెలియనీక మ్రుష్కాను ఎప్పటియట్లు సూచుచు కాలక్షేపము గడిపినంతనే, సరహాంతకుఁడగు గజ్జాను ఒంటి స్త్రీరూపమున ప్రత్యక్షమాయెను.

తమకు రానుండిన మహోపద్రవము నానరాధము లిట్లు రెఱుంగకైరి. తారొనరించుచుండిన దారుణకృత్యములఁ బ్రపంచమెఱుంగదని యెంచి, వారులోలోన సంతసించిరి. నాటిసాయంకాలము గజ్జానెప్పటియట్లు మ్రుష్కాను వాని మందిరమునఁ గలసికొనెను, తమ దురాచాముల గూర్చి సగర్వముగ వారిద్దరు ముచ్చటించుకొనిరి. తమ పాపము పండెనని గుర్తింపనేరని మూఢమానవాధములు, తాము ముందాచరింపఁబోవు నత్యాచారములఁ గూర్చియుఁ జర్చింపఁగడంగిరి? వారాకీలాగున మైమఱచి తమచిత్తమున జనించిన పాపసముద్రతరంగములఁ దేలియాడుచుండఁ, సార్వభౌముని యంగరక్షకుఁడొకఁడు అల్పసైన్యసమేతుఁడై, సాయుధుఁడై, శృంఖలములఁ బూని, మెఱపు మెఱసిన చందమున వారిముందట సాక్షాత్కరించెను. ఉఱుముని పిడుగు పగిది దిగివచ్చిన యాసైన్యాకృతిని గాంచినంతనే, యా పాతకులు భయవిహ్వలులైరి. బుసకొట్టుచు కాలాహివలె నాకస్మికముగ గోచరించిన యాసైన్యవిభాగమును గాంచినంతనే, వారిధైర్యమంతయు మంచు

వలెఁ గరగిపోయెను. మూర్తీభవించిన మృత్యుదేవతవలె ప్రత్యక్షమైన యీ సైనికానీకాయమును జూచినంతనే, వారి ప్రాణము లెగిరిపోయెను. హరిణములపై లంఘించు సింహకిశోరములవలె నా సైనికు లాహంకారులపైఁబడి, శృంఖలాబద్ధుల నొనరించిరి. అంతేదనుక కట్లు వడిన విషోరగముల వలె నిర్వీర్యపడి మిన్నకుండిన యామానవాధములు దెబ్బతిసిన పిల్లులచందమున ఘూర్ణిల్లఁజొచ్చిరి. దుర్భరాగ్రహావమానములు వారినప్పుడు దహించివైచుటచే వారు ప్రకంపితశరీరులైరి. నిజహృదయపు వేదన నట్లే కడంచికొని, సాహసమూని, నల్లనిమేఘపటలి వలె నుండిన నిజవదనమున నయనద్వయం చింతనిప్పువలె మెఱయ, కాలమేఘమువలె నుండిన మ్రుషూ సైన్యాధిపతి నుద్దేశించి యిట్లు గర్జించెను.

"ఓరీ! ఫైజీ! తులువా! ఏమి, నీసాహసము, నేటితో నీ కాయువు మూడినది! అతిపవిత్ర వంశమగు నీబీగముమహాలును పాలించుమహానీయుండనని యెఱుంగవా? నిను దలదన్ను వారిని జలిచీములవలె —"

మ్రుషూ ఎట్టియో యింకను వదరఁబోవుచుండ, వారించి, సైన్యాధిపతియగు ఫైజీ తిరస్కారభావముతో నిట్లనెను.

"ఓరీ! ప్రేలకీ! నామాటకేమి, ఆత్మసంరక్షణోపాయ మాలోచించుకొనుము, చాలును!"

అట్లు పలికిన యాసంకర మాత్రుడు తనయనుచరులఁ గాంచి యిట్లనెను. "సైనికులారా! గాఢాంధకార బంధురమై యొప్పు నొక కూపమున నీపాపాత్ములఁ బడద్రోయుఁడు! ఆజ్ఞయగువఱకు నందే బంధించియుంచుఁడు. పొండు, శీఘ్రముగఁ గొంపొండు!"

తోడనే, ఫైజీ నిష్క్రమించెను. మ్రుషూ గహ్వరానుల నాభటులు కారాగృహమునకుఁ గొంపోయిరి.

తోడనే, వారి కతిదారుణమగు మరణశిక్ష విధింపఁబడెను. అతిభయంకరములగు శ్వానముల కాహుతులు కావలయునని, శాసింపఁబడెను.

తెల్లవారినంతనే, ఈవార్త నగరమంతయు, గాంతారమునఁ జెలరేఁగు దావానలమువలె వ్యాపించెను. ఆబాలగోపాల మావిపరీతము గుఱించియే చెప్పుకొనఁజొచ్చిరి. బీగముసుహాలును యముమునివలె శాసించిన మస్రూహ్, మహారాణి యంతఃపుర పరిచారికయగు గఫూర్జానును, అట్టి దారుణమగు శిక్ష కేల గుఱియైరో, జను లెఱుంగరైరి. ఐనను, వర్ణనాతీతమగు మహాపరాధమేదియో యొనరించియుందురనియు, కావుననే వారట్టిచిత్రవధకు పాత్రులైయుందురనియు జనులు గుర్తించిరి.

సూర్యోదయము మగుసరికి, వధస్థానము జనసమూహముతో నిండి పోయెను. స్త్రీలు, పురుషులు, బాలురు, వృద్ధులు, హైందవులు మహమ్మదీయులు నను వ్యత్యాసములేక, తన్నగరవాసులందఱు నచ్చట గుమికూడిరి. లెక్కకుమిాఱిన యాజనసమూహము, ఘుమ ఘుమ ధ్వానములతో నిరంతరము ఘూర్ణిల్లు పారావారమువలె నుండెను. సముద్రమునఁ జేరు నదీనదములవలె, జనసమూహము లింకను నరుదెంచుచునే యుండెను, వయసు మిాఱిన కతంబున రయంబునఁ బోఁజాలని సహస్రమాసజీవులు సహితము, యౌవనజనుల భుజముల నానియో, బలముగ చేతికఱ్ఱల నూతగొనియో, యటుదెసఁ దొడంగిరి. కాలు స్వాధీనములేని కుంటివారును, దూరము నడువఁజాలని పసిబాలురును గూడ, తత్కారకార్యాలోకనా కౌతూహలులై, వలుబాముల సహించి, రాఁదొడంగిరి.

జనసమూహమున కనతిదూరమున రెండు బిలములు త్రవ్వఁబడి యుండెను. లంకానగరమునకు గావలియుండు రక్కసులవలె, భయంకరాకారులు కొందఱు, అంతకంటె భయంకరాకృతిఁ దాల్చిన కుక్కలను బగ్గములఁ బట్టి, సాకారీభవించిన మృత్యువువలె నిరీక్షించుచుండిరి.

చేఁజిక్కు జంతువుల నెల్లఁ జంపి తిండాడఁ జూచు నాభయంకర శ్వానము లంత, తమ భయంకర వదన గహ్వరములఁ దెఱచి,

బాణములు తీర్చిన జవాజీశములు గుండె లదరునట్లు మొఱగ నారంభించెను. కోడవే యీ జనసమూహమునందు జెలరేగుచుండిన కోలాహలమంతయు గట్టిగా నాయెను. జనులెల్లరు ఊచ్చ్వసి పరికించుచుండ, నల్లని వస్త్రములు ధరించిన ప్రేతసమానులగు వారి జుట్టి, సాయుధులగు సైనికులును, విచ్చుకత్తులు బూనిన కుంతికులును, ఆ వెనుక దిట్టముగ దట్టించిన తుపాకుల ధరించిన సిపాయిలును గలసి యేతెంచిరి. ఏం శ్రాధములు క్రూరమైన వీక్షణముకై లక్షలకొలది జను లూపిరి బిగియబట్టి, రెప్పలువాల్చక వీక్షించుచుండిరో, వారు సమయాగోచరమగుటచే, నాజనసమూహము మంతయు జగన్నాటకావసరమున ఘూర్ణిల్లు మహాసాగరమువలె సంక్షోభించజొచ్చెను. తదనంతరమున జనించిన కోలాహలము మిన్నుముట్టెను. సాయుధులగు సైనికులు ప్పట్టి గోడవలె, నడుమ నిలువకుండినచో, నా జనసమూహమంతయు నట్టి లేచిన మహాప్రవాహమువలె బిలబిలఁ బోయి యా హంతకులఁ జీకియుండెను.

పాతకమహాకర్ముడా! ఇంక నేమిచెప్పవలయు? దుష్టాత్ములగు మ్రూగహజ్ఞానుల పాపము పండెను. ఇహలోకమున నొనరించిన పాపఫల మనుభవించువారిన సమయము మేతెంచెను. ఆ హంతకులకు గమ్యస్థానమై యొప్పు రౌరవాది నరకములకు దారిజూపు బిలములు, నిజ కరాళ వదన గహ్వరముల దెఱచికొని నిరీక్షించుచుండెను. నరకలోకానుభవము నచ్చుటచే జనిబాపజాలు భయంకరస్థానములందులకై యెంతయు క్షత్రపడుచుండెను. ఇంక నేమి చెప్పవలయు!

౩౮

జహాంగీరు సార్వభౌముఁడు మరణించెను. 'షాజహాన్' అను మేటి బిరుదము వహించిన షాజాదాఖుర్రము సార్వభౌముఁడని విశాల

సామ్రాజ్యమునం దంతటను బ్రకటింపఁబడెను. ఆగ్రానగరము నందలి ప్రధాన పురుషు లందఱును తోడనే మేనాలెక్కి బోయి సార్వభౌముని సందర్శించిరి. మంత్రిపుంగవులు, సామంత నృపాలురు, పవిత్ర రసపుత్ర వంశోద్భవులు, మఱి మొగలాయీ నాయకులును, లెక్కకు మీఱిన సైనిక నికాయంబులును, గజతురంగంబులును, ముందఱ బిఱుంద నేతేర, రాజాధిరాజ మహావైభవముతో నిజ రాజధానికిం బ్రయాణ మాయెను.

సార్వభౌముఁ డాగ్రానగరము సమీపించెను. మహావైభవాక్రాంతుఁడై యరుదెంచు నమ్మహాపురుషుని దివ్య వదనారవిందము సందర్శించుటకై యేతెంచిన జనసమూహము లెక్కకు మీఱి యుండెను. వివిధకార్యములలో మునిఁగియుండు జనులుసహితము, తమ తమ కార్యముల నిలిపి, పరుగుపరుగున బోయి, రాజబాటకిరు వంకల బారులు తీర్చియుండిరి. బాలికలును బాలురు, స్త్రీలు వృద్ధులు సహితము అత్యంత కౌతూహలాకీర్ణ మనస్కులై రయంబున ముందుగ నేతెంచి యుండిరి. అప్పటి రాజమార్గములు సహితము జనసంకీర్ణంబులాయెను. అతిదీర్ఘములగు నా బాట కిరుపార్శ్వముల నమరియుండు గృహపంక్తులు కూడ, నా మహోత్సవ సందర్శనాగత జనానీకంబులచే నిండియుండెను. అంబర చుంబితములగు మహాసౌధరాజంబులపై, సుధాకరబింబ సదృశ తేజోవిరాజితాననంబులు గల సుందరతర వనితారత్నములు, తమ యందమున రంభను ధిక్కరించి, మహావైభవముతో నేతెంచు లోకైక సార్వభౌముని వీక్షింప నేతెంచిన దివ్యాంగనలో యన, చిత్తరపాటుతో నిరీక్షించుచుండిరి.

అనేకవందల మైళ్ళ నిడుపుగల యామార్గము పొడుగున సాయుధులగు రాజభటులు బారులు తీర్చియుండిరి. అశ్వారూఢులగు రక్షకభటులు వివిధాయుధంబుల ధరించి, యచ్చటచట గావలియుండిరి.

వైభవాడంబర విరాజితంబులగు సముచితాంబరంబుల ధరించిన సైన్యాధిపతులు విచ్చుకత్తులం బూని, వాయువిహార మొనరించు నుత్తమ పారసీక వాహనంబుల నారోహించి మెఱుపులవలె సంచరింపఁ దొడంగిరి.

మార్గమంతయు నత్యంత మనోహరముగ నలంకరింపఁబడెను. వివిధవర్ణ విరాజితంబులైన పతాకములు, సార్వభౌముని గాంచుట కెంతయుఁ దత్తరపడుచుండెనో యనునట్లు, వాతవశమున నృత్యము సేయుచుండెను. రాజధానియగు నాగ్రానగర మంతయు, రాజాధిరాజునకు స్వాగత మొసంగ నపూర్వ వైభవాక్రాంతములై యొప్పు తోరణంబులతో నిండి, వివిధాలంకార విరాజితంబై, యవిరళసుగంధ బంధురంబై, యభినవ స్వర్గమువలె గడుమనోహరంబై, యమితానంద దాయకంబై యుండెను. నిజరాజధానికి ముదంబున నా రాజుపైఁ గుసుమవృష్టి గురిపించుటకై, కొందఱు గంధగజేంద్ర గామినులు, సాంద్రదామసదృశముగ మిసమిసలాడు మేనులు గలవారై, సుందరతరంబులగు పువ్వుగుళుచ్ఛంబులఁ బూని నవవికసితకుసుమ విరాజితంబులగు మనోహర వల్లరులవలె నిరీక్షించుచుండిరి.

సార్వభౌముఁడు నిజరాజధాని సమీపించుచుండెను. సిందుచంద్రునిఁగాంచు పారావారమువలె, ప్రజానీకమంతయు సంతోషాతిరేకంబున ఘూర్ణిల్లఁ జొచ్చెను. కాని, ఆ బాటయందలి యొక మారుమూల మాత్ర మా కోలాహలము కానరాకుండెను. అచట సన్యాసి యొకఁడు వ్యాఘ్రచర్మముపై నాసీనుఁడై యుండెను. ఆ యనఘుఁడు పరమాత్మునిఁ జేరఁబోవు సమాసన్నజీవివలె నుండెను. ఆతనిచెంత నొక సన్యాసినియుండెను. ఆమె నిరాడంబరంబులగు కాషాయవస్త్రములనే ధరించియున్నను, నివురుగప్పిన నిప్పువలె, నసాధారణ రూపరేఖావిలాసంబులతో నలరారుచు, నొక వింజామరఁబూని, యా సంయమీంద్రునకు సేవఁ గావించుచుండెను. వారివెనుక మఱియిరువురు సన్యాసిని

సన్న్యాసులు నిలుచుండిరి. వారిచెంగట నొక బాలిక యాసీనయై యుండెను. తత్సమీపమునకుఁ జను లెల్లరు వారి పుణ్యాత్ములఁగాంచి, జన్మము పావనమాయెనని తలంచి, వారి దరిఁజేర సాహసింపక, దవ్వున నుండియే యత్యంతభయభక్తులతో నవలోకింపఁ దొడఁగిరి. నాయకులగు సైనికులు సహితము వారిని సమీపింపక, విభ్రాంతచిత్తులై వారిని దిలకించుచు, దమతమ కార్యముల నిర్వర్తించుచుండిరి.

అంతలో సార్వభౌముని రాకఁ దెలుపు భేరీభాంకారములును, మంగళతూర్యారవంబులును శ్రవణగోచరంబులాయెను. గంటలకొలది నిరీక్షించుచుండిన జనసమూహము తోడనే యత్యంత సంభ్రమాశ్చర్యములతో రత్నాకరమువలెఁ గలఁగఁజొచ్చెను. మహోత్సవము క్రమముగా నయనగోచరమాయెను. ఉత్తమజాతీక జవనాశ్వముల నారోహించిన సైనిక నికాయంబులు గోచరించెను. సువర్ణమయములై, నవరత్నఖచితమై, సముజ్జ్వలకాంతులీను నేత్రములఁ బూనిన పరిచారికాగణంబులును, సార్వభౌముని మహావైభవము నతియాడంబరముగా జాటు వందిమాగధబృందంబులును, వర్ణనాతీతములగు తదితర ప్రదర్శనంబులును క్రమముగా నడచెను.

మణిమయ విరాజితంబులగు మొగములు వలువలచే సముచితముగ నలంకరింపఁబడిన మదగజేంద్రముల నారోహించిన ఉన్నతోద్యోగులు, తమ తమ సవ్యాపసవ్యహస్తంబులతో, సువర్ణనాణెముల సమృద్ధిగ జనసమూహముపై చిందఁజల్లుచుండిరి. ఆవెనుక నొక భద్రశుండాలము, మనోహర మందగమనమున నేతెంచుచుండెను. ఆ మదకరీంద్రమైరావతమువలె సుధాప్రభా భాసురంబై, వివిధాలంకారవిరాజితంబై, యత్యంత మనోహరమై యుండెను. నవరత్నఖచితమగు బంగరుటంబారి, దానిపై గడుమనోహరముగ నమరియుండెను. కోటానుకోటినయనముల నాకర్షించుచుండిన జగదేక సార్వభౌముఁ డపూర్వాలంకారశోభితుండై, బాలార్కప్రభాభాసురుండై, దుర్నిరీక్ష్యుండై యందు వెలుంగుచుండెను.

అనదృశ తేజోవిరాజితయై యొప్పు సన్న్యాసినిని సమీపించినంతనే,

యావత్తుగజము నిలిచిపోయెను. తోడనే, సార్వభౌముఁడు పుడమిపై లంఘించెను. కాంచిన మరయుఁగాలపు చూపులంపుచు నిశ్చేష్టులాయిరి. సింగినంబు నుండిన కోలాహలమంతయు నంతరించెను. సూది పడినను వినఁబడునంత నిశ్శబ్దముగ నుండెను.

రాజాజను గాంచినంతనే, యాతనికి సగౌరవముగా సుస్వాగత మొసంగుటకై, యాసన్యాసియాసనము లేవంబోయెను. కాని, ఆ సంయమీంద్రుని రయంబున దాని వారించి, గౌరవాభిమానములతో నాతని ప్రకంపితకరంబు లందుకొని, సార్వభౌముఁడు ముద్దాడెను. మఱియు, నా పుణ్యాత్మునకు, నా చెంతనున్న సన్యాసినికిని గూడ, షాజహాను సార్వభౌముఁడు సాష్టాంగదండప్రణామంబు లాచరించెను. సర్వజన భయంకరుండగు సార్వభౌముఁడా తెఱంగున నా సన్యాసులకు హైందవ సాంప్రదాయసిద్ధముగ ప్రణాములర్పింపఁ గాంచిన జనులెల్లరు విభ్రాంతచిత్తులైరి. సార్వభౌముని యపారప్రేమాభిమాన గౌరవములఁ గాంచిన వృద్ధతాపసియొక్క నయనద్వయమునుండి బాష్పబిందు సందోహము లవిరళముగ స్రవించెను. మృదుమధురస్వరంబున సన్యాసి యిట్లు దీవించెను.

"కుమారా! ఆయుష్మంతుఁడవై, ప్రజాక్షేమమే ప్రధానలక్ష్యముగ పరిగణించి జలధివలయిత మహీమండలమును పాలింతువుగాక!"

అంత, తనకు ప్రణామములర్పింపఁగడంగు సన్యాసివేషధారిని, బెహారీని, వారించి, ప్రేమాభిమానము లుట్టిపడ, సార్వభౌముఁడు గాఢాలింగన మొనరించెను.

అంత, సన్యాసినీరూపమున నా చెంతనుండిన శ్యామలాంబ * హస్తము నందుకొని, రాజర్షి యిట్లు వాక్రుచ్చెను.

"అంబా! నీసాహాయ్యముచేతనే కదా, ఖుర్రము సామ్రాజ్యాధిపతి కాఁగలిగెను. అమూల్యమగు నీ సాహాయ్యము లేకుండ, సుప్రసిద్ధ మొగలాయీసింహాసన మారోహించుట కల్లగదా!"

సార్వభౌముఁడా తెఱంగున దన కృతజ్ఞత వెలిబుచ్చినంతనే, హమీదా

* తమ కామాంతరము — హమీదా, [illegible] పుట.

యొక్క నయనములు బాష్పవారితో నిండిపోయెను.

అనంతరము, రాణా జాచె తనున్న దులాలీని గాంచి, మందహాస మొనరించి తన కంఠసీమ నలంకరించు నమూల్యమగు హారముఁదీసి, యామె గళమున వైచెను.

"సుందరీ! నీకు తగినవరుని నరయుభారము నాపై నున్నది. శీఘ్రముగఁ గృతకృత్యుండ నాయెదఁగాక!"

ఆ తెఱంగున నారి నాదరమున సరసముగ బలుకరించిన పిదప, మగుడ నావృద్ధతాపసి * దెసతిరిగి, "ఆర్యవరా! కొన్నిదినములుండ వేడెద. మరలఁ గలిసికొందము. నాకు సెలవొసంగుము." అని పలికి, షాజహాను గజారూఢుడై ప్రయాణమాయెను.

అంతలో నా సన్యాసి వేషధారు లాసీనులైయున్న ప్రదేశము, మగుడ జనసంకీర్ణమాయెను. మంగళతూర్యనాదంబు లచట కర్ణపర్వ మొనరింపనారంభించెను. వందిబృందంబుల పేరెలుంగు లట, గంభీరముగ బయల్వెడలెను.

కారణ మరయుఁజాలని జనసమూహము నివ్వెఱపడి తిలకించుచుండ, నవరత్నఖచితమై, యనన్యసామాన్యాలంకార విరాజితంబై, యపూర్వ శోభాయమానమై దీపించు నొక బంగరుపల్లకి నయనగోచరమాయెను. అప్పుడట నిలువ, కారుమేఘమునుండి తళుక్కున గోచరించు విద్యుల్లతవలె సార్వభౌమురాలగు లూలియా వెలువడి, తన బాంధవుల జూచి, తన తల్లికిని, తాతకును నభిమానపూర్వకముగా దండప్రణామంబు లాచరించెను. అనంతరము, దులాలీని ముద్దాడి, బెహారీ గంగయ్యల కుశలమడిగి, వారి దీవనలవడసి, సెలవుగైకొని, లూలియా మగుడ బల్లకినారోహించెను. ఉత్సాహపూరితహృదయముతో వీక్షించుచుండిన జనసమూహమంతయు, ధరణి వడంకునట్లు, "రాజమహలు సార్వభౌమురాలునకు జేయ్" యని పేరెలుంగున నఱచిరి. తోడనే, వారిపై సువర్ణనాణెము లవిరళముగ వర్షించెను. నాటఁగోలె, ఆగ్రానగర

* ఈతఁడే సలబతుఖాను. తొంటి నరహరరాయియును.

వారు తల్లిని నామమాత్రపతిలలామను గన్నతల్లివలె ప్రేమింపఁదొడంగిరి.

మహావైభవాడంబరముతో షాజహానంపతులు తమ రాజధాని ప్రవేశించిరి, క్రమముగా నిజ దుర్గమును జొచ్చిరి. తమ సార్వభౌముని గాంచిన జనులు అనిర్వాచ్యానంద లహరీ తరంగముల నోలలాడిరి. వర్ణనాతీతమగు సంతోషాతిరేకమున నాగ్రానగరమంతయు, నిండు చందురునిగాంచిన క్షీరాపారమువలె కలఁగఁజొచ్చెను.

ఆ మహానందసమయమున, నానాన్యాయముల గతి వారు మఱచిపోయిరి. వారిని గాంచువారు పరాక్రమము, దూరమునుండియే, యొక్కొరవరి సగౌరవముగ శిరములు వాల్చి చరచర పోఁదొడంగిరి.

సముద్రతరంగమువలెఁ బఱతెంచు జనసమూహములనుండి విడదీసిన పిమ్మట, నలుబదిమంది ప్రత్యేకుల లోపలి దమకై ప్రత్యేకింపఁబడి యున్న నగరము ప్రవేశించిరి. రాజదంపతులను నడులకాంచుటయే వారి యభిప్రాయము.

పాఠకమహాశయులారా! కథ ముగిసినది. ఇఁకను కృతకృత్యుల మైతిమి. కాని, స్వచ్ఛందానందావరణమున పెంపొందిన కుసుమరాజము, అధిక వైభవాడంబర సమన్వితంబగు మొగలాయీ వాతావరణమున వర్ధిల్లలేక, గాసిచెంది శోషిల్లెను. దుర్భరమగు నిజ వ్యాధుపరితాపమునకు సాక్షీభూతముగ, నాటి నీలి మేటి చంద్రకాంత శిలాభవనమును సార్వభౌముఁడు నిర్మించెను. అట్టి దివ్యాకారమునకి కేవలము దుస్సాధ్యము. ఆగ్రానగరమునందలి "తాజమహాలు" వంటి దివ్యభవనము నేఁటివఱకు సముద్రముద్రిత మహీమండలమున, మఱి యెచ్చటనైనను గానరాదు.

దీని తరువాతి కథ మూడవభాగమునందు కలదు.